The Sun is slowly withdrawing its hot rays. We are now beginning to feel the icy fingers of winter. Menacing clouds cover the sky now and then. Christmas is almost at hand. Memories race back to the days, when we spent our days happily at Puttaparthy celebrating Christmas. *Christianity taught men that Love is worth more than intelligence.* This is the opinion of a French philosopher, **Jacques Maritain**. That seems to be perfectly true. Incidentally, Newton, the great physicist, also was born on 25th of December (Jesus was born on 25th December). Newton became the physical scientist and Christ became the spiritual scientist. Both had an inquisitive mind which is an important quality of a scientist. Newton sat under the tree and questioned "*Why did an apple fall on the Earth?*" and found the answer in the field of gravitation. Christ sat under the tree of life and questioned. "*Why did man fall into sin?*". He found that the reason for man's fall into sin is his separation from God's love. Christ came to restore man and got him hooked back to God's love. Thus Christ was a *bridge* between man and God; between devotee and divinity. Through Christ we reach our father, *God*. Walking over the bridge (Christ) we reach God. So it became inevitable for Him to bear our weight of sin (as a bridge) so that we are allowed to go over Him in order to reach our father. Since He acted as a bridge, He had to shed His blood for our sake. Out of sheer love, acting as a bridge He could bear our weight which made Him bleed. So His blood is His

concretized 'love'. So it had miraculous power. Love is a miracle. In fact the only miracle is love. Crucifixion is the height of that unalloyed, purificatory 'love'. Only love purifies. Only love cures. Only love is capable of miracles. It is Christ's intense love for us that drove him to crucifixion. It is again father's love for the son (Christ) which made Resurrection possible. Crucifixion and Resurrection are the "*Lub-Dub*" (heart beats) of love. In other words *the festival of Christmas is nothing but the Dance of Love.*

It is nearly ages since I felt the marvellous touch of such ineffable love, cascading like a waterfall from your heart. Like the scent of winter rose, its fragrance is still haunting the nostrils of my heart. When I spoke to you from Ananthapur I felt very happy. But the echoes of invisible pain in your voice dampened our happiness. So I again tried to talk to you over phone. Since you were not available over phone, I contacted and spoke to Mr & Mrs Sagar. Sagar said you are quite O.K., though painfully busy with your work. He also passed on the good news that since your project report has been accepted, you may take two years or so less to complete your Ph.D. That made me very happy.

On 23rd November along with nearly twenty friends I was at Puttaparthy. All of us remembered you a lot that day. Amma's health is fine. Psychologically also she is quite O.K. Your mother, sisters could not join us to Puttaparthy as it was extremely risky because of uncontrollable & unbelievable rush. We too had to struggle a lot. That is why all children and ladies could not join us. Amma also stayed back. But nothing to worry about it. Psychological participation is enough.

How are you there? Be brave ! Smile! Nothing to worry ! What is there to worry about in this *dream-drama of five minutes?! Life is a chance to love and be loved by others. Nothing more!* There cannot be any greater achievement than that. All the other achievements are a mere illusion. It is only a human being who has a goal other than being alive. Look at any animal, any bird, any plant. Their only aim is to be alive in tune with nature. That is the real aim of life. So always smile. You have already achieved the goal of loving others and getting loved by others. Now smile. Be alive intensely in tune with nature. Take care of your health. *Smile, Love, Be brave. Be like a dry, dead leaf at the mercy of divine winds, after doing all that you are allowed to do.*

The cassettes, you have sent, are missing. Please be least worried about them. Don't relate them symbolically to something else. We can have another copy. Nothing to worry about it.

Once again wishes to you, Mr & Mrs Sagar.

Smile! Quickly complete your work! Love and be brave.

Once again warm Christmas Greetings to you, to Mr & Mrs Sagar and to other friends.

*with love,*
**Sri Ram**

*There is divinity in the dimpled cheek of a child.*
*Each child is a moving Gita.*

'విశ్వరహస్యం' — 'విజ్ఞానరహస్యం' తెలిసిన ఎదలో
నదులుగా ప్రవహిస్తుంది.

***— Sri Ram***

# SECTION - II

(Letters in English and Telugu)

![ornament]

# 28

13.11.1987,
Hyderabad.

ఆత్మీయులు

ప్రతాప్ గార్కి ...

ఆనందానురాగభరిత శుభాకాంక్షలతో ...

ఎప్పట నుండి యెప్పటికి నేగుచునింతక విశ్రమార్థ మీ
నవ్వుని పాటి గడ్డవయి పాదము పెట్టితిమో? యింకెన్ని నా
ళ్ళిప్పుట సాగునో తెలియ దీ యనురాగము! తీయమాయ! తీ
యుప్పుట! తీ సుఖాలు! మొగ మాటము! తీ ప్రణయాను బంధముల్.

— —

పువ్వుల తావిలోన, పసిబుగ్గల నిగ్గుల వంటి పాప చి
న్నవ్వుల మోవిలోన, రసరాగిణి పిల్లన గ్రోవిలోన, దా
దవ్వుల ప్రాగ్వధూటి, మొయి దాల్చిన బంగరు తావిలోన, ఆ
దివ్వెల దీవిలోన గురుతింతు ప్రభూ! భవదీయ రూపముల్.

-- కరుణశ్రీ

Please forgive my long, unintended silence. At the very outset, let me make it clear that this is not a reply to your letters. I am dropping these lines only to see that my apparent silence is not misunderstood. Actual reply to your letters follows soon.

How lovingly I cherish and recall frequently the time I spent in your cheerful company! I wish I were the bird of the same nest pecking at one another's feathers to the tune of the same song. Though it is almost ages since you left Hyderabad. -- memories of the days, we spent together, still linger in my ears and hum in my heart.

Whenever I lifted my pen to write to you, surreptitiously, silence creeps into my pen and makes me helpless. It is, as though, we make each other understandable more through silence than through speech. To be true, you seem to be more present in your absence. Psychic nearness dissolves physical distance. In fact, this is one of the main reasons, why I am rendered helpless whenever I, unsuccessfully, lifted my pen. Sorry for my silence. Apart from my inability to feel your absence, sometimes, I also experience, what may be termed as, inadequacy of language to express certain feelings. Words seem to be weak linguistic vehicles for the transmission of certain transcendental thoughts. May be, communion is better medium than communication.

Well, anyway, I feel, as if, eternity gets contracted into seconds, in your presence. I do not know how to thank you adequately for that. *In you, I find something which I, pathetically, miss in many.* That feeling brings the showers of dew-drops to the parched soil of my heart.

Raghunath has introduced me to you. For that, I am eternally indebted to him. And you have introduced me to 'Paul Brunton' without the familiarity of whose books, I would have missed a lot. As you have rightly pointed out, every line of his, is worth quoting. The words that adorn his books are the crystallized drops of spirituality, fallen from the depths of his life's rare experiences, which appear to be the livewires, the mere touch of which confers on us transcendental transformation. Please accept my inadequate thanks for the invaluable books, you sent.

Recently I happened to read a short story in one of the Telugu weeklies. It was written by 'Pulikanti Krishna Reddy', who, I think, has a close intimacy with you and your inner life. The hero of the story, is none other than 'yourself'. All the incidents in the story, converge on the centripetal core of your personality. It holds a realistic mirror to your life's realities. In other words, the story is the exteriorization of intangible dimensions of your personality. I, along with Raghu and other friends, enjoyed it a lot.

I have had the proud privilege of spending sometime in the presence of your Prof. B.S. Rao. As he was in a hurry, the time available was very short. I did not speak anything to him. I intently listened to him for about two hours. I gave a vacation to my vocal chords. He discussed many spiritually significant things. When he opens his mouth pure wisdom drops down. In his words, spirituality

does not merely rain, it seems to pour. Were you (and you alone) not responsible for this blessing also?! Mere verbal gratitude, I believe, does not obliterate my debt... Does it?!

Do I really succeed in thanking you and your friend 'Harischandra' for the captivating photos, you sent?! They are simply superb! The roaring silence and the silent, incommunicable spiritual messages blow over our mental horizon when we steal just a fleeting glance at the Himalayas, the incredible beauty of which has successfully been imprisoned in the photos! I am more than thankful to you and your friend!

Out of sheer love and affection, you spoke of many good things about me, though I do not deserve them in any sense of the term. I told the same thing to your Prof. B.S. Rao also. Before I left, I had uttered only one sentence to him. I simply said : "Pratap is the kind of the person who is blessed with the inborn 'lenses of love'. Things appear to be bigger than what they actually are! So please believe in the fact that all that he told you about me is not at all true!". He gave a hearty laugh and left. I have yet to find a justification for the non-existent qualities in me.

While expressing your desire that I would be of some *Help* to some of your genuine friends you wrote some sentences under the weight of which I have been reeling. It was like a 'Niagara Fall' on a lame duck. I am a crumpled piece of paper thoughtlessly thrown into the dust-bin of time and nothing more than that. Believe it or not -- just as some people accidentally die, I am accidentally alive.

So long as one enjoys the 'blueness' of the sky, there is no problem. But the trouble arises if one tries to paint his or her house with blue colour which he plans to extract from the sky. Same is the case with me. All the non-existent wisdom, which others attribute to me sometimes -- is nothing but my 'positively misunderstood ignorance'. It is a subjective delusion, not an objective reality.

Well! if you still entertain the illusion that my 'misunderstood ignorance' can be of some *Help* in preventing some genuine people from falling a prey to a perpetual siege of some contraries, (The only person who can render any *Help* to anybody is God and none else.... So *Help* is too great a word, for human beings like us, to utter) I do not mind bringing my 'Ignorance' into operation *to the extent I can* and *in a way I can.*

Here my humble request to such persons is that this kind of cosmic awareness is like a 'double edged dagger'. One should carefully and cleverly draw benefits from such --- 'cosmic-keys'. Generally, when understood in a way it ought to be understood, it overpowers us with *celestial drowsiness*. This when not looked at in proper perspective, degenerates into *terrestrial laziness*. Here one should be spiritually very cautious and undertake an introspective voyage into the interior landscape of the psyche. One should explore the hitherto unexplored dark corridors of consciousness with the torch of discrimination.

Let us remember -- spirituality does not mean becoming *problem-free* but *problem-resistant*. In other words, the best way of becoming problem-free is only by being problem-resistant. In still other words, spirituality means *having more problems than anybody else has*, and at the same time *feeling the absence of them*. It is exactly at this juncture that one should flex the muscles of caution. Our capacity to feel the non-existence of the problems should not stem from the mere 'mental blindness' to the problems, but that capacity should spring from our healthy assimilation of such problems into the framework of the cosmic blue print. Similarly, the problem that perpetually defies durable solution is the existence of evil in the divine scheme. There is one and only one fruitful way of removing evil from this world. That is through 'understanding' evil, not by cursing and blaming evil. *If you just understand evil*, it disappears. So evil does not need elimination but understanding. In the cosmic blueprint - Evil *is* and *is not*. There is a peculiar *paradoxical coexistence* of *existence* and *non-existence* of evil. Just as there is no other way of removing darkness except by using light, there is no other way of removing *Evil* except by understanding it. It is again here -- in this understanding business, -- that caution and discrimination are needed. One should sharpen the tools properly. In a word, all that I mean by this serial hammering-- is the fact that if I am given the guarantee that I am not unhygienically understood, I hardly have any objection to do what they want me to do. Again here please remember, there is nothing like *My* and *I*. Everything is possible through *Divine Grace*. I can do only to the extent and only in the way -- I am permitted to do. Once again please remember the paradoxical fact that the only truth about all this is that this is an untruth. 'I am not anything which you are

not.' If you *believe* in the existence of *my misunderstood ignorance*. I will be happy; but I will be *happier*, if you *disbelieve* in it. Both are true. Sky *'is blue'* and *'is not blue'*. Both are true. But the *truly true Truth is the transcendence of both the apparently contradictory truths;* not the confirmation of the one and the rejection of the other; nor is it -- the acceptance of both.

I deem it a privilege and a pleasure to get blessed by the presence of your friends and share their rare experiences. As for me, I, with transparent sincerity, tell you that I cannot make any promise. All that I can say is that I do all that I can. The ultimate transcendental triumph depends on cosmic willingness. Finally, I once again request you and your friends to believe in the fact that all this is not a fact. The only aim of this metaphysical illusion is to see that the amorphous awareness of the eternal impulses gets crystallized into tangible transcendental truths. Once again, please make it certain that my half-baked intelligence does not make you a misguided missile. Because this kind of *Divine Drowsiness* must fructify into the undisturbed fullness of heart and uninterrupted stillness of mind. This inner spiritual poise must neutralize the outer secular noise. One should be eternally vigilant so that the plane of our life, bound for Heaven, is not hijacked to Hell. There are what are called unpredictable and inscrutable intrusions of *Maya* the spiritual hi-jacker of our lives. *Maya* holds irresistible attraction to ordinary mortals like us who continue to be caught in the tragic triangle of -- Power, Wealth and Woman. On the top of all this, as **M. Arnold** has put it, "*We are all like swimmers in the sea poised on the top of a huge wave of fate.*" And above all, life does not allow itself to be understood so easily. It continues to be an impenetrable jungle. May be, *Shakespeare* was not untrue when he said:

> *....Out, out brief candle!*
> ***Life's but a walking shadow**, a poor player*
> *That struts and frets his hour upon the stage*
> *And then is heard no more; **it is a tale***
> ***Told by an idiot, full of sound and fury,***
> ***Signifying nothing.***
>
> -- **Shakespeare,** ***Macbeth***

Mere mental intimacy with eternal values does not solve the riddles of life.

అందుకే అంటారు కాబోలు:

ఎంత నేర్చిన గాని యెంతయో ఘోషించు
విజ్ఞాన జలధి యీ విశ్వమెల్ల
ఎంత చూచిన గాని యెంతయో కనిపించు
దృశ్య ప్రబంధ మీ పృథ్వియెల్ల
ఎంతగా నడచినన్ అంతమ్ము కనరాని
వ్యధల పథంబు ఈ బ్రతుకు బాట
ఎంత చెప్పిన గాని యెంతయో మిగులు క
థాద్భుత మీ చలత్ప్రాణ మెల్ల.

-- ఆచార్య తిరుమల

So let us be cautious about the secular Heaven that leads to the spiritual Hell.

Let us work like a horse and live like a hermit!

Let us be wise and appear to be otherwise

Let us be like a dry dead leaf at the mercy of divine wind.

Let us once again remind ourselves of the fact that 'Spirituality' -- is neither pessimism, nor optimism; it is realism. It is the stern statement of the fact of life. It is looking at the things as they really are. It is not the butcher's knife but the surgeon's scalpel that removes our mental blinkers. It is to have boy's heart below man's head. It is to walk *around* the waters of life, not *through* the waters of life. It is to allow the boat to be in the water, not the water in the boat. It is to greet every morning with a gracious smile. It is to realize that we have nothing to lose and nothing to gain. It is to sleep with eyes open. It is the ability to see no difference between 'Fame' and 'Shame'. It is to realize that communism is not something to be invented but something to be discovered. It is to feel that *the greatest communist is God*. It is again to realize that *no one is and can be superior to you and no one is inferior to you*. It is to realize that 'Death' is as charming as 'Birth' is.... It is to believe in the fact that radiant rainbow is the result of 'Sun' smiling through dark clouds.

Let me draw this metaphysical nonsense to a close! In the beginning of the letter, I said this is not the actual reply to your letter. But now I request you to consider this a reply. Is it not true

that my life is a heap of broken promises? This is why I describe myself a 'perpetual sinner'. I am a zero, trying to become a hero unsuccessfully. I have wasted wealth, health, time and what is worse, I wasted 'Divine Grace' and have thus become irredeemable.

However, let us believe that God is cruel only to be kind and hope that crucifixion results in resurrection.

దూరాలు దాటి మీ ద్వారక ద్వారాలు మీటలేకపోయినా, మీ ఆకారం నా మనో ప్రాకారంలో మెదలుతూ ఉంటుంది. నాలో ఏమీ లేకపోయినా, నేను ఏమీ కాకపోయినా - అయాచితంగా, అపారకారుణ్యంతో నా మది మైదానంలో స్నేహ సుధారస స్రవంతులను ప్రవహింప జేస్తున్న మీకు ప్రతిగా నేనేమివ్వగలను?! చేతులు ముకుళించి శిరస్సువంచి నమస్కరించడం తప్ప.

There is not much to be told about myself except the fact that I have left 'Law' and joined M.Phil. (English Literature). I am what I was, I will be what I am. My old address (C/o. J.V., E-6, O.U. Campus) continues to be valid.

సమయం అర్ధరాత్రి దాటింది. ఈ రాత్రిని చూస్తూంటే - మన జీవితాలలోని నిబిడ గాఢాంధకార సుదీర్ఘకాళరాత్రులు - జ్ఞాపకం వస్తున్నాయి.

*పాల కడలిలో ప్రభవించిన హాలాహలం జీవితం;*
*హాలాహలాన్ని మ్రింగిన హరుని గళం జీవితం;*

*కూతుర్ని సాగనంపుతున్న కణ్వమహర్షి గొంతెత్తని కన్నీరు జీవితం;*
*గట్టుపైని గడ్డి పరక చెప్పిన కన్నీటి కరుణ గాథ జీవితం!*

-- కరుణశ్రీ

మీరు Hyderabad కు ఎప్పుడు వచ్చినా తప్పక కలవండి. మీ friendsను కూడా - వారికి వీలున్నపుడు తప్పక తీసుకురండి. Convey my regards to your Prof. B.S. Rao. ఈ సారి ఎప్పుడైనా వారు Hyderabadకు వస్తే నాకు తెలియజేయండి. వారి presenceలో ఇంకా కొన్ని గంటలు గడపొచ్చు. మీకు తీరిక దొరకినపుడల్లా letters వ్రాస్తూ ఉండండి. మీరు చాలా విలువైన పుస్తకాలు పంపారు. I am highly thankful to you. మీ హరిశ్చంద్రగారు పంపిన photos చాలా బాగున్నాయి. Convey my thanks and regards to him. మీకు అప్రయత్నంగా ఏవైన విలువైన పుస్తకాలు ఎప్పుడైనా కనపడితే పంపగలరు. మీ మిగతా friends

అందరికీ శుభాకాంక్షలు తెల్పగలరు. No letter so far from Raghu. శివారెడ్డి మరియు J.V. మీకు శుభాకాంక్షలు తెల్పుతున్నారు. Please don't forget to meet me when you come to Hyderabad. మీ నుండి వచ్చే ఉత్తరాలు - అంతరంగానికి అద్దం పట్టేవిగా ఉండి - ఎంతో ఆనందాన్ని కల్గజేస్తాయి. నా psychic-inertiaను దృష్టిలో ఉంచుకుని letters రాయడం మానకండి. I am getting intoxicated with the wine of sleep. మీ గురించిన జ్ఞాపకాలు తెరలు తెరలుగా మనసును చుట్టివేస్తూ ప్రహర్షాన్ని కలిగిస్తున్నాయి. నా యీ ఉత్తరపు చకోరపక్షి అసలే ప్రబంధ సుందరి నడుములా చిక్కిపోయిన మీ సమయపు వెన్నెలను మేయటం బాగుండదు కాబట్టి... ఇక మెల్లగా ముగిస్తాను.

*"The fair breeze blew, the white foam flew,*
*The furrow followed free;*
*We were the first that ever burst*
*Into that silent sea."*

If I have, uncautiously or unconsciously, wounded your feelings in any way, I sit on bended knees and beg your pardon.

Drop a line if time permits you and if you feel inclined to do so!!! మీ మమతల పచ్చిక బయళ్ళలో పులకిస్తూ, మీ ఆత్మీయతల వెచ్చదనంలో ఒదిగి ఉండాలని ఆకాంక్షిస్తూ....

Once again with wishes and regards!...

May your birth be a blessing to others!

*తెలతెల వారు వేళ, తెర తీయగ, తీయగ పక్షి సంతతుల్*
*కలకల కూయువేళ పయిగ్రమ్మిన మబ్బులు వాన చిన్కులన్*
*జలజల రాల్చు వేళ, సహజమ్ముగ స్వప్నములో స్తనంధయుల్*
*కిలకిల నవ్వు వేళ, తిలకింతును నీ సొగసుల్ జగత్ప్రభూ!*

-- కరుణశ్రీ

## THE QUIET LIFE

*Happy the man, whose wish and care*
*A few paternal acres bound,*
*Content to breathe his native air*
*In his own ground.*

*Whose herds with milk, whose fields with breads,*
*Whose flocks supply him with attire;*
*Whose trees in summer yield him shade,*
*in winter fire.*

*Blest, who can unconcern'dly find*
*Hours, days and years slide soft away*
*In health of body, peace of mind,*
*Quiet by day,*
*Sound sleep by night; study and ease*
*Together mix'd; sweet recreation*
*And innocence, which most does please*
*With meditation*

*Thus let me live, unseen, unknown,*
*Thus unlamented let me die,*
*Steal from the world, and not a stone*
*Tell where I lie.*

**-- Alexander Pope**

*with feelings too deep*
*for articulation,*

**Sri Ram**

# 29

సమయం : నిద్రాభారంతో మూసుకుంటున్న
కన్నుల్లో ప్రఫుల్లమైన మీ రూపాలు
గింగురు మంటున్న వేళ.
అర్ధరాత్రి.
స్థలం : Nomadకు ఉనికి ఉండదేమో!
తేది : భూత, వర్తమాన, భవిష్యత్కాలాలను
మరచిపోయినందువల్ల అదీ తెలియదు.

ఆత్మీయుడు
మమతల మంజరి
వెంకటరామిరెడ్డి కి ...
వెలలేని వేలాది చిరమంగళ శుభాకాంక్షలతో ...

★ ★ ★

సుబన్ధుః కస్యచిత్కోః స్యాదిహ నో కశ్చిదప్యరిః
సదా సర్వే చ సర్వస్య సర్వం సర్వేశ్వరేచ్ఛయా.

(ఈ ప్రపంచమున వాస్తవముగా ఎవడును, ఎన్నడును, ఎవనికిని బంధువుకాడు; ఎవడును ఎవనికిని శత్రువున్ను కాడు. సర్వులకు సమస్తమున్ను సదా సర్వేశ్వరుని యిచ్ఛచేతనే ఆయా ప్రకారముగ సంభవించుచున్నది.)

-- శ్రీ వశిష్ఠగీత

★ ★ ★

- నీ లేఖావిహంగం రెండురోజులక్రితం నన్ను చేరి, ఆప్యాయతామృత వర్షాన్ని కురిపిస్తూ... విషయాలన్నీ ముద్దుముద్దుగా వివరించింది. అలా చేస్తున్నపుడు.... పెళ్ళున బిళ్ళగన్నేరు పూలు వర్షించినట్లు... గుండెలోతుల్లో ఎక్కడో ఆనందాల గిటారు మీటినట్లు... సంతోషఝరీతరంగం అంతరంగాన్ని ముంచెత్తినట్లు.... శరద్రాత్రుల్లో యమునానదీ తరగల నురగలపై తేలుతూ వెన్నెల స్నానాలు చేస్తున్నట్లు... మది నిండా తీయని మధురానుభూతిని నింపినట్లు.... ఒళ్ళంతా అనురాగాల ధవళకాంతులు స్పృశించినట్లు..... ప్రకృతిలోని వసంతాన్నంతా స్వంతం చేసుకున్నప్పటి మధుర భావన... తన్మయత్వంతో కాంతికిరణంపై స్వారీ చేస్తూ, వేసవి సాయంకాలాల్లో హిమాలయాల్లో పరవశిస్తూ ప్రకృతి అందాల్ని తిలకిస్తున్నప్పటి స్పందన... అలా అనుభూతుల తాకిడికి గురి అవుతూన్నపుడు అకస్మాత్తుగా భావదారిద్ర్యం. మనస్సు మూగపోవటం.... when the heart is full, words do not flow. అమ్మ గురించి వ్రాశావు. అమ్మ అనగానే నాకెపుడూ.... 'అమ్మ ఒడిలో ఉన్న చలువ మల్లికేదీ, జాబిల్లికేదీ' అన్న నారాయణరెడ్డిగారి పాట జ్ఞాపకం వస్తుంది. అలాటి 'అమ్మ' గారి మానసవీథిలో ఎప్పుడూ తిరుగాడే నీవు ఎంతైనా అదృష్టవంతుడివి. పూర్వజన్మలో నీవు చేసుకున్న పుణ్యమేమిటో!!

★ ★ ★

కరోమీశోఽపి నా క్రాన్తిం పరితాపే న ఖేదవాన్
దరిద్రోఽపి న వాఞ్ఛామి తేన జీవామ్యనామయః

(ఇతరులను జయింప సమర్థుడనై యున్నను నేనెవరి మీదికిని పోను; ఇతరులు నాకు పరితాపమును కల్గించినను దుఃఖింపను; దరిద్రుడైనను దేనిని వాంఛింపను; ఇక్కారణమున ఏ చింతయు లేక సుఖముగ నేను జీవించుచున్నాను.)

-- శ్రీ వశిష్ఠగీత

★ ★ ★

నీ ఉత్తరంలో కొన్ని eternal questions (which are eternally denied answers)ను వ్యక్తపరిచావు. Actually when you were in Hyderabad, I wanted to discuss more or less fifty such questions. కాని మనకున్న ప్రబంధసుందరి నడుములాంటి సమయం వల్ల కేవలం ఐదు ప్రశ్నలను మాత్రమే discuss చేయగలిగాము. Almost all those fifty questions are equally

important and equally interesting. Some of them are as follows:

1 What happens after death?
2 Is reincarnation true?
3 Tears and smiles! Are they antonyms or ununderstandable celestial synonyms?
4 Concentration and Meditation.
5 How to control mind (...successfully)?
6 Fickle-mindedness.
7 Narrative instinct in us (i.e., if any incident happens in our lives, we are instinctively inclined to narrate it to others and thus derive pleasure.)
8 Role of Divine Grace (it is not fate).
9 Why do children derive pleasure from fantasies (Freud)?
10 'Art' is psychological transmutation of childhood experiences (fantasies).
11 Why is vice more attractive than virtue
12 Is *'evil'* a necessary evil?
13 Why are human beings still imperfect, in spite of the coming of Buddha, Shankara, Jesus, Vivekananda etc.,?
14 Is it possible to develop real detachment?
15 Is there anyone (still alive) who can see *God*?
16 Why do we weep and sleep? Spiritual basis for sleep.
17 Is it possible to experience how death is like without dying?
18 What is the best way of living?
19 Desirelessness, self-surrender, detachment.
20 Marriage... problems before and after.
21 Beauty.... Is it a biological trap? Its spell over man. How to succumb to it? and how to resist it? And can we do both simultaneously? Is beauty beautiful?
22 The end of all achievement is non-achievement.
23 Divine drowsiness.
24 The ultimate end of all happiness is sorrow.
The ultimate end of all sorrow is happiness. How?
25 $PW^2$ (Power, Wealth and Woman) x fame.
26 Can a tear-drop smile?
27 Dream and Day-dream... why do they occur?
28 Archetypes.
29 Spiritual healing.
30 Desirelessness and 'less desire.'

...and a host of other such questions.

...Please try to think over these topics. Remember, these are truths. They are not personal preferences. They should not be observed through the prism of our imagination. When we meet next, if God wills, we can discuss them.

★ ★ ★

సర్వమేవ పరిత్యజ్య మిథ్యాశమ్బరడమ్బరమ్
ఏకాన్త ఏవ తిష్ఠామి సంశాన్త ఇవ వారిధిః

(మిథ్యయై, మాయాడంబరమైనట్టి ఈ సమస్తమును పరిత్యజించి ప్రశాంత సముద్రమువలె ఏకాంతమున నిశ్చలముగ నుండెదను.)

-- శ్రీ వశిష్ఠగీత

★ ★ ★

In your letter you expected a few words regarding certain puzzling questions. Here, at the very outset, let it be known to you, that 90% of the spiritual questions have certain inherent difficulties in being answered. From the answer to one doubt spring hundreds of other collateral doubts. - మన పురాణాల్లోని ఒక రాక్షసుని లాగా - unless all these are answered the main doubt appears to remain unanswered. That way you escape the hook only to fall into a trap.

మర్రిచెట్టు main stem చుట్టూరా ఊడలు ఉన్నట్టు ఒక ప్రశ్నకు సమాధానం చుట్టూరా ఎన్నో ఇతర related ప్రశ్నలు ఆవరించి ఉంటాయి. అవన్నింటినీ clear చేస్తూ పోతే గాని you do not get a satisfactory answer. అలా చేయటానికి ఉత్తరంలో సాధ్యపడదు. ముఖాముఖీ కూర్చుని మాట్లాడితే తప్ప వీలుకాదు. అయినా since you are very anxious about them I try to answer them in as brief a manner as possible. కట్టె, కొట్టె, తెచ్చె -- అని రామాయణం చెప్పినట్లు. I leave all the collateral questions arising from my answers to the stretch of your fertile imagination.

★ ★ ★

అజ్ఞానైకహతో బాల్యే యౌవనే మదనాహతః
శేషే కాలత్ర చిన్తార్తః కిం కరోతి కదా జడః

(మనుజుడు బాల్యకాలమున కేవలము అజ్ఞానముచే పీడితుడగుచున్నాడు. యౌవన కాలమున మన్మథునిచే బాధింపబడుచున్నాడు. వార్ధక్యమున కుటుంబచింతచే పీడితుడగుచున్నాడు. ఇక అట్టి జడుడు తన ఉద్ధారమును గూర్చి యెప్పుడు ప్రయత్నము సల్పును?)

-- *శ్రీ వశిష్ఠగీత*

★ ★ ★

First, I try to draw your attention to whether or not meditation and concentration are one and the same thing. Definitely they are different and never the same, nor can they ever be same. Concentration is one of the components of the larger whole called meditation. In other words, concentration is the first step towards meditation. Stated in still other words, meditation is not possible without concentration and mere concentration does not mean meditation. Generally the distinction between these two remains blurred for the common man and he mistakes one for the other. And what is taught in many spiritual institutes in the name of meditation or transcendental meditation, is nothing but concentration... many times an unsuccessful one and some times a partially successful one. At any rate it is not meditation. The unsuccessful efforts even in attaining concentration are mainly attributable to the inefficient tools they adopt to do so. The more books you read about this concentration and meditation the more confused you become and land in a position which will be worse than the one in which you were, before you read those books. After you read all the books available under the canopy of the sun -- the whole thing boils down to just this. In simple terms, concentration means -- an effort or to be more precise, a successful effort to gather the diffused mental energies and make them converge on one single point so that the mind becomes capable of more work than it was hitherto. Here the business of concentration comes to an end. Now with this mind which is capable of concentration, if you do any *spiritually useful and productive work*, it is meditation. That is to say, you are now meditating with the help of the concentrated mind, on certain aspect of reality which essentially involves an element of spirituality. If you concentrate on how to rob a man or how to destroy Hiroshima, it is not meditation. Meditation has spiritual connotation. Here again

you need not bang your head against a wall, to know what this mysterious spirituality actually means. Spirituality simply means science of the soul. Remember I am trying to avoid all technical words which unnecessarily create confusion and make one run away from this whole business called meditation. Before discussing further, let us try to know which one gives more joy and how? - i.e., concentration or meditation and how the joy of the former is different from that of the latter. I give you an illustration to concretize what I have said so far. This is what is generally resorted to by spiritual teachers like Buddha, Jesus, Ramakrishna Paramahamsa etc.. They have the intelligence to tell stories to convey powerful and difficult spiritual truths. But most of the people have ignorance enough to forget the philosophy behind them and remember only the stories. That is the state of the Ramayana and the Mahabharatha now. They are merely metaphors underlying universal realities which become tangible when understood in proper light. Now for the common man they are simple tales without any spiritual tenor.

★ ★ ★

జరాతుషారాభిహతాం శరీర
    సరోజినీం దూరతరే విముచ్య
క్షణాద్గతే జీవితచంచరీకే
    జనస్య సంసారసరోఽపశుష్యేత్.

(ముసలితనమను మంచుపడగా, సడలిపోయిన శరీరమను పద్మమును దూరముగా విడిచి, ప్రాణమను తుమ్మెద క్షణకాలములో ఎగిరిపోవును. అప్పుడీ సంసారమను సరోవరము శూన్యమగును.)

-- శ్రీ వశిష్ఠగీత

★ ★ ★

Now an illustration!

If you have a blunt knife (our day-to-day worldly mind) you cannot perform any work with that. To make it capable of doing any work like the cutting of vegetables etc. first you sharpen it. This process of sharpening the knife is the process of concentration. Concentrated mind అంటే పని చేయగలిగిన సామర్థ్యమున్న పదునెక్కిన కత్తి అన్నమాట. ఆ పదునెక్కిన కత్తితో ఏదైనా పని చేస్తే అది meditation అవుతుంది.

So meditation is the spiritual application of a concentrated mind to achieve certain results which enrich your psyche and thus make you more and more joyous. This joy, remember, results not from concentration but from the work done by the concentrated mind. And that work, thus done, deepens your understanding of your relation to the soul and melts the mist of confusion called *Maya*. This awareness makes you feel happy. This is unalloyed happiness. This is different from ordinary happiness in that it does not have the shadow of sorrow. This is what Buddha did through meditation. Through the meditation, done with the help of concentrated mind, He found the four noble truths. To dissolve the residue of confusion I give you one more illustration.

★ ★ ★

నానన్దాయ మమోద్యానం న సుఖాయ మమస్త్రియః
న హర్షాయ మమార్థాశా శామ్యామి మనసా సహ.

(ఉద్యానవనములు నాకు ఆనందమును గలుగజేయుట లేదు; స్త్రీలు నాకు సుఖమును గలుగ జేయుటలేదు. ధనప్రాప్తి నాకు హర్షమొసంగుట లేదు; నేను కేవలం మనస్సహితముగ శాంతి నొందగోరుచున్నాను.)

-- శ్రీ వశిష్ఠగీత

★ ★ ★

Illustration : సాధారణంగా మనస్సు, ప్రక్కదొడ్లో తిరుగాడుతూ దొంగతనంగా, గడ్డి మేసే పశువులాగా, అమ్మను వదలి బొమ్మలతో ఆడుకుంటూ చంచలంగా ఉండే శిశువులాగా ఉంటుంది. అలా ఉన్నంత సేపూ అది అశాంతిగానే ఉంటుంది. ఆటల్లో, గడ్డిమేయటంలో లభించిన drops of interrupted joy తప్ప దానికి ఇంకేం లభిస్తుంది? తిరుగుతున్న పశువును బెదిరించో, భయపెట్టో గొలుసుచే బంధించి కొయ్యకు కట్టి వేయటం - mindను concentrate చేయటమన్న మాట. శిశువును అడిగో, ఆశ చూపో అమ్మ ఒడిని చేర్చడం concentration. అలా లాక్కొచ్చి కట్టివేయబడ్డ పశువుతో పనికొచ్చే పని (like tilling land) చేయించటం meditation. అలా అమ్మ ఒడిని చేరిన శిశువు మాతృక్షీరాన్ని గ్రోలి ఆనందాన్ని అనుభవిస్తూ, శరీరానికి బలాన్ని చేకూర్చటం - meditate చేయటం అన్న మాట. అలా శిశువు తాను ఇదివరకు ఆడుకున్న నిస్సారమైన ఆట వస్తువులను, స్నేహితులను... సర్వప్రపంచాన్ని మరచిపోయి - అమ్మ ఒడిలో, ఆమె ప్రేమతో

నిమిరే చేతి అమృతస్పర్శతో ఒళ్ళంతా పులకిస్తూ, మాతృక్షీరాన్ని గ్రోలుతూ అవర్ణనీయ మధురానుభూతిని అనుభవిస్తూ, తల్లి కళ్ళలోకి చూస్తూ, ఆమె సుధామధుర నయనపుష్పాల్లోంచి ఏకధారగా వర్షిస్తున్న ప్రేమపుప్పొడిలో తడుస్తూ, ఆమె అధరాల్లోంచి జారిపడే చిరునవ్వుల ఉషస్సులలో సర్వేంద్రియాలు పారవశ్యాన్ని అనుభవిస్తూ - అలా అమ్మ ఒడి ఊయలలో ఊగుతూ... పూర్తిగా... ఇంకా పూర్తిగా సర్వప్రపంచాన్ని మరచి... అవధుల్లేని ఆనంద డోలికల్లో ... మత్తుగా... మత్తుగా... తన్మయత్వంతో మూతబడుతున్న కన్నులతో ... మెల్లగా... మెల్లగా... మెల్లగా శిశువు ఆనందపరాకాష్ఠను చేరుకుంటూ నిద్రలోకి జారుకోవటమే - సమాధి. అలాంటి స్థితిలోకే రామకృష్ణులు, వివేకానందులు తరచు వెళ్ళేవారు. అందుకే రామకృష్ణులని పరమహంస అన్నారు. హంసకుండే మహత్తర గుణం మనకందరికీ తెలుసు. అది నీటిని, పాలను వేరు చేసి కేవలం పాలను మాత్రమే త్రాగగలదు. మనం పాలలో నీళ్ళలా పరస్పరం కలిసిపోయి - వేరు చేయటానికి వీలు లేని స్థితి కలిగిన వస్తువులున్న ప్రపంచంలో ఉన్నాము. ఏ వస్తువులు దుఃఖాన్ని కలిగిస్తాయో, ఏవి సుఖాన్ని కల్గిస్తాయో తెలియని అయోమయ పరిస్థితి మనది. No discrimination! We mistake one for the other. ఏదో అనుకుంటే ఏదో అవుతుంది. All our expectations about joy become like a deflated tyre. అంతా తలక్రిందులు. Total confusion. Topsy-turvy world. Unweeded garden...tale full of sound and fury, signifying nothing. Thus we take both water and milk. So we cannot behave like a swan. But Ramakrishna Paramahamsa could do so. Hence, he is rightly called పరమహంస.

★ ★ ★

సంపన్న మక్షతం పాపి విప్రలమ్భైన జృమ్భతే
అన్తః స్ఫురితరత్నోరహం భాస్వరం వ్యాళకోటరమ్.

(సర్పము యొక్క శిరోమణిచే ప్రకాశవంతమగు చీకటి తొఱ్ఱయందలి సర్పము, ఆ మణి ఎడల ఆశగల మనుజునిలోన ప్రవేశింపజేసి కరచునట్లు, ఆ ధనాద్యైశ్వర్యమున్న మిగుల సంపన్నుడును, దారిద్ర్యాదిక్షతిలేని వాడునగు మనుజుని గూడ బాగుగ ప్రలోభన మొనర్చి శత్రు, చోరాదుల ద్వారా మోసగింపజేసి దుఃఖము కలుగజేయుచున్నది.)

-- శ్రీ వశిష్ఠగీత

ఇక... అన్నట్లు you must have been tired by now after having read eight pages... ఇపుడు సమయం రాత్రి రెండు గంటలు కావస్తుంది, నీ అలసటను boreను పోగొట్టటానికి చిన్న joke చెప్పనా?!

హరికథాపితామహులు ఆదిభట్ల నారాయణదాసుగారు మంచి సమయస్ఫూర్తి కలవారు. ఆ కారణంచేతనే వారు చెప్పిన కథ ఎక్కడా fail అవటం జరగదు, జరగలేదు. ఒకసారి ఆయన ఒక ఊళ్ళో హరికథ చెబుతూంటే ముందు వరుసలో కూర్చున్న ఓ పెద్దమనిషి పెద్దగా ఆవలించాట్ట. అది గమనించిన దాసుగారు వెంటనే కథ ఆపి పిట్టకథ చెప్పటం మొదలుపెట్టి -

ప్రథమం ఆవలించటం,
ద్వితీయం కాళ్ళు చావటం,
తృతీయం తృళ్ళి పడటం,
చతుర్థం లేచిపోవటం.

అనేటప్పటికి, పాపం - ఆవలించిన ఆ పెద్దమనిషి, ఆవలించబోయే మరి కొందరు పెద్దమనుష్యులు బిక్కచచ్చిపోయారట.

Coming back to our metaphysical speculations —

The difference between the joy of concentration and the joy of meditation: concentrationలో కూడ (if successful) కొంత శారీరక, మానసిక శాంతి తాత్కాలికంగా లభిస్తుంది. అందుకు కారణం - mind ఎపుడూ అనేక విషయాలపై పదేపదే పరుగెత్తటం వల్ల చంచలంగా ఉండి, mental energies ఆ processలో waste అయి శారీరకంగా కూడ అలసట కలుగుతుంది. Concentration వల్ల అలాటి మనస్సును ఒక దగ్గర చేర్చటం వల్ల మనస్సుకు కాస్తంత విశ్రాంతి కలిగి energies waste కానట్లుంటుంది. పైగా ఆ విధంగా mindను concentrate చేసే ప్రక్రియలో భాగంగా breathingను regularize చేయటం వల్ల బాగా oxygen లభించి శారీరకంగా కూడా కాస్త relief కల్గుతుంది. But the problem here is - ఇలాటి concentrationలో mind is at rest by force, not voluntarily. తిరుగుతున్న పశువును కొయ్యకు కట్టివేయటం వల్ల chainతో తిరగటానికి వీలులేక ఒక దగ్గర పడి ఉంటుంది. కాసేపు గొలుసు వదలితే మళ్ళీ తిరగటానికి వెళుతుంది. ఆ విధంగా కట్టివేసినప్పటికీ, అక్కడే పడి ఉంటుంది కాబట్టి - ప్రక్క దొడ్లో మేయటం వల్ల తినే దెబ్బలను తాత్కాలికంగా తప్పించుకుని... కొద్ది పాటి క్షణిక ఆనందాన్ని పొందుతుంది. కాని మనసంతా

గడ్డిపైనే ఉంటుంది. So permanent restlessness. This is not so in meditation. Meditationలో విశ్రాంతి పొందే mind - మన యింటి పశువులాంటిది. గొలుసు వదలినా, ప్రక్క దొడ్లో గడ్డి ఉన్నా - అది మన ఇంట్లోనే ఉంటుంది. అలాటి పశువుకు లభించే శాంతి వేరు. So concentration must mature into meditation. ఇక్కడే art of mind control అవసరం. It must not be a forced control like the enforced saint-hood of Raju, in R.K. Narayan's *The Guide*. It must be voluntary control. Here mind does not go out, not because it is not allowed to go out, but because there is nothing outside to run after. This realization puts the fickle mind to rest. Thus the joy of concentration (where the mind is chained and so is at rest) and the joy of meditation (where the mind is voluntarily at rest and is involved in spiritually productive process) are totally different. The first one is not actually joy... it is just temporary eclipse of sorrow. The second one is the real joy, enriching your inner life. This alone gives you permanent peace. To show how vast is the difference between them and how they apparently look similar, I tell you a small story which you have not heard and read before.

★ ★ ★

అపి సంపూర్ణహృద్యార్థాః పశ్యాపి ప్రియవృత్తయః
తావజ్జయన్తి మామేతా భృఙ్గం చిత్రలతా ఇవ.

(చిత్రమందలి లత తుమ్మెదను ఆకర్షింపజాలనట్లు, దృఢవైరాగ్యయుక్తుడనగు నన్నిపుడు సమస్త మనోహర పదార్థ సహితములగు పంచేంద్రియ వృత్తులన్నియును గూడ జయింపజాలవు.)

-- శ్రీ వశిష్ఠగీత

Now the story! Or you need a joke before that?! Why should I disappoint you! Listen:

మహాకవి శ్రీశ్రీ గారు ఒకసారి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం స్నాతకోత్సవాలకు వచ్చినపుడు ఒక విద్యార్థి, ''కవి అంటే ఎవరండీ?'' అని శ్రీశ్రీని అడిగాడు. వెంటనే ఆయన తడుముకోకుండా, ''కష్టజీవికి అ చివర ఈ చివర ఉండి కాపు కాసే వాడే కవి'' అన్నారు. సభ అంతా హర్షధ్వానాలు. Now shall I proceed with my story!?

ఒక ఊళ్ళో ఇద్దరు స్నేహితులుండే వాళ్ళు. ఒక రోజు అందులో ఒకతను తన స్నేహితుని దగ్గరకు వెళ్ళి ఒక సంచిని ఇస్తూ - ''ఇందులో ఒక లక్షరూపాయలున్నాయి. నేను ఊరు వెళుతున్నాను. జాగ్రత్తగా ఉంచు. తిరిగి వచ్చి తీసుకుంటాను'' అని చెప్పి వెళ్ళిపోతాడు. ఆ రోజు రాత్రే ఆ friend, తన స్నేహితుడిచ్చిన రూపాయల bagను బీరువాలో భద్రంగా ఉంచి - దగ్గరి cityలో నడుస్తున్న 'శంకరాభరణం' సినిమా చూడటానికై వెళ్ళాడు. First show సినిమా చూసి ఇంటికి తిరిగి వచ్చే సరికి రాత్రి ఒంటి గంట అవుతుంది. వచ్చి చూసేసరికి ఇల్లంతా గుల్ల. దొంగలు పడ్డారు. స్నేహితుని డబ్బు, తన ఇంట్లోని ఒక బంగారు వస్తువు (necklace) పోయాయి. 'శంకరాభరణం' మత్తంతా వదలి 'శంకరా! ఆభరణం ఏదీ?!' అని అరవటం మొదలు పెట్టాడు. అతను కాస్త spiritual inclinations ఉన్న వ్యక్తి. అందువల్ల శంకరుని పేరు ఉచ్చరించగానే 'శివుని ఆజ్ఞ లేనిదే చీమైనా కదలదు' అన్న వాక్యం గుర్తుకొచ్చి కాస్త ఊరట చెందాడు. తన కర్మ వల్లనే అలా జరిగిందనుకుని మనస్సును control చేసుకున్నాడు. తన స్నేహితునికి కూడా తనపై ప్రేమ, నమ్మకం ఉన్నందువల్ల అర్థం చేసుకోగలడని ధైర్యంతో ఉన్నాడు. పైగా అతని friend cityలో పెద్ద factoryలు ఉన్న కోటీశ్వరుడు కాబట్టి ఒక లక్షరూపాయలు పోతే పెద్దగా బాధపడడని కూడా మనసుని సముదాయించుకున్నాడు. ఇక తన necklace విషయం పుట్టింటికెళ్ళిన భార్యకు ఎలాగో సర్దిచెప్పవచ్చు. ఆమెకు అతనంటే ఎంతో ప్రాణం. అందువల్ల కోపగించుకోదు... అయినా లోపల బాధగానే, భయంగానే ఉన్నాడు. కానీ ఎలాగో పై విధంగా మనసును సముదాయించి, అంతా విధిలీల, తానేమీ బాధ్యుడు కాదని భావిస్తూ, మనస్సును control చేసి బాధపడనట్లు బలవంతానైనా కాస్త శాంతంగానే ఉన్నాడు. ఆ విధంగా లభించిన శాంతి concentration వల్ల వచ్చింది. మనస్సును సముదాయించి బాధపడనట్లు - కట్టివేయటం వల్ల అలజడి చెందనట్లు నిశ్చల స్థితిలో ఉండి శాంతిని పొందింది... ఇంతటితో ఆగితే కథేముంది. ఇంకొంచెము ముందుకు వెళ్ళు. ఒక వారం రోజుల తర్వాత ఒక రోజు accidentalగా తన భార్యా, తన స్నేహితుడూ ఒకేసారి వచ్చారు. మళ్ళీ గుండె దిక్కు_దిక్కు_ మనసాగింది. విషయమంతా బాధపడుతూ వాళ్ళకు వివరించి జాలిగా చూశాడు. ఆ విషయం విని వాళ్ళు నవ్వటం మొదలు పెట్టారు. ఇతను ఇంకా అయోమయంలో పడ్డాడు. Tension పెరిగింది. విషయమేమిటని అతను బలవంతం చేశాడు. అపుడు

స్నేహితుడన్నాడు ''నీకు ఇచ్చిన బ్యాగ్‌లో లక్షరూపాయలు లేవు. పనికి రాని old letters ఉన్నాయి. Hurryలో రెండు బ్యాగ్‌లు ఒకేలా ఉన్నందు వల్ల money bag బదులుగా నీకు letters bag ఇచ్చాను. ఈ విషయం ఊరికి వెళ్ళాక తెలిసింది'' అన్నాడు. ఈ విషయం విన్నాక హృదయంలో ఆనందఝరీతరంగం కురంగంలా లేచింది. మెల్లగా భార్యవైపు చూశాడు. ''మన ఆభరణం కూడా పోలేదు. నేను ఊరెళ్ళేప్పుడు నాతో పాటు తీసుకెళ్ళాను. ఈ విషయం చెబితే తిడతారని చెప్పలేదు'' అని ఆమె అంది. అతని కన్నులు చెమ్మగిల్లాయి. కళ్ళలో ఆనందబాష్పాలు సుళ్ళు తిరుగుతున్నాయి. మనసంతా ఆనందం, శాంతి కప్పేసాయి. ఈ ఆనందం, ఈ శాంతి - meditation వల్ల వచ్చిన శాంతికీ, ఆనందానికి సమానం. మొదటి శాంతికి ఈ శాంతికి మధ్య, పైకి ఒకేలా ఉన్నా, ఎంత తేడా ఉందో చూడు. This is the peace arising from the realization of the fact that what you have lost is worth losing and what you have got is worth gaining. Transfer the same analogy to the worldly affairs. Meditationలో వచ్చే spiritual insight వల్ల mind automaticగా control అవుతుంది. Because it has no pastures to graze. So you need not struggle to control it. It is spontaneous control arising from spiritual insight that there is nothing to run about. Hitherto, out of ignorance it found the world attractive. So restless. Now rest comes, not from preventing the mind from running into the world, but from making it realize, beyond doubt, that what is apparently attractive is inherently repulsive. How to force this realization on the mind is the question which is beyond the scope of our present discussion. Now time does not permit.

In brief, this is the art of the 'Control of Mind'. First, we must know why the mind has - 'Out-going nature'. Next we must show it (mind) something which is more attractive than what is found outside or must prove that what is found outside is really repulsive. How to do so - is a totally different topic. For that also time does not permit us. మాతృగర్భంలో మనలను 'మాయి' కప్పి ఉంటుంది. బయటికి వచ్చిన తర్వాత 'మాయ' కప్పుతుంది. అందువల్ల అంతా అయోమయంగా ఉంటుంది. Thus we are all Duryodhanas in the Maya-Sabha of life. ఉన్నది లేనట్లుగాను, లేనిది ఉన్నట్లుగాను తోస్తుంది. సుఖమనే ద్వారాన్ని చూసి దాని వైపు పరుగెత్తే సరికి - తపీమని కష్టమనే గోడ తలను ఢీ కొంటుంది. మన పరిస్థితి అంతా సరిగ్గా మయసభలో దుర్యోధనుని లాగే ఉంటుంది. అజ్ఞానంతో

పొగరెక్కిన దుర్యోధనుని లాంటి వాళ్ళకు భగవంతుడనే మయుడు నిర్మించిన మయసభ ఈ జీవితం. అది ఎంత మయసభ అయినా ధర్మరాజులాంటి జ్ఞానులకు అది ఏ ఇబ్బందీ కల్గించదు. That is the spiritual significance of Mayasabha in Mahabharatha. As long as one does not understand this significance and enjoys only the beautiful story, one continues to be a Duryodhana and gets caught in that. Duryodhana must mature into Dharmaraja to avoid it. Not only that, for Dharmaraja, 'Mayasabha' is the source of pleasure. Thus for a 'Jnani'— life not only ceases to be a source of sorrow but also starts becoming an inexhaustible source of joy. Thus prison becomes playground.

★ ★ ★

*ఆపతత్సు యథాకాలం సుఖదుఃఖేష్వనారతమ్*
*నహృష్యతి గ్లాయతి యః సముక్త ఇతి కథ్యతే*

(కాలానుగుణ్యముగ సుఖదుఃఖములు నిరంతరము వచ్చిపడినప్పటికి ఎవడు సంతోషమునుగాని, దుఃఖమునుగాని పొందకుండునో, అట్టివాడు జీవన్ముక్తుడని చెప్పబడును)

-- *శ్రీ వశిష్ఠగీత*

★ ★ ★

సమయం... మెల్లగా మూడు గంటలు కావస్తోంది. చుట్టూరా చీకటి! Before day-break చీకటి మరీ దట్టంగా ఉంటుంది. Are you again tired?! If so, take a cup of coffee before you proceed further.

ఇప్పటి దాకా meditation గురించి వ్రాసింది చదివింతర్వాత మీకు ఒక అనుమానం రావచ్చు. కొంతమంది అంటూంటారు. Meditationలో mindను empty చేస్తారని. This is also true. Meditation is also the process of emptying the brain. దీన్ని గురించి కూడా పూర్తిగా రాయటం సాధ్యపడదు. మొదలే చెప్పాను. From every answer arise hundreds of other questions. ఇప్పటికే హన్మంతుని తోకలాగా 14 పేజీలకు ఉత్తరం పెరిగింది. ఇక మెల్లగా ముగించక పోతే నాకు కాకపోయినా, మీకే, ప్రమాదం కాకపోయినా ప్రమోదం

కాదు. ఇంకా వ్రాయాలంటే - concentrationకు కూడా ఇదివరకటి మానసిక పద్ధతులే కాక శారీరక పద్ధతులు కూడా ఉన్నాయి. కారణం for common man - mind is linked to body. So the control of the body and its surroundings is also essential. In a word, both mental and environmental climate must be created. ఇవన్నీ - ముఖాముఖీ కూర్చుని discuss చేస్తే తప్ప confusion అంతం కాదు. దశకంఠుని తలలు లాగా, తెగిన కొద్దీ - పుడుతూనే ఉంటాయి.

ప్రకృతిలో మనకు naturalగా concentrationను develop చేసే వస్తువులు కొన్ని ఉన్నాయి. అందువల్లనే మనకు అలాటి వస్తువుల నుండి mind automaticగా concentrationకు గురై శాంతిని అనుభవిస్తుంది. అందులో అతి ముఖ్యమైనవి love and beauty. 'అందం' - ఎలాంటి చంచలత్వానికి గురైన మనస్సునైనా తక్షణం లాక్కొని మనుష్యుల్ని ఏకాగ్రచిత్తుల్ని చేస్తుంది. Look at Tajmahal. You automatically develop concentration and feel intensely happy and forget every other thing in the world.

*రాణి (Mumtaj) విడిచిపోయె రాజు నొంటరిఁజేసి*
*రాజు (Shahjahan) విడిచిపోయె రాజ్యరమను*
*రాజ్యరమయు (Moghal empire) విడిచె రాజులఁబెక్కండ్ర*
*తాజి (Tajmahal) విడువలేదు రాజసంబు.*

-- జాషువ

ప్రణయమూర్తి అయిన ముంతాజ్ శరీర సౌందర్యం - ఎలాంటి విపత్కర పరిస్థితిలో నున్న షాజహాన్ను అయినా మంత్రముగ్ధుణ్ణి చేసి అతని మనస్సును ప్రపంచంలోని సర్వపదార్థాలనుండి మళ్ళించి తనపై లగ్నం చేసుకునేది. అందుకే అతనికి ఆ మత్తులో అంత ఆనందం, అంత శాంతి. కాబట్టి షాజహాన్‌కు concentration develop చేసుకోవటానికి - ముక్కు మూసుకుని ఏ breathing exercise చేయక్కరలేదు. ముంతాజ్ ముక్కు చాలు ఆ పని చేయటానికి. ఆమె 'విద్యుల్లతా విగ్రహ, శతపత్రేక్షణ, చంచరీకచికుర, చంద్రాస్య, చక్రస్తని, నవయౌవనవతి.' అందుకే ఆమె చనిపోయిన తర్వాత కూడా షాజహాన్ అంటాడు:

అరిపోవని నీదు శరీరశోభ
దీపమైనది కాళింది తిన్నియలకు

మంజులంబైన నీ సౌకుమార్యమెల్ల
పంచుకొన్నవి తన్నదీ పంకజములు.

-- జాషువ

అలాగే ప్రేమ కూడా అలాటి ఇంద్రజాలాన్నే మనస్సులపై ప్రసరింపజేసి - అప్రయత్నంగా concentrationను develop చేసి మన హృదయవీణాతంత్రుల్ని మీటి సంతోష సంగీతాన్ని వెలువరిస్తుంది. అందుకే poet, lover and lunatic ఒకే రకమైన ఉన్మాదస్థితిలో ఉంటారు. ఆ కారణం వల్లనే ప్రేమన్నా, అందమన్నా అందరూ అంతగా పడిచస్తారు. అలా చేయటంలో ఎలాంటి దోషమూ లేదు. ప్రేమకై ప్రాణాన్నైనా ఇవ్వటానికి సిద్ధపడతారు. అది మనుష్యుల మనస్సులపై కల్గించే మత్తు అలాంటిది మరి. ఆ స్థితిలో ఉన్నవారికి మనస్సు ఎలాంటి ఏకాగ్రతతో ఉంటుందంటే - ఇందిరాపార్కులో నీవు ప్రత్యక్షంగా చూడవచ్చు. అందులోనూ అతిపవిత్రమైన ప్రేమప్రభావం ఇంకా బలంగా ఉంటుంది.

''మాటల్లో తెలియపరచని ప్రేమ పవిత్రమయింది. దాచుకున్న హృదయపు చీకటిలో వజ్రాలమల్లే మెరుస్తుంది. తెలుసుకోవాలని జొరపడే కాంతిలో జాలి గొలుపుతో నల్లనై కనపడుతుంది.''

*''మబ్బుల మీద మబ్బులు కమ్ముకు వొస్తున్నాయి. చీకటి పడుతోంది. ప్రియా, నన్నొంటిగా ఈ తలుపు దగ్గర నిరీక్షణలో ఎందుకిట్లా వొదిలేశావు?''...*

*''నువ్వు పల్కకపోతే నీ మౌనంతో నా హృదయాన్ని నింపుకుని వోర్చుకుని ఊరుకుంటాను.''*

**— Look at one-point concentration!**

*నా స్వప్నాకాశంలో తేలే సంధ్యా మేఘానివి నువ్వు.*
*నా ప్రణయవాంఛలతో నీకు రూపమిచ్చి చిత్రించుకుంటాను.*
*నువ్వు నా దానివి. మదీయ నిరంతర స్వప్నచారిణీ. నువ్వు నా స్వంతం.*

... ... ...

*నా హృదయేశ్వరీ, కానన విహంగం నీ నేత్రాలలో, తన*
*ఆకాశాన్ని కనుగొన్నది.*
*ఉషస్సు నీ కళ్లలో ఉయ్యాల లూగుతోంది. నక్షత్రాలు వాటిలో*
*రాజ్య మేలుతున్నాయి.*

— see the intoxicated concentration!

*ప్రియా, ఇదంతా నిజంగా, నిజమేనా చెప్పు?...*
*ఈ కళ్ళలోంచి మెరుపులు మెరిసినప్పుడు నీ గుండెల్లోని నల్లని*
*మేఘాల్లో తుపాను రేగుతుందా?*

★ ★ ★

*నా పాదాల స్పర్శతో ధాత్రి వీణమల్లే పాటలతో కంపిస్తుందా?*
*నన్ను చూసి రాత్రి కళ్ళనుంచి హిమబిందువులు రాలతాయా?*

★ ★ ★

*నీకు నేను కనపడ్డప్పుడు, నీ అంతులేని కాంక్ష మృదువైన నా*
*మాటల్లో, కళ్ళలో, పెదిమల్లో, నా దీర్ఘకేశాల్లో, సంపూర్ణమైన*
*శాంతిని పొందిం దన్నమాట నిజమేనా?*
*ఈ అనంత తత్వమర్మం ఈ నా చిన్ని ఫాలం మీద రాసి*
*వుందన్నది నిజమేనా?*
*ప్రియా చెప్పు, ఇదంతా నిజమేనా, చెప్పు!*

-- టాగూర్, వనమాలి
(అనువాదం : చలం)

— Look at the concentrated concentration. Highly dense like black-hole, bordering on Platonic love.

అలాటి ప్రేమ మత్తులో వున్న ప్రియుడికి సర్వప్రపంచం ప్రియాంగన ఫాలంలో ప్రతిబింబిస్తుంది. అందుకే అట్టి వ్యక్తికై సర్వప్రపంచాన్ని వదులుకుని మరణానికైనా సిద్ధపడతాడు. ఆ స్థితిలో అతడి concentration పరాకాష్ఠకు చేరుతుంది. ప్రపంచంలో ఏదీ అతన్ని distract చేయజాలదు. అదొక అనిర్వచనీయానందం. It can only be experienced and not described. అందుకే ప్రేమలో పడ్డ లైలా, మజ్నూ..... ఇంకా ఇతర ప్రేమికుల పరిస్థితి అందరికీ అర్థం కాదు. ప్రేమ అర్థం కావాలంటే ప్రేమలో పడాలి. వేరే మార్గం లేదు. అంతెందుకు, పెళ్ళి చేసుకుని పిల్లల్ని కన్నప్పటికీ తొంభైతొమ్మిది శాతం వ్యక్తులకు - ప్రేమ మత్తంటే ఏమిటో, ఆ అనుభూతి అంటే ఏమిటో అసలు తెలియదు. అదెలా ఉంటుందంటే; ఓ కవి మాటల్లో :

— రమణీయ కవి
త్వా మంచిత భావాంచిత
రోచిః పుంజంబు వోలె రుచులూరింపన్

ఆ విధంగా ఆ అత్యుత్తమమైన concentration స్థాయికి తీసుకుపోగలిగే శక్తి ఉన్నందువల్లే - అందం, ప్రేమలకు అలాంటి ఆనందాన్ని కల్గించే శక్తి ఉంటుంది. అలాంటి ఆనందాన్ని కల్గించటానికి ముఖ్యకారణం — వాటి అనుభూతిలో మనస్సు ఏకాగ్రత పొందటం. అయితే అందానికి, ప్రేమకు అలాటి ఏకాగ్రతను కల్గించే గుణం ఎందుకుంది, and what are their limitations and side effects? (modern medicine లాగా వీటికి కూడా side effects ఉన్నాయి. కారణం doctor కావచ్చు. patient కావచ్చు.) - అన్న ప్రశ్నలు ఇక్కడ discuss చేయటం వీలుకాదేమో!

సమయం 3.30 A.M... కోడి కూతలు వినపడుతున్నాయి. ఇక్కడ Hyderabadలో కోళ్ళెక్కడ అని ఆశ్చర్యపోతున్నావు కదా! భాగ్యనగరంలో కోడికూతలంటే నీళ్ళ కొళాయి నీటి శబ్దం! నల్లా 3.30కు వస్తుంది ఒక గంటలో stop అవుతుంది. అందుకే మాకు ఉదయాన్నే మేల్కొలిపే కోడికూతలు అవే. కాలం కొవ్వొత్తిలా కరిగిపోతుంది. కాని గుండెల్లో రగులుకున్న భావారణ్యం మంటలు మాత్రం ఇంకా ఆరలేదు. ఇక fire-brigade వాళ్ళకు phone చేసైనా సరే త్వరగా ఆర్పివేయటానికి ప్రయత్నిస్తాను. కాని promise మాత్రం చేయను. Do you feel again tired? అయితే మనస్సుకు ఆహ్లాదం కల్గించే చిన్న ప్రేమ కవిత. This is written by one of the greatest poets India ever produced. Incidentally - this poem or poetic piece bears testimony to the limitations of the beauty, I discussed so far. But it does so in highly brief and condensed style. So try to unfold and unearth the hidden meaning.

ఆమె చేతులు పట్టుకుని ఆమెని నా రొమ్ముకి అదుముకుంటాను.
ఆమె లావణ్యంతో నా చేతుల్ని నింపుకోవాలని, ఆమె మధుర దరహాసాన్ని
ముద్దులతో
దోచుకోవాలని చూస్తాను.
కాని, ఆహో, ఎక్కడ వుందది? ఆకాశాన్నించి ఆ నీలాన్ని
వడకట్టడం ఎవరి తరం?

నేను సౌందర్యాన్ని పట్టుకోవాలని చూస్తాను. నన్ను
తప్పించుకుంటుంది. దేహం మాత్రం మిగులుతుంది,
నా చేతుల్లో.
ఏం చేత కాక, అలిసిపోయి, తిరిగి వస్తాను.
ఆత్మ మాత్రమే స్పృశించగల పుష్పాన్ని దేహంతో తాకడమెట్లా?

-- టాగూర్, వనమాలి
(అనువాదం : చలం)

ఎలా ఉంది కవిత?! ప్రకృతిలోని మానవనైజనిగూఢసత్యాలను తన గుప్పిట్లో ఎలా దాచుకుందో చూడు!

So, అందం, ప్రేమ అన్నవి మనస్సును ఏకాగ్రతలోకి నడిపించి, అందులోంచి ఉద్భవించే అమితానందంతో మనల్ని సర్వప్రపంచాన్ని త్యజించి, మరణాన్నే ధిక్కరించగల స్థాయికి తీసుకెళతాయి. కాని there are other types of beauty and love also, which are thousand times more powerful than these. They are *Divine Love* and *Divine Beauty* మామూలుగా దేహకాంతికి దాసులై, ప్రేమకు తన్మయత్వం చెంది - ప్రపంచాన్ని త్యజించి మృత్యువుకు ఎదురు నిలిస్తే - Divine Love and Divine Beauty వల్ల కలిగే concentration లోంచి జనించే ఆనందం వల్ల - వాళ్ళు దేన్ని త్యజించాలి, దేనికి భయపడాలి?! Divine Love, Divine Beauty అన్నవి heavily guarded central jails లాంటివి. అందులోకి పోయి వాటి మత్తులో చిక్కుకోవటమే తప్ప, బయటికి వచ్చే ప్రసక్తే లేదు. మామూలు ప్రేమ, మామూలు అందం Police Station లాంటివి. Easyగా తప్పించుకోవచ్చు లేదా bail పై రావచ్చు.

But not so with intoxicating *Divine Beauty* and wine of *Divine Love*!

సర్వప్రపంచాన్ని తృణీకరించటమా?!

ఆ పని చేయటానికి మామూలు స్త్రీ అందం చాలు! అందం కొరకు కీర్తి ప్రతిష్ఠలు, ధనాదులు, భోగాలు, ఆఖరికి రాజ్యాలు వదిలిన వాళ్ళు కూడా చరిత్రలో ఉన్నారు. అందుకు *Divine Beauty* అవసరం లేదు.

మృత్యువును ఎదిరించటమా?!

అందుకు ప్రేమికుల మధ్య గాఢమైన ప్రేమ చాలు. ప్రేమ కొరకై చనిపోయిన వాళ్ళు, చావటానికి సిద్ధపడ్డవాళ్ళు చాలా మంది ఉన్నారు. - అందుకు *Divine Love* అక్కరలేదు.

Physical Love, Physical Beauty లకే అంత శక్తి వుండి, అది దొరికిన వ్యక్తికే అంత గర్వం ఉంటే -- Divine Beauty and Divine Loveలకు ఎంత శక్తి ఉండాలి! అవి దొరికిన వ్యక్తి ఏంచేయాలి! ఎంత గర్వపడాలి! దేన్ని త్యజించాలి!

అలాంటి వ్యక్తి --

నోటితో అలా ఊదితే చాలు... ప్రళయఝుంఝూమారుతం ఉద్భవించి అందులో ఈ సర్వప్రపంచం - అందులోని అందాలు, భోగాలు, కీర్తి ప్రతిష్ఠలు, పదవులు, అపనిందలు, పొగడ్తలు... సన్మానాలు - అన్నింటితో సహా దూదిపింజలా తేలిపోతుంది. అందులో కొట్టుకుని గిలగిలలాడుతూ క్షణం ఆనందించి, మరో క్షణం దుఃఖపడే మనుష్యులను చూచి జ్ఞాని గలగలా నవ్వుతాడు.

*మృత్యువుని ధిక్కరించటం వదిలిపెట్టు!*

అతని ముగ్ధకోమలశ్వాస చాలు! నక్షత్రఖచితనభోమండలాన్ని చాపలా చుట్టిపడేయటానికి!

ఇపుడతడొక మహోన్నత హిమవన్నగము. ఆ పర్వతాన్ని లోకంలోని కీర్తి కదిలించలేదు. నిందాస్తుతు లనే తరంగాలు ఏమీ చేయలేవు. అపకీర్తి, తిట్లు, బీదరికం, దారిద్ర్యం, శారీరక బాధలు, ఆకలి దప్పులు, ప్రాపంచిక ప్రజలు అతన్ని గూర్చి అనుకునే మాటలు, శత్రువులు, ఈర్ష్య, ద్వేషం, బంధువులు, కుటుంబం - వాటి బాధలు - లాంటివన్నీ ఏమీ చేయజాలవు. అవన్నీ *'Gulliver's Travels'* లో పిగ్మీల దేశంలో Gulliverపై వేసే చిన్న చిన్న బాణాల్లాగుంటాయి. అలాగే కీర్తిప్రతిష్ఠలు, సర్వసౌఖ్యాలు, భోగాలు, సన్మానాలు, అందాలు, ఆనందాలు - అతనికి ధూళిరేణువుల్లాగా, అసలు అవి ఉన్నట్లే కనపడవు. - సూర్యకాంతిలో కొవ్వొత్తిలాగా! కోటి సూర్యగోళాల కాంతిలో నిరంతరం స్నానమాడే ఆ వ్యక్తికి కొవ్వొత్తిని present చేస్తే ఎలా ఉంటుంది. ఆధ్యాత్మికసుందరి ఒక్క క్రీగంటి చూపు చాలు - ప్రపంచంలోని అందాన్నంతా రాశీభూతమొనర్చి తయారు చేసారా అన్నట్లున్న మహాసౌందర్యభూయిష్ఠులైన మదవతులను సైతం - కురూపులుగా కన్పించేట్లు చేయడానికి!

అలాటి *Divine Love*ను, *Divine Beauty*ని స్వంతం చేసుకున్న వ్యక్తిని ఈ ప్రపంచంలోని అందమైన స్త్రీలు, ధనాదులు, పదవులు, పేరు ప్రతిష్ఠలు - ఎలా ఆకర్షించగలవు?... అవన్నీ అజ్ఞానులకు మహానిధులు కావచ్చు. ఒక గదిలో ఒక రతనాల సంచి, ఒక బియ్యం సంచి ఉన్నాయనుకో. అందులోకి ఒక ఎలుకను, ఒక రత్నాల వ్యాపారిని వదలివేస్తే వారేంచేస్తారు. ఎలుక బియ్యాన్ని తింటూ రత్నాలు తీసుకొనే వ్యాపారిని చూసి బహుశా అజ్ఞాని కాబోలు; బియ్యం విలువ తెలియదని నవ్వుతుంది. అప్పుడు జ్ఞాని ఏం చేస్తాడు.... I need not complete it. It is anybody's imagination. సరిగ్గా అలాంటి పరిస్థితే ఈ ప్రపంచంలో జ్ఞానులకు అజ్ఞానులకు మధ్య ఉంటుంది. అలాటి Divine Love and Beauty లభిస్తేనే meditation సాధ్యమౌతుంది. అలాటి Divine Love and Beauty లభించాలంటే meditation చేయాలి (not concentration). Looks like a paradox? Is it not!?

Thus *Meditation* is at once the cause and effect of Divine Love and Divine Beauty.

★ ★ ★

*అయం సోఽహమితి వ్యర్థ కల్పనాఽ సత్స్వరూపిణీ*
*అహంకారపిశాచేన కిమజ్ఞవదహం స్థితః.*

(ఈ పుత్రాదులు, ఆ ధనాదులు, ఈ దేహేంద్రియాదులు - ఈ మున్నగు వాని కల్పన యంతయు వ్యర్థమై అసద్రూపమై యున్నది. నేనీ అహంకారమను పిశాచముచే మోహితుడనై ఇంతకాలము అజ్ఞానివలె ఏల పడియున్నాను?)

-- *శ్రీ వశిష్ఠగీత*

★ ★ ★

ఈ Love, Beauty (either of woman or any other object in nature) తర్వాత మనకు spontaneousగా concentrationను కల్గించేది.... Art (కళ). అన్ని కళలు concentrationను develop చేస్తాయి. అందులో ముఖ్యమైనవి - Music, Poetry, Dance, Painting and Magic etc.

ఆ తర్వాత suspense... నవల్స్లో కాని, movieలో కాని లేదా జీవితంలో కాని మరి ఇంకే సంఘటనలో గాని - concentrationను develop చేసి ఆనందాన్ని

కల్గిస్తుంది. సారం లేని సరళ రేఖల్లోకాక, త్యజించి అద్భుతమైన వంపుల్లోనే, ఆ నిగూఢత్వంలోనే సంతోషం జ్వలిస్తుంది. గమ్మత్తుగా తిరిగే వంపుల్లో వుండే ఆనందం సరళ రేఖల్లో ఉండదు. అందుకే ప్రకృతిలో అందంగా వుండి ఆనందాన్ని కల్గించేవన్నీ వంపులున్నవే. వంపులున్న ఇంద్రధనుస్సు అందంగా ఉంటుంది. వంపులున్న స్త్రీ శరీరం పురుషుని కన్నా అందంగా వుంటుంది. ఆ స్త్రీ అందమైన కనుబొమ్మ కూడా వంకరే. నాట్యంలో వంపులు తిరిగే స్త్రీ శరీరమే - నాట్యానికి అందం. అంతెందుకు నాట్యమంతా శరీరం తిరిగే వంపుల మయం. రాగంలోనూ వంపులే ఆనందాన్ని కల్గిస్తాయి. అందంగా సాగే పాము నడక కూడా వంపుల మయమే. **Dome** కల్గించే అందం **flat**గా ఉన్న **roof** కల్గించదు. నెలవంక అందానికి, ముగ్ధ స్త్రీ పెదవి విరుపులోని మెరుపుకు కారణం వంపులే. అంతెందుకు - మనం నవ్వేపుడు కూడా పెదవులు వంకరగా తిరిగి అందాన్నిస్తాయి. సరళ రేఖలో ప్రయాణించే రహదారి ప్రయాణం కన్నా తిరుపతి కొండనెక్కి - వంకరగా మెలికలు తిరిగే రోడ్డుపై ప్రయాణించే బస్సులోనే ఆనందం ఎక్కువ. అంతెందుకు - మన భవిష్యత్తు కూడా మనకు తెలియనట్లు వంకరలతో **suspense**ను కల్గిస్తూ ఉంటుంది కాబట్టే - అందం. అదీ వంకరల కథ... వంకరల **list**... కపివరుని తోకలాగా ఇంకా చాలా వుంది. కాని ఇంతటితో చాలు. ఒక్క విషయం - 'వంకర' మనిషి బుద్ధిలో మాత్రం అందాన్నివ్వదు.

ఆ విధంగా ప్రకృతిలో సహజసిద్ధంగా మనిషిలో ఏకాగ్రతను రేకెత్తించే ముఖ్యమైన వాటిలో కొన్ని - అందం, ప్రేమ, కళలు, **suspense** మొ॥. అందుకే మనిషి వాటికొరకు తహతహలాడుతాడు. ఇదివరకే చెప్పినట్లు ఆధ్యాత్మిక జీవితంలో భగవంతుని ప్రేమపై, అతని అందంపై అవగాహన ఏర్పడితే - ఇవి ఏవీ కల్గించలేని - ఏకాగ్రతను మెరుపువేగంతో కల్గించి, మనలను అనంతఆనందతీరాలకు నెట్టుతాడు. అదొక బ్రహ్మానందం, **unalloyed one**. ఇదివరకటి భౌతిక ఆనందాలకు ఉండే విషాదచ్ఛాయ దానికుండదు. పైగా అది తైలధారలాగా **uninterrupted joy**. పైగా దాని **concentration** కూడా **(density)** చాలా ఎక్కువ. **Interrupted** గా ఉండే భౌతికానందంలో ఇవేవి ఉండవు. కాని అలాటి ఆధ్యాత్మిక అందాన్ని చూడాలంటే మన కళ్ళకుండే మాయ పొరను **discrimination** అనే **scalpel**తో చీల్చాలి...

★ ★ ★

నువ్వు!
దీపాన్ని ఆకాశాని కెత్తినప్పుడు
కాంతి నాముఖం మీద పడుతూంది. నువ్వు
నీడలో ఉండిపోతావు.
నేను నా హృదయంలోని ప్రేమ దీపికని
ఎత్తిపట్టినపుడు కాంతి నీ మీద పడుతుంది.
నీడలో నిలుచుండిపోతాను నేను.

-- టాగూర్, ఫలసేకరణ
(అనువాదం : చలం)

★ ★ ★

ఓ ఉదయం!
పూలవనంలో తామరాకులో పెట్టి, ఓ పూలమాలని
నాకిచ్చింది - ఓ అంధబాలిక.
దాన్ని నా మెళ్ళో వేసుకున్నాను. నా కళ్ళు
నీళ్ళతో నిండాయి.
నేనామెని ముద్దు పెట్టుకుని - "పువ్వులకి
మల్లేనే నీకూ చూపులేదు
నీ కాన్క ఎంత అందమైనదో నీకు తెలియదు అన్నాను."

-- టాగూర్, ఫలసేకరణ
(అనువాదం : చలం)

★ ★ ★

"ముంతాజ్" చనిపోయిన తర్వాత, దుఃఖజలధిలో మునిగిన షాజహాన్ హృదయ ఘోష:

పైనంబు సాగింపు మొయిలు తిన్నెలమీద
కనుపింపలేదు నీ కాలిజాడ
అరవిచ్చి మురిపించు మెరపుల తోటలో
మిట్టాడలేదు నీ మేని కాంతి
కొమరారు నిండు పున్నమ చందమామలో

భాసిల్లలేదు నీ హాసలవము
చరాచరంబైన సర్వ సర్వం సహా
వినిపింపలేదు నీ విమల వాక్కు.

ఏ రహస్య సరణి యే హరిత్తుల జాడ
నీ నిలింప రథము నిర్గమించె
నాదు నేత్రయుగళి నాట్యమాడెడు నిన్ను
నెట్లు దొంగిలించె నీశ్వరుండు.

జీవరత్నంబువగు నిన్ను స్వీకరించి;
వట్టి రతనాలు నాయింట వదలినాడు.

-- జాషువ

★ ★ ★

అందుకు ఆసక్తి, పరిశ్రమ, నైపుణ్యం కావాలి. అంతే. అదేమీ కష్టమైంది కాదు. కాని 'తపన' కావాలి. మనం జీవితంలో ఎన్నింటికో అహోరాత్రాలు తపిస్తాము. అందులో ఒక భాగంగా ఈ తపన కూడా చేర్చవచ్చు. ఈ తపన must be backed by unshakable faith. ఆ faith రావాలంటే - ఆ ఆనందాన్ని నేరుగా అనుభవించిన వాళ్ళ అనుభవం బాగా ధైర్యాన్ని కల్గిస్తుంది. మన ప్రయత్నంలో భాగంగా తిరిగి discriminationతో మాయ పొరను చీల్చాలి. ఇది కూడా మన faithను deepen చేస్తుంది.

అన్నింటికి మాయ పొరను చీల్చటం ముఖ్యం. For one must be a successful spiritual surgeon.

పొరతొలగదు, తెరతొలగదు
పొరలోపలి అంధకారమును చీల్చెడు నీ
పరలోక కాంతి సోకదు
పురుషోత్తమ! ఖడ్గమిమ్ము - పొరలన్ జీల్చన్!

-- ఆచార్య తిరుమల

- అని భగవంతుణ్ణే మొర పెట్టుకోవాలి.

అలాటి శక్తి కావాలన్నా మన 'తపన'తో బాటు భగవదనుగ్రహం కావాలి. 'తపన'తో If you walk towards God; God will run towards you.

*నా దరిద్రహృదయం*
*ఓ మూల ముడుచుకుని కూచున్నపుడు,*
*ప్రభూ, నా తలుపు పగల గొట్టి*
*రాజ లాంఛనాలతో ప్రవేశించు.*

-- ఠాగూర్

*మాయతో, దుమ్ముతో - కాంక్ష మనసుని గుడ్డి చేసినపుడు*
*ఓ పవిత్ర మూర్తీ, నిర్నిద్రేశ్వరా,*
*నీ ఉరుములతో మెరుపులతో కదలిరా!*

- అంటూ ఈశ్వరుణ్ణే వేడుకోవాలి!

*ఓరీ మూర్ఖా, నిన్ను నువ్వు*
*నీ భుజాలపైన మొయ్యాలనుకుంటున్నావా?*
*ఓరీ భిక్షుకా, నీ వాకిట్లో నువ్వే బిచ్చమెత్తుతావా?*
*భారాలన్నీ మోయ సమర్థుడైన ప్రభువు హస్తాలలో*
*సమస్తమూ వదలు*
*పశ్చాత్తాపంతో వెనక్కు చూడకు.*

-- *గీతాంజలి (9)*

- అంటూ Tagoreలా మనస్సును మందలించాలి.

భయము రోతపుట్టు వస్తువులు నరాలు
రక్త మాంసములు శిరః కపాల
పాత్ర, శల్య నాంత్ర మూత్రేంద్రియము లెంత
ఇష్టమయ్యె; తోలు కెంత మహిమ!

-- ఆచార్య తిరుమల

- అంటూ బాహ్యసౌందర్యం యొక్క అప్రయోజకత్వాన్ని మనస్సుకు అర్థం అయ్యేలా చెప్పాలి! అపుడది వాటికై ప్రాకులాడి మోసపోదు.

బ్రతుకు మూన్నాళ్ళ ముచ్చట, నేతల బాట,
*గాలి బుడగ, పై కెగిరిన గాలి పటము*

వెలుగు కొవ్వొత్తి, పాల పొంగు, లవణాబ్ధి,
ఎన్ని చెప్పుము చావంగ నెవ్వడోపు!

... ... ...

మృతియే నాపై ఛత్రము
మృతియే నా తోడు నీడ మృతి చుట్టంబౌ
మృతియే నా మూల ధనము
మృతికే నేనంకితమ్ము మృగధర హృదయా!

-- ఆచార్య తిరుమల

- అంటూ ప్రాపంచిక నశ్వరత్వాన్ని తెలియజేసి, తరుముకొస్తున్న మృత్యువును గూర్చి మనస్సును మేల్కొలిపి హెచ్చరించాలి.

-''బంధరహితమైన అనురాగమే ఈశ్వరుడు'' అంటారు కబీర్.

''వైరాగ్యంలోంచిమోక్షం నాకవసరం లేదు. సహస్ర ఆనందబంధాలతో స్వతంత్రం నన్నాలింగనం చేసుకుంటుంది.''

..''నా జ్ఞానేంద్రియాలను ఎన్నడూ మూయను. నా దృష్టిశ్రవణ స్పర్శానుభవాలు నీ ఆనందాన్ని తీసుకొచ్చి నాకిస్తాయి'' అంటారు టాగూర్.

ఈ మమతలలో, అనుభవాలలో ఈశ్వరుణ్ణి చూడగలిగితే, ఇదంతా ఈశ్వర ప్రేమలీలగా తీసుకోగలిగితే ఈ లోకపు -

''భ్రమలన్నీ ఆనంద హోరతులుగా మండిపోతాయి. వాంఛలన్నీ ప్రేమలో ఫలిస్తాయి''-

సమయం ప్రాతఃకాలం.... 4.30 గంటలు కావస్తుంది. ఉత్తరం అపుడే 23 పేజీలకు పెరిగింది.... ఈ letter చూస్తూంటే నేను B.Sc. Final yearలో ఉన్నపుడు జరిగిన ఒక సంఘటన గుర్తుకొస్తుంది. ఒక రోజు ఒక friendకు letter వ్రాయాలని ఖాళీగా ఉన్న రెండు వందల పేజీల note book మొదటి పేజీపై వ్రాయటం మొదలు పెట్టాను. అది అలా సాగుతూపోయి ఆ రెండు వందల పేజీల note book చివరి పేజీకి చేరింది. అప్పటికే కలం అరిగింది, కరం విరిగింది. ఆ note book ను Book Post ద్వారా పంపించాను. అది నేను ఇంతవరకు వ్రాసిన అతి పెద్ద ఉత్తరం. ఇపుడు అలాటి ప్రమాదం రావటానికి వీలు లేదు. కారణం - white papers అయిపోవచ్చాయి. మొదలు పెట్టేపుడు

పెన్ను నా చేతిలో ఉంటుంది. ఆ తర్వాత నేను పెన్ను చేతుల్లో ఉంటాను. నా చేతులు, మనస్సు - నా అదుపులో ఉండవు. అవి ఎపుడు ఉన్నాయి గనుక ఇపుడుంటాయి. అందుకే నాకీ అధోగతి. అందులో అల్పుల పరిస్థితి మరీ అధ్వాన్నంగా ఉంటుంది. -

*నీ విశాల భావ నిర్ఝర భూరుహ*
*శాఖ నుండి రాలి, జగతి యనెడు*
*వంక జలధిఁ బడిన పత్రమ్ము నేను, నా*
*పాటు గాంచర, వటపత్ర శాయి!*

-- *ఆచార్య తిరుమల*

Before drawing my letter to a close... I must spend one or two pages over one very... very... important topic. This topic is the one which has constantly been baffling even the best brains of the humanity, right from its inception. As time passed, it gathered more mass of confusion. This is the topic which is known to everyone but understood by none; this is the topic which everybody needs but nobody bothers to have it. It is the topic which crowns everyone, but everyone thinks that it drowns him or her. Without it life becomes zero, but many think that zero is enough to become a hero. You must be wondering what this topic is and your curiosity must probably have been rising like mercury on the barometer. Don't worry! I will tell you. But once again I remind you that this topic is incredibly important. So please read and read again carefully. Without that life will be like violin in the hands of one who cannot play it. So there will be no music. Before that make yourself comfortable; have a cup of coffee and take rest for a while.

లేదా గోడకు వ్రేలాడుతున్న బుద్ధభగవానుడి వంక చూడు. మనస్సు నిశ్చల స్థితికి వస్తుంది. ఆయన పెదవులపై గంభీరధీరనీరవప్రేమను దర్శించు. ఆయన నేత్రాల్లోని తుషారస్నాత శరత్ప్రభాత నక్షత్రతేజశ్శాంతిని స్పర్శించు.

Hope you are all right!

The topic which has created suspense so far is;

*The Gita : The snake infested house?*

A perplexing topic!? Yes! It is so.... It is so for many! Carefully follow! I very briefly... but with an eye on clarity and coherence... discuss.

The very word *the Gita* makes many run away. Catch anybody on the road and ask him what it is. First he looks amusingly at you and delivers half-an-hour lecture and ultimately says that it is a difficult book to be understood easily; it is full of technically confusing words. And you better don't read it at this stage. This is the kind of reply that you are likely to get. That will leave the impression that it is beyond the scope of the common man and it can never be put into practice. It is there--- only to be read, discussed and forgotten. This is what is understood by many about *the Gita*.

This happens to be so-- since many people are only theoretically acquainted with *the Gita* and they never succeed in enjoying it in real life. Now my attempt is to show-- how *the Gita* is simple, inherently clear and intrinsically interesting-- capable of being followed and understood even by the illiterate common man. First, clear from your head the cobwebs of confusion gathered from various lectures and books about *the Gita*. If there is one who is exposed to long series of lectures by some of our traditional teachers, still more will be his confusion. After one year exposure to such lectures, our head contains more 'gobar gas' than we had before we had been exposed to them. This is true even of eminent scholars. For instance-- Aldous Huxley, who needs no introduction, defines *the Gita* as the 'systematic spiritual statement of perennial philosophy of life.' Undoubtedly beautiful definition! But please honestly tell me-- did it really reduce your confusion? Has any common man understood it? They simply use sophisticated language and create confusion for us and for themselves. Remember in the world, 99% of the people are common men. Please bear in mind they are also human beings. Actually they need *the Gita* more than most of our great people.

Look at Ramakrishna Paramahamsa's simplicity of expression. Look at Kabir. Even a baby can understand them. They never use complicated words and deliver long, sterile lectures. That kind of biblical simplicity and directness and coherence-- spring only from direct experience, not from theoretical knowledge. That is why Ramakrishna Paramahamsa was simple and everybody understood him.

Now recapturing the thread of our main topic-- I once again want you to free yourself from the clutches of all pre-conceived notions about *the Gita*-- Now listen!

*The Gita* is the art of swimming in the sea of life, without getting sunk and eaten away by sharks.

భగవద్గీతను పిండి వడబోస్తే లభించే సారమంతా ఇంతే.

గీత : జీవనసంద్రంలో మునగకుండా, సొరచేపల చేతికి చిక్కకుండా - ఈదుతూ ఆనందించటం - ఎలాగ అన్న విషయాన్ని వివరించే పుస్తకం.

That is all. This is the definition and essence of *the Gita*. Now let us analyse... without confusion!

One boy is fascinated by the waters of the sea and he wants to play there. So he starts running into the sea. This is quite natural.

Now, stop that boy for a while and ask him where he is running. He says 'Into the sea'. You ask, 'why'. He will say to enjoy playing with the waves of the sea. And now ask him whether he knows swimming. Then he says 'No'. Tell him 'Don't you get sunk if you do not know swimming'. Instead of you enjoying the sea, sea will enjoy you. Then you don't enjoy but you will become the victim of enjoyment. It will be like a fly -- trying to suck honey and in turn getting sucked into it. It is like a police man, who has gone to catch the thief, getting caught by the thief.

Now the boy thinks for a while and says : 'Yes it is true! This never struck me. If I know swimming I can swim and enjoy the sea in a better way.'

Then he expresses the doubt. 'But who teaches me swimming? How to know it.' Tell him, 'There is a book for that.'

'A book teaching swimming? What is that? Where is that?'

'That is *the Gita*'

'What ?! *the Gita*!?'

'Yes, *the Gita*!'

"But people say *the Gita* is a book of confusion and pessimism."

"No, It is not a book of confusion, but it is a book which removes confusion, teaches you swimming! and makes you a better swimmer, so that you can enjoy it more than anybody else does."

Then the boy says : "You mean to say *the Gita*-- is not an escape from the life, as it was wrongly thought of.'

'Yes! You are perfectly true! Instead it is an escape into life, not from life. Not only that! It is an escape into life not for getting entrapped into life, but for getting enchanted by it.'

The boy raises his eyebrows and says 'Really so! Are you not trying to be funny!'

'Not at all, if you do not believe me, read the book and find out the truth for yourself. Have you forgotten the fact that Arjuna after listening to *the Gita* fought the battle triumphantly. He never ran away from battle field. Isn't it enough testimony to the efficiency of *the 'Gita'*? Thus *(the Gita)*-- 'గీత teaches 'ఈత.

Sea does not spare anyone who does not know swimming however great he or she may be--

Please try to understand these truths with emotional involvement. Unless you become emotionally one with me - the words lose much of their meaning. Words by themselves are dead. You must make them come alive by putting yourself into them. I ask you to be so cautious here because of the fact that 99% of the people do not recognize *the Gita's* real significance as they are too familiar with the technical words and their accompanying confusion-- may cause further confusion.

Now I want to concretize what I have said.

Mentally imagine a scene :

సాయం సమయం!

అస్తమిస్తున్న సూర్యుని బంగారుకిరణాలలో సముద్రసుందరి స్నానం చేస్తుంది. లేత ఎండలు సముద్రపు ఇసకల్లో ఆడుకుంటున్నాయి. ప్రపంచ జీవుల శోకంలాగా చీకటి భూమ్యాకాశాలు ఆవరిస్తుంది. ఒక జాలరివాడు భుజాల వరకు నీళ్ళలో దిగి వల వేసి నిల్చున్నాడు. అలసిన కంటిపైన వాలే రెప్పల వలె సముద్రంపైన మూసుకొస్తోంది నల్లని ఆకాశం.

అంతలో దూరాన్నుండి ఓ ధనికుడు దర్జాగా కారు దిగి సముద్రం వైపు వస్తున్నాడు. అతనికి ఇరువైపులా రక్షకభటులు, సేవకులు. అతడు మెల్లగా - సముద్రసుందరి అందానికి పరవశించిపోతూ, ఆమె కురుల అలలతో ఆడుకోవటానికి నీటిలో అడుగు వేశాడు.

జాలరి అటువైపు చూశాడు.

ఏం జరుగుతుందో చూద్దామని. ఒక్కొక్కటే ఆకాశంలో నక్షత్రాలు తొంగి చూస్తున్నాయి.

''బాబుగారు! - ఎక్కడికి వెడుతున్నారు? మీకు ఈతవచ్చా!? అన్నాడు జాలరి.

''సముద్రంలో ఆడుకోవటానికి ఈత ఎందుకు? నేను బాగా ధనవంతుణ్ణి.

అందం ఉంది. అందమైన భార్య ఉంది. ప్రముఖరాజకీయనేతలు నన్ను రక్షించటానికి ఉన్నారు. చిటిక వేస్తే - తలలు వంచుకుని చుట్టూమూగే సేవకులున్నారు. సున్నితమైన కూతురి చేతికి కలలో సూది గుచ్చుకున్నా అమెరికా తీసుకెళ్ళి **operation** చేయించగలను. అలాంటి నాకు ఈతరాకపోతే ఏం? అవసరమైతే సముద్రంలోని నీరంతా **engine** పెట్టి ఖాళీ చేయించగలను?'' అంటూ నీళ్ళలోకి ఆనందంతో - ప్రవేశించాడు - ఆ ధనికుడు.

జాలరి జాలిగా చూశాడు. ఆకాశంలో సంధ్యారాగరంజిత మేఘ శకలాలు - శతాబ్దాల చక్రభ్రమణంలో మనిషి కలలలా తేలుతున్నాయి. జాలరి గాలానికి తగులుకోబోతూన్న చేపలపై దృష్టికేంద్రీకరించాడు.

ఎక్కడో గలగలా శబ్దం! ఒక ఆనంద కెరటం జాలరి హృదయతీరాన్ని తాకింది. జాలరి తలెత్తి చూశాడు. దూరాన ఒక చిన్న అబ్బాయి... కడలి కెరటాలపై తేలుతూ ఆడుతున్నాడు. అతడెవరో ప్రపంచానికి తెలియదు. ప్రపంచమేమిటో అతనికి తెలియదు. అతడెవ్వరినీ పట్టించుకోడు. ఎవ్వరూ అతడిని పట్టించుకోరు. అందమైన అలలపై ఆనందంతో స్వారి చేయటం తప్ప వేరే పని చేయడు. అందరూ భయపడే ఆ సముద్రంతో, అందరూ ఈర్ష్యపడేలా ఆడుతున్నాడు.

... ఆకసంలో అమృతపుజల్లు కురిపిస్తూ తారకలు ఒక్కొక్కటే నవ్వుతున్నాయి.

జాలరి ధనికుడు వెళ్ళిన దిశగా చూశాడు.

హేమంతం శిశిరంలో లీనమైంది. చెట్లు ఆకులు రాలుస్తున్నాయి. ధనికుని జాడ లేదు. జాలరి లేత హృదయపు అగాధంలో అవ్యక్త బాధాస్రవంతి హోరుమంది.

... ... ...

అంతలో మళ్ళీ ఎక్కడో సవ్వడి. జాలరి ఇంటి మొగవుపట్టడానికి ఉద్యుక్తుడవుతున్నాడు.

ఒక వ్యక్తి చిరునవ్వుల రవ్వలు రాలుస్తూ రత్నాకరుడివైపు వస్తున్నాడు. జాలరి నయనాల్లో ఆశ్చర్యం. ఇంతగా చీకటి ఆవరిస్తూన్న సమయంలో అతనికేం పని ఇక్కడ. పైగా - తన సహస్రబాహువులు చాపి సముద్రుడు ఘోషిస్తున్నాడు. ఏమిటీ వెర్రి ధైర్యం.

ఆ వ్యక్తి మెడలో దండలు. పొగడ్తల వర్షం కురుస్తోంది. అందరూ చేతులెత్తి జయజయ ధ్వానాలు చేస్తున్నారు.

''ఎవరు బాబూ తమరు?'' అన్నాడు జాలరి.

అతడు నవ్వాడు! ఆ నవ్వులో దర్పం! హేళన! తిరస్కారం! అంతలో ప్రశ్నా వ్యక్తి అన్నాడు - ''అతడు గొప్ప రచయిత. సముద్రం గురించి, అందులో ఈదటం - ఎలాగ అన్న విషయం గురించి ఎన్నో పుస్తకాలు రాశాడు. అంతర్జాతీయ స్థాయిలో ఎంతో పేరు, ప్రతిష్ఠ గడించాడు. ఎన్నో బిరుదులు, సన్మానాలు అందుకున్నాడు!''

జాలరి వలలోంచి ఒక చేపపిల్ల తప్పించుకుని సముద్రంలోకి దూకింది. ఆ వ్యక్తి చేపను చూశాడు. ''ఆ చేప ఈత ఎలా నేర్చుకుంద''ని ప్రశ్నించాడు. ''నిన్న మీరు వ్రాసిన పుస్తకం చదివి నేర్చుకుంది'' అన్నాడు జాలరి.

యుగారంభంనుండి ఆవరించిన మనిషి అజ్ఞానంలా చీకటి వ్యాపిస్తోంది. చంద్రుడు మాసిపోయి మసిబట్టిన లాంతరు లాగున్నాడు. ఆ మసక వెలుతుర్లో - సముద్రపు ఒడ్డున ఈలలు వేస్తూ చలిగాలి వీస్తూ ఉంది. నురగలు కక్కుతూ కెరటాలు దూకుతున్నాయి.

''బాబుగారు, తమకు ఈత కొట్టటం వచ్చా?'' అన్నాడు జాలరి.

''రాదు'' అన్నాడు. ''అయినా నా కవసరం లేదు. సముద్రపు లోతులే గాదు, ఈత గురించి కూడా అన్ని విషయాలు నాకు కరతలామలకం'' అన్నాడతను.

''మీకు ఎన్ని వచ్చినా మీ కరాలకు సముద్రంపై సంతకాలు చేయటం రాకపోతే ...!'' జాలరి మాటలు మధ్యలో ఆగిపోయాయి. దూరాన కుర్రాడి కేరింతల ధ్వని. ఇద్దరూ అతడి వైపు చూశారు. అంతటి చీకట్లో కూడ నిర్భయంగా కడలికెరటాల్లో ఊగుతున్నాడు. కడలిసుందరి తన గుండెల్లోని నిగూఢ రహస్యాలనేవో - ఆ కుర్రాడి చెవుల్లో గుసగుస లాడుతూ చెబుతూంది.

తన శీతకరాళవలయాలతో రాత్రి విషసర్పం ఆకాశాన్ని చుట్టుకుంటూంది. ఆ వ్యక్తి సముద్రాకర్షణకు లోనవుతున్నాడు. ''ఈ విశ్వపు తోటల్లో వికసించిన చుక్కల్లో విహరించే వేదాంతిని నేను'' అంటూ కడలి కెరటాల్లోకి అడుగులు వేస్తున్నాడు.

జాలరి గుండెల్లో గుసగుసలు.

''జీవితమయసభలో ఎండమావులు చూచి నీరనుకుని పరుగులెత్తినట్లు, సుఖమనుకుని దుఃఖంవైపు పరుగులిడుతాము. మన మనస్సుకు తోచిందంతా వాస్తవం కాదు. గాలిని బట్టి మబ్బులకు రూపాలు వస్తున్నట్లు, పరిస్థితులను బట్టి మనస్సుకు రూపం వస్తుంటుంది. కనుక దానికి తోచే భావాలు సాధారణంగా

భ్రాంతులు! జీవనసత్యం ఎప్పుడూ దానికి అతీతంగానే ఉంటుంది. అనుభవమే దాన్ని వలవేసి పట్టుకోవాలి.''

జాలరి తన వలలోని చేపల వైపు తృప్తిగా చూశాడు.

కడలి కౌగిలిలోకి వెళ్ళిన ఆ వ్యక్తి తిరిగి రాలేదు. ఆమె - 'ఈత' నేర్చుకున్న వ్యక్తిని తప్ప ఇంకెవ్వరినీ - తన గులాబీరేకుల్లాంటి బుగ్గలను ముద్దిడుకోవటానికి అనుమతించదన్న విషయం ఆ వ్యక్తికి తెలియదు కాబోలు. దూరాన కుర్రాడిని చూస్తున్నాడు జాలరి.

మహనీయ మానస సరసిలో కేరింతలు కొడుతూ తిరిగే వినిర్మల రాజహంసలా- సముద్రసుందరి అధరసుధాకెరటాలపై నాట్య మాడుతున్నాడు.

మెల్లగా నక్షత్రబాలలు ఒకదానివెంబడి ఒకటి ఆకాశంలోకి చేరాయి. కిలకిలా నవ్వుతున్నాయి. ఆ నవ్వుల వెల్గులో జాలరి ఇంటి వైపు దారి తీశాడు.

★ ★ ★

అనన్తానీహ దుఃఖాని సుఖం తృణలవోపమమ్
నాతః సుఖేషు బధ్నీయాద్దృష్టిం దుఃఖాను బన్ధిషు.

(ఈ ప్రపంచమున దుఃఖములు అనంతములు; సుఖములు గడ్డిపోచంత; కాబట్టి దుఃఖముతో గూడుకొనిన ఈ సంసారికసుఖములందు దృష్టి నుంచరాదు).

-- శ్రీ వశిష్ఠగీత

★ ★ ★

So in simple terms -- *the Gita* is not the book of confusion. It simply teaches the art of swimming. ఇక్కడ ఇంకొక్క విషయం జాగ్రత్తగా గుర్తుంచుకోవాలి. This house of *the Gita* consists of two King Cobras, always hissing, ready to bite. Most of the people are afraid of these snakes and so they don't want to touch *the Gita*. The snakes are *Desirelessness* and *Detachment*. Try to follow cautiously. Now you are walking on razor's edge. The very mention of the words *detachment* and *desirelessness* make many run away, since it is impossible, for any human being to develop them. Even Mahatmas tried and failed. So nobody wants to talk about them. It is humanly impossible to develop them. Please think over carefully. Our growth is the result of our desire, our joys are the result of our attachment. You love your mother and that gives you joy. Can

you develop detachment towards these? If I ask you to do so, you will throw *the Gita* into the Ganges. Man's entire existence rests on desire. You have desire - to eat, to love, to marry, to study, to get a good job, to love your son, to enjoy. Can you imagine your existence without this? No?-- Only a dead body can do like that! Then why should *the Gita* teach such sterile philosophy which no human being can follow? Even Gandhiji had desire to get Independence and also had deep attachment to his wife. In Hyderabad also a friend of mine, who is highly educated secretly confessed that he never understood those words and said 'it is attachment and desire that drive me on to my goal and make me enthusiastic. If I don't have the desire to achieve something. I cannot study also.' Detachment even to 'the result', (though not to 'the action') is very difficult to practise. Then why do these two snakes, raising their hoods spit venom? Does *the Gita* have any meaning to the common man? ... say... a farmer in the field, a barber, a merchant, a fisherman, a washerman, house-wife, a sweeper etc.? In what way does *the Gita* help them? Take *the Gita* and tell them that they can find *desirelessness* and *detachment* in it and that the desires are the source of trouble. They cannot make out anything if you utter the words like - భక్తి యోగ, జ్ఞాన యోగ, etc. - confusion in their heads gets intensified.

These are the snakes which are responsible for making many not to touch *the Gita*.

Now take an introspective voyage into your own psyche-- and tell me with your hand on your heart-- Is it really possible to experience the states of desirelessness and detachment at least partially?

As for me I cannot do so. Did Vivekananda experience desirelessness? Actually his heart was burning with desire to go to Chicago and spread Vedanta. Then what is this sound and fury about these snakes?!

This is exactly the reason why all the people describe *the Gita* as the snake infested house. On top of all these, another word it utters is - 'మోక్ష' (Salvation) This word is the head of the department of confusion. The man shudders at the very mention of that word since it promises you the joy in the other world, taking all your joy now.

In a word-- for all of us *the Gita* has become the thief of our pleasure. Why was Krishna so ignorant?

It is exactly here that *the Gita* has been misinterpreted or not interpreted properly. The great scholars and many enforced-saints failed to grasp the essence of it. Thus they turned the spiritually surcharged words like *desirelessness, detachment* and *salvation* into terrifying snakes. Thus *the Gita* in the hands of these pseudo-interpreters lost its vitality and its sting.

This is due to the fact that these people get the knowledge of *the Gita* through the books. They never experience it and hence the confusion and trouble. A man, like Ramakrishna, who experienced it, never created confusion. His words never created confusion. Even the baby could understand. Such simplicity and directness spring only from experience.

...Now I slowly drag you into the very essence of *the Gita* in its true form. You may come across many shocking statements. So be extra-careful. And I try to remove all the distortions and impossibilities about *desirelessness* and *detachment*.

> *The Gita is not a book of* ***desirelessness!***
> *But it is a book of* ***desires!***
> *It asks you to develop desires!*
> *It never asks you to put an end to desires.*

...Now are you not shocked when you hear this!? But this is the real truth about *the Gita*. Try to slowly recover from the shock. I clarify the doubts that have started now assaulting you. Remember Krishna was never cruel enough to take away your desires. He is after all there to create your pleasure.

Now follow carefully :

*Desirelessness does not mean disappearance of desires or annihilation of desires.*

*Desirelessness = desires 'minus' the undesirable consequences*

If you have desires and can prevent yourself from being affected by harmful effects arising out of desires you are experiencing the state of desirelessness. Now tell me-- is your pleasure intensified or reduced?. You are now more pleasant because-- you not only have the desires and their joys but also free from their detrimental effects. After all, anything in the world has harmful effects also,

apart from useful ones. For instance, gas-stove cooks for you very quickly by reducing your strain. That way it is very useful and we are happy about it. But sometimes it may catch fire or explode. Now if you are taught how to use gas-stove properly and how to avoid bad consequences arising out of its usage, is not your joy doubled? This is exactly what Krishna does in *the Gita* when he teaches 'desirelessness'. Desirelessness means-- not taking away the gas-stove but to teach you how to use it properly-- without harmful consequences. The word *'lessness'*-- in *'Desirelessness'* refers -- not to desire but to the detrimental consequences of desires. Thus desirelessness is the art of avoiding harmful consequences of desires. So Krishna does not object to our having desires or increasing them. You can happily do it but one condition he puts is -- see that they do not give rise to bad consequence (since desires also have that nature). How to do so -- is taught in *the Gita* when he speaks of *desirelessness.*. Now tell me-- does anybody dislike *the Gita?* Now it is a joy to read. Everybody loves to purchase and read right now-since it increases their joy and removes their sorrow. So you can perfectly have the desire to become I.A.S. Officer, to marry, to love, to earn money, name and fame -- but in the process of doing so you must take necessary care -- to see that no bad consequences arise from these desires. This is Krishna's condition. This is for our good only! See how kind Krishna is!

So *the Gita* is not a thief of pleasure but a policeman of pleasure. It preserves our pleasure and also increases it. Now it has a meaning-- for a barber, a farmer, a merchant, a house wife. Anybody can read it and increase her or his joy. Now nobody hates it. Even if you try to hate it you cannot hate it.

Follow carefully:

Please tell me -- what did Arjuna do after having been taught *the Gita?* Did he leave the desire to fight? Or did he fight? Strictly speaking -- earlier he did not have the desire to fight-- now *the Gita* teaching developed in Arjuna the desire to fight. Thus when it did not take away any desires from Arjuna who directly heard it, why should it take them away from us? This is how *the Gita* is to be understood; *the Gita* simply taught Arjuna the technique of avoiding bad consequences of the desire (battle).

Thus desirelessness, is not an escape from desire but an escape into the desire with the capacity to neutralize the bad consequences.

Now-- what are those bad consequences, how do they arise?, how to neutralize them?-- all these are taught in *the Gita* when it deals with *desirelessness.*

Now no time to discuss all these. So I postpone it to our personal meeting.

I once again repeat-- *the Gita* is not an escape from life but into life and desirelessness is not a snake but a peacock. It thrills you and increases your joy.

Please shout this truth from the housetops of Ananthapur so that people love *the Gita* and are not afraid of it. Theoretical knowledge of traditional teaching does not give you correct insight. Only experience does so.

Now apply the same thing to detachment also.

*Detachment = Attachment 'minus' the detrimental consequences of Attachment.*

All that I have told about 'desirelessness' holds good here also. Detachment simply teaches you how to avoid bad consequences of attachment and thus increases your pleasure. So it is also not a snake, but a peacock. Thus these two save you from getting sunk in sorrow. Thus 'Desirelessness' and 'Detachment' are the two life-belts of the swimmer who swims in the sea of life. This is how *the Gita* is to be understood in its true light.

Time does not permit me to discuss the other important words -- like self-surrender, steadfast wisdom (స్థిర ప్రజ్ఞత).

For heaven's sake when you talk of *the Gita* to any man, please don't utter the words -- like జ్ఞాన యోగ, భక్తి యోగ etc. They do not mean anything to him. They are for specialists not for the common man who is also a human being. They confuse both you and him. The whole of *the Gita's* essence lies in four words. *They are :*

***Desirelessness,***
***Detachment,***
***Steadfast wisdom,***
***Total self-surrender***

If you understand these you understand whole of *the Gita*. You need not read any శ్లోక (sloka). These are simple enough to be understood by anyone. Unnecessarily the interpreters make them difficult. Follow carefully : I wanted to spend sometime on the word

"Salvation' also but time does not allow me. Once again follow carefully:

*The Gita* is the chariot. Its four wheels are : steadfast wisdom -- desirelessness, detachment -- total self-surrender. Follow the order also. Desirelessness and detachment must be guarded on either side by steadfast wisdom and total self-surrender. Then only, their existence is possible. Same is the case with ధర్మ, అర్థ, కామ, మోక్ష. The two worldly things అర్థ and కామ -- must be guarded by ధర్మ and మోక్ష. Then only they yield satisfactory results. Now this chariot of four wheels is drawn by none other than కృష్ణ, and its destination is unalloyed, uninterrupted spiritual bliss. This is all about *the Gita*. అలాంటి chariotలో కూర్చుని ప్రయాణిస్తున్న మనకు ఎలాంటి ఆనందం కల్గుతుందో ఊహించు.

So reading *the Gita* is like, sitting on the chariot of *the Gita*, with four wheels and being driven by Krishna towards spiritual bliss. I once again sum up *the Gita* into a paragraph.

*The Gita is the art of swimming in the sea of life without getting sunk and eaten away by the sharks in it. Desirelessness and detachment are the two lifebelts of the swimmer i.e., man.*

*Desirelessness does not mean non-existence of desires but desires minus the undesirable consequences of it. Similarly detachment does not mean non-existence of attachment. It means Attachment minus its detrimental consequences.* Thus *the Gita* is not a house, haunted by the snakes; but is a house adorned by the delightful dance of the peacocks and so it delights us also. It is not a highway robber who robs us of our pleasure but it heightens our joy. Thus it has got meaning for every one in the society and is understood even by the baby. *It is not a book of confusion but of clarity. It is not an escape from life but into life.* Thus *the Gita* is a bewitching bride, a dancing daffodil, a full-blown lotus throwing ravishing smiles at you, and not a hissing cobra.

*The Gita* can be compared to a chariot of four wheels, namely, steadfast wisdom, desirelessness, detachment, total self-surrender. The flag hoisted on the top of the chariot stands for "self-control'. That is why, it is in the hands of Hanuman who symbolizes self-control. It is drawn by two galloping horses called fearlessness and perpetual smile and is driven by the charioteer Krishna towards the

destination of unalloyed and uninterrupted spiritual bliss. So if we sit in such a chariot called *the Gita* our journey of life will be safe. -- This is all that one can say about *the Gita*. And all the rest of technical words in that are nothing but confusion-creating-mechanisms for the common man.

People like, Ramakrishna, Kabir, Tukaram, Meera, Nanak etc. never confused you. What they said was direct, simple, clear and coherent since they experienced *the Gita* and never read it in a theoretical sense.

One who does not know swimming, however great he may be and whatever things he may possess and whatever office he may hold *is bound to get sunk* in the surging waves of the sea of life. The only way to play on the sea of life is to learn '*ఈత*' (swimming) which is taught by '*గీత*' *(The Gita)*.

In a word-- *the Gita* is not a *Ghost* but is our *Host*. We are all guests in the God's garden called *life* and *the Gita* is our host there. And whoever denies the hospitality extended by the host will give up his ghost (psychologically). This is the most important point for a man to remember and this can be understood by everyone who takes an introspective voyage into inner life.

...సూర్యోదయమై పోయింది. ఉషస్సు తన కాంతి కిరణాల వలను ధరాతలంపై విసురుతోంది. రాత్రంతా నిద్రలేనందు వల్ల - పైగా దాదాపు ఇరవై రోజుల నుండి రోజూ మూడు గంటలు కన్నా ఎక్కువ నిద్ర లభించనందువల్ల - కనురెప్పలు ధరాతలాన్ని మోస్తున్నంత భారంగా వాలిపోతున్నాయి. వేళ్ళలో శక్తి సన్నగిల్లింది. ఇక ఏమీ రాయలేమని మొండికేస్తున్నాయి. మెదడు కూడా పని చేయనని మొరాయిస్తోంది. అందువల్ల ఒక గంట నుండి - నేను వ్రాసే వాక్యాల్లో కూడ పట్టు సన్నగిల్లుతూంది. వ్రేళ్ళ కొనల్లోంచి అప్రయత్నంగా జారుతున్న భావాల్ని పొడిపొడి మాటల్లో విసురుతున్నాను. అందుకే letter మెల్లగా ఇలా అస్తవ్యస్తంగా తయారయింది. ఇంకా ఏవేవో వ్రాసి మిమ్మల్ని విరామం లేకుండా విసుగు తీరాల వెంబడి తరమాలని ఉన్నా - చేతగాక ముగించటం మొదలు పెడుతున్నాను.

అన్నట్లు మన కబుర్లలో 'అమ్మ'ను మరిచాను. మాయ అంటే ఇదే సుమా! 'అమ్మ'ను మరవటమే అజ్ఞానం. ఆమె అన్ని విధాలా ఆరోగ్యంగా ఉందనుకుంటాను.

ఆమెకు నేనేం చెప్పగలను??!

ఏ పని లేకుండా ఆకాశంలో తిరుగాడే శరన్మేఘశకలాన్ని!!

నేనేం సలహా ఇవ్వగలను.

వెన్నెలకి మెరుగునిచ్చే వెలుగుని, గాలికి సుమపునిచ్చే మార్దవాన్ని, పరిమళానికి మాధుర్యాన్నిచ్చే మమతని - తన గుండెల నిండా నింపుకుని, ఇతరులకు పంచి పెట్టుతున్న ఆమెకేం చెప్పగలను!

అలాటి వ్యక్తి గర్భంలోంచి కాక, హృదయంలోంచి జన్మించిన మీకు, రక్తబంధాన్ని మించిన రాగబంధంతో పరస్పరం అల్లుకు పోయిన మీకు - నేనేం చెప్పగలను! నా దగ్గరేముంది?

> *నా జీవితమొక శ్మశానవాటిక*
> *అది కటిక చీకటి కంటి కాటుక*

- అంటూ రోజూ నన్ను గూర్చి నేనే వాపోతుంటాను.

రాత్రి కన్నది కలకాదు నాకు. ఈ పగటి జీవితమే కలైనట్లు తిరుగాడే నేను - జీవిత నగ్నసత్యాలను నేనేం వివరించగలను.

**If man enjoys life - it is comedy**
**If life enjoys man - it is tragedy**

**I belong to the second category. The trouble with life is, it takes a life-time to understand how to live.**

'అమ్మ' - అన్నివిధాలా జీవితాన్ని ఆచరణలో అర్థం చేసుకున్న వ్యక్తి! నిద్రించే శిశువు పెదిమలపై దోబూచులాడుతుండే చిరునవ్వు లాంటి పవిత్రమైన ఆమె మోములో చిందాడే మమతల నీడలు వాకెంతో ప్రమోదాన్ని, ప్రహర్షాన్ని కల్గించాయి.

అలాంటి వ్యక్తికి - నేనేమైనా చెప్తే - గులాబీపువ్వుకు, గులాబి అత్తరును బహూకరించినట్లుంటుంది.

యశోద - కృష్ణునితో ఇలా అంటుంది :

''ఏమియ్యను నీకు కృష్ణా! నా కోసం ఏమి దాచి పెట్టావని నీ చిన్ని చేతులు జాపి అడిగితే - నా ఐశ్వర్యగర్వమంతా నశించి బికారినై బైటపడతాను.

ఆనందాన్ని ప్రపంచానికి పంచిపెట్టే నువ్వు నా ముందు బిచ్చమెత్తితే ఏమిచ్చి ఆనందాన్ని కల్పించగలను!... నన్ను కరుణించి తల్లిగా ఏరుకున్నావుగాని, నేను ఏమివ్వగలను కృష్ణా!''

నన్ను కృష్ణునిగా భావించి, అమ్మను యశోదగా ఊహించి - యశోదకు బదులుగా కృష్ణుడే పై మాటలను యశోదతో అంటే ఎలా ఉంటుందో ఊహించు. నేను అమ్మ కేదైనా చెప్తే సరిగ్గా అలాగే ఉంటుంది.

దగ్గరిగా !

మనలో మాట! అమ్మకు చెప్పకేం!

ఆకాశానికి అందాన్ని కాంతిని ప్రసాదించేదేమిటి?! ఇంకేమిటి వెన్నెల... నక్షత్రాలు కూడ. వెన్నెల కరువైన గగనానికి, నక్షత్రాలు ఎన్ని ఉండి కాంతిని వెదజల్లుతూన్నా, వెలితే! వెన్నెల్లో నక్షత్రాలు ఎక్కువగా కన్పడవు. చీకటిరాత్రిలో చాలా నక్షత్రాలుంటాయి. అవన్నీ ఎక్కడి నుంచి వస్తాయో తెలుసా! ఒకసారి నాకే తెలియక గగనాన్నే అడిగాను. అది అంది కదా! 'నేను పోగొట్టుకున్న నా చంద్రుడు కోటి ముక్కలై నా కొరకు నక్షత్రాలుగా రాలుతున్నాడు' అని -

భార్యకు భర్త, భర్తకు భార్య - జీవన గగనంలో - చంద్రుడిలాగ. ఆ చంద్రుడు లేని రాత్రిలో - బిడ్డలు, బంధువులు, స్నేహితులు, ఆత్మీయులు - లాంటి నక్షత్ర కాంతిలో అమ్మ ఓదార్పు పొందుతూంది. అవన్నీ ఎన్ని ఉన్నా - ఆమె మనస్సంతా - చంద్రుడిపైనే. ఆ వెలితి అలాగే ఉంటుంది.

ఇంకా దగ్గరిగా!

మరొక్క మాట... ఇది కూడ అమ్మకు చెప్పకేం!

చంద్రుడు, నక్షత్రాలు ఉన్నపుడు ఆనందించి పరవశించే ఆ ఆకాశం, చంద్రుడు లేనపుడు - అలమటించే ఆ గగనం - సూర్యోదయం అయిన తర్వాత - శశిని, తారకలను - అన్నింటినీ మరచి - ప్రభాతకాంతిలో దేదీప్యమానంగా వెలుగుతూ - అందరినీ మరిచి పోతుందెందుకో! అసలు - వాళ్ళంతా లేరన్న భావనయే ఉండదు. ప్రభాకరుని తేజస్సు అలాంటిది కాబోలు. ఇదివరకు తన్ను పరవశింపజేసే తన చంద్రుడు కూడా, సూర్యుడి వల్ల, అతని దగ్గర ఉన్న కాంతిని అరువు తెచ్చుకొనే వెలిగేవాడు - అన్న సత్యం గగనానికి తెలిసింది కాబోలు. అందుకే సూర్యుని రాకతో అలాంటి మధుర భావన, ఆ ఆనందం. అందుకే చంద్రుడు లేని బాధ ఏ మాత్రం లేదు. పైగా ఎంతో ఆనందాన్ని అనుభవిస్తుంది.

చంద్రుడు లాంటి - భర్తను, లేదా భార్యను భగవంతుడు మనకు అర్థంకాని అతీత కారణంగా తన దగ్గరకు తీసుకెళ్ళినపుడు - చీకటిలాంటి మన మానస గగనంలో - మన చంద్రుణ్ణి తీసికెళ్ళిన ఆ భగవంతుడిలాటి సూర్యుణ్ణే - సాక్షాత్కరింప జేస్తే - అతనిలోనే చంద్రుణ్ణేగాక - ఇంకా ... ఎన్నో, ఏమో, ఏవో విద్యుత్కాంతులు దర్శించి, స్పర్శించి పరవశించవచ్చు. అందుకు - మనం చేయవలసిందల్లా - భూగోళంలాంటి మన గుండెను సూర్యుడి వైపు త్రిప్పటమే!

సూర్యుడెప్పుడూ అక్కడే - కాంతిని వెదజల్లటానికి ready గా ఉంటాడు!

ఈ విషయం అమ్మకు తెలియదనా నీ భ్రమ!

అన్నీ తెలుసు! పసిపిల్లల గులాబిరెక్కల లాంటి పెదవుల్లోంచి తడబడుతూ జారిపడే పదాలను ఏరు కోవటం -- ఆమె కొక ఆనందం! అదొక సరదా!

.. ఇక ముగిస్తాను. ఇక మిమ్మల్ని.... చూశావా! sentence కూడా complete చేయలేకపోతున్నాను. 'అమ్మ'కు చివరగా ఒక్క విషయం! ఆమె మానసికగగనంలో సూర్యోదయకాంతి కోటికిరణాలను వెదజల్లుగాక! అయినా బాగా అర్థం చేసుకున్న భగవంతుడు మనలను బాధిస్తాడా? అర్థంకాక మన భ్రమ గాని ! ఏ తల్లి అయినా శిశువును బాధిస్తుందా!?

*తన కుడి స్తనం నించి తల్లి తీసినపుడు*
*శిశువు ఏడుస్తుంది*
*కాని మరుక్షణమే ఎడమస్తనంలో*
*ఓదార్పు పొందుతుందా లేదా!*

**-- *టాగూర్, గీతాంజలి (95)***

★ ★ ★

*మనోమణ్డూకకే వ్యర్థమియన్తం కాలమద్యయా*
*భ్రమన్త్యా భువనం క్షిప్రం కిం సమాపాదితం త్వయా!*

(ఓ మనస్సను మండూకమా! (కప్పా!) వ్యర్థముగ ఇంతకాలము నీవీ ప్రపంచమున గ్రుడ్డిగ సంచరించుచూ తుదకు ఏమి పొందగలిగితివి.)

-- *శ్రీ వశిష్ఠగీత*

★ ★ ★

నా గురించి వ్రాయువలసింది ఏమీ లేదు. చీకటి శిథిలాలయంలో కాపురముంటున్నాను. ఎపుడో ఒకసారి తళుక్కున మెరసే మెరుపు కాంతి నన్ను మరింత అంధుడిగా చేస్తుంది.

I.A.S. కై బాగా prepare కండి! No despair! భవిష్యత్తు పెనుభూతంగా ఊహించి జలదరించటం కంటే ఊర్వశిగా తలచి మురిసి పోవడం సబబేమో!

పాపం చేస్తామన్న భావనతో కుమిలి పోవడంకంటే పుణ్యం చేస్తామన్న ఆశతో ఉండి పోవటం ఉచితమేమో!

నిన్ను ముద్దుగా 'అమ్మ' - 'రామూ' అంటూ పిలుస్తుందనుకుంటాను. కాబట్టి మా 'రాము', 'మారాము' చేయక - విచారశివధనుర్భంగం కావించి, సంతోషసీతనే స్వయంవరింపబడాలి. అశాంతి పరశురాముని ఏ ఆర్భాటాలకీ భయపడకూడదు.

విజ్ఞానసుగంధాలు వినూత్నంగా వెదజల్లే విచ్చుకున్న విరజాజి విగతరూపిణే, విగతకేశిని కావటం విధికైనా(?) ఇష్టముంటుందా?

భవిష్యత్తులోని ఆనందాలన్నీ మనవి కావాలని నా మనవి. మన జీవితాలు సుందర సుకుమార నాగకన్య లాస్యంలా, పంచేంద్రియాలను ఉన్మాదంతో నింపే నవలావణ్యవతిలా, మురళీమోహన రవళిలా, మమతల మతాబాల ఉషస్సులో కాంతిజలపాతంలా, శాంతికపోతంలా ఉండాలని నా ఆశ... ఆకాంక్ష.

నా 'ఉత్తా 'రాలను జాగ్రత్తగా ఉంచగలవని మనవి... నీవెపుడైనా Hyderabad వచ్చేపుడు తిరిగి ఒకసారి ఈ ఉత్తరాన్ని తీసుకరాగలవు. నీకు ఇచ్చి పెళ్ళి చేసిన ఈ లేఖాలతాంగిపై నాకింక హక్కేమిటి అని అనుమానమా!!!

> *అత్తవారింట సకల భాగ్యంబులున్న*
> *మగని మీదటఁ దన కెంత మక్కువున్న*
> *నాడుఁ బుట్టువు పుట్టింటి కాస పడును*
> *గావున సుభద్ర యొక తీరుగాఁగ నుండె.*

-- చేమకూర వేంకటకవి, విజయ విలాసము

నా మేధోగర్భాన్ని చీల్చుకుని - తొమ్మిది నెలలు కాకపోయినా తొమ్మిది గంటలు మోసాను - బయటికి వచ్చిన, నా పుత్రిక నీకెంత భార్య అయినా అపుడపుడు పుట్టింటికి రావటం అసహజం కాదేమో!

మీ Hyderabad ప్రయాణం - నాకెంతో ఆనందాన్ని కల్గించింది. నా కృతజ్ఞతలు.

How lovingly my wife and I cherish and recall frequently the time we spent in your cheerful and illuminating presence. We felt- - we were birds of the same nest pecking at each other's feathers to the tune of the same song.

Though it is a long time since you left... memories of it are still lingering in my eyes; my dreams of you have not been satisfied with the short stay which fleeted away much too soon. I wanted to sit with you for long hours and have a heart to heart intercourse.

*After Slaughtering a million stars, a dawn is born.*

**-- Iqbal**

ఎంతగా రావాలని మనస్సు తహతహలాడినా అక్కడకు రాలేని... ఇప్పుడే రాలేని... నా అసహాయతకు - క్షంతవ్యుణ్ణి! అందుకు కారణాలను 'శివారెడ్డి' వివరిస్తాడు! నేను ఏ promiseను నిలబెట్టుకున్నానని, ఇది మాత్రం నిలబెట్టుకోగలను. As I once told you -- my life is a heap of broken promises, crushed hopes and crucified dreams. మన్నించ వీలవుతుందనుకుంటాను.

ఇంకేం వ్రాయను!

మీ ప్రేమానురాగాలు తీగలుగా సాగి నన్ను చుట్టేసుకుని సంతోష తరంగి తాంతరంగుణ్ణి చేస్తున్నాయి.

కాలేజీకి వెళ్లే సమయం కావస్తూంది. మెల్లగా ముగించి ready అవుతాను. ఉత్తరం ఇంత ఆలస్యంగా వ్రాయటానికి కూడా కారణాలను - శివారెడ్డి వివరిస్తాడు. మరొకసారి క్షంతవ్యుణ్ణి!

దూరాలు దాటి మీ ద్వారాలు మీటలేకపోయినా, మీ ఆకారాలెప్పుడూ నామనో ప్రాకారంలో మెదలుతాయి. నా కనురెప్పల మాటున భద్రంగా నిలుస్తాయి.

చెల్లాయి - రాజశ్రీకి నా ప్రేమాశీస్సులు.

అమ్మకు - నమస్సులు. నీకు మరొక్కమారు శుభాకాంక్షలు -

మిమ్మల్ని సాధ్యమయినంత తొందర్లో చూడగలనని భావిస్తున్నాను.

ఉత్తరంలో చాలా తప్పులు దొర్లి ఉంటాయి. మన్నించ ప్రార్థన.

అంతదూరాన్నుంచి ఎంతో ఆప్యాయతతో ఇక్కడికి వచ్చి రెండు రోజులు గడిపిన మీకు ప్రతిగా నేనేమివ్వగలను? - మదీయహృదయకుసుమవినిర్గత సంతోషసౌరభ పరిమళమ్ములు తప్ప! గుండె నిండా నిండిన కృతజ్ఞత తప్ప నా దగ్గరేమీ లేదు... మీకివ్వటానికి!

Please remember the following lines:

1. "Live like a hermit and work like a horse."
2. "Be wise and appear to be otherwise to the world."
3. ''చెట్టు పైకి ప్రాకేటపుడు - పువ్వులను పట్టుకొని
   ప్రాకటానికి ప్రయత్నించకు. కొమ్మలను పట్టుకో.
   పూర్తిగా ప్రాకిన తర్వాత పువ్వులను ఏరుకుని ఆనందించు.''

ముద్దుగా అల్లరి చేసే కృష్ణుడితో యశోద :

"నా రొమ్ముకి తలనానించి, వొళ్ళోకూచుని కళ్ళల్లోకి ప్రేమతో నన్నంతా తినెయ్యాలన్నట్టు చూసేప్పుడుకూడా, నీ దృష్టి ఎక్కడో వుంటుంది.

... ... ...

"పక్కన వుండమని, కృష్ణా! అని నాదగ్గిరకి తీసుకోవాలని ఎంతో ఆశతో పిలిస్తే, కళ్ళన్నా నావేపు తిప్పక ఎక్కడినుంచో 'ఊ' అంటావు. పూర్వజన్మ స్మృతులా!

బలవంతంగా నీ మనసుని ఎక్కణ్ణించో లాక్కొచ్చి నావేపు చూస్తావు.

ఎవరితో లీనమైవుంటుంది? ఎవరివెంట తిరుగుతో వుంటుంది."

... ... ...

"ఎవరు నువ్వు, కృష్ణా!"

... ... ...

"నీ అల్లరి చూపులు, ముద్దు మాటలు, నా వొళ్ళో గంతులూ చూడకుండా బతగ్గలనా?"

... ... ...

"గొల్లది బుగ్గలు సాగదీసిందని నా కుచ్చిళ్ళలో మొహం దాచుకుని దొంగ ఏడుపులు ఏడుస్తావా?

నువ్వే నా ఇంటో నడయాడుతో వుంటే నాకు రాజ్యాలు వొద్దు, ఐశ్వర్యాలు వొద్దు, లోకంముందు గొప్పలూ వద్దు, నా పనికిమాలిన దురాశలుగాని!"

... ... ...

"తన స్తన్యమేకాదు తన రక్తం తన ప్రాణం తన ద్వేషం నీ ఒక్క గుక్కకి సమర్పించిన పూతన ఎంత ధన్యురాలా అనిపిస్తుంది."

"నా వెన్న తినేందుకే నీకు ఆకలి!
నన్ను కావలించుకునేందుకనే నీకు భయం!
నా కళ్ళలోకి చూడ్డానికనే నీకు సందేహాలు!
నా గుండెని పట్టడానికి నీకు కన్నీళ్ళు"

... ... ...

"నాకేం తృప్తి లేదు కృష్ణా!
నీ తల్లిని కావటం నాకేం తృప్తిగా లేదు.
నీ కెంత సేవచేసీ, ముద్దుచూపీ, నిన్ను దగ్గిరిగా చేసుకోలేక పోతున్నాను.

*నీ అందం కాదు, నీ ..ముకావు, నీ గోముకాదు -*

*ఇవేంకాదు - ఏదో నీలో - నిన్ను చూసినప్పుడల్లా, నాలోంచి నాగుండెల్ని పిండుతుంది. ఏవిధంగానూ సఫలంగాని నీమీది కాంక్ష రాత్రులూ, పగలూ నన్ను నిలవనీక కాలుస్తుంది.''*

... ... ...

*''నిన్ను ఒక్క నిమిషం నిదానంగా చూచి ఆనందిద్దామంటే నా వాతకావటంలేదు కృష్ణా!*

*ఉన్నంతసేపూ ఆటలలో, గంతులలో అల్లరితో పాటలతో నా కళ్ళు చెదరకొడతావు!*

*నువ్వు నిదానంగా నుంచున్నా నాట్యం చేస్తున్నట్టే వుంటుంది నీ రూపు!''*

... ... ...

*''మరీ ఇంత అల్లరేమిటి కృష్ణా!*

*తెల్లారి లేస్తేసరి, నువ్వు తెచ్చే గొడవలతోనే సరిపోతోంది కద నా బతుకు. ఏనిమిషానా నిన్ను ఏమరి వుండకండా అయింది.*

*ఎవరేం చెప్పినా, అబద్ధమంటావు.*

*ఏమెరగనంటావు.*

*ఎవరిమాట నమ్మను? ఇందర్ని ఎట్లా కాదుపొమ్మనను?*

*గట్టిగా నిలేసి అడిగితే, చుట్టూ చూసి ''నేను అబద్ధమూనా! వీరందరు నిజమూనా! వెర్రి తల్లీ'' అని నన్ను తబ్బిబ్బు చేస్తావు.''*

... ... ...

*''నేనొక్కణ్ణే నిజం. ఈ అబద్ధాలన్నీ కల్పించేది వాళ్ళు'' అని నువ్వంటే, నేనూ అట్లానే అనుకుంటాను.*

*వాళ్ళందరూ నాకెవరు? వాళ్ళ నిజంకన్న, నా కృష్ణుడి అబద్ధమే నా కెక్కువ నిజం అనిపిస్తుంది.''*

**-- చలం, యశోదా గీతాలు**

★ ★ ★

నేను చుక్కాని వొదలినప్పుడు
దాన్ని నీ చేతుల్లోకి తీసుకునే సమయమయిందని
నాకు తెలుసు

నేను చెయ్యవలసిందేదో ఎట్లానూ జరుగుతుంది
ఈ పెనుగులాట వ్యర్థం!

-- టాగూర్, గీతాంజలి (99)

★ ★ ★

పద్మంలోని శతపత్రాలు వికసించకుండా
ఎన్నటికీ అట్లాగే ముకుళించి వుండవనీ,
నళిన గర్భాంతరాళంలో దాగిన
మధువు బయలుపడి తీరుతుందనీ
నాకు నిశ్చయంగా తెలుసు.

-- టాగూర్, గీతాంజలి (98)

★ ★ ★

దివసాస్తే మహాన్తస్తే సంపదస్తాః క్రియాశ్రితాః
సర్వం స్మృతిపథం యాతం యామో వయమపీక్షణాత్

(ఆ వైభవముతో గూడిన దినములు, ఆ సంపదలు, ఆ క్రియలు అన్నియు గడచిపోయి ఇపుడు స్మరణ మాత్రములాయెను. ఇక మనము గూడ క్షణములో వెడలనున్నాము.)

-- శ్రీ వశిష్ఠగీత

★ ★ ★

నేను వృథాగా నడిపిన కాలాన్ని తలచుకుని
వదిలేనిరోజుల్లో సోమరిగా చింతించాను.
కాని కాలం ఎన్నడూ వృథా కాదు
ప్రభూ, నా జీవితంలో ప్రతిక్షణాన్నీ
నువ్వు నీ చేతుల్లోకి తీసుకున్నావు.

-- టాగూర్, గీతాంజలి (98)

మీ యెద తోటలో విరబూసిన ప్రత్యుత్తర ప్రసూన పరిమళాలను మోసికొని వచ్చే ఉత్తరానికై నిరీక్షణాజ్యోతిని రెండు చేతులా పట్టుకుని ఎదురు చూడటంలో తప్పులేదనుకుంటాను.

- ఎప్పుడూ, మీ స్మృతిపథంలో అడుగులు వేయాలని
కాంక్షిస్తూ ... మీ ఉత్తరముఖచంద్రునికై చకోరిలా ఎదురుచూసే....

మీ
శ్రీరామ్

# 30

30.4.1991,
Nizamabad.

చెల్లాయిలు

సుజాత ... గీత ... ఉమల కు ...

చిరమంగళ శుభాకాంక్షలతో ...

> నీవు నన్ను అనంతంగా సృష్టించావు. అది నీ విలాసం. తాకితే చాలు, పగిలిపోయే యీ పాత్రికను నీవు మాటి మాటికి ఖాళీ చేసి మళ్ళీ కొత్త జీవితంతో నింపుతూ ఉంటావు. ఈ చిన్ని వేణువును ఊదుతూ కొండలూ కోనలూ తిరుగుతూ ఉంటావు. నిత్య నూతనమైన మధుర గీతాలు ఆలపిస్తావు. నీ మృదుల కరాల అమృత స్పర్శ సోకితే చాలు, నా చిన్నారి గుండెలో ఆనందం పరుగులు తీస్తుంది, ఏవో మాటలు నాలో పెల్లుబుకుతాయి.
>
> -- టాగూర్

పదం - వాక్యాన్ని నడిపిస్తుంది.

పాదం - మనకు నడకను నేర్పుతుంది.

నాదం - సంగీత స్రవంతికి నాట్యం నేర్పుతుంది.

వేదం - మన జీవన వాక్యాన్ని మహాకావ్యంగా మారుస్తుంది.

నా జీవితంలో ఈ 'నాలుగూ' ఈ మధ్య నత్తనడకలా కదుల్తున్నాయి. అందుకే అన్నిట్లో నేను ఆలస్యం. ఉత్తరాలను రాయటంలోనూ, జీవన గగనం - రాత్రిళ్ళు రాల్చే నక్షత్ర రతనాలు ఏరుకోవటంలోనూ... పైగా ఈ ధరాతలంపై జీవిత మృతకాయాన్ని లాగుతూ కలిగే అలసట, సోమరితనం పాడే సుమధుర రాగాలకు

అలవాటు పడ్డ మనస్సు, కదలటానికి నిరాకరించే కాళ్ళు, నిస్సత్తువ వల్ల ఏమీ చేయలేని చేతులు, అలసిపోతూ, అంతరంగంలోకి జారిపోతూ మూతబడే కళ్ళు, ఏమీ ఆలోచించలేని మొద్దుబారిన మెదడు — ఇవన్నీ నాపై ఒక్కసారి 'దండ' - యాత్ర చేశాయి. అది 'దండం'తో చేసే యాత్రనో, లేదా 'దండల'తో చేసే యాత్రనో తెలియటం లేదు.

- ఈ అన్ని కారణాలవల్ల అనుకోని ఇంత ఆలస్యం. బహుశః మీరు ఈ అన్నయ్యను మన్నించే పరిస్థితిలో లేరనుకుంటాను. మీరంతా మరోసారి మీ మమతల సిల్కు దారాలతో మీ మనోవృక్షానికి నన్ను బంధించి - చిరునవ్వుల కొరడాలను - ఆలస్యానికి శిక్షగా - ఝుళిపించవలసిందే. మీకు ఇప్పటిదాకా ఉత్తరం రాయలేకపోయినా -- నా మనోతీరంలో - సాగరతీరపు అందాలను తిలకిస్తూ - ఆడుతూ ఉన్నట్లు - మీరు ఎపుడూ నా మనోనేత్రంలో అగుపడుతూ ఉంటారు. దూరాన ఉన్నా - మీరు విసరే ఆప్యాయతల ఆణిముత్యాలు నా దోసిలిలో పడుతూనే ఉన్నాయి. మీ హృదయ మృదంగ మమతల ధ్వనులు నా చెవిని చేరుతూనే ఉన్నాయి. మళ్ళీ అక్కడికి రావాలని చేసిన ప్రయత్నాలన్నీ ఫలించలేదు. తీరిక లేనివానికి తిరుపతెందుకు అన్నట్లుంది నా పరిస్థితి. May రెండవ వారంలో అక్కడికి రావటానికి ప్రయత్నిస్తాను.

అక్కడి విశేషాలేమిటి? అంతా బాగున్నారనుకుంటాను. నాన్నగారు ఎలా ఉన్నారు. ఇక్కడి విశేషాలేమీ లేవు. ప్రస్తుతం మా పిల్లల Annual exams. కూడ పూర్తి కావటం వల్ల అందరూ ఊరికి వెళ్ళారు. అందువల్ల ఒంటరిగానే ఉన్నాను. ఏదో పుస్తకం చదవటం, ఎవరైనా friends వస్తే మాట్లాడటం, ఏవైనా మంచి పాటలు వినటం, చిన్న పిల్లలతో ఆడుకోవటం.... ఇలాటి పనులతో పగలంతా కాలక్షేపం. రాత్రి అయేసరికి house-topకి వెళ్ళటం, armchairలో కూర్చుని వెన్నెల్లో అర్ధరాత్రి తడుస్తూ, అందంగా అమాయకంగా ఆకాశంలో కదలే చంద్రుణ్ణి చూస్తూ కాలం గడపటం; మిలమిలా మెరిసే నక్షత్రాలు మౌనంగా, మత్తుగా చెవుల్లో గుసగుసలాడే విశ్వరహస్యాలను వినటం; వెండి దారాల్లా, దూది పింజల్లా తేలుతూ పోయే మేఘాలను; అపుడపుడు వాటివెనక్కి దాక్కుంటూ ఆటలాడుకునే చంద్రుడు... ..వీటన్నింటిని పారవశ్యంతో చూస్తూ మైమరచిపోవటం... ఇవీ నేను సాధారణంగా చేసే పనులు. ప్రపంచంలో ఎవ్వరూ లేరనుకుని, ఒంటరిగా, ఏకాంతంగా - హరిత మైదానాలు, హసిత ఉద్యానాలు, రమణీయ సంధ్యలు, శరన్నవరాత్రులు - ఇలాటి

ప్రకృతి అందాలను తిలకించటం ఎంతో సరదా. శిశువు, ప్రకృతి, స్త్రీ (Child, Nature and Woman) - ఇవి విశ్వ రహస్యాల్ని విప్పి చెప్పే పరికరాలు.

Child, nature and woman when properly analyzed, - are the powerful keys to unlock Cosmic mysteries. If one knows the art of observing these three - there is no need for the Gita, the Vedas, and the Upanishads. A baby or a boy is a moving Bhagavad Gita; one can read Veda in a woman; nature is a never-ending Upanishad.

అందుకే పిల్లల్తో ఆడుతూ, ప్రకృతిని పరిశీలిస్తూ, ఆనందిస్తూ కాలం గడపటమంటే సరదా. ఉషోదయ కాంతిలో తడుస్తూ, ప్రత్యూష సమీరంలో తలూపు కొబ్బరి చెట్టును చూస్తూ చలం అంటాడు:

*నడి ఎండలో చేతులు జాచి*
*నాట్యం చేసే కొబ్బరి చెట్టుకి*
*తన ఎత్తునించి వూడిపడేపాపని కాపాడ్డానికి*
*పీచుదిళ్ళ చొక్కాలల్లడం ఎవరు నేర్పారు?*

*-- చలం (సుధ)*

మీలాగా ఆధ్యాత్మిక విషయాల్లో ఆసక్తి గల వ్యక్తుల్తో వెన్నెల రాత్రుల్లో విశ్వరహస్యాల్ని గూర్చి ముచ్చటిస్తూ కాలం గడపటం ఎంతో బావుంటుంది. Mayలో తిరుపతికి వచ్చినపుడు - వీలైతే - అలా చేయవచ్చు. గీతారాజుగారు క్రితం letterలో చాలా ఆధ్యాత్మిక ప్రశ్నలు వేశారు. అవన్నీ చాలా లోతైనవి. పైగా బాగా discuss చేయవలసినవి. అందుకని ఉత్తరంలో గాక, అక్కడికి వచ్చినపుడు discuss చేస్తేనే బాగుంటుందనుకుంటాను. ఉత్తరంలో వాటి గురించి రాయటం మొదలుపెడితే - It may run into a book. అందుకని ఆ పనిని Mayలో Tirupati వచ్చేదాకా postpone చేద్దాము. ఈలోగా ఇంకేమైనా నేను answer చేయగల్గిన ప్రశ్నలున్నా లేదా నేను తీర్చగల్గిన doubts ఏమైనా ఉన్నా gather చేసి ఉంచండి.

ఇంకా అక్కడి విశేషాలేమిటి? మీ చదువులు ఎలా సాగుతున్నాయి. దేన్ని గురించీ - భయపడకండి, బాధ పడకండి. ఈ జీవిత రహస్యం అంత తొందరగా అర్థమయ్యేది కాదు.

కళ్ళు పై కెల్తావా
అంతు దొరకని అనంతాకాశం
మాపులోనికి దింపావా
లోతు దొరకని చిదాకాశం.

-- చలం (సుధ)

జీవితమంత విచిత్రమైంది జీవితం తప్ప ఇంకేమీ లేదు. అందుకని అర్థం కాని, పైకి అర్థం లేనట్లు అగుపించే ఈ జీవితాన్ని మన గుప్పిట్లోకి తీసుకోవాలంటే - అన్నింటినీ అర్థం చేసుకోగలిగే భగవంతునిపై ఆధారపడాలి. ఆ ఆధ్యాత్మిక దారంతోనే జీవితాన్ని బంధించాలి. అపుడు ఈ జీవన సువర్ణ వీణాతంత్రుల్లో అనంతకోటి రాగాలు పరవశించి వర్షిస్తాయి. మనకు అవగతం గాని జీవన ఘోషల్లో ఎన్ని అవ్యక్త మధుర భాషలో!

భగవంతునిపై ఆధారపడ్డ వ్యక్తి దేనికీ భయపడక్కర్లేదు. దేన్ని గురించీ బాధపడకండి. Be a little more patient; be a little more bold and have a little more love for Him. Make your faith a little deeper. Things will come to happen at ripe time in this Cosmic plan. ఆ సమయం వచ్చేసరికి - ముళ్ళలోంచి ముగ్ధమోహన ప్రసూనాలు పరిమళిస్తాయి. మీ జీవన తంత్రుల్లోంచి మధుర సంగీతం వినిపిస్తుంది. Don't be worried about anything. Wait a little more. Infinite bliss will be yours. Delays are not only not denials, but they are the deliberate means of making your delight everlasting. భగవంతుడు రకరకాలుగా మనల్ని విజ్ఞానులుగా మారుస్తాడు. Let us not waste our tear-drops. The present tear-drops are the future pearls of our life. One can see through a tear-drop what one cannot see through a telescope. Always smile and make others smile; be bold and make others bold; roar and make others roar. Behind your back there is God. March on! March on... boldly, patiently, smilingly. This is life. Let us not cease to smile come what may! If misfortunes begin to thunder, let us remember that we are under the protective wings of Divinity. If something is delayed, let us realize that delays are not denials. Let the Jasmine of your life scatter fragrance of patience all around. When unbearable despair overtakes you, dance like a daffodil. Remember you are the Divine child of immortality. Even if the lion of ill-luck opens its front-paw, don't shudder because you are in the lovely

lap of Cosmic Mother. In fact ill-luck illumines the inner precincts of your life. Sometimes the Cosmic Mother derives immense pleasure from frightening her children just for fun's sake; just as our mother does occasionally. You will gain much more than what you have lost. Delay adds compound interest to your existing delight.

So smile, thunder, hiss, roar, march ahead, muster courage-you will be the happy inheritor of inexhaustible sources of joy. Let your life run on the twin rails of undying love and unending faith. Goal is not far, wait a little, Fortune smiles on you, luck begins to knock at your door. Clean your doors of perception. Be impregnable against all the unexpected, unpredictable upheavals of life. Amidst disturbing outer noise of your life, maintain deep inner poise. Don't think that you are merely five or six feet psycho-physical organism. You are much more than that. You are the centripetal core of Cosmic essence. You are the grand and glorious child of immortality. So you can smile mesmerizingly like a toothless innocent baby; you can dance like a peacock; you can shine like the rays of the rising sun; you can jump with joy like a cascading water fall; your eyes can sparkle like those of gamboling gazelle... your life must scatter the fragrance of joy like the flawless rose petal. You must ride on the rainbows of life. The gurgling streams of fortune must fertilize the landscape of your life.

Remember! All these, though do not appear to be instant realities, are also not distant dreams. Wait, be patient; Love Him and believe in Him. Be fearless, be pleasant and keep smiling. You will slowly hear the drums of delight arising out of the transmutation of your dreams into realities.

- మీకు వీలున్నపుడు, ఎపుడైనా వెళ్ళాలనిపిస్తే - ఒకసారి 'షిరిడీ' వెళ్ళి వస్తే బావుంటుందేమో! సాయి సుపవిత్ర పదపరాగ ధూళితో మీ జీవితాలు ధవళకాంతులు వెదజల్లాలని ఆకాంక్షిస్తూ, మీ ఆశాలతలు చిగురించి, వాంఛా కుసుమాలు వికసించాలని కాంక్షిస్తూ, ఆనందంతో విప్పారే మీ కనుపాపల అద్దంలో నా ముఖాన్ని చూస్తూ మురిసిపోవాలని కోరుతూ, దరిలో ఉన్నా, దూరాన ఉన్నా - మీ మధుర హృదయ సాగర తీరాన, సాయంకాలపు నీరెండలో అడుగులు వేస్తూ, మీ మమతల సంధ్యాకాంతుల్లో మేను మరచి పరవశించాలని ఆశిస్తూ - మీ ఎదతోటలో విరబూసే ప్రసూన పరిమళాల్లోంచి జాలువారే మృదుమంజుల ఆనంద తుషార బిందువులు కలిగించే పులకరింపుకై ఎదురు చూస్తూ... ఇక ఉంటాను.

కలం ఇంకా ఏదో రాయాలని కాంక్షిస్తున్నా, నిద్రాసర్పం పడగవిప్పి బుసకొడుతూ, కాటు వేయడానికి కాచుకుని కూర్చుంది. గడియారపు చిన్నముల్లు రెండు (రాత్రి)పై కూర్చుని నిండుగా నవ్వుతూంది. నిద్రాదేవి తన ముసుగును మత్తుగా, ముఖంపై విసరుతోంది. ఆమెను మన్నిస్తూ... ముగిస్తాను! మీ చెల్లాయిలందరికీ మరొక్కమారు శుభాకాంక్షలు.

మీరు నామెడలో వేస్తున్న ఈ అయాచిత మమతల మణిహారాలకు ప్రతిగా నేనేమివ్వగలను?! నా కనుల కొనల్లో పెల్లుబికే కృతజ్ఞతాభరిత ఆనందబాష్ప గంగాతరంగ వాహినుల్ తప్ప!

అమ్మకు, నాన్నకు మరియు ఇంట్లో అందరికీ శుభాకాంక్షలు అందజేయగలరు.

మీ అందరి జీవితాల్లో ఆనందం, అతి త్వరలో, తన అమృతరాగాలను వినిపించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ....

మీ
అన్నయ్య
శ్రీరామ్

# 31

12.3.1991,
Nizamabad.

ఆత్మీయుడు

రాము కు ...

చిరమంగళ శుభాకాంక్షలతో ...

అక్కడ అంతా క్షేమం అనుకుంటాను. 'అమ్మ' ఆరోగ్యం ఎలా ఉంది?! మీ అందరి preparation ఎలా ఉంది?! అమ్మ మమతల మకరంద సుగంధశీతల పిచికల్లో అంతా వేసవి వేడిని మరచి హాయిగా ఉన్నారనుకుంటాను.

ఆ మధ్య మా శివరామకృష్ణగారిని కలిసాను. 'సారు' మీ దగ్గర చాలా happyగా feel అయినట్టు చెప్పారు. అమ్మని మరీ మరీ ప్రశంసించి చాలా సార్లు మెచ్చుకున్నారు. "She is a very noble lady ... convey my regards to her" అని చెప్పి... వెంటనే ఉత్తరం రాసి, 'సారు' తరఫున gratitude తెల్పమన్నారు. సారు మొదట మీ address అడిగారు. వెదికితే నా దగ్గర దొరకలేదు. మీకు letter రాయాలనుకున్నారు. నేను address, Nizamabadకు వెళ్ళి పంపుతానన్నాను. అపుడు పరేవని, ఆ తర్వాత నన్నే letter రాయమన్నారు. మీ అందర్నీ కూడా మరీ మరీ జ్ఞాపకం చేశారు. మీరు stationకు వచ్చి ఫలహారాన్ని tiffin boxలో ఇవ్వటాన్ని - సంతోషంతో, కృతజ్ఞతా భావంతో జ్ఞాపకం చేస్తూ... ''ఎంతో ఆప్యాయతతో అంతదూరం station దాకా శ్రమపడి ఫలహారాన్ని తీసుకొచ్చారు. Box ఇక్కడే ఉంది. Return చేయాలి'' అన్నారు.

సారు మళ్ళీ - Ananthapurకు April third or last weekలో రావచ్చునన్నారు. అపుడు కూడా 'Sir'ను meet అయి, అన్ని lectures attend అవండి.

Apart from his myriad-mindedness and being a many-splendoured genius, *Sir* is a highly evolved soul with unbelievable moral

uprightness. Even to understand his unfathomably deep, analytic observations of life and to appreciate the sparkling structural beauty of his sentences, one has to be tremendously intelligent. His hawk-like sharp vision penetrates into our silence and understands us in a better way than we could have done by dressing up our thoughts. That is why I hardly talk anything before Sir. I only listen to him. It is a great blessing to listen to his lecture.

In brief, my life would never have been what it is now, had I not come into contact with Sir. In a word he is more a doctor of my heart than a teacher of my head. The pure pearls of wisdom that drop down the moment he opens his lips, dazzle our eyes. My indebtedness to Sir is something which can never adequately be expressed through words.

అక్కడ రాజశ్రీ, బాబు, మంజుల మరియు మిగతా ఆత్మీయులందరూ క్షేమంగా ఉన్నారనుకుంటాను. రఘు, నిజాముద్దీన్, శివారెడ్డి ఎలా ఉన్నారు? Examsకై... నిర్భయంగా బాగా prepare కాగలరు! రాజా ఎలా ఉన్నారు? వాళ్ళ results ఎప్పుడు వస్తున్నాయి? వాళ్ళ brother marriage attend కాలేకపోతున్నాను. Rajuకు Tirupati addressకు letter రాశాను. చేరిందో లేదో తెలియదు. ప్రతాప్ మళ్ళీ మంచి ఉత్తరం రాశారు.

The letter is full of wisdom and bears witness to his incisive, critical exploration of the reality. His intuitive comprehension, coupled with intellectual voyage into the intangible inner realities -- has successfully captured the '*Cosmic-quintessence of life*' and its various subtle spiritual shades. His two letters-- couched in inimitable chaste style -- bear unmistakable testimony to this fact. Things are understood in exactly the way in which they ought to be understood. I am inexpressibly happy about it. I am now glad that there are others also whose views of 'eternal realities' are in full agreement with those of mine. It is a common human psychological fact that any joy when shared with others gets doubled and any agony gets reduced to half when shared with the near and dear. It is with this selfish desire of doubling my delight that I tried to share some of my views and feelings with you. I heartily thank you for having given me a chance to do so. I have only tried to share my '*Feelings*' about certain baffling realities of life. I have never tried to teach; nor can I ever be capable of doing so. I am happy that incidentally my feelings and yours are in tune with each other.

The only thing is that so many good things he mentioned about me, are not as true as Pratap thinks they are. His feelings about me are the realities, not as they really are. They are the realities, refracted through the prism of his infinite love and inexhaustible affection. I know what I am; what I am is not what I ought to be; I am still unsuccessfully trying to be what I ought to be.

To be true, I am accidentally alive. I, personally, do not see any reason to be alive. Perhaps the only reason is to get inundated by your affection. I do not deserve any of the encomiums heaped on me. Pratap is the fine specimen of humanity with flawless heart, full of infinite compassion. He is the one, as you are all unmistakably aware, who always looks at the things and persons through an inbuilt convex-lens of incurable love, which lends an iridescent dimension to one's personality. There is transparent clarity in his comprehension and experience of *Cosmic truths*. Every word he used in the letter, is carefully thought over, well chosen and chiselled one.

How is Dr.Nagaraj?! He is now being introduced to the paradoxes of life. He is slowly made ready to clear, successfully, the spiritual cobwebs of confusion. Spirituality is the ability to remain unperturbed by the turbulent paradoxes of life. We dig up the past, get perturbed by the present, chase the future and yet the clouds of suicidal depression continue to hang over our mental horizon. This is the *Cosmic Leela*. One should thunder back at the turbulent waves of the sea. The downpour of Divine rain alone can make the waste land leap to life again. Whatever may be our present mental and environmental state, *God* is and continues to be kind and is always busy making our lives worth living. Dr. Nagaraj is psychologically and spiritually a very mature person. The apparent temporary discontent and disasters do not demolish his dreams; instead, they deepen his bliss; sharpen his perception of '*Cosmic Script*' and make him drink deep at the fountain of wisdom. He wrote many fine letters which mirror the emotional outpourings of his heart. All his letters are artistically articulated cries of an anguished heart. Muffled in the tentative eclipse of ecstasy, there lie the echoes of the intermittent intimations of immortality. Let him be the silent, serene spectator of uninvited phenomena of his life. As soon as the 'Autumn' comes to an end... the bare branches of our life burst into the spring of smiles. Ask him to drop me a line whenever he feels inclined to do so.

How is your preparation? Absence of anxiety and fear is the hallmark of success. You are all 'glorious children of immortality'. Always roar, thunder, hiss, pounce and bounce back. Burn your way through the impregnable walls of impediments. A little patience, a little faith, a little fearlessness-- that's all what God expects from us. Now and then a little more cleansing of the doors of perception. As long as our love for Him does not fade, He will not leave us. Get up and get ready. Let us wake up to walk, walking to march, marching to merge into Him and capture the distilled essence of life.

How is Raghu (physics)?! Hope Nizamuddin, Raju, Harish... and others are quite O.K. Remember me and convey my wishes to all. The cassettes of Harish continue to pour sonorous spiritual music into my tired ears. How is '*Amma*'!, the emotional 'nerve centre' of all the harmony that you enjoy! Hope her health is O.K. She is indefatigably busy, constantly converting your inner cacophonic noises into symphonic music. She does this so silently that most of you, most of the time, fail to attribute all this to 'her'. What a joy, one experiences, in enjoying the unheard melody of her heart! What a pleasure in getting exposed to the sweet summer showers of the indefinable compassion that continuously cascade from her. So all the joys are yours; all the delights are yours! What is left to me! Except grey hair and graveyard. I, at least try, temporarily to become as fortunate as you are in this summer. How is sister Rajasree and her little kid? How are Manjula and Nagaraj's sisters! Hope the health of Raghu and his father is quite all right. My good wishes to everybody there and salutations to *Amma*. Drop me a line if there is anything worth sharing. Good luck! God bless you! Give me a chance to congratulate you. The ultimate fact of life is that life is a fiction; and the ultimate fact of fiction is that fiction is a (psychic) fact; so let us, in order to be really happy, enjoy fact as a fiction and fiction as fact. Spirituality is nothing but the ability to do so.

May... you all experience the thrill and throb of raining ecstatic kisses on the rosy cheeks of life!

*with love,*

**Sri Ram**

# 32

తేది, సమయం,
స్థలాల వివరణ అనవసరమను కుంటాను.

నిండు మనస్వి
రఘు కు ...

*మౌనంగా ఉంటూనే మాట్లాడాలని ఉంది!*
*పొర్లిపడే వెల్లువతో పోట్లాడాలని ఉంది!*

-- సి. నారాయణరెడ్డి

విదారితదుఃఖి, ప్రసాదిత సుఖి, అయిన నీ ఉత్తరం స్నేహమయ శరజ్జ్యోత్స్నలను చిలుకరించి ఎంతో ప్రహర్షాన్ని కల్గించింది. అమల యమునా నదీ శాద్వలముల మీద పవ్వళించినట్లు మనస్సు హాయిననుభవించింది! నీ విజయవిపంచి వెలయించిన దరహాస చంద్రికలు నా హృదయాంగణమంతా ఆవరించాయి. అలాగే ఇక ముందు కూడా మీరంతా మహోన్నత ఆనంద భర్మ హర్మ్యాల్లో అడుగులు పెట్టి మహనీయ విజయ సౌధాలకెక్కాలి! నా ఆశ ఫలిస్తుందనుకుంటాను.

Raghu' Why were you so reluctant in conveying my result. Nothing contrary to my expectation happened. What I got is what I richly deserve. My unintended entry into competitive arena is a *Cosmic-pretext* to come into contact with a galaxy of 'Glorious Children of Immortality' like you. That's all. Why do you mistake pretext to be the text of my life?! It is in this context that the apparent contradictions assumed deeper dimensions. But nothing is complete without contradictions.

How can you detect flaws in the Cosmically executed Universe?! It exists in the best possible form. Our lives are the best available lives. They cannot be improved upon by human intellect. I don't know why my failures surprised you. Are you amazed, if a make-up-man constantly moving before camera, rubbing his shoulders with actors and actresses-- does not appear in the film?!

I am, some-how, not interested in straight line. సరళ రేఖను నిరంతరంగా, ఎంతగా సాగదీసినా అది చిత్రంగా (picture) రూపు దిద్దుకోదు. చిత్రాలు గీయటానికి సరళ రేఖలు పనికి రావు. వక్ర రేఖ వికృతంగా ఉన్నా అందమైన చిత్రానికి అది అగుపించని పునాది.

Moreover who are we to question the *Cosmic-Painter*? Human ignorance also is as much of a miracle as human intelligence is. A sinner is as much a miracle of God as a saint is. Otherwise how can there be so many ignorant people and sinners? Only God can create sinner on such a grand scale. To be true-- just as marriage is a means to realize the subtle serenity of life; Miracles are a concession that Divinity allows for human blindness. Raghu-- one should never get affected by the dualities of life. You are the invincible Atma, unaffected by the ups and downs of life. The shadow you cast while trudging along the road falls on dirt and dust, stone and sand, but you are not worried at all, for you walk unscathed. So as the Atma substance, you have no reason to be worried over the fate of its shadow, the body. I repeat-- our lives can never be better than what they are now! Our duty is to understand how it is so. In this connection I am reminded of a story which, I think, is a slight but justified digression.

Once upon a time there was a tree in the forest which had thin, pointed leaves. It felt sad when it saw the large, green leaves of the other trees swaying and rustling in the wind. 'How unlucky I am!', it means, 'If only God gave me leaves of gold, I could stand proud among my neighbours and shine with dazzling brilliance in the Sun.' The next morning, it had leaves of gold. It felt proud when the other trees looked at it enviously. But when night fell, a greedy man crept close and plucked all the golden leaves. 'Bad luck', the tree sighed and wished for leaves made of glass. But a big storm came and all its glass leaves were broken. 'Let me have beautiful and perfumed green leaves', the tree prayed. But soon attracted by the smell, all grass-eating animals gathered round the tree and ate away all its leaves. 'How foolish I have been', said the tree sadly, 'my own leaves are best for me. I have learnt my lesson'. Similarly my own life is best for me. Production of better editions of our lives, than the existing ones, is not possible; nor is it desirable. It is intuitive perception, not intellectual compre-hension that helps us in this direction. Emotional contemplation

finally results in intuitive perception. When viewed from this angle — *the Gita* is not a book of information; it is a book of transformation. It is an inexhaustible source of reverberations of Divine Drums that constantly drown us with Celestial Drowsiness. Otherwise the *Gita*, like my letter becomes a metaphysical rubbish fit enough to be thrown into the dust bin.

Don't be worried much about my existence or non-existence, or the co-existence of both. It will be what it ought to be. If God is cruel or kind enough to prolong my earthly existence -- I will be accompanying you for some more days in this life's journey. To use the age-old, boringly familiar metaphor,-- we are all the passengers travelling in the same train but with different destinations. Whatever it is, my association with you has added further fragrance to my existence. My unintended association with competitive field-- apart from resulting in better appreciation and broader perception of literature-- brought us nearer to each other, though I am not aware of the otherworldly significance of it.

Another red rose, thrown on the chest of my life, is -- Pratap. He is a spiritually elevated man. No doubt about it. Thrice I tried to write to him, but thrice I failed. ఎప్పుడు ఉత్తరం రాయాలని కలం పట్టినా కరం బలహీనమవుతుంది. Silence creeps in between. Somehow I always feel whatever little or lot I want to write to him-- can be conveyed only through silence. అందుకే ప్రతిరోజూ ప్రతాప్‌తో మాట్లాడుతున్నట్లే ఉంటుంది. ఉత్తరం రోజూ రాస్తున్నానే భ్రమ వస్తుంది. I think the (most) perfect letter is the one written with the pen, dipped in the ink of silence. మౌనంగా మోసుకెళ్ళే భావాల బరువులను భాష మోయగలదా! If I can be lucky enough to be in Hyderabad when he comes-- I will meet him and get enlightened. బాగా సమయం దొరికినప్పుడు Pratapకు ఒక letter రాయాలని అనుకుంటున్నాను. Whenever I think of him I develop a feeling that I am not lonely in this world.

అమృతమయి 'అమ్మ' Hyderabadకు వచ్చేసరికి - నేను అక్కడికి రాగలనో? - లేనో? ఈ క్షణం దాకా మా spot-valuation details రాలేదు. కారణం తెలియదు. రెండు లేదా మూడు రోజుల్లో తెలియవచ్చు. రోజూ invigilation duty ఉండటం వల్ల Principal కూడా leaves permit చేయటం లేదు. I think I cannot be there (at Hyderabad) on 22nd of November. The moment I get the

details I will send a telegram or write a letter. అమ్మను, వెంకటరామి రెడ్డిని అనవసరంగా శ్రమ పెడుతున్నానేమో!

Let *Time* disentangle this knot!

నీవు కోరినట్లు నేను రాసింది lengthy letter కాకపోయినా short letter మాత్రం కాదు. So there is a partial fulfilment of my promise -

*మల్లెలా జీవించే మహాయోగం లేకున్నా*
*ముళ్ళులా బతకటం మానాలి.*

-- సి. నారాయణరెడ్డి

- నా ఉత్తరం పరిస్థితి కూడా ఇలాగే ఉందనుకుంటాను.

ఇక మెల్లగా ముగించనా!

I am very happy about another good news of your coming to Nizamabad. Hope this happiness will not be neutralized by our mutual displacement of our presence(s).

Convey my wishes to everybody at your place.

నీ భాష, శైలి - రోజు రోజుకూ - క్రొత్త పెళ్ళి కూతురిలా ... to be more precise, శోభనపు పెళ్ళి కూతురిలా క్రొత్త క్రొత్త సొయగాలను సంతరించుకుంటున్నాయి.

— My wishes and regards to Pratap.

ఇలాగే - నీవు ఇక ముందు కూడా నీ జీవనపథంలో - అనేక విజయాలను వరిస్తూ వికసిత సంతోష సుమమాలల్ని ధరిస్తూ ముందుకు సాగాలని - కోరుతూ-

సాయి కరుణా కిరణం
నీ జీవన కమనీయాభరణం
- కావాలని కాంక్షిస్తూ...

నీ జీవన గీతికలోని -
ప్రతి చరణం
ఒక ప్రభాత కిరణంలా
- భాసిల్లాలని ఆకాంక్షిస్తూ...

*with love,*
**Sri Ram**

# 33

4.3.1988,
Hyderabad.

ఆత్మీయులు

అమ్మ-రాము లకు ...

ఉగాది శుభాకాంక్షలతో ...

''మావిళ్ళలో పులుపే కాదు
తలపులను పండించే రాగమాధురీ ఉంది.
ఆ మాధురిలోనే ఉదయించింది మధుమాసం!''

— Trust everybody is safe there!

— Sorry for my inability to attend sister's marriage!
How is she now?
May her life be a perennial fountain of conjugal bliss!

— The money, you sent, reached me in time and was of immense help.

A thousand thanks for that. But I do not know, why you did it, when your own monetary muscle is weak. It is very true :

'Youth fades; love droops, the leaves of friendship fall;
A mother's secret hope outlives them all.'

— Your failure in Group-IIA filled my heart with grief.

''చెరకులో తియ్యని తీయదనమే కాదు
మనసు తీవలను మీటే మంజుల నాదమూ ఉంది.
ఆ నాదంలో కొమ్మ మీది కోయిల గొంతు కలిపింది!''

అక్కడికి రాక ఎన్ని రోజులయిందో! అప్పుడే మళ్ళీ ఉగాది వచ్చింది. మీరు భౌతికంగా ఎంతో దూరాన ఉన్నా - మమతల కెరటాలపై స్వారి చేస్తూ పయనించి

వచ్చే మీ అనురాగాల ధవళ కాంతులు - ఎప్పుడూ వెచ్చగా గిలిగింతలు పెడుతూనే ఉంటాయి. అందుకే **Thomas Babington Macaulay** అంటాడు : "In after-life you may have friends - fond, dear friends, but never will have again the inexpressible love and gentleness lavished upon you which none but a mother bestows."

> ''వేపలో వేదే కాదు
> చేదు మాటున స్వాదుభావనా ఉంది.
> ఆ తలపే చివురుటాకుల్లో అరుణిమగా మెరిసింది!''

రాము - failure - ఆశ్చర్యాన్ని, బాధనూ కల్గించింది. Life is an unending dance of divine paradoxes. భగవంతుడు చేసే ప్రతి పనికి మానవాతీతమైన కారణముంటుంది.

*God does not give us what we richly deserve; but what is best suited to us*. This is important. ఆ విధంగా perhaps the denial of victory has *Cosmic significance*. ఆ job మన nature కు సరిపడ లేదనుకుంటాను. నేను అదృష్టవశాత్తో, దురదృష్టవశాత్తో ఎలాగు రాయలేక పోయాను. ఒక వేళ exam రాసినా select అయి ఉండేవాడివి కాదు. బహుశః! రాముకూ నాకూ సరిపడ్డ ఉద్యోగాలు వేరుగా ఉన్నవేమో! బహుశః! అవి ఉగాది తర్వాత మన తలుపులు తడతాయేమో! Let us be patient. We should be more patient, especially when we pass through the phase of misfortune. Because good-luck knocks on the door once in a while and runs away even before we open the door, but bad-luck, on the contrary, knocks on the door till we open it. కాబట్టి మనిద్దరి జీవిత పంథా వేరుగా ఉందనుకుంటాను. The only consolation is, at least, Raghu and Shiva Reddy got through. Let us hope - they get through interview also. మనమిద్దరమూ attend అయ్యే interview కూడా తొందరగా వస్తుందేమో! Let us get what is best suited to us. Till then keep enjoying the warmth of mother's love.

> ''పండిన ఈ అరటిపండులో
> కొసరి కొసరి వడ్డించే అమ్మ మనసే కాదు
> మిసిమిసి నవ్వుల వెలి సొగసూ ఉంది.
> ఆ సొగసే తీవజడలో మల్లెగా పూచింది.''

అమ్మ సన్నిధిలో నీవెన్నో విషయాలు నేర్చుకోవచ్చు.

అందుకే **James Russel Lowell** అంటాడు:

*The best academy— a mother's knee.*

Don't worry about the failure. Every failure gives us a profound mystical insight into the mystery of life. It is difficult to enjoy the wealth of life. Because life is so close to us, so absolutely within our own flesh and blood that we do not see it but look for it outside. It is difficult to enjoy it because it is so simple. We do not care for simple things and therefore the simple things do not care for us. Life lies not in scaling Mount Everest but in feeling the snows of Kilimanjaro; not in the conquest of the moon but in the conquest of the mind. These are achievements, but achievement is not life. All achievement is a feather to the cap. But there should be a cap. We have feathers; we must now look for the cap.

*''పూసిన వేపతో రాసి పోసుకున్న ధవళమే కాదు.*
*కాలి అందెల సరిగమా ఉంది!*
*అదే వాసంతి అడుగుల్లో ఘల్లుమంది!''*

ఇంకేమిటి విశేషాలు. 'పాప' ఎలా ఉంది? ఊరికి వస్తున్నారా? ఎప్పుడైనా తీరికగా అక్కడికి వచ్చి కొన్ని రోజులు గడపాలి. Like a bird I want to fly along the eternal pathways of the sky. But my wings are clipped. వేణు, మంజుల - బాగా exams.కు prepare అవుతున్నారనుకుంటాను. మీ ఆరోగ్యం బాగుందనుకుంటాను. దేన్ని గురించి దీర్ఘంగా ఆలోచించకండి. Let us feel the pulse of Divinity in every incident of life.

అక్కడ అందరికీ శుభాకాంక్షలు అందజేయగలరు. మీ పిన్ని గార్కి మరియు మిత్రులు మహేంద్రనాథ్ రెడ్డి, రఘురామ్‌లకు శుభాకాంక్షలు తెల్పగలరు.

My wishes and regards to your lecturer Sri Satyanarayana.

పాప 'ప్రత్యూష' ఎలా ఉంది? Please convey my kisses -

మోద మమతా మందిర సభ్యులందరికి మరొక్కమారు శుభాకాంక్షలు తెల్పుతూ ముగిస్తాను.

May you have a home of harmony!

అమ్మకు నమస్సులు.

నీకు మరొక్కమారు

ఉగాది శుభాకాంక్షలతో...

ఉంటాను మరి!

''ఆరు రుచుల అనురాగ సంగమమై
కలిసింది ఈ ఉగాది పచ్చడి.
కష్టసుఖాల జీవితమనే సత్యాన్ని చెప్పే
ఈ ఉగాది మీకు సంతోషాల ప్రోది-కావాలి.''

ఉగాది గురించి ఇంత బాగా చెప్పిన కవిగారి పేరు జ్ఞాపకం రావటంలేదు.

"A Mother is the only person on earth who can divide her love among ten children and each child still has all her love."

*with love,*
**Sri Ram**

# 34

26.1.1990,
Nizamabad.

ఆత్మీయుడు

వెంకటరామి రెడ్డికి ...

*గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలతో ...*

ఏమిటి విశేషాలు? అమ్మా వాళ్లు ఎలా ఉన్నారు? ఇక్కడికి వచ్చిన వెంటనే ఉత్తరం రాద్దామనుకున్నాను. కాని..... అనుకోని కారణాల వల్ల కాస్త ఆలస్యమయింది. నేను పంపిన Greeeting card చేరిందనుకుంటాను.

అమ్మ ఆరోగ్యం బాగుందనుకుంటాను. చెల్లాయిలు రాజశ్రీ, మంజుల.... ఎలా ఉన్నారు?

.... How are you getting on! This time, at your place, we hardly had any time to spend in solitude. Solitude and darkness are the two things which perennially fascinate me. The silent song of the soul can be heard only in solitude. Similarly darkness delights me a lot. We must relax the muscles of the eyelids and wonder at the marvels that the darkness reveals.

ప్రస్తుత మీ వ్యాపకాలేమిటి? Never be worried about future. Someone funnily said: "A woman worries about the future until she gets a husband, while a man never worries about the future until he gets a wife".

My personal feeling has always been and continues to be that *there is no goal in life other than the journey*. This is and ought to be true because in life, if we carefully observe, there are no degrees of comparison. All phases and stages are equally fascinating. There are no good and better periods in our lives.

అమ్మ అమరత్వపు మమతల మంజీర నాదంలో నిరంతరం పులకరిస్తూ, ఆమె అమృతకరస్పర్శలో కరిగిపోతూ ఉండే - నీ ఇప్పటి (ప్రస్తుత) స్థాయికన్న ఇంకా మంచి స్థాయి జీవితంలో లభిస్తుదనుకోవటం is like trying to filter the blue colour of the sky అయాచితంగా లభించింది అనందిద్దాం! అయినా ఈ ప్రాపంచిక విషయాలు ఇచ్చే సుఖం మాత్రం ఏమంత గొప్పది? మన భ్రమ వల్ల అలా కన్పడుతుందే గాని!?

ఈ భ్రమ తొలగితే ప్రమ మిగులుతుందంటారు. ప్రమ అంటే జ్ఞానం అని అర్థం. మన దృష్టి సరి చేసుకుంటే స్పష్టంతా సుఖమయమే. If we clean the 'doors of perception', we see the things as they really are.

So let us accept and enjoy whatever we are given, unasked and unsought.

దేన్ని గురించీ విచారించకుండా - అమ్మవాళ్ళు అన్నయ్యలాగా ఆనందంగా జీవిస్తూ... try to broaden the spiritual perception of life. అన్నీ సవ్యంగా జరుగుతాయి. Let us hope the new year will unite all these apparent knots and showers petals of pleasure on us!

అక్కడ ఉన్న రెండురోజులు చాలా ఆనందంగా గడిచాయి. క్రొత్త సంవత్సరాన్ని అలా మొదలు పెట్టడం చాలా thrillingగా ఉండింది. ఇంకా కొన్ని రోజులు ఉండాలని అన్పించినా, సెలవులు లేకపోవడం వల్ల వీలుకాలేదు.

అమ్మకు నమస్కారాలు రాజశ్రీ, మంజులలకు ప్రేమాశీస్సులు అందజేయగలవు. మిత్రులు సత్యనారాయణ సార్ గార్కి శుభాకాంక్షలు తెల్పగలవు. రఘురామ్, మహేంద్రనాథ్ రెడ్డిగారు బావున్నారనుకుంటాను.

Smile and make others smile.

May fortune smile on you in the New Year!

*with love,*

**Sri Ram**

## 35

2.5.1991,
Nizamabad.

**Beloved**
**Nagaraj ...**

I thank you for, and congratulate you, on the dynamic decision you have taken. That is the right decision. This is the art of living. We have to take a plunge into the whirlpool and swim back to the shore. Therein lies the thrill and throb of life. Such stupendous courage, accompanied by Divine Grace, will catapult you onto a higher pedestal of life. Once you remain undeterred by failure, unfettered by fear, you can, within no time, crush the thorns of your life and accomplish your long cherished throne. March ahead. Infinite Divine Grace is behind you. You must implant an ecstatic kiss on the seductive lips of the beautiful bride of victory, whose hands you are now tentatively denied. You must get, soon, intoxicated with the wine of success. Tighten your fist, stiffen your jaws and go right into the eye of the storm, behind which lies inexhaustible bliss. మీరు ఎక్కుపెట్టిన నాగాస్త్రం లక్ష్యశిఖరాలను చేరాలి. శిశుస్వచ్ఛ మానసోల్లాస విస్ఫురిత అమాయక హాసం లాంటి మీ జీవితం - 'సాయి' సుపవిత్ర పద పరాగ ధూళి నుంచి ఏకధారగా వర్షించే కృపాతేజస్సులో - ధవళ కాంతులు చిమ్ముతూ రేకులు విప్పాలి. మీ హృదయ పాత్ర ఆనంద మధువుతో నిండాలి.

ఇపుడే - గురువారం రోజునే - షిరిడీ నుండి ప్రసాదం చేరింది. I don't know how to thank you for that. May రెండవ వారంలో Ananthapur కు వస్తానేమో! When I see you there you must shoot more smiles at me. Your lilting laughter must always find an echo in my heart. Hari's cassettes are haunting. When I listen to them, it is like sitting under the Niagara falls of melody. Could my gratitude to him ever find full expression in any way!?!

My good wishes to you both and to your sisters. Hope your parents are quite O.K. Console, cajole and embolden them. The heavy weight of sorrow should not perturb them. They will soon bask in the warmth of the rays of the rising *Sun*.

You deserve a pat on the back for the bold decision you have taken.

Good Luck! God Bless You!

— Don't give in!

Give me a chance to congratulate you.

— Now you are learning how to allow *Him* to plan for you.

My wishes to every one at your place.

— *When God's work is done in God's way, there will be no lack of God's supplies.*

— *Tear-drop is the telescope of your life, giving you a glimpse into the cosmic reality.*

*Yours lovingly,*

**Sri Ram**

# 36

30.7.1989,
Nizamabad.

హితులు, సన్నిహితులు, స్నేహితులు
శ్రీనివాస్ గారికి ...
ప్రమోద భరిత శుభాకాంక్షలతో ...

*Children run out of the temple*
*And play in the dust,*
*God watches their games*
*And forgets the priest.*

**-- Tagore**

మీరు ఎగుర వేసిన లేఖా విహంగం, అది మోసుకొచ్చిన దూరదర్శన్ - 'cheque' చేరాయి. Inexpressibly thankful to you both for sending me the 'cheque' and having given me an opportunity to receive the cheque!

అన్నట్లు Hyderabad విశేషాలేమిటి!?

It is ages since your cool hand crept on my aching back! ఎక్కడో ఉన్నా - మీ రూపం ఎప్పుడూ స్మృతిపథంలో కదులుతూ, మీ 'creative sparks' మనస్సుకు గిలిగింతలు పెడుతూ అనంత ఆనంద తీరాలకు త్రోసి వేస్తాయి. నేను మిమ్మల్ని పొగడ్తల అగడ్తల్లోకి తోస్తున్నానని భావించకపోతే ఒకటి మాత్రం నిజం. మీ presenceలో మీరు - అనుబంధాల రంగుల వలలో ముడివేసి, చిరునవ్వు వెన్నెల తీవలల్లుతున్నపుడు... ఎంత హాయివి?! పొగమూరిన మనసులో పొగడ పూలు వికసించినట్లు - మీ మమతల సురభిళం మనసంతా వ్యాపించి సంతోష తరంగితాంతరంగుల్ని చేస్తుంది.

మీరు 'cards' తీసుకుని ఉంచారని రాశారు. ...sorry to have troubled you. Could I ever thank you adequately for that!

ఇక్కడ చెప్పుకోతగ్గ విశేషాలేమీ లేవు. మొన్న శుక్రవారం 'సుమాంజలి'లో (T..V.లో ప్రతి Friday ఆ week అంతా జరుగబోయే కార్యక్రమాలను briefగా 'సుమాంజలి' పేర చూపిస్తారు కదా!) మీ T.V. programmeలో భాగమైన నాటికలోని మీ 'friend' యొక్క portion కొంత భాగం చూపించారు. ఇక్కడి friends కూడా దాన్ని బాగా enjoy చేశారు.

My wife has left for her native place to bring one more 'Filial-bond' into existence. I am now with my sister and son. Hope sister's health is O.K. there. వదిన గారు లేనందువల్ల may be you are feeling emotionally alienated!

ఈ 'మాయా' ప్రపంచంలో... బంధాలు... అనుబంధాల గురించి... ఆలోచిస్తున్నపుడు... చాలా ఆశ్చర్యమేస్తుంది. The power of 'Maya' seems to be the master stroke of 'Divine Intelligence'. The intoxicating lips of 'Maya' always make us feel intellectually baffled and emotionally bewildered.

మీ research కూడా, నా researchలా నత్తనడకలా సాగటం లేదుకదా! These days it is becoming increasingly difficult to concentrate on 'life' itself, let alone research. It seems to be true that... 'Accomplishment is attained tnrough the art of doing nothing.'

One great sage says: "By doing nothing, everything is done,
He who conquers the world often does so by doing nothing."

I do not know whether what the sage says is true or not; but it seems, at least to me, to be true. అలా... ప్రకృతి అందాలను తిలకిస్తూ కాలక్షేపం చేయాలనిపిస్తుంది.

> పువ్వుల తావిలోన, పసిబుగ్గల నిగ్గుల చంటిపాప వి
> ర్నవ్వుల మోవిలోన రసరాగిణి పిల్లన గ్రోవిలోన, దా
> దవ్వుల ప్రాగ్వధూటి మెయి దాల్చిన బంగరు కావిలోన, ఆ
> దివ్వెల దీవిలోన గురుతింతు ప్రభూ! భవదీయ రూపముల్
>
> -- కరుణశ్రీ

Real greatness lies in small things. There is greater thrill in being lost than found. ఏది ఏమైనా... here at Nizamabad I am denied your gracious smiles. If weather permits I will be coming to Hyderabad, on Twelfth of August.

అమ్మగారి ఆరోగ్యం బావుందనుకుంటాను. అమ్మగారికి, నాన్న గార్కి- నమస్సులు అందజేయగలరు!

మరచాను సుమా! పాప ఎలా ఉంది? బాగా ఆడుతూందా. పాప కూడా ఎప్పుడూ మనసులో మెదలుతూ ఎడారిలాంటి నిజామాబాదు జీవితంలో ఆనందాల ఒయాసిస్సులు సృష్టిస్తుంది. క్రితం సారి కూడ కన్పడ లేదు. మీరు లేనపుడు నాకు మంచి company ఇస్తుంది. మీరూ లేక, లావణ్య కూడా లేకుండే... లవణం లేని వంటకంలా ఉంటుంది. మరి... పారిజాత సుమదళాల్లాంటి పాప చెక్కిళ్ళను ముద్దాడాలని ఉవ్విళ్లూరే ఈ 'రాము' మారాము మాన్పడమెలా!?

ఇంట్లో అందరికీ - విక్రమ్ గార్కి-, వదిన గార్కి-, చెల్లాయి, సాయి, దత్తాత్రేయులకు నమస్సులు + శుభాకాంక్షలు తెల్పగలరు?!

సైదారెడ్డిగారు కలుస్తూంటారనుకుంటాను. వారికి, మిగతా Hyderabad మిత్రులందరికీ good-wishes తెల్పగలరు.

ఇది వరకు -- spiritual impulses ఉండే పుస్తకాలు బాగా చదవాలనిపించేది. ఇపుడు అదీ చేయబుద్ధేయటం లేదు. అలా calmగా ఎక్కడో కూర్చోవాలనిపిస్తుంది. మానసికంగా బాగా అలసినట్లనిపిస్తుంది. కొన్ని కోట్ల సంవత్సరాల దాకా rest తీసుకుంటూ ఎక్కడో... సమాధిలో... మౌనంగా ధ్యానం చేసుకోవాలనిపిస్తుంది. I do not understand the world; nor does the world understand me. ఎందుకో ఏ పుస్తకం ఎక్కువసేపు చదవబుద్ధేయదు. అన్నింటికీ divine grace అవసరమనిపిస్తుంది... లేకపోతే ఏ పుస్తకమూ మనల్ని... ఈ tempting tentacles of *Maya* నుండి రక్షించలేదేమో! ఏ rationality, ఏ argument మనల్ని convince చేయలేదేమో అన్పిస్తుంది. ప్రాపంచిక అనుభవం మనల్ని ఇతరులతో పంచుకొనేలా చేస్తుంది. ఆధ్యాత్మిక అనుభవాలు మనల్ని మూగవాళ్ళను చేస్తాయంటారు. పంచుకుందామంటే divine grace ఉంటే తప్ప ఎవరికీ అర్థం కానివి. Can we believe the fact that death is the culmination of life? For us it is the end of life and we try to avoid it.

*వేదములప్పజెప్పిన - కవిత్వము గుప్పిన - తర్కశాస్త్ర సం*
*వాదములందుకొన్న - ఉపవాసములున్న - ఖురాను విన్న - మ*
*క్కాదులు గన్న - నెమ్మది దయారసమున్నది సున్నయైనచో*
*నీ దరహాస చంద్రికలు నిండవు! పండవు వాని భాగ్యముల్!*

-- కరుణశ్రీ

ఇంకేముంది రాయటానికి... except to put an end to this endless topic.

Life is a constant, spiritual readiness to lose Everything.

Some body asked one sage : *"I want salvation"*

He was asked to remove '*I*' and '*want*' from this sentence of life. Then what remains is '*Salvation*'.

మీ మమతల మతాబుల కాంతిలో త్వరలో పరవశించాలని కోరుతూ, కృతజ్ఞతాభివందనాలతో

మీ

శ్రీరామ్

# 37

తేది : నవ్వులనాగలిని భుజాన వేసుకుని
జీవన క్షేత్రానికి బయలుదేరిన రోజు.

స్థలం : నిజామాబాదు.

ఆత్మీయులు

నాగరాజు గార్కి ...

నూతన సంవత్సర శుభాకాంక్షలతో ...

*పాలకడలిలో ప్రభవించిన హాలాహలం జీవితం!*
*హాలాహలాన్ని దాచుకొన్న హరుని గళం జీవితం!*

-- కరుణశ్రీ

Your letters reached me exposing the volcanic upheavals and raging tempests of your heart. They also mirrored your undisturbed stillness amidst the reverberations of the tragic drums of your life. That is exactly how a man ought to live on this earth. The exterior cacophony must leave the interior symphony intact. Inscrutable are the ways of God. The more we try to understand them the more ununderstandable they become. In spite of the inexplicability of His ways He is inexpressibly kind.

Our occasional re-lapse into misfortune should not be mistaken as the ultimate collapse into immeasurable misery. *'Delays' are not 'Denials'*. Delays are the metaphysical tools to create indestructible delight. Sorrow and misfortune never exist in God's dictionary. They are merely used as tools to remove our inner tumours. That is why there are no 'butcher's knives', but only 'surgeon's scalpels' in Cosmic paraphernalia. ఒక్కోసారి (because of '*Maya*') అన్పిస్తుంది.

జీవితం - ఓ కవి(బహుశః పి. నారాయణరెడ్డి గారు అనుకుంటాను) అన్నట్లు:

> పగబూనిన భవిష్యత్తుతో పాణిగ్రహణం వంటిది
> సూనికి పైగా పట్టిన చంద్రగ్రహణం వంటిది.

But there are only 'eclipses of joy', not extinction of joy. God is a perfect, kind cosmic scientist. There is astonishing order in whatever He does. He likes and loves us more than we like Him. One may and can demand like a son. But He is so kind a father that He gives us things unasked. So no need to demand. But He does all this in His own perfect, masterly way, though occasionally incomprehensible to us. So what one has and ought to do is neither to demand nor command but to understand, believe, wait and accept. For Heaven's sake let us not doubt His love, since He is the only one who really loves us. God is the Cosmic doctor always busy with the invisible diseases of our souls. All the tears we shed, He turns into pearls. When I read your letter, I felt as if I was reading my own biography. When I spent (after my M.A.) seven years of jobless married life with nothing to hang on to, I was exactly in the same position in which you are now. Now I personally feel that was the golden period of my life. Divine presence is more felt in sorrow than in joy. The sterile joy, stripped of its ability to make us wise, is worth rejecting. The unhappy man is always nearer to God than anyone else is or can be.

Your letter exhibits extraordinary metaphysical maturity and fine literary flavour. There is absolutely no need for you to be worried about anything. *The dense darkness is the precursor of the dawn.* You are richly saturated with and surrounded by cosmic impulses, the protective hands of God are around your bosom.

The seed buried alive under suffocating ground in a windowless grave agonizes before it ruptures into new life. Failure does not mean we are a failure; it does mean we have not yet succeeded. Failure does not mean our lives have been useless; it does mean that we have enough faith to experiment. We will be sheltered from the stormy times in our lives. Our most beautiful dreams find full blossom in the years that are ahead. Right now all that God expects from us is - a little more patience and a little more courage.

Dear Nagaraj... let us not forget that we are the glorious children of immortality. We are the proud inheritors of Divine grace which can grind any granite rock of social disgrace. Let us not forget what

Vivekananda whispered therapeutically into our gentle ears. He says... "You may meditate on anything you like. But I meditate on Lion's heart.' That is what you need now in the battle field of your life. When you *thread* your way through the impenetrable jungle of life -- roar like a lion. Remember your name is *Nagaraj*. You are the king among the cobras. So hiss like an injured cobra; roar like a wounded tiger; pounce like a panther; retaliate with redoubled ferocity. Let me remind you ... you are Nagaraj who encircles the neck of no less a person than 'Shiva'. Whom else does *Shiva* belong to, if not to you!? Muster courage and move ahead like an unimpeded gurgling 'Ganga'. You are the immortal, fearless pilgrim, on the voyage to the vitals of life. Burn your way through the impregnable barriers of your life with rock-like resolution and dogged determination. The one who stands behind you invisibly, is none other than 'Baba'. Are you now afraid of storm? Can't you go right into the eye of the storm and reach the still point of it?! 'Baba' is the very marrow of the bones of your life. Can't you now rise like a 'phoenix' from the very ashes of your life and flap your wings, happily, along the endless pathways of your life?!

*రాత్రి ఆకాశంలో మేఘాలు కమ్మాయి. వాన కుండపోతగా కురుస్తుంది.*
*నాలో ఏదో సంచలనం. ఏమిటో నాకు బోధ పడదు.*

*సూర్యుడు అస్తంగతుడైనాడు*
*ప్రపంచమంతటా నీడ వ్యాపించింది*
*నీళ్ళు తేవడానికి నేను ఏటికి వెళ్ళా*

*నీటి అలలపై తేలే విషాద మర్మర ధ్వనులతో సాయంకాలం పవనాలు*
*నన్ను ఆహ్వానిస్తున్నాయి. బైటికి రమ్మని నన్ను పిలుస్తున్నాయి.*

*వీధి నిర్జనంగా ఉంది. ఒక్క పాంథుడైనా కనుపించడం లేదు.*
*గాలి ఉత్సాహంగా ఉంది.*
*నదిలో అలలు ఉరుకులెత్తుతున్నాయి. తిరిగి నేను ఇంటికి*
*చేరుకోగలనో లేదో తెలియదు.*

*దారిలో నాకు ఎవరెదురవుతారో తెలియదు. దూరంగా నదిలో పడవలోని*
*అజ్ఞాత వ్యక్తి వేణునాదం వినిపిస్తోంది.*
*బాగా అలసిపోయిన రాత్రి పరువులూ, భారాలు, బాధలూ అన్నీ నీకు*

వదలి వేసి హాయిగా కన్నుమూసి నిద్రిస్తాను. అణగారిపోతున్న నా అంతరాత్మను మేలు కొల్పి నీ పూజ కోసం సిద్ధం చేస్తాను. ప్రతినిత్యం రాత్రివేళ అలసిన లోకాన్ని నిద్రపుచ్చి కొత్త సంతోషంతో మళ్ళీ మేలుకునేట్టు చేస్తావు.

-- టాగూర్

Don't worry about 'tomorrow'. Let no thought about 'tomorrow' disturb you. Look at the little child, look at the tiny bird, look at the lily, look at the animating serenity emanating from them. They are not worried about tomorrow. God takes care of them. He is our Father also. He knows how to shape our tomorrow. Let us trust Him. Let us thus melt the mist of misery blocking our way. Intense fearlessness and infinite faith in Him are our weapons. We are bound to win the battle. But...

*Let us be a little more patient!*
*Let us be a little more bold!*
*Then perennial bliss will be ours!*

God denies us food not to make us more and more hungry, but to make the food more delicious. How is Hari?! The cassettes he sent, the poetry you wrote, I am still enjoying them. Highly thankful for them. How are your sisters?! Their resonant mellifluous voice is still ringing in my ears. Hope your parents are quite OK. Hope Ganesh is also all right. It is ages since I saw him. My good wishes to everyone at your place and to your parents also.

అనంత విశ్వసాగర తీరంలో పాపలు పోగవుతారు.
పైన ఆకాశం, క్రింద అవిరామంగా అలలు చెలరేగుతున్న సాగరం.
అనంత కోటి లోకాల సాగర తీరంలో పిల్లలు నవ్వుతూ, నృత్యం చేస్తూ,
ఆడుతూ, పాడుతూ పోగవుతారు.
ఇసుక గూళ్ళు కట్టి గవ్వలతో ఆటలాడుతారు.
ఎండుటాకులను పడవల వలె సముద్రంలో వదలి, నవ్వుతారు.
అనంత విశ్వసాగర తీరంలో పాపలు ఆడుకుంటారు.
వారికి ఈతరాదు. వలలు వేసి చేపలు పట్టడం తెలియదు.
ముత్యాల అన్వేషకులు ముత్యాల కోసం ఉదధి గర్భంలోదిగుతారు.
వర్తకులు తమ నావలలో దూర దేశాలకు తరలి వెళతారు.

పిల్లలు మాత్రం తీరంలో గవ్వలు ఏరి మళ్ళీ వాటిని పారబోస్తూ ఉంటారు.
ఉదధి గర్భంలోని అమూల్య మణిమాణిక్యాల కోసం వారు వెదకరు.
వారికి వలలు వేయటం తెలీదు.

సముద్రం ఉత్తుంగంగా పొంగి నురుగుల నవ్వులు నవ్వుతుంది.
మృత్యు తరంగాలు అర్థం తెలియని గీతాలను శిశువులకు పాడి
వినిపిస్తాయి - తల్లి ఊయలూపుతూ జోల పాడినట్లు...
సముద్రం పిల్లలతో ఆటలాడుకుంటుంది. నురుగుల నవ్వులు
ఒలకబోస్తుంది.

అనంత విశ్వసాగర తీరంలో పాపలు పోగవుతారు. గమ్యంలేని
ఆకాశంలో తుఫాను గర్జిస్తుంది. పడవలు పగిలి పోతాయి.
మృత్యువు దూరంగా సాగర గర్భంలో తాండవిస్తుంది.
అనంత విశ్వసాగర తీరంలో పాపల మహామేళ జరుగుతుంది.

★ ★ ★

ఈ జీవన మృణ్మయ పాత్రలో, వివిధ వర్ణాల, పరిమళాల,
మధు పానీయాన్ని అనునిత్యం నా కోసం నీవు నింపుతూ ఉంటావు

★ ★ ★

నా భ్రాంతులన్నీ పటాపంచలై, ఆనంద దీప్తి నాలో వెలుగొందుతుంది.
నా వాంఛలన్నీ నిర్భర ప్రేమఫలాలుగా ఫలిస్తాయి!

-- టాగూర్

మీ జీవన వీణియ వెలువరించే అపస్వరాలన్నీ

కరిగి...

ఒక కమ్మని సుమధురశ్రుతిలో లీనమవు గాక!

ఉగాది శుభాకాంక్షలతో...

మీ
శ్రీరామ్

# 38

11.11.1990,
Nizamabad.

మిత్రుడు, ఆత్మీయుడు
రఘు కు ...

మీ నాన్నగారి విషాద వార్త చాలా బాధ కల్గించింది. నీ పెళ్ళి శుభవార్త గురించి నేను, Ramesh sir, ఆనందంగా ముచ్చటిస్తూండగానే ఈ వార్త వచ్చేసరికి it heightened the tragic intensity. Ramesh sir also felt deeply unhappy. My wife found it difficult to believe the news and became very sad about the tragic way things are going.

That is life! Inscrutable are the ways of God. All that one can do is to understand Him and His ways and accept them. జీవితాన్ని అగాధాల అంచుల దాక ఈదితే గాని దాని అర్థం అవగతం కాదు.

నీవు కూడ జీవితంలో ఇప్పటి దాకా విజేతగా, విజితునిగా ఎన్నో అనుభవాలను రుచి చూశావు. వాటి ఆసరాగా జీవితంలో ముందుకు పోవాలి. At least there is one consolation! Your father before breathing his last was fortunate enough to hear the good news of your getting a good job and the good matrimonial alliance also must have made him immensely happy. With the satisfaction of having you settled well he left for the heavenly abode. It is your responsibility now to preserve the peace of your father by not allowing your peace to get disturbed. The peace of your father's soul will remain intact, if your present pleasure remains intact. Please regain mental composure, muster courage and move ahead. Happily get married soon and see that your mother also stays with you so that you can become the constant source of emotional warmth to her and thus heal the wounds of her heart, inflicted by the tragic death of your father.

జీవితంలో ఇవన్నీ తప్పవు. మనం కూడా ఎప్పుడో ఒకసారి మన పిల్లల్ని కూడా

వదలి వెళ్లవలసిన వాళ్ళమే. This is an unalterable, inevitable cosmic-reality. Now you are mature enough to absorb this.

Look at *Amma*. పైకి అంత గంభీరంగా ఉన్నా, అలా వేళ్ళు కొసలతో తడితే ఆమె మానసవీణ ఎన్ని విషాదగీతాలను ఆలపిస్తుందో?! ఆమె గుండెలోతుల్లో ఎన్ని దుఃఖ స్రవంతులో! ఆమె మనసు అరల పొరల్లో ఇరుక్కుపోయిన మధుర జ్ఞాపకాల శిథిలాలెన్నో? అయినా అన్నిట్నీ ఒక్కతే గుండెల్లో దాస్తూ, భరిస్తూ, వాటి విషాద సంగీతాన్ని తానొక్కతే వింటూ - పైకి ఏమీ కన్పడనట్లు నవ్వుతూ, తన చుట్టూ ఉండే అందరి బాధలను పంచుకుంటూ ఓదారుస్తూ ఉంటుంది. అదీ జీవితం! All this is worth avoiding but it is unavoidable!

జీవితమొక నిరంతర విచిత్ర నాటకం. బాధాకరమైనా పాత బంధాలు పోతూ ఉంటాయి. భరించటం కష్టమే. అయినా భరించాలి... భావి కలల 'మలాము'ను మనస్సుకురాస్తూ క్రొత్త బంధాలు వస్తాయి. కాలం తాను చేసిన గాయాలను తనే మాన్పుతుంది. ఆకుల్ని రాల్చుకునే చెట్టును చూడు. ఎండుటాకులు రాలేపుడు సంతోషంగా శబ్దం చేస్తూ చెట్టు ఆకుల్ని రాల్చుకుంటుంది. తన శాఖలపైని చిగురుటాకుల్ని చూసి గర్వంగా తలెత్తుకుంటుంది.

మనం కూడా అలాగే చేయాలి. భగవంతుడు నీ పెళ్ళి అయ్యేదాకా మీ Fatherను తన దగ్గరకు తీసుకెళ్ళకుండా ఉన్నట్లైతే బాగుండేదేమో! కాని ఏం చేస్తాం! We do not know what immediate work our 'Father' has with your father?! Let us accept, bear and thank God for all the blessings he showered on us. Soon after the cremation of your father, you must also cremate your sorrow. You must smile again, dream again; steady the faltering feet of your psyche, move again.

May God give you necessary strength to do so! ఒకవేళ వీలైతే Nov. 22న అనంతపూర్‌కు వస్తాను. రావటం చాలా కష్టం. చాలా వరకు వీలు కాకపోవచ్చు. అయినా ప్రయత్నిస్తాను. Till then be brave! Muster courage! Smile again... and grow!

Once again expressing indescribable, deep sorrow of our hearts over the tragic death of your father I draw my letter to a close!

May your father's soul rest in peace!
May your soul regain peace!

*with love,*
**Sri Ram**

# 39

17.2.1986,
Hyderabad.

ఆత్మీయుడు

వెంకటరామి రెడ్డి కి ...

నిన్న సాయంత్రమే నీ ఉత్తరాన్ని శివారెడ్డి అందజేశాడు. I am very much pleased with it. And thank you a lot. అనుకోని పనులు తగలటం వల్ల, సమయం లేనందువల్ల ఉత్తరం చిన్నగా వ్రాస్తున్నాను.

Your irresistible urge to enter the arena of spirituality made me feel immensely happy. Spirituality essentially means a type of mental condition. You already have that. That way, you are trying to be what you actually are! Or what you already are!

In your letter you expressed the doubt whether you have to give up the joys of this world to realize spiritual life. The answer is emphatic 'No'. Please immediately suspect whoever creates that impression. As I repeatedly told you -- *spirituality is not - something minus worldly joys', but it is -- 'worldly joys plus something'*. This is universally accepted by every seer and saint. Spirituality is the art of making temporary joys permanent. Thus impermanent joys of the world are converted into permanent ones. This is done through inner expansion and progressive probe into the nature of worldly joys.

Anyway!, I heartily appreciate your sincere spiritual urges and hope you will succeed in your efforts.

Here please be clear about one thing! Out of your sheer love and goodness towards me you showered encomiums on me which I do not deserve at all. You said, in your letter, that you experience the feelings of total surrender to me. Please do not do so. Please do not do so not only to me, but... to anybody else also! The only person who deserves total surrender is *God* and none else.

You expressed the desire to be guided by me. I don't think I am the fit instrument to do so. At best I can share some of my experiences with you and listen to your experiences. Probably your are not aware of the fact that you are more spiritual than I am. గుట్టను తలక్రింద పెట్టుకుని రాళ్ళకై వెతికే నట్లుంటుంది!

I do not deserve the holy words like Preceptor and Guide! నేనే కాంతికై వెదకుతూ కునికి పాట్లు తీస్తున్నాను. I am like a bird imprisoned in a cage, contenting myself with the seeds dropped down by the hands of Destiny.

You wanted to know the path to higher things! You need to struggle for that. You accepted the fact that you are now fully convinced that there are higher things. This realization is enough. Nothing more is needed. Everything will automatically come by itself. This is the secret in spiritual life which many people do not know. All that the mother wants from a 'baby' is 'Cry'! It is for the mother to devise the way of taking the 'baby' into her arms. It is not the business of the 'baby'.

'Inner Cry for Mother'-- is all that is needed for spiritual realization. Nothing else is necessary. This 'Inner Cry'-- You are now experiencing. That is enough. Don't worry about the rest of the things like - 'how to reach the path', 'who is the guide'! All that is the business of the Mother. So don't get confused at this stage. *Please wait patiently and see what happens*, but *keep crying!* You will begin to undergo *'peculiar experiences'* giving an insight into Divine presence. Please wait patiently for that... keep crying... Don't doubt... Don't worry! Don't be confused! It is only after crossing the desert of confusion that you reach the oasis of clarity.

దూరంగా ఉన్నపుడు-- Divine ways అర్థం కావు. You don't find anything. All that you find is just this-- Ununderstandable buzzing noise. As you go nearer and nearer the noise becomes clear. You will understand and hear meaningful words. Ramakrishna Paramahamsa-- గారి example గుర్తు చేస్తాను. దూరంగా ఉన్నపుడు - సంత (fair) - లోని మాటలు అర్థం కావు. అంతాగోలగా ఉండి noisyగా ఉంటుంది. కాని సంతకు దగ్గరగా వెళ్ళే కొద్ది ఒక్కొక్కమాటే ... అర్థమవుతూ, వినిపిస్తూ ఉంటుంది. ఒక్కసారి సంతలోకి వెళ్తే ఎవరెవరు ఏం మాట్లాడుతున్నారో clearగా తెలుస్తుంది! Same is the case with 'Divine Ways'. Here one word of

caution - ఇదివరకు - "Spiritual pathలో తప్పనిసరిగా 'గురువు' కావాలి! అది లేనిదే కుదరదు... ఆ గురువులో గట్టి నమ్మకం ఉండాలి'' - అన్న మాటలు నీవు బహుశః విని ఉండవచ్చు! లేదా చదివి ఉండవచ్చు!... please remember *that is not totally true!* It is a contextualized statement. If you have unquenchable thirst for God, no 'Guru' is needed.

ఇక్కడ ఒక doubt రావచ్చు! రామకృష్ణుల వారు, స్వామి వివేకానంద లాంటి వారు కూడా గురువుపై stress చేసారు! To clear up this it takes one hour. మనం కలిసినపుడు ముచ్చటించవచ్చు! ఒక వాక్యంలో answer చెప్పాలంటే - వాళ్ళ దృష్టిలోని - 'గురువు' అన్న పదం యొక్క 'connotation and context' - చాలా వేరు! ఇంతకన్నా వివరంగా వ్రాయటం ఇక్కడ సాధ్యపడదు.

*The only Guru - is your desire to know God.* That is all. Once you have this burning desire everything is automatically taken care of by Divine force - please believe in this. Elaboration is not possible through a letter. నది - భూమి గర్భంలో నుండి బయటకు రావటమే దాని పని - ఆ తర్వాత సముద్రాన్ని చేరే మార్గం దానికి ఎవరూ చూపించనక్కరలేదు - మార్గం అదే దొరుకుతుంది.

So keep that desire alive and be patient and wait for further experiences.

*Caution* : You *need not* and *should not* give up your worldly affairs for spiritual life. That would be pseudo-spirituality. It is an escape into life and not an escape from life. Please bear this in mind.

అక్కడకు రావాలని - నాకు ఎంత కోరిక ఉన్నా - సాధ్యపడటం లేదు. ఎప్పుడు వీలైతే అపుడు రావటానికి ప్రయత్నిస్తాను. Till then I may be excused for my inability.

By the way, how is Mother?! The most beautiful -word on the lips of mankind is the word *mother*. So says one writer. ఆమె అన్నివిధాలా ఆరోగ్యంగా ఉందనుకుంటాను. నేను అక్కడికి స్వయంగా వచ్చి తృప్తిగా ముచ్చటిద్దామంటే వీలు పడటం లేదు. నాకున్న invisible bonds అలా ఉన్నాయి. అయినా సాధ్యమయినంత తొందరగా రావటానికి ప్రయత్నిస్తాను.

మనస్సును ఎప్పుడూ ప్రశాంతంగా ఉంచుకోమని చెప్పగలవు. మనస్సుకు ఎప్పుడూ ఏదో ఒక పని పెట్టడం మంచిది. దాన్ని ఏ మాత్రం సోమరిగా ఉండనిచ్చామా! దుమారం లేపుతుంది. కాబట్టి ఎప్పుడూ ఏదో ఒక మంచి పని

ఆ మనస్సు చేసేట్లు చూడాలి. అపుడు దానికుండే వ్యాధులన్నీ అవే నయం అవుతాయి. దానితోపాటు ఆధ్యాత్మిక వాతావరణంలో దాన్ని ఉంచితే - ఇంకా బాగుంటుంది. మనం ఆధ్యాత్మిక జ్ఞానం నుండి ఆధ్యాత్మిక అనుభవానికి మారేపుడు - కాస్త ప్రసవ వేదన అనుభవించాల్సి ఉంటుంది. జ్ఞాన శిశువుకు జన్మనివ్వాలంటే ఇవి తప్పవు. But once the 'Child of Wisdom' is born - no more worry. You can play and enjoy with her!

So all that we can do is to have faith and confidence in God and accept everything as divine gift.

After all -

*This life, which seems so fair,*
*is like a bubble blown up in air.*

*ఉపేక్షతే గతం వస్తు సంప్రాప్త మనువర్తతే*
*నక్షుభ్యేన వాహృష్యే భాతి పూర్ణ ఇవార్ణవ*

(పోయిన దానిని గురించి చింతిపడు; ప్రాప్తించిన దానిని అనుసరించును. దుఃఖింపడు, సంతసింపడు. పూర్ణ సముద్రం వలె తొణుకు బెణుకులు లేకుండనుండును.)

ఈ విషయం అమ్మకు గుర్తు చేస్తూ మానసికంగా ఆనందంగా ఉండేట్లు చూడగలవు.

To enhance your spirituality - three essential books to be followed are:

(1) Works of Vivekananda
(2) Teachings and Life History of Ramakrishna Paramahamsa
(3) *The Gita* (గీతా మకరందం - by ప్రకాశనందగిరి స్వామి), వీలుంటే anywork by శంకరాచార్య! -

— ఇక వేరే ఏ ఇతర books చదువవలసిన అవసరం లేదు. These are enough.

నీ I.A.S. పరీక్షకై బాగా prepare కాగలవు! Don't neglect it.

'అమ్మ'కు నా నమస్సులు, చెల్లాయికి ప్రేమాశీస్సులు - నీకు నా శుభాకాంక్షలు! -

నీ ఆశాలతలు చిగురించి

వాంఛా కుసుమాలు వికసించుగాక!

— Our Degree College Lecturer exams. will commence from 16th of March. You can seriously prepare for that also. - This letter is being posted on 21st of Feb. though written on 17th of Feb.

*with love,*

**Sri Ram**

# 40

*"Let Noble Thoughts Come To Us From All Sides"*

12.12.1984,
Hyderabad.

ఆత్మస్వరూపా!

శివా!

''శ్రీ రామ చంద్ర రఘునాథ జగచ్ఛరణ్య
రాజీవలోచన ధనుర్ధర రావణారే॥
సీతాపతే రఘుపతే రఘువీర రామ
త్రాయస్వ కేశవ హరే శరణాగతం మామ్॥''

Hope, you have reached your *destination* safely! Have you not?!

March on! March on! The path lies before you and the goal must be reached. No sleep, no rest. Awake! Arise!

You must not be disheartened if sometimes the pure surface of your mind becomes dim and clouded. It will not last. After a great storm comes calmness. After restlessness comes peace. One must follow the other; this is the law of nature. Without suffering we cannot realize what happiness means. So we must always remember that whatever happens in our lives has some deep meaning to give us only better understanding. It is natural that after the exercise of great strength there should come a reaction, exhaustion and weakness. Such moments are tests for the true devotee. He who can remain calm in calamities and can keep the balance and stand firmly in both conditions holding to his faith and purity of purpose, is a perfect character. Others are like babies. Anyone can remain happy when everything goes well, but he is a real devotee who can remain undisturbed when everything goes wrong and against him.

When miseries and difficulties come, say "All right" and stand-up like a hero. They will run away from you at once. That is the only way to conquer them. Be bold. Be bold and fearless. Even one word of boldness brings strength; so try always to keep your mind bold and cheerful.

A devotee of God does not listen to the praise or blame of the world, but he remains ever intoxicated by drinking the nectar of the Mother's name.

So be absorbed in this Divine Love and forget everything else. Do not care for what others say. Care for Him and Him alone. Let this outward world vanish from you entirely. It is time for you to become mad with this love. "All are mad, some for money, some for name, fame, etc." says **Sri Ramakrishna**. You be mad for your ideal. Be steady, be firm in faith and move onward and onward. Why should you fear? Fear must not have any room in your heart. Be fearless, cheerful, pure and divine. Let the world see that you are the child of Divinity. Remember that infinite strength is behind you. So be strong, knowing that nothing can shake you. No matter what happens, you must always remain undisturbed... On the pure heart there is no anxiety or sadness. Let your face be always cheerful, like a child who rests happily in his mother's arms.

Pray to Him like a little child and He will protect you. We are all His children. Why should we fear anything? He will take care of us. Our duty is not to forget Him in the turmoil of this miserable world. Remember that everything is done through His will. He can do whatever He (Father) likes. He can make the most impossible possible.

నీ పలుకులలో ధైర్యం, సంతోషం - హిమాలయ నిర్ఝరిణి వలె ప్రవహించాలి. నీ హృదయం ఆధ్యాత్మిక చింతనతో - మేఘ గర్జనలకు పుష్పించే కదంబ వృక్షం వలె పులకరించాలి.

''రాట్నము ధర్మ చక్రము చేసి,
పరిశుద్ధ ఖద్దరు నిర్మించు కర్మ యోగి''

— గాంధీని ఎప్పుడూ గుర్తుంచుకో! నీ చిరునవ్వులో అమృత నిర్ఝరిణీ నవ చంద్రికా సుధారోచులు తాండవించు గాక! 'గీతా' సుందరీ మందహాసాలు నీ జీవితనౌకకు ధ్రువ తారకా రోచిస్సులు - అగుగాక!

''లెమ్ము! శుభోదయమ్ము, లవలీ
    సుమముల్ నవ సాంధ్య రాగముల్
చిమ్మె ప్రపంచమెల్ల, సరసీ
    సలిలమ్ముల విచ్చు మొగ్గ కెం
దమ్మిని జేరి ఝుంకరణ నాదముతో
    నును వెచ్చని తేనెకై
తుమ్మెదవేడు; తూర్పు దెస
    తోచెను బాలమరీచి మాలియున్.''

ఆనందోదయ కిరణాలు - ప్రభాత సంధ్యా సమయంలో వసంతుని వలె - నీ జీవితాకాశంలో ప్రసరించాలి. కలత నిద్దురలో కమ్మని కలలు కంటూ ఉన్న నిన్ను, గాంధర్వలోకంలోంచి ఆధ్యాత్మికానందసుందరి రెక్కలు కట్టుకొని వచ్చి మేలుకొలుపు పాడి ముసి ముసి నవ్వులు కురిపించి లేపు గాక! నిర్భయ బాల భానుడి కిరణాలు పాలుగారే నీ పసిడి జీవిత చెక్కిళ్ళను ముద్దిడు గాక!

There is not much to be said about myself. I want to be calm, silent and unknown. Convey my hearty good wishes to dear Narsimulu. Convey my salutations to your father, mother and uncle... and my good wishes to the rest. Write (on Raghu's address) to me if you feel inclined to do so!

తోడూ నీడా లేక దారీ తెన్నూ లేక
ఆకులల్లాడని అడవిద్రుమాకుల మధ్య
అల్లాడుచున్నాము.
    ఏచోటు చూపింపవా! ప్రభూ!
    నా పాటు తప్పింపవా?
దిగ్వలయ రేఖయే దృక్పథము నందునిడి
కర్ణధారుడు లేని కలముపై గూర్చుండి
కాలస్రవంతిలో కదలి పోతున్నాము.
    ఏ దీవి కల్పింతువో ప్రభూ!
    ఏ రేవు చేర్పింతువో!
జగన్నాటక రంగశాల వేషధారిగ

విషాదాంత జీవిత వృత్తాలు వినిపించు
వింత వింత పాత్రల వేసి నటించినాను
ఏ ఆట ఆడింతువో ప్రభూ!
ఏ పాట పాడింతువో! ప్రభూ!

-- నండూరి రామకృష్ణమాచార్య

శరజ్జ్యోత్స్నా సుషమా సుందరమైన నీ జీవనాకాశంలో ఆనంద నీల మేఘాలు విహరించాలని మరొక మారు కోరుతూ, సుధామాధుర్య భరితమైన నీ ఉత్తరానికై ఎదురుచూస్తూ....

మీ
శ్రీరామ్

# 41

7.3.1992,
Nizamabad.

ఆత్మీయుడు

**T.V.V.** సత్యనారాయణ గార్కి ...

ఉగాది శుభాకాంక్షలతో ...

మీ ఉత్తరం చేరింది. విషయాలన్నీ అవగతమయ్యాయి. మీకు వెంటనే ఉత్తరం రాయాలని ప్రయత్నించినా అనుకోని కారణాల వల్ల ఆలస్యమయింది. ఈ ఆలస్యం అన్న పదం మన జీవన విధానానికి భౌతికంగా అన్వయించుకుంటే - 'తొందర' అన్న పదానికి వ్యతిరేకపదంగా అనిపిస్తుంది. కాని కాస్త లోతుకు వెళ్లి - మన జీవితంలో జరిగే అన్ని సంఘటనల వెన్క ఉండే 'అదృశ్యహస్తాన్ని' దృష్టిలో ఉంచుకుని పరిశీలిస్తే 'ఆలస్యం' అన్న పదం అసలులేదు. చూడటానికి - మన తొందరలో - ఆలస్యంగా కనిపిస్తుందే కాని జీవితంలో ప్రతి సంఘటనా సరిగ్గా ఎప్పుడు జరగాలో, ఎప్పుడు జరిగితే అది మన మంచికో, అప్పుడే జరుగుతుంది. None can change it. All that happens is for our good. ఎప్పుడు, ఏ సంఘటన ఎలా జరిపించాలో భగవంతునికి మనకన్నా బాగా తెలుసు. కాబట్టి మనం చేయగల్గిందల్లా చేస్తూ - అన్నీ, అన్నీ తెలిసిన భగవంతునికి వదలి నిశ్చలంగా, నిశ్చింతగా, ఆనందంగా నవ్వటం నేర్చుకోవాలి.

God will never delay anything, unless He has a potential reason to do so. 'Delays' are not 'denials'. God's watch is never late. Only our watches are fast. God is never cruel. Only, sometimes He appears to be so. He is cruel only to be kind. God is father and mother rolled into one. Let us not doubt His grace. Let us patiently wait.

మనిషి జీవితంలో ఆనందంగా ఉండాలంటే - గుండెనిండా 'సహనం' ఉండాలి. భగవంతుడు ఏ పని ఎందుకు చేస్తాడో తెలియదు. అందుకని ఒక్కోసారి 'wait' చేయవలసివస్తుంది. ఓ కవి అన్నట్లు:

- సహన ఫలమ్ములు
సాగు తరమ్ములు!

Be a little more patient. Have a little more faith in God. Wait a little more. Everything will be all right. God can solve even the most insoluble problems. A farmer buries the seed in the soil, waters it and applies manure. Then he waits. If he shouts at the seed, it does not sprout. Now he has to wait for a few days . The seed will slowly sprout. The farmer buries the seed under the soil, not to kill it but to make it sprout.

So are God's ways sometimes. He buries us under the dust of discontent, not to stifle us but to bless us with more smiles. So let us try to understand God's inscrutable ways which are always just and justifiable.

*So the solution to all your problems, irrespective of their nature, is to renew and resurrect your faith in God and wait for a little more time* and then begin to throw cheerful smiles. Throw a smile at the problem, it will disappear. *Lean on the Lord, leave everything to Him after doing all that you can.* He will do the rest. You can thus take rest.

Let us not use logic and question how He solves our problems. Life defies logic. God follows *Cosmic logic* which is ununderstandable to us. So let us have firm faith in His ways.

If He wills, 'walls' will become 'ways'.

If He wills one can burn one's way even through the impregnable iron walls. So please, don't be worried about anything. Be brave, roar like a lion. Problems will run away. So please wait for some more time.

Re-double your efforts.
Renew your smiles.
Sorrow will never resurface.

*- సాయి కరుణామయ కిరణం*
*మీ జీవన కమనీయాభరణం -*
*ఆగాకి!*

My good wishes to everyone at your place. All of you place yourselves in the protective arms of God. No harm will knock on the doors of your lives. Give me a chance to congratulate you! Life is an unalterable, predetermined sheet of fate. So let us allow God to decide what is 'Good' for us!

Smile! March on!
Good-luck! God bless you!

*with love,*
**Sri Ram**

# 42

తేది : కాలగర్భంలో కరుగుతున్న
ఒక రోజు.

స్థలం : నిజామాబాదు.

సుమనస్వి

శివారెడ్డికి ...

దివ్యదీపావళీ శుభాకాంక్షలతో ...

నీవెగుర వేసిన లేఖావిహంగం దివ్య తారక మంత్రంలా, మహిత గాంధర్వ గానంలా నిన్న సాయంత్రం నన్ను చేరి, ఒళ్ళో వ్రాలి ముద్దు ముద్దుగా విశేషాలన్నీ చెప్పింది. నేనిదివరకే ఒకసారి అన్నట్లు — దూరాలు దాటి మీ మనోద్వారక ద్వారాలు మీటలేక పోయినా, మీ అందరి ఆకారాలెప్పుడూ నా మనోప్రాకారంలో కదలాడుతూ ఉంటాయి.

మీ గురించి జ్ఞాపకాల ధనరాసులు తప్ప —What other wealth does this poor man have?! I am not a *Shiva* (m) like you! Here is a man who is in bad need of two bamboos. I do not feel and there is not any need to continue my earthly existence. In the dense darkness and eerie silence of the dead of the night, my ears begin to hear the gentle, subdued whispers of death. When the entire world lies hypnotically curled up in the lovely lap of sleep... నిబిడ గాఢాంధకార సుదీర్ఘ అమావాస్య నిశిలో, నభోమండలంలోని నక్షత్రాల మిత్రులు తమ దగ్గరికి రమ్మంటున్న తన్మయీ భావన - మనస్సును మెలికలు తిరగేలా చేస్తుంది. రాజేందర్ exams. బాగా రాస్తున్నారనుకుంటాను. Let us all earnestly hope for a chance to congratulate him. Convey my good wishes to him. May he win the hand of a beautiful bride (I.A.S.)!

Raghu's absence is something which cannot be compensated. His gentle humour, like the dews of the dawn imperceptibly descending on the leaves of the grass, used to swell my heart with the joy, unspeakable. My ears always yearned for his occasional musical outbursts.

J.V. said he would come after Diwali. After he comes, ask him to find out whether my scholarship money has come or not; Ask him to drop a line about his result (Law) and convey my good wishes to him. How is Dr. Srinivas another son of some lucky mother? How badly I missed the gracious smiles (of Srinivas) with which he used to greet me, whenever I crossed the threshold of his house! In this rotten world which believes in the fact that one should either be an anvil or a hammer, his presence, like the cool breeze of the summer evening, always gives me a new lease of life. His spontaneous sparkling wit, used to send me into pearls of laughter. Please convey my best wishes to him.

Unbelievable, but true!... In this stinkingly mechanical world which expects of us a perpetual readiness to be misunderstood, *Amma* has a peculiar gift of understanding the ununderstandable persons and making herself understood by those who are incapable of understanding.

Did I not miss all these blessings?! Now tell me... Don't I need two bamboos!?

మరొక్క మారు - శివారెడ్డి శిరస్సుపై నుండి నిరంతరంగా ప్రవహించే అనురాగాల గంగాఝరీ తరంగాల్లో తేలాలని, రఘునాథ్ మనో ఆస్థాన నర్తకి, మమతల మధురవాణి (నాకు సరిగ్గా గుర్తులేదు సుమా!) నృత్య భంగిమలను తిలకిస్తూ పరవశించాలనీ, శ్రీనివాస్ ఆర్ద్రత చిలకరించే పలుకుల్లో పులకరించాలనీ, రాజేందర్ ఎక్కు పెట్టిన బాణం లక్ష్యశిఖరాలను చేరాలనీ, ఆ వార్తతో మనస్సు పురివిప్పి వనమయూరిలా నాట్యం చెయ్యాలనీ, కోరుతూ.... దూరాన ఉన్నా... వెంకటరామిరెడ్డి, ప్రతాప్, జె.వి.-- ఎప్పుడూ మానసికంగా వెంబడిస్తూ నాతో కబుర్లు చెప్తూ వుంటారు. ఇలాంటి మిత్రులను అయాచితంగా అందించినందుకు భగవంతునికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇక మెల్లగా ముగిస్తాను.....

My little son Uday and his mother join me in conveying their Diwali wishes to you.

Hoping to be there by 22nd of Nov. and waiting for the chance of mingling heads and hearts I draw my letter to a close.

— అంతదూరాన్నుండి - అమ్మ వాళ్ళు హైదరాబాదుకు ఎంతో ప్రయాసతో రావటం అంత బావుండదనుకుంటాను. మనమే ఎప్పుడైనా మరొక్కసారి అక్కడికే వెళ్ళి చూసి వస్తే బావుంటుందనుకుంటాను. — ఇంకేం రాయను? నాకు అందరిలా జోకులు వేసి నవ్వించడం చేతకాదు. 'My way of joking is to tell the truth; that is, I believe, the biggest joke in the world'. —నా గురించి చెప్పటానికి ఏమీ లేదు. వీలున్నప్పుడల్లా వెన్నెల్లో వెల్లకిలా పడుకొని చకోర పక్షిలా వెన్నెల్ని త్రాగడం, ఉదయం లేచింది మొదలు సెలయేటి కెరటంలా కేరింతలు కొట్టే మా ఉదయ్‌ను control చేయడం లాంటి పనులు చేస్తుంటాను. అప్పటికీ ఇంకా time ఉంటే పుస్తకాల ప్రపంచంలోకి పారిపోవడం — ఇవీ నా పనులు.

*గంటాన కవితను కదము త్రొక్కించిన*
*''నన్నయభట్టు'' లీనాడు లేరు*
*కలపోన కంచు ఢక్కల నుగ్గునుగ్గుగా*
*వించు ''శ్రీనాథు'' లీవేళ లేరు*
*ఆంకాన వాణి నోదార్చి జోలలు పాడు*
*''పోతనామాత్యు'' లీప్రొద్దు లేరు*
*పంతాన ప్రభువుచే పల్లకీ నెత్తించు*
*కొను ''పెద్దనార్యు'' లీ దినము లేరు*
*''వాణి నా రాణి'' యంచు సవాలు కొట్టి*
*మాట నెగ్గించు ''వీరు'' లీపూట లేరు!*
*తిరిగి యొకమాటు వెనుకకు తిరిగి చూచి*
***దిద్దుకోవమ్మ! బిడ్డల, తెనుగు తల్లి!***

-- కరుణశ్రీ

అదేమిటి అలా వింటున్నావు?!
అది పిల్లలు కాల్చే దీపావళీ టపాకాయల శబ్దం కాదు!
వాటి కొరకు వాళ్ళు తింటున్న దెబ్బల చప్పుళ్ళవి!

మీ
శ్రీరామ్

# 43

తేది : తెలియదు.

స్థలం : అంతకన్నా తెలియదు.

ఆత్మీయుడు

రఘు కు ...

ఈస్టర్ శుభాకాంక్షలతో ...

నేను జీవిత తీరాన కూచుని చావుని, పరాన్ని తలపోస్తోవుంటే వాళ్ళకి మోహన, గీతాల్ని అల్లడానికి ఎవరుంటారు?

సంధ్యలో పొడిచిన నక్షత్రం ఆకాశాన కుంకుతోంది. సడిలేని నది పక్కన ఆరిపోతున్న చితి వెలుగు నెమ్మదిగా అణిగిపోయింది.

పాడు వద్ద ఇంటి ప్రాంగణం నించి అలసిపోయిన చందమామ కాంతిలో, నక్కలు కంఠాలు కలిపి కూస్తున్నాయి.

నేను నా తలుపులు మూసుకుని లోక బంధాలనించి తప్పించుకోవాలని యత్నిస్తో కూచుంటే, ఇల్లు వొదలి యాత్రికుడు ఎవరన్నా అవనత శిరుస్కుడై చీకటి గుసగుసల్ని వింటో రాత్రి గడపడానికి వొస్తే, అతని చెవుల్లో జీవిత రహస్యాల్ని పలకడానికి ఎవరుంటారు?

నా జుట్టు తెల్లబడడం ఏమంత ప్రమాదం కాదు. ఈ గ్రామంలో వున్న ముసలి వాళ్ళంత ముసలివాణ్ణి నేను. పసిపాపలంత పసివాణ్ణి.

తియ్యని చిరునవ్వులు కొందరివి. కొందరి కళ్ళల్లో అల్లరి చూపులుంటాయి. పగటి వేళ పొంగివచ్చే కన్నీళ్ళు కొందరివి. కొందరి కన్నీళ్ళు చీకట్లో దాక్కుంటాయి.

వాళ్ళందరికీ నేనవసరం.

*జీవిత అనంతర తత్వాన్ని తలపోస్తూ కూచునేందుకు నాకు వ్యవధి లేదు.*
*నేను ప్రతివారితో సమాన వయస్కుణ్ణి. నా వెంట్రుకలు తెల్లబడితేనేం?*

*- టాగూర్, వనమాలి*

*(అనువాదం : వలం)*

చైత్ర మాసపు సాయంకాలపు చల్లని గాలిలో (గాలిలా) నీ ఉత్తరం మధుర మమతల పరిమళాల్ని మోసికొనివచ్చి గుండెగుమ్మం ముందు గుమ్మరించింది. అలవాటు పడ్డ యాంత్రిక జీవిత చీకటి గుహల్లోకి ఆనందాల ప్రాతఃకాలపు కాంతి కెరటాలను విసిరింది... నీ ఉత్తరం.

ఇంకేమిటి విశేషాలు? మొత్తంపై క్రొత్త జీవితాన్ని ప్రారంభించావు. ఎలా ఉంది... నెల్లూరు? నెల్లూరుకు, నిజామాబాద్‌కు... క్షీర సముద్రానికి, క్షార సముద్రానికి ఉన్నంత తేడా కదూ! జీవన గగనంలో గమ్యం లేక తిరిగే శరన్మేఘ శకలం లాంటి నా జీవితానికి, నీ జీవితానికి ఎంత తేడా?!

వెన్నెమల్లె మెత్తగా ఉండే నీ హృదయంలోంచి జారి పడే హరివిల్లులాంటి హాస్యపు జల్లుల్లో తడవాలంటే ఇప్పుడెంత కష్టమో?!

ఆ హాస్యపు జల్లులు, దరహాసాలు - నీ అధర వీధుల్లో ఎల్లప్పుడూ ప్రవహించాలి. Don't worry about anything. Even the death of the near and dear should not disturb you. Even if your marriage is postponed beyond June, don't worry. Do what you are allowed to do. Don't get disappointed. Allow God to plan things for you and accept what you get. All that happens is for our good. Don't think very much about your marriage, and the invisible, unpredictable impediments should not upset your mental serenity. *Be a spectator of your life!* Smile! Explore all the possible ways. Leave the rest to him. Be a little more patient. Be a little more bold. Infinite bliss is yours. Do coolly and calmly whatever you feel like doing. He will never let you down. Don't become impatient. Try to enhance your perception of the paradoxical ways of *God*. Deepen your wisdom. Take a deeper look into the mysteries of life. Maintain serene smile always on the lips. Educate both your head and heart.

In the larger Cosmic-Perspective-wife, mother, brother, son, daughter... do not mean anything. Poverty, riches, job, unemployment, health, ill-health, fame, shame... do not mean anything. It's all Maya - Let us all act detachedly as impersonal actors on the stage of

life. Your metaphysical perception is adequately wider. Widen it further. Grow rich inwardly and outwardly leave the rest to *Him*. One should get accustomed to the ironic reversals of life and its paradoxes. Spirituality is the ability to unravel the ironic reversals of life. Spirituality is the capacity to resolve the paradoxes of life. Spirituality is a journey from *Illusion* to *Illumination*. జీవన సారాన్ని తెల్సుకుంటే జీవిత భారాన్ని మోయటం చాలా సులువు. గుండెలనిండా కన్నీళ్ళున్నా, విరిగిన నిరాశ పాత్రిళ్ళలో కాపురమున్నా - కన్నుల్లో అశ్రు తరంగాలు పొంగిపొరలకూడదు. జీవితం క్షణం క్షణం కరగిపోతూ జ్వలించే మైనపు వత్తిలా అన్పించినా, ఝంఝామారుతానికి చలించే చిన్నారి పూలగుత్తిలా కన్పించినా - నిబ్బరం కోల్పోరాదు. నిరాశ చెందరాదు. పగలు నిప్పులు కురిసే వైశాఖ సూర్యుణ్ణి ప్రసాదించిన ఆకాశమే, రాత్రి అయే సరికి చల్లని చందమామను అందిస్తుంది. అలాగే జీవితం.

ఓపికతో జరిగేదంతా చూస్తూ, భరిస్తూ చేయగలిగింది చేస్తూ నవ్వుతూ, నవ్విస్తూ ముందుకు సాగు. నీ జీవితం గురించి బాధపడకు. దూరాన ఉన్న అమ్మ మమతలా, అనురాగమయి అర్ధాంగి తియ్యని అమాయకతలా - నీ జీవితం భాసిల్లుతుంది. దాన్ని గురించి విచారించకు. Whenever you are at cross roads, wait, be patient, do what you feel like doing.

జాగ్రత్తగా ఆలోచించి నీకేది బాగనిపిస్తే అది చేయి. ఆత్మీయుల మరణం ఆత్మక్షోభను సృష్టించరాదు. భరిస్తూ నిబ్బరంగా సాగు.

అక్కడి విశేషాలు తెల్పగలవు.

సోగకన్నుల రాణి మూగచూపులతో తీగలై సాగే రాగాల్లా - నీ జీవితం శోభిల్లాలని ఆకాంక్షిస్తూ

నీవు వెళ్ళిన తర్వాత, తిరిగి Hyderabad వెళ్ళలేదు.

— Next Sunday వెళ్ళవచ్చు.

— Your absence there cannot be compensated.

అన్ని విశేషాలు తెల్పుతూ వెంటనే letter రాయగలవు.

*with love and affection,*

**Sri Ram**

# 44

తేదీ : మనసు వీణియపై మీ మమతలు
సంతోష సరిగమలు పలికిస్తున్న వేళ.
స్థలం : హృదయాంగణం.

**Beloved**
**'Child of Immortality'**
**Tirupathi Rao garu ...**

*"If the onslaughts of life shatter your dreams*
*Be not afraid*
*The tailor cuts the cloth*
*Only to sew it."*

How are you there? Hope Raghu is also O.K. How are the things there? There are only apparent tragic discrepancies between our dreams and realities. Things are always what they ought to be. A little more faith in the inscrutable ways of God, a little more love for the 'all-loving one' and a little more patience - when the apparent delays or denials begin to register their presence - will neutralize our depression. Unbearable depression can only be cured by unshakable faith in the Divinity.

Just as the seeds, though preserved under same roof and in the same store-house, when sown will take different amounts of time for their sprouting, the seeds of our lives also, though being lived and led together, have different harvesting times. How the miraculous hand moulds our lives is beyond our comprehension. The same Cosmic hand that made the wild ferocious *lion*, also made the mild, gentle *lamb*. Such is the paradoxical power of His hand. So His apparently contradictory ways acquire coherence, only when viewed from the lenses of faith and patience. I have taken three decades of my life to realize the simple truth that God knows more and is more worried about us than we do about ourselves.

Let us grow flowers of faith in the garden of our life : Let those flowers scatter the fragrance of patience. Then nothing would be impossible.

సహనం జీవన కుసుమ సురభిళం.

ఆ సురభిళాలు మీ జీవన తరుశాఖల్లో ప్రవహించాలి. ఆనంద మందారాలు మీ జీవన ప్రాంగణాన్ని అలరించాలి. శరన్మధుర చంద్రికల్లో మీరంతా పారవశ్యంతో నర్తించాలి. ఆ అవర్ణనీయ శారద రాత్రులన్నీ మీవే. నక్షత్రాలు నవ్వుతాయి. హర్ష వర్షాన్ని కురుపిస్తాయి. మీ జీవన నగ్న శాఖలు వసంత వస్త్రాలను చుట్టుకుని నవ వధువులా సిగ్గు దొంతరలు వెదజల్లుతాయి. దాశరథి గారన్నట్లు, ''రానున్న కాలాన రతనాల జడివాన''. ఆ వానలో ఆనంద నృత్య మాడుదాం. వంగిన ఇంద్రధనస్సు అందాలను అందుకుందాం. చీకటి గర్భంలో సహస్రకిరణ కాంతిపిండం పెరుగుతోంది. బ్రహ్మాండాన్ని కౌగిలించే కాంతి జలపాతాల్లో స్నానం చేద్దాం. ఏ కారుమబ్బు వెనక్కా ఏ సూర్యుడు దాక్కున్నాడో తెలియదు. భగవంతుడు కేవలం ఆగ్రహాన్ని వెలిబుచ్చే నిగ్రహమే కాదు. మనలో నిగ్రహం ఉండాలే గాని అనుగ్రహాన్ని ప్రదర్శించటానికి ఆయనకెంతోసేపు పట్టదు. తాను మలచిన శిల్పానికి ఏ తుది మెరుగులు పెడుతున్నాడో ఎవరికి తెలుసు! చిలిపిగా ఏడిపిస్తూ పాపతో ఆడుకునే 'అమ్మ'కు, పాపను ముద్దుల్లో ముంచెత్తడానికి ఎంతో సమయం పడుతుందా?! ఆ ఆటలో ఆ 'అమ్మ'కు, ఏ మానవాతీత, ఇంద్రియాతీత ఆనందం లభిస్తుందో, కాసేపు ఆడుకోనివ్వండి. ఆమె ఏడ్చేపాప పెదాలను తన మమతల క్షీరమధురిమల్తో తడుపుతుంది. తన హృదయానికి హత్తుకుంటూ చీర కొంగుతో పాప కన్నీళ్ళను తుడుస్తుంది. ఆమె నయనాల భర్మ డోలికల్లో మళ్ళీ పాపను ఊపుతుంది. ఆమె గుండె లోయల్లో ప్రవహించే సంతోష సుధా రస స్రవంతులు పాప పాలుగారే పసిడి చెక్కిళ్ళను ముద్దాడుతాయి.

ఇది పాపకు అమ్మకు మధ్య ఉండే కమనీయ మాతృబంధం!

So! Don't worry about anything. When the Sun smiles through dark clouds, rainbow begins to emerge.

Let us not look down upon tear-drops. We can see farther through tear-drop than through telescope. Tear-drop is the telescope of our life which allows us a glimpse into Cosmic reality.

The tear-drops we shed are, in fact rain-drops, fertilizing the sterile soil of our lives. "*Sweet are the uses of Adversity.*" "*If winter comes; Can spring be far behind.*"

త్వరలో మీ జీవన శాఖలపై ఆనంద నందివర్ధనాలు కుసుమిస్తాయి.

మీ దుఃఖం దూర తీరాలకు పారిపోతుంది.

మీ వేదన లోంచి వేదనాదాలు వినిపిస్తాయి.

మీ సాధన సఫలీకృతమవుతుంది.

Let us happily go through the 'Delays', induced by the indissoluble past Karma.

*వెదురెందుకు అరవాలి విరిచేస్తుంటే...*
*విరువందే వేణువవుతుందా అది?*

-- సి. నారాయణరెడ్డి

మీ
శ్రీరామ్

# 45

4.2.1988,
Hyderabad.

*"The hands of a clock*
*Quarrelled blatantly*
*Minute hand remarked*
*I'm taller and Run faster*
*I'm superior to you*
*Hour hand argued*
*'None can infer time*
*Without me'*
*Next day morning*
*Both hands were dead*
*Because the clock*
*Was not wound*

*Nothing Begins, and Ends,*
*That is not paid with Moan*
*For we are born in other's Pain*
*And perish in our own"*

ఆత్మీయులు

ప్రతాప్ గార్కి ...

నూతన సంవత్సర శుభాకాంక్షలతో ...

— ఉదయాస్తమయాల రెక్కలపై ఎగిరిపోతున్న కాలవిహంగం. అపుడే 1988 వచ్చేసింది. కాలవృక్షం ఎంత త్వరగా తన ఆకుల్ని రాల్చుకుంటుందో! రాలే ఆకుల్లో రమణీయత ఉంది. ఆకులు కోల్పోయిన వన్ని శాఖ సౌందర్యం వెయ్యి వసంతాలు కలిసి తపస్సు చేసినా పొందలేవు. ఇక ఇక్కడి కొత్త సంవత్సర జీవితం మామూలే. ''నా కోర్కెలు శిఖరాల మీద నుల్చొని ఉన్న దేవాలయాలు; నేను

నేల మీద నడుస్తున్న బాటసారిని. నేను నా సర్వస్వాన్ని రాల్చుకున్నాను, చెట్టు తన పువ్వును రాల్చుకున్నట్లు. ఎక్కడికో నిశ్శబ్దనిశీధి కుహరంలోకి పోయి ధ్యానం చేసుకుందామని ఉంది,'' ఎవ్వరూ లేని దేవాలయానికి - చివరికి నా ఏకాంతానికి భంగం కలిగించే దేవుడు కూడా లేని దేవాలయానికి. I personally feel that we can serve society more through our *silence* than through our *speech*; The world is more in need of our smile than our *tears*. So let us be *silent* and *smile*!

మీరు పంపిన *The First and Last Freedom (J.K.)* పుస్తకం చదివాను. చాలా బాగుంది. Love, Death, Time లాంటి విషయాలపై చాలా విలువైన భావాలున్నాయి. అవన్నీ విధి నాముందుపై విసిరిన గులాబీల్లాగున్నాయి. మమతల కెరటాలపై తేలుతూ వచ్చే మీ ఉత్తరాలకు, పుస్తకాలకు విలువ కట్టేదెలా?! కనురెప్పల కొసల మసలే ఒంటరి కృతజ్ఞతా బాష్పం తప్ప, ప్రతిగా ఏమివ్వగలను?! మీ భావాలన్నా, అనుభవాలన్నా, అనుభూతులన్నా నాకెంతో ఇష్టం. వాటిని వింటున్నా, పంచుకుంటున్నా - ఎదమృదంగ ధ్వనులు పలుకుతూ, దీపావళి చిచ్చు బుడ్డీలా వెలుగుల పూలు విరజిమ్ముతుంది.

అక్కడి విశేషాలేమిటి?! రఘునాథ్ ఆ మధ్య ఉత్తరం రాశాడు. ఇంకా reply రాయలేదు. మిత్రులు Harish గార్కి నూతన సంవత్సర శుభాకాంక్షలు అందజేయగలరు. Please convey my deep regards to Prof. B.S. Rao. మీకు వీలున్నపుడు ఉత్తరాలు వ్రాయండి. మీరు, లేదా మీ స్నేహితులు Hyderabadకు వచ్చినపుడు తప్పక కలవండి. మీతో గడిపిన క్షణాలు, రోజులు - నా మనసులో సంతోష సురభిళ వాయువీచికలను సృష్టిస్తాయి.

ఇక ఇక్కడ Hyderabad లో చెప్పుకో తగ్గ విశేషాలేమి లేవు. మామూలుగా నా M.Phil. (English) classes జరుగుతున్నాయి. క్లాసులు April ఆఖరుదాకా ప్రతి weekలో Monday, Tuesday, Wednesdayలలో (2 P.M. - 4.30 P.M.) Arts Collegeలో Dept. of Englishలో జరుగుతాయి. Raghunath కూడా లేకపోవటంతో నగర జీవితం అపుడపుడు boreగా ఉంటుంది. అయినా 'విధి నా చేతికిచ్చిన విషపాత్రిక ఈ నగరం; నా విషాలన్నీ, నా నిషాలన్నీ ఇందులోనే ఉన్నాయి'... 'ఇక్కడే వెయ్యి సార్లు నా లోకాల్ని పోగొట్టుకున్నాను. తిరిగి పొందాను'. అయినా నగరం నాకు వసంతాల్ని అందివ్వలేదు. 'వసంతం అంటే అందరికీ తెలీదు. కోకిలల్ని కోల్పోయిన కొమ్మలకే తెలుసు; పాటల్ని కోల్పోయిన పక్షులకే

తెలుసు'. ఇంకేముంది రాయటానికి... కొందరికి ఉత్తరాలు రాసేపుడు అలాగే అనంతంగా సాగిపోయే ప్రమాదముంది... కాబట్టి జాగ్రత్త పడాలి. మిమ్మల్ని గూర్చిన భావాలు హంసల జాలులా, పూల పడవల్లా నా సర్వాంగ శోభిత సరసీ జలాల్లో సంచరిస్తున్నాయి... ఇక మెల్లగా ముగిస్తాను. మీ ఇతర స్నేహితులకు కూడా శుభాకాంక్షలు అందజేయగలరు. క్రొత్త సంవత్సరంలో మీ జీవన అధరాధర శాఖల్లో దరహాసాలు వికసించాలని కాంక్షిస్తూ... ఓ కవిగారి సలహాను జ్ఞాపకం చేస్తూ....

*గుండె గాయాలు చిరునవ్వులతో కప్పుకో*
*పాత స్వప్నాలహారాన్ని దులిపి మెడలో ధరించుకో*
*కార్చే కన్నీళ్ళు కనురెప్పల్లోనే దాచుకో*
*అవి బ్రతుకు కడలి ముత్యాలు*
*మన జీవన సత్యాలు.*

మీ
శ్రీరామ్

‘బొమ్మ’ను వదలి ‘అమ్మ’ను చేరటమే ఆధ్యాత్మికత.

— శ్రీరామ్

# SECTION - III

(Letters in Telugu)

# 46

1.1.1993,
నిజామాబాదు.

ఆత్మీయులు

ప్రతాప్ కు ...

నూతన సంవత్సర (1993) శుభాకాంక్షలతో ...

భగవాన్!
ఒక్క నీవు తప్ప
నాకెవ్వరూ లేరు!
ఒక్క నీవు తప్ప
నాకెవ్వరూ వద్దు!
నా కన్నులు ఒక్క నీ కొరకే
చెమ్మగిల్లనీ!
నా పెదాలు ఒక్క నీకొరకే
నవ్వులుగా వికసించనీ!
నా గుండె ఒక్క నీ కొరకే
ఆగిపోనీ!
అది, తిరిగి, ఒక్క నీ రాకతోనే
ప్రాణంతో స్పందించనీ!
నా హృదయం ఒక్క నీకే తన అనురాగాన్ని
పంచనీ!
అది, ఒక్క నీ అనురాగాన్నే
అనుభవించనీ!

ప్రభూ! నీ దయామృతభరిత హృదయం
నూతన సంవత్సరంలో
నాకీ వరాన్ని ప్రసాదించనీ!

-- శ్రీరామ్

★ ★ ★

భగవాన్! ఈ సృష్టి ఎలా ఆవిర్భవించిందని, ఎన్నో సార్లు ప్రశ్నించినా - ఇప్పటి దాకా మౌనం తప్ప నీ నుండి వేరే సమాధానం లేదు. అయినా నాకిలా అన్పిస్తూంది ప్రభూ! ఈ విశ్వసృష్టి జరుగక పూర్వం, కేవలం నీవూ నేనూ మాత్రమే ఉన్నాము. నీవళ్లో నన్ను లాలిస్తూ, తన్మయత్వంతో నీ హృదయం వర్షించే ప్రేమామృతాన్ని నాకు పంచుతుండే వాడివి. దాన్ని ఒక్క బొట్టు కూడా ప్రక్కకు జారిపోనీయకుండా - పరమాత్మవు, సర్వేశ్వరుడవైన నిన్ను సర్వేంద్రియాలతో దర్శిస్తూ, స్పర్శిస్తూ - గ్రోలుతుండేవాడిని. అలాంటి సమయంలో - ఆనంద సింధువును తన గర్భంలో దాచుకొన్న 'బాష్పబిందువు' ఒకటి నీ కళ్ళలోంచి జారి — నా హృదయ కుహరంలో జన్మించి, నయనాల్లో నర్తించే — 'కన్నీటి బిందువు'పై పడింది. ఆ రెండు బాష్పబిందువులు ఆనందతాండవమాడుతూ, ఒక దానిలో ఒకటి ఐక్యమయ్యాయి. ఆ రెండు బిందువుల మధ్య జరిగిన విశ్వరసాయన సంగమంలోంచే ఈ సమస్త సృష్టి ఆవిర్భవించిందేమో! ప్రభూ!

ప్రతాప్! నీతో నా ప్రేమను పంచుకుంటున్నపుడు, నీ ప్రేమను నేననుభవిస్తున్నపుడు - పై విషయం మనస్సులో మెదలుతూంది. ఆ ఆనందం నూతన సంవత్సరంలో - వినూత్న సోయగాలతో కొనసాగాలని కాంక్షిస్తూ....

మీ
శ్రీరామ్

# 47

1.1.1993,
Nizamabad.

**Beloved Sisters**
**Suja, Gita, Uma ...**
**with New Year (1993) Greetings ...**

అన్నయ్య వెళ్లిన తర్వాత వాన వెలిసినట్లుంది కదూ! నేను మొదలే చెప్పాను - నేను వస్తే మీకు బాధలు తప్పవని. శ్రమంతా మీ వంతు, సంతోషమంతా మా వంతు. మీకు శ్రమైనా, పరిశ్రమైనా మా ఆనందం మాత్రం పరిధులు దాటింది. యశోద కూడా ఎంతో happyగా feel అయింది. మీకు మరీ మరీ thanks చెప్పమంది.

ఏమ్మా! యశోదకు sari అది ఎందుకిచ్చారు. మేమింకా క్రొత్త వాళ్లలా, బంధువుల్లా వస్తున్నట్లు అన్పిస్తుందా! ఎందుకమ్మా ఈ formalities అంతా! మీరంతా తోబుట్టువుల్లా భావించి అక్కడికి వస్తున్నామే కాని, ఇంకే విధంగా కాదు. అందుకనే - అక్కడికి వచ్చినపుడు అంత ఆనందం. మిమ్మల్ని వదలి వెళ్లేపుడు అంత సంతాపం. మీరు అల్లిన sweaters, shawls కూడా చాలా... చాలా బావున్నాయి. వాటి నిండా wool కానట్లు - మీ threads of sisterly loveతో అల్లినట్లు కన్పడుతున్నాయి. మీశ్రమనంతా దోచుకుని మేము సంతోషిస్తున్నాము. మీ అందరికీ మరొక్కమారు thanks.

ఈసారి కూడా - ఎంత జాగ్రత్తగా ఉన్నా - time problem వల్ల - మీతో తీరిగ్గా time spend చేయటానికి వీలుకాలేదు. Please ఏమీ అనుకోకండి. మళ్లీ ఆ అవకాశానికై తిరిగి ప్రయత్నిస్తాను. నాన్నగారి పేరుమీద మిగిలిన ఒక్క పుస్తకం నా దగ్గరే ఉంది. ఎవరైనా వచ్చేపుడు పంపిస్తాను.

## 47

1.1.1993,
Nizamabad.

**Beloved Sisters**
**Suja, Gita, Uma ...**
**with New Year (1993) Greetings ...**

అన్నయ్య వెళ్లిన తర్వాత వాన వెలిసినట్లుంది కదూ! నేను మొదలే చెప్పాను - నేను వస్తే మీకు బాధలు తప్పవని. శ్రమంతా మీ వంతు, సంతోషమంతా మా వంతు. మీకు శ్రమైనా, పరిశ్రమైనా మా ఆనందం మాత్రం పరిధులు దాటింది. యశోద కూడా ఎంతో happyగా feel అయింది. మీకు మరీ మరీ thanks చెప్పమంది.

ఏమ్మా! యశోదకు sari అది ఎందుకిచ్చారు. మేమింకా క్రొత్త వాళ్లలా, బంధువుల్లా వస్తున్నట్లు అన్పిస్తుందా! ఎందుకమ్మా ఈ formalities అంతా! మీరంతా తోబుట్టువుల్లా భావించి అక్కడికి వస్తున్నామే కాని, ఇంకే విధంగా కాదు. అందుకనే - అక్కడికి వచ్చినపుడు అంత ఆనందం. మిమ్మల్ని వదలి వెళ్లేపుడు అంత సంతాపం. మీరు అల్లిన sweaters, shawls కూడా చాలా... చాలా బావున్నాయి. వాటి నిండా wool కానట్లు - మీ threads of sisterly loveతో అల్లినట్లు కన్పడుతున్నాయి. మీశ్రమనంతా దోచుకుని మేము సంతోషిస్తున్నాము. మీ అందరికీ మరొక్కమారు thanks.

ఈసారి కూడా - ఎంత జాగ్రత్తగా ఉన్నా - time problem వల్ల - మీతో తీరిగ్గా time spend చేయటానికి వీలుకాలేదు. Please ఏమీ అనుకోకండి. మళ్లీ ఆ అవకాశానికై తిరిగి ప్రయత్నిస్తాను. నాన్నగారి పేరుమీద మిగిలిన ఒక్క పుస్తకం నా దగ్గరే ఉంది. ఎవరైనా వచ్చేపుడు పంపిస్తాను.

ఏమ్మా Uma!

నీ వేంటి అలా feel చేస్తున్నావు. నీతో ఊరికే తమాషాగా jokes వేస్తూ మాట్లాడాను. ఏమైనా బాధపడ్డావా! నా నవ్వులు పంచుకోవటానికైనా, నవ్వించటానికైనా మీలాంటి ఆత్మీయులు తప్ప ఎవరున్నారు! మీరందరూ పంచే ఆప్యాయత ఎప్పటికీ మరువలేను. ఉన్నంత కాలం - ఈ చిన్ని జీవితంలో నవ్వుతూ ఉండాలని నా కోరిక. అందుకనే ఎప్పుడూ ఏదో ఒకటి మాట్లాడుతూ, jokes వేస్తూ మిమ్మల్ని నవ్విస్తూ ఉంటాను. ఏమ్మా నీవు అందరికంటే ధైర్యంగా ఉంటూ అందరికీ ధైర్యం చెబుతూ ఉండాలి. దేన్ని గురించీ feel చేయకు. మీ జీవితాల్లో నవ్వులు కన్నీళ్లను తరమాలి.

Suja - చెప్పమ్మా!

అందరికన్నా పెద్దదానివి. Double-gold medalistవి. నీవు కూడా feel చేస్తావేమిటి? జీవితంలో ప్రతిసంఘటనా దైవనిర్ణయం. కాబట్టి ప్రతిసంఘటనా సరిగ్గా ఎపుడు జరిగితే బాగుంటుందో, ఎలా జరిగితే బాగుంటుందో, అలానే, అప్పుడే జరుగుతుంది. మనం చేయగల్గిందల్లా నవ్వుతూ ఈ నాటకాన్ని ప్రేక్షకునిలా వీక్షిస్తూ, మనం చేయగల్గిందల్లా చేస్తూ, చేయలేని దాన్ని దైవానికి వదలుతూ, నవ్వుతూ, నవ్విస్తూ - ముందుకు సాగాలి. భగవంతుడు ఎవరి జీవితాల్లోనూ కన్నీళ్లను సృష్టించడు. ఆయన కృపారసం పని చేసే పద్ధతి తెలియక అనవసరంగా ఆందోళన చెందుతాము. Gold medalistవి నీకివన్నీ చెప్పాలా. Goldmedal (medal made of gold)మాత్రమే కాక, నీవు Bold medal (medal made of boldness)ను కూడా పొందాలి. So try to become bold-medalist. You can become so by believing in God's love. So be a source of inspiration to all.

...చెప్పమ్మా! Gita....

ఈమధ్య నిన్ను చూస్తే బాగా సంతోషమేస్తుంది. Feel చేయటం తగ్గించినట్లున్నావు. అందర్నీ బాగా నవ్విస్తున్నావు. భోజనం కూడా బాగానే చేస్తున్నట్లున్నావు. వీటన్నిట్లో ఇంకా బాగా improvement రావాలి. ఏమ్మా! చూస్తుండగానే అకస్మాత్తుగా, భగవద్గీతను బోధించిన కృష్ణపరమాత్మునిలా, ఎలా మాయమవుతావు? తిరిగి నీ కొరకై వెదకాలి. నీవు కూడా దేన్ని గురించీ అనవసరంగా feel చేస్తూ బాధపడి మనసు పాడుచేసుకోకు. గతాన్ని గూర్చిన చింతా వద్దు. భవిష్యత్తుని గూర్చిన భయమూ వద్దు. భగవద్గీతను దగ్గర

ఉంచుకున్న వ్యక్తి దేనికీ భీతి చెందక్కర్లేదు. అన్నింటికీ ధైర్యంగా ఉండాలి. తిరిగి Februaryలో కన్పిస్తే ఇంకా బాగా నవ్వాలి.

అమ్మా, నాన్నా బాగున్నారనుకుంటాను. క్రొత్త సంవత్సర శుభాకాంక్షలు అందజేయగలరు. మా వల్ల వాళ్లకు కూడా చెప్పలేనంత ఇబ్బంది. మీరు చెల్లాయిలంతా (Uma, Suja, Gita, చెల్లాయి జ్యోతి) ఎంతో ఆనందాన్ని అందించారు. మీకందరికీ మరొక్క సారి కృతజ్ఞతలు. అమ్మా, నాన్నలకు కూడా ధైర్యం చెబుతూ ఉండండి. బుద్ధిమంతులైన మీలాంటి కూతుళ్లు ముగ్గురున్న తర్వాత వారింక దేనికి బాధపడాలి? ఎంతో గర్వంగా హాయిగా ఉండవచ్చు. ఏమ్మా! ఇంకేం రాయాలి చెప్పండి. అంత మంచి tripలో నాకు ఒకేలోటు కన్పించింది. ఈ సారైనా - మీ అందరితో తీరిగ్గా వెన్నెట్లో కబుర్లు చెబుతూ - ఒకటి రెండు రోజులు గడపాలనుకున్నాను. కాని వీలుకాలేదు. అది నిజానికి నా దురదృష్టం. Let us hopefully look forward to another occasion.

నూతన సంవత్సరంలో మీ జీవితాలు మల్లియల్లా సౌరభాలు వెదజల్లాలి. 'మాయ' మనపై విసరే వలల్లో చిక్కకుండా జీవించటం ఒక కళ. అందుకు 'మాయ'ను మన 'మనసు', దాని కుండే శక్తినీ, బలహీనతలనూ ఒక శాస్త్రవేత్తలా అధ్యయనం చేయాలి. 'మాయ' అనే పట్టకాన్ని ప్రక్కకు నెట్టి - నిజాన్ని ఉన్నది ఉన్నట్లుగా చూడగలగాలి. 'మాయ' మనస్సును లొంగదీసుకుని, జీవన నాడుల్లోకి 'మత్తు'ను ఎక్కించి - పంచేంద్రియాలను ఇంద్రజాలానికి గురి చేసి, ఏమీ లేని ప్రపంచంలో ఏమో ఉందన్న భ్రమలు గొల్పి, లేని ఇంద్రధనుస్సులకై మనస్సును ఆరాటపెట్టి సంతాపానికి గురి చేస్తుంది. కాబట్టి 'మనసు - మాయ' కలిసి చేసే గారడీలను జాగ్రత్తగా గమనించాలి. మాయ మనస్సును ఎన్నో రకాలుగా లొంగదీసుకుంటుంది. మొదట స్నేహితునిగా, మనకు ఆనందం కల్గిస్తున్నట్లు నటిస్తూ మన మనోగృహంలోకి ప్రవేశిస్తుంది. అందుకని మనం దాన్ని గుర్తించలేము. ఆ తరువాత మన గృహాన్ని వీడని శనిగ్రహంలా తయారవుతుంది. అందుకని మొదట్లోనే దాన్ని మన ఇంట్లోకి ప్రవేశింపనీయరాదు. అంత జాగ్రత్తగా ఉన్నా, అదెన్నో మనం గుర్తించలేని మారువేషాలతో మనలను మభ్యపెట్టి దాని వశం చేసుకుంటుంది. అలాంటి సమయంలో మన అంతరాత్మ చేసే హెచ్చరికలను జాగ్రత్తగా వాడుకోవాలి. ఒక్కో స్థాయిలో 'మాయ' ఎంత బలంగా ఉంటుందంటే - అది కొట్టే దెబ్బల్ని మనం feel అవుతున్నా - ఆ దెబ్బల్లో కూడా ఒక రకమైన

మత్తును, హాయిని కల్పి కొడుతుంది. అందుకని దెబ్బలు తింటూన్నా మనం ఆ మత్తును వదలుకోలేము. ఒక్కసారి 'మాయా'వ్యాఘ్రం మన 'మనస్సు రక్తాన్ని' రుచిమరిగిందా, దాని బారినుండి బయటపడటం కష్టం. అందుకని దాన్ని మొగ్గగా ఉన్నపుడే నిరోధించాలి. దీనికి మన నిరంతరకృషి, భగవత్కృప కావాలి. భగవత్కృపకు మాయను కట్టిపడేయాలి. అపుడు గొలుసుతో కట్టబడిన కుక్కలా 'మాయ' మొరుగుతుందే కాని కరవలేదు.

నిజమైన ఆధ్యాత్మికత అంటే - 'మాయ'కు గొళ్లెం వేయటం; మనస్సుకు కళ్లెం వేయటం. ఇన్ని జాగ్రత్తలు తీసుకున్నా 'మాయ' మనకు ఎన్నెన్నో కారణాలను వెతికి చూపిస్తూ, తన్ను తాను సమర్థించుకుంటూ మనస్సును - తన వశం చేసుకుంటుంది. అందుకు 'మాయ' - మనస్సును లొంగదీసుకోవటానికి తాను నియమించిన గూఢచారులైన ' ఇంద్రియాలను' వాడుకుంటుంది. అందుకని మొదట వాటిని జాగ్రత్తగా అదుపు చేయాలి. ***Spirituality is the ability to say 'No' to our sensory organs. Spirituality begins with the control of the mind and ends with the extinction of it.*** ఆధ్యాత్మికత మనస్సుకు పగ్గాలు వేయటంతో మొదలవుతుంది. అది (మనస్సు) పరమపదించటంతో పరాకాష్ఠకు చేరుతుంది. మేఘాలు ఎగిరిపోగా ఆకాశంలో మిగిలేది సూర్యుడే. మనస్సు నశించగా మిగిలేదే ఆత్మానందం.

ఏమ్మా మీకివన్నీ నేను చెప్పాలా. మీకంతా బాగా maturity ఉంది. మీ కివన్నీ తెలుసు. భగవంతుడిచ్చిన తీరికసమయాన్ని మంచిపుస్తకాలు చదవటంలో వినియోగించండి. భగవంతుడు నివసించే తిరుపతికొండ, భగవద్దత్తమైన తీరిక - మీ పరపతిని ఎంతో పెంచుతున్నాయి. మిమ్మల్ని చూస్తే నాకే ఈర్ష్య కలుగుతుంది. తిరుపతికొండ అండ ఉండగా, కొండచిలువలా చుట్టుకునే మాయను మట్టుపెట్టటం మీకొక లెక్కా! మాలాంటి వాళ్లకు అది problemగాని, మీకు అదొక లెక్కకాదు. మీకు ఇప్పుడు లభించే తీరిక (leisure) మళ్లీ జీవితంలో తిరిగి లభించాలంటే చాలా కష్టం. మీరిలా ఏ బాధ్యతలూ లేక, హాయిగా, తీరిగ్గా గడిపే ఈ మధురక్షణాలు - తిరిగి మీ జీవితాల్లో రావటం ఎంత కష్టమో మీకు తెలియదు. సంసారసంగ్రామంలో, ఉద్యోగభారంతో - అలసిన మనస్సుకు, శరీరానికి - భవిష్యత్తులో ఊత, చేయూత, ఉల్లాసం కల్గించేవి - ఈ మధురక్షణాలు నెమరువేసుకునే సమయాలే. ఇలాంటి ఆనందఘడియలు - మళ్లీ జీవితంలో తటస్థపడాలంటే ఎంత తపస్సు చేయాలో! అలాంటి వరాన్ని

భగవంతుడు మీకు ప్రసాదించాడు. కాబట్టి - ఈ తీరికసమయాన్ని కన్నీళ్లతో తడుపుతూ వృథా చేయక, నవ్వుతూ, ఉత్సాహంగా - మంచిపుస్తకాలు చదవటంలో సద్వినియోగం చేస్తూ కాలం గడపండి. మంచి Audio cassettes వినండి. మంచి సంగీతాన్ని ఆస్వాదించండి. మంచి సినిమాలు చూడండి. National Geographic వాళ్లవీ, BBC వాళ్లవీ మంచి Video cassettes ఉన్నాయి. వాటిని చూస్తూ కాలం గడపండి. ఇంకా తీరిక దొరికితే - మీ అన్నయ్యకు ఉత్తరాలు రాయండి. లేక ప్రక్కింటి, క్రిందింటి - చిన్నపిల్లల్తో ఆడండి. ఇంకా తీరిక దొరికితే నిజామాబాద్‌కు రండి.

ఏమ్మా! చెప్పండి. ఇంకేమిటి విశేషాలు? ముగ్గురూ ముచ్చటగా నవ్వుతూ ఉండండి. భగవంతునిపై విశ్వాసముంచి సాగండి. భగవంతుడు ఏది జరిపించినా మన మంచికే. మన జీవితాల్లో ఏ సంఘటన ఎందుకు జరుగుతుందో తెలియదు. వాటిని జరిపించే భగవంతునికే అన్నీ తెలియాలి. Every 'incident' in our lives has three dimensions. ఈ మూడు dimensions అర్థమవుతే తప్ప మనకు - జరిగే సంఘటన యొక్క అసలు రహస్యం తెలియదు. ఉదాహరణకు - మీ అన్నయ్యలు - రవీ, గణపతీ మాతో పాటు నిజామాబాద్‌కు వచ్చినపుడు - రాత్రంతా carలో నిద్ర లేక ఉదయం 8 గంటల దాకా పడుకున్నారు. ఉదయాన్నే లేచిన 'ఉదయ్' వారిని లేపుతానంటే 'వద్దు పడుకోనీ' అన్నాను. ఆ మాట నేను ఎందుకన్నానో వాడికి పూర్తిగా తెలియకపోవచ్చు. వాళ్లిపుడు past act యొక్క ఫలితాన్ని అనుభవిస్తున్నారు. అంటే రాత్రి నిద్ర లేకపోవటంవల్ల ఇపుడు నిద్రపోతున్నారు. అలాగే వీళ్లిద్దరూ - తిరపతిలో Dec. 28వ తేదీ ఉదయం - కాస్త lateగా లేచారు. ఆ రోజు కూడా 'ఉదయ్' unclesను లేపనా అని అడిగితే 'వద్దు పడుకోనీ' అన్నాను! అక్కడ నేను అలా అనటంలో అసలు కారణం వేరు. ఇదివరకటిలాగా రాత్రి నిద్ర లేకపోవటం కాదు. వారికి రాత్రి నిద్ర లేకపోయినా - 'నేను వాళ్లను లేపొద్దు' అనటంలో నా ఉద్దేశం వేరు. వాళ్లు 28వ తేదీ రాత్రి అంతా car drive చేయవలసి ఉంది. అందువల్ల ఉదయం కాస్త నిద్ర ఎక్కువగా పోతే రాత్రి మేలుకోవటానికి అనుకూలంగా ఉంటుంది. ఈ విషయం ఒక్క నాకు తప్ప ఎవ్వరికీ తెలియదు. అందువల్ల అసలు కారణం ఎవ్వరికీ తెలియకపోవచ్చు. ఇక్కడ వాళ్లు నిద్రపోవటం - past act యొక్క ఫలితం కాదు. వాళ్ల జీవన నాటకంలో రాబోయే పాత్రకు ready అవుతున్నారు

(రాత్రి **drive** చేయటానికి) అందువల్ల ఒక *act*— అది *past act* యొక్క ఫలితమా, లేదా రాబోయే పాత్రకు రంగం సిద్ధం చేయటమా లేదా *result of the past and readiness for the future* — ఈ రెండింటి యొక్క సంయుక్త ఫలితమా అన్నది - *Past, Present, Future* - అన్నీ తెలిస్తే తప్ప అర్థం కాదు. *So every act is three dimensional. But our approach is uni-dimensional.* అందువల్ల ఏ సంఘటన ఎందుకు జరుగుతుందో పూర్తిగా అర్థం కాదు. నేను మా బాబు ఉదయ్‌ను దెబ్బ లేసపుడు - ఇదివరకు చేసిన తప్పుకు శిక్షగా వేయవచ్చు. భవిష్యత్తులో వాడు తప్పు చేయనట్లు ఉండటానికై వేయవచ్చు. లేదా ఈ రెండింటి కొరకు అలా చేసి ఉండవచ్చు. అందువల్ల ఎప్పుడైనా మీకు ఏదైనా **advice** ఇస్తే - దాని పూర్తి అర్థం మీకు తెలియక పోవచ్చు. మీ **rational guess**కు కూడా అందకపోవచ్చు. నేను సాధారణంగా ఏ **advice** ఇవ్వను. మీకు ఏది మంచిదో అది చేయమంటాను. కాని ఇలా చెప్పటంలో ఒక **weak point** ఉంది. జరిగేదంతా మన మంచికే కాబట్టి, జరిపించేదంతా 'ఆయనే' కాబట్టి, మనందేనికీ బాధ్యులం కాము - అన్న **point**ను ఆసరాగా తీసుకొని 'మనస్సు' - 'మాయ' ప్రభావంతో అంతరాత్మ హెచ్చరికలను ప్రక్కకు నెట్టి - తన్ను తాను సమర్థించుకుంటూ అనేక చేయకూడని పనులు చేయటానికి ఆస్కారం ఉంది. ఈ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. ఎప్పుడూ మామూలుగా ఎవ్వరికీ నేను ఏ సలహా ఇవ్వను. కాని ఎప్పుడైనా ఒక వేళ **advice** ఇచ్చినట్లైతే పై చెప్పిన **three dimensions** దృష్టిలో పెట్టుకుని, అది అతి ముఖ్యమైతేనే ఇవ్వటం జరుగుతుంది. దాని పూర్తి అర్థం మీ **guess**కు చాలా వరకు తట్టకపోవచ్చు. అది 'ఇది వరకటి కన్నీళ్లను తుడవటానికి చేసే ప్రయత్నమూ కావచ్చు. 'రాబోయే కన్నీళ్లను నివారించటానికి చేసే ప్రయత్నమూ కావచ్చు. మొదటి **point easy**గా అర్థం అవుతుంది. కాని రెండవ **point** అర్థం కాదు. అందువల్ల అలాంటి సందర్భంలో నేనిచ్చే **advice**కు ఎవరికి తోచిన కారణాన్ని వారు ఊహించుకోవచ్చు. కొన్ని సార్లు ఇంకో రకంగా అర్థం చేసుకోవటానికి కూడా ఆస్కారం ఉంది. అందువల్ల ఈ అనుభవాన్నంతా దృష్టిలో ఉంచుకుని - **advice** ఇవ్వటం తగ్గించి వేశాను. ఎవ్వరికి తోచింది వాళ్లను చేయమంటున్నాను. కాకపోతే - 'అంతరాత్మ' చేసే హెచ్చరికలను పాటిస్తూ జాగ్రత్తపడితే రాబోయే అనర్థాన్ని నివారించుకోవచ్చు. మనస్సుకు ఆనందం కల్గించే

ప్రతి పనీ అన్ని వేళలా సరియైనది కాకపోవచ్చు. ఉదాహరణకు ఉదయ్‌కు ఆడుకోవటం ఆనందం. ఇంకొకరికీ సినిమాలు చూడటం ఆనందం. ఇలా ఎన్నో రకాలుగా మనస్సు వేసే 'మాయ'కు తాత్కాలికంగా అది పొందే ఆనందం కోసం మోసపోవచ్చు. జ్ఞాని అన్న వ్యక్తి ఇక్కడే జాగ్రత్తగా ఉండాలి. కేవలం ఆ క్షణంలో జరిగేదే కాకుండా, రాబోయే విపత్తును కూడా దృష్టిలో ఉంచుకుని మెలగాలి. 'అంతరాత్మ అనుమతి' తీసుకోవాలి. దోసెడు ఆనందంకై కడవెడు కన్నీళ్ళు కార్చటమెందుకు. అందువల్ల - ఎపుడైనా సలహా అవసరమైనా 'అంతరాత్మ' ఆదేశాలను దృష్టిలో ఉంచుకుని, మనకుండే విచక్షణ జ్ఞానాన్ని ఉపయోగించి, మనస్సు, మాయ సహాయంతో వేసే మారువేషాలను జాగ్రత్తగా గమనిస్తూ - మనకేది మంచిదో మనమే నిర్ణయించుకోవచ్చు.

ఇవన్నీ - మాకెందుకని అనుకుంటున్నారు కదూ. ఇవన్నీ ఇపుడు కాకపోయినా, ఎపుడైనా జీవితంలో అందరికీ అవసరమైనవే. అందుకే రాస్తున్నాను. ఎవరికీ అవసరం లేకపోయినా నాకు చాలా అవసరం. అందుకే నేను రాసే చాలా ఉత్తరాలు చూడటానికి ఇతర వ్యక్తులకు రాస్తున్నట్లు అన్పించినా, నిజానికి అవి నాకు నేను రాసుకున్న ఉత్తరాలు. ఇవన్నీ నిజానికి నాకు ఉపయోగపడినంతగా వేరెవ్వరికీ ఉపయోగపడవు. 'మాయ' బాధ అందరికన్నా నాకు ఎక్కువగా ఉంది. అందువల్ల - ఇవన్నీ మీకు రాయటం వల్ల, నాకు నేను మననం చేసుకుంటూ నా జాగ్రత్త కొరకు నేను వాడుకుంటున్నాను. ఆ పరిస్థితిలో ఉండే అందరికీ ఉపయోగపడవచ్చు. ఇవన్నీ అందరికీ తెలిసినవే. హైగా గుండెను చీల్చే కొండచిలువ లాంటి 'మాయ' బుసకొడుతున్నా, అండగా, దండగా ఏడుకొండలవాడుండగా, పండుగ కాదా! దండుగ కాదా ఈ ఉత్తరాలన్నీ. నిజానికి ఇవన్నీ ఉత్త'రాలు' (empty stones).

ఏమ్మా! చెప్పండి! నిన్న Phoneలో మీరు (Uma & Gita) మాట్లాడినందుకు చాలా సంతోషం. అన్నీ అర్థం చేసుకుని, అన్నీ తెలిసిన, మానసిక ఔన్నత్యంగల అన్నయ్యలు గణపతిరాజు, రవిరాజు ఉన్నారు. నిండుగా అనురాగాల్ని పంచే తల్లిదండ్రులు ఉన్నారు. మీ కింకేమి కావాలి.

'మాయ' పొరను అపుడపుడు కాస్త ప్రక్కకు తొలగించి చూస్తే నిజమేమిటో తెలుస్తుంది. దుఃఖం అదంతట అదే దూరమవుతుంది. మన జీవితాల్లో దుఃఖం చాలా భాగం comparison వల్ల వస్తుంది. అసలు ఈ comparison మాయ

వల్లే కల్గుతుంది. ప్రపంచంలో నిజానికి ఒక దానికన్నా మిన్న యైన వస్తువు లేదా తక్కువైన వస్తువు ఏదీ లేదు. అన్ని వస్తువుల విలువా ఒకటే. అందరు వ్యక్తులు సమానమే. కాని ఒకరి కన్న ఇంకొకరు ఏదో విధంగా ఎక్కువ అదృష్టవంతులైనట్లు, ఎక్కువ ఆనందాన్ని అనుభవిస్తున్నట్లు కన్పిస్తుంది. ఇది పూర్తిగా అసత్యం. అలా ఉండటానికి వీల్లేదు. *God is a Communist. He does not allow any kind of degrees of comparison. Degrees of comparison do not exist in the grammar book of life.* If they appear to be there, it is only because of the medium of 'Maya' that distorts the reality.

ఈ జీవిత జాతరలో అమ్మే అన్ని బొమ్మల విలువ ఒకటే. బొమ్మల్లో ఎన్నో తేడాలున్నట్లు కన్పడినా, అమ్మే వానికి తెలుసు అన్నింటి విలువ ఒకటేనని. నాకు నా చిన్ననాటి విశేషాలు గుర్తు కొస్తాయి. మా ఊర్లో ప్రతి Decemberలో చాలా పెద్ద జాతర జరుగుతుంది. అక్కడ కొన్ని హర్ ఏక్ మాల్ shops అని ఉండేవి. మీరు కూడా చూసే ఉంటారు. అందులో ఎన్నో రకాలైన వస్తువులుంటాయి. కాని ఏ వస్తువు కొన్నా ఒకటే రేటు ఉండేది. Any item Rs.5, లేదా Rs.2 అంటూ అమ్మే వాళ్ళు. కాని నాకు మాత్రం ప్రతి బొమ్మా ఇంకొక బొమ్మ కన్నా వేరుగా ఉండేది. ఒకటి కొన్న తర్వాత ఇంకొకటి కొంటే బాగుండేది అని అన్పించేది. ఒకటే రేటు ఉన్నందువల్ల ఒక్కోసారి వెళ్లి బొమ్మల్ని exchange చేసుకునేవాడిని. అయినా అసంతృప్తి continue అయ్యేది. ఇంకో బొమ్మ నాబొమ్మ కన్నా అందంగా కన్పడేది. ఎంత ఇంద్రజాలమో! 'మాయ' అంటే ఇదే. అన్ని బొమ్మల విలువ ఒకటేనని ఈ బొమ్మల్ని తయారు చేసి ప్రదర్శించే ఒక్క భగవంతుడికే తెలుసు.

ఒక్కసారి బయటికి వచ్చి చూడండి. ఎంతోమంది మనకన్నా ఎంతో అదృష్టవంతులుగా, ఎంతో ఆనందంగా ఉన్నట్లు, మన దగ్గర లేని ఎన్నో అందమైన వస్తువులు వాళ్ల దగ్గర ఉన్నట్లు భ్రమ కల్గుతుంది. ఈ భ్రమలోంచి దుఃఖం, భయం మొదలవుతాయి. ఈ హర్ ఏక్ మాల్ shopలో ఉన్న అన్ని వస్తువుల్లోనూ 'హరి' ఉన్నాడు. ఆయన్ను గుర్తిస్తే చాలు. ఉన్న ప్రతివస్తువు విలువ ఒక్కటేనని తెలుస్తుంది. పైపై తేడాలు - ఎంత దుఃఖాన్ని కల్గిస్తాయి? లేని భ్రమలు ఎంత భయాన్ని సంతాపాన్ని కల్గిస్తాయి? ఒక వ్యక్తికి స్నేహితునికి వచ్చిన I.A.S. తనకి రాలేదని బాధ ఉంటుంది. ఇంకో వ్యక్తికి minister కాలేదని బాధ. తనకన్నా ఇంకొకరు అందంగా ఉన్నారని బాధ. ఇంకొకరి దగ్గర ఉన్నంత డబ్బూ, ఆస్తీ తన దగ్గర లేదని మరొకరి బాధ. తగినంతగా చదువుకోలేదని ఇంకొకరి బాధ. తనకు

తన స్నేహితురాలంతటి అందమైన భర్త లేదని బాధ. ఇంకొక వ్యక్తికి తన భార్య ఇంకో స్నేహితుని భార్య అంత అందంగా లేదని బాధ. ఇంకొకతనికి తన కుమారుడు యోగ్యుడు కాలేదని బాధ. ఇంకొక వ్యక్తికి, కూతురు పెళ్లి కాలేదని బాధ, లేదా అనువైన అల్లుడు లేదని బాధ, లేదా, అనుకూలవతియైన కోడలు లేదని బాధ. ఇంకొక వ్యక్తికి ఆరోగ్యం లేదని బాధ. ఇంకోవ్యక్తికి తనకున్నన్ని బాధలు ఎదుటి వ్యక్తికి లేవని బాధ. ఇంకా కొంత మందికి - ఇంకా కొన్ని మనం ఊహించని బాధలు. - వీటన్నింటిని broadగా - *power, wealth, woman (man)* క్రింద విభజించవచ్చు. బాధంతా అనుకున్నంత power లేదని, wealth లేదని, అనుకున్న స్త్రీ లేదా పురుషుడు (man/woman) - లభించలేదని బాధ - ఇక health గురించి అందరికీ commonగా ఉండే బాధ.

ఏమమ్మా! చూస్తున్నారా! పై చెప్పిన తేడాలన్నీ - కేవలం భ్రమ. *Total illusion. All of them are exactly equal; equally happy, equally unhappy.* ఒకరి దగ్గర ఉన్నవి తన దగ్గర లేవని వాటికై ఎంత బాధననుభవిస్తూ తాపత్రయ పడతారో! *Remember God is a merciless Communist. He does not allow anybody else to be greater than you are.* అదంతా పూర్తి భ్రమ. *This is a very great Vedantic truth. It is a verified and verifiable reality.* ఈ *truth* పూర్తిగా తెలిసిన వాడు దుఃఖం రమ్మన్నా రాదు. ఆనందం పొమ్మన్నా పోదు. ప్రపంచంలో ఏదన్నా అబద్ధం కావచ్చు గాని, ఈ *truth* మాత్రం అబద్ధం కాదు. *Power, wealth, woman, (man) Health*లో *($Pw^2H$)*లో ఏవి ఎంత పాళ్లలో ఉన్నా కూడా మనకన్నా ఎక్కువ ఆనందంగా ఉండటానికి వీల్లేదు. కాని ఉన్నట్లు ఎంత భ్రమ గొల్పుతూందో! That is Maya. ఇన్ని ఇచ్చినా - అలాంటి వ్యక్తిని కూడా God does not allow to be happier than you are. You are an exact equivalent to him or her. మన దగ్గర లేని ఆనందమేదో ఇతరుల దగ్గర ఉందని, ఇక్కడ దొరకనిదేదో అక్కడ ఉందని - ఎపుడూ భ్రమ పడకండి. మాయను జాగ్రత్తగా ఛేదించిన వారికే ఈ విషయం తెలుస్తుంది. ఈ విషయం తెలియక పోవటంవల్లే ప్రపంచమంతా దుఃఖమయంగా మారింది. ఈర్ష్య, ద్వేషం కూడా ఈ *illusion*లోంచే బయలుదేరుతాయి. ఎంత ఖరీదైన వస్తువైనా, ఎంత అందమైన స్త్రీ అయినా, పురుషుడైనా, ఎంత ఉన్నతమైన పదవైనా, - ఆనందాన్ని ఇవ్వటానికి వీల్లేదు. ఇవ్వలేవు కూడా. కాని

ఖచ్చితంగా ఆనందాన్ని ఇస్తున్నట్లు కన్పడతాయి. అక్కడ మొదలవుతుంది వాటికై - వేదన, వాటికై పరుగు, వాటికై బాధ - పరుగెడుతూనే ఉంటారు. ఆనందం ఎక్కడా దొరకదు. ఒక భ్రమను, దాటితే అంతకు మించిన మరొక భ్రమ. జీవితమంతా 'మాయ' చేసిన గాయాలు, రక్తమయం, దుఃఖమయం. రిక్తజీవితంలో *(empty life)* రక్త మెందుకు కార్చాలి? ఈ ప్రశ్నను ఎవరు ఎవర్ని అడగాలి? ఎవరు ఎవరికి సమాధానం చెప్పాలి! ఒకరు చెప్తే అర్థమయ్యే సమాధానమా ఇది? ఎవరికి వారు, బుద్ధునిలా శోధించి, సాధించుకోవలసిన సత్యం. అక్కడ తప్ప ప్రశాంతత ఇంకెక్కడా లభించదు.

మీకొక కథ చెప్తాను. ఈ కథను మీరిదివరకు విని ఉండరు. జాగ్రత్తగా విని జీవితంలో అవసరమైనపుడు, 'మాయ' కొట్టే బాధలను భరించలేనపుడు - మిమ్మల్ని మీరు రక్షించుకోవటానికి వాడుకోండి.

ఒక యాత్రికుడు ఒక మహానగరంలోని అందమైన వీధుల గుండా ఒక వేసవి మధ్యాహ్నసమయంలో అడుగులు వేస్తూ నడుస్తుంటాడు. అతనికి బాగా దాహమవుతుంది. అందుకని ఏదైనా building తలుపు తెరచి ఉంటే వెళ్లి నీళ్ల అడుగుదామని అలాంటి ఇంటికై వెదుకుతూ ఉంటాడు. ఒక చోట ఒక ఇంటి తలుపు తెరచి ఉంటుంది. ఇల్లు చాలా అందంగా ఉంటుంది. ఆ ఇంటి యజమాని కళాత్మకహృదయాన్ని ప్రశంసించుకుంటూ ఆ యాత్రికుడు ఆ ఇంటిలోకి ప్రవేశిస్తాడు. ముందు రూంలో maid - servant ఉంటుంది. దాహం వేస్తుందని చెప్పి నీళ్లను అడుగుతాడు. వాటిని తేవటానికి ఆమె ఇంట్లోకి వెళ్తుంది. గది ఎంతో శోభాయమానంగా ఉంటుంది. ఈలోగా ఆ యాత్రికుడు గది గోడకు వ్రేలాడదీయబడిన అద్భుత కళాఖండాలైన paintingsను తన్మయత్వంతో పరిశీలిస్తూ ఉంటాడు. ఆ ఇంటి యజమాని యొక్క కళాతృష్ణ ఆ యాత్రికుణ్ణి ఆశ్చర్యచకితుణ్ణి చేస్తుంది. కళ్లకు మత్తును జల్లే ఎన్నో అందమైన చిత్రాలున్నాయి. ఆ చిత్రాలు కల్గించే ఆహ్లాదం ఆయన మనస్సును అక్కడనుండి కదలనీయటం లేదు. మెల్లగా ఆ యజమాని అదృష్టానికి ఈర్ష్య పడటం మొదలెట్టుతాడు. తన దురదృష్టాన్ని చూసుకుని జాలి చెందుతాడు. ఈలోగా maid-servant గ్లాసులో నీళ్ల తీసుకుని వస్తుంది. ఆమె - యాత్రికుడు paintings చూస్తూ ఆనందించటం గమనించి - ''లోపలి గదిలోకి రండి. అక్కడ ఇంకా మంచి, అందమైన చిత్తరువులు ఉన్నాయి.'' అని చెప్తుంది. అందుకు ఆ యాత్రికుడు

- తన దాహాన్ని కూడా మరచి గ్లాసును అలాగే చేతిలో పట్టుకుని లోపలి గదిలోకి ప్రవేశిస్తాడు. అక్కడ అతని ఆశ్చర్యానికి అంతులేదు. కల్లో కూడా ఊహించని అందమైన paintings గోడలపై వ్రేలాడుతున్నాయి. అతడు అనుకుంటాడు. ''ఒక్క నిముషం ఇలా నిలబడి చూస్తేనే నాకింత ఆనందం కల్గుతూంది కదా! ఇంత ఆనందాన్ని రోజూ అనుభవించే ఆ యజమాని ఎంత అదృష్టవంతుడో! భగవంతుడు ఒకరికి అంత అదృష్టాన్ని ప్రసాదించి, ఇంకొక నాలాంటి వాడికి అంత దురదృష్టాన్ని ఎందుకు పంచుతాడో!'' ఇలా తనలో తాను అనుకొంటూ గోడపైని paintingsను పరిశీలిస్తూ, ఆనందిస్తూ ఉంటాడు. ఇలా చూస్తూ ఉండగా - అంత కళాహృదయం కల్గిన ఆ యజమానిని ఎందుకో అతనికి చూడాలనిపిస్తుంది. ''మీ యజమానిని చూడొచ్చా, ఆయన ఇంట్లో ఉన్నారా?'' అని అతను maid-servantను అడుగుతాడు. ''ఉన్నారు! స్నానం చేస్తున్నారు! wait చేయండి! వస్తారు''. అని చెప్తుంది. ఆ యాత్రికుడు - అన్ని అద్భుతమైన చిత్రాల అందాలను రోజూ అనుభవించే ఆ యజమాని కళ్ళ అదృష్టానికి పొంగిపోతూ - తిరిగి చిత్రాలను పరిశీలిస్తూ యజమాని రాకకై wait చేస్తూ ఉంటాడు. ఇంతలో ఆ యజమానిని maid-servant తీసుకొస్తుంది. ప్రక్కనే ఉన్న chairలో అతను కూర్చుంటాడు. యాత్రికుడు 'నమస్కారమండి' అని wish చేస్తాడు. అతను కూడా తిరిగి చేతులు జోడించి ప్రతి నమస్కారం చేస్తాడు. యజమానిది మంచి ఆరోగ్యవంతమైన అందమైన శరీరం. చక్కని దుస్తులు ధరించి హుందాగా ఉన్నాడు. అతని కళ్లకు blue - glasses ఉన్నాయి. బహుశ ఎండలో నడిచేపుడు కలిగే కళ్ల శ్రమను నివారించటానికై, లేదా అందంగా కన్పించటానికై వాటిని పెట్టుకున్నాడనుకున్నాడు. పైగా ఎండాకాలం. మధ్యాహ్న సమయం. కళ్లు చెదరే ఎండలు. అలాంటి blue-glasses కొనగలిగే స్థోమత తనకు లేనందుకు ఆ యాత్రికుడు కాస్త మనసులో బాధపడతాడు. అతను యజమానితో - అతన్ని ప్రశంసిస్తూ paintingsను పొగడుతూ ఉంటాడు. అతను కూడా తిరిగి సమాధానాలనిస్తూ - 'నేను కూడా ఇలాంటి అందమైన paintings ఉండే ఇంట్లో నివసించగల్గటం నా అదృష్టంగా భావిస్తున్నాను' అని చెప్తాడు. ఆ యాత్రికునిది కూడా కళాహృదయమే కాబట్టి తన taste, యజమాని taste ఒకటో కాదో తెలుసుకోవాలన్న ఉద్దేశంతో - అక్కడ ఉన్న అన్ని paintingsలో అతనికి బాగా నచ్చిన painting ఏదని యాత్రికుడు యజమాని నడుగుతాడు. ఒక్క నిమిషం

అతనేమీ మాట్లాడడు. అతను తిరిగి అదే ప్రశ్నను అడిగే సరికి యజమాని ''నేను ఇంతవరకు ఆ paintingsలో ఏ ఒక్క painting ను చూడలేదు'' అని సమాధానమిస్తాడు. యజమాని ముఖమంతా ఏదో తెలియని విషాదమేఘాలు ఆవరిస్తాయి. యాత్రికుడికి యజమాని సమాధానం ఏమీ అర్థం కాదు. అతను కాస్త బాధపడుతూ ''మీ సమాధానం నాకు అర్థం కాలేదండీ'' అంటాడు. ఆ ప్రశ్నకు సమాధానంగా ఆ ఇంటి యజమాని తన కళ్లకు ఉన్న blue-glasses తీసి, చేతిలో పట్టుకుంటాడు. యాత్రికుడు నమ్మలేనట్టుగా ఆశ్చర్యంగా యజమాని కళ్లవైపు చూస్తాడు. తన కళ్లను తానే నమ్మలేకపోతాడు. యజమాని పూర్తిగా గ్రుడ్డివాడు. కళ్లలో కనుగ్రుడ్లు కూడా లేవు. అప్రయత్నంగా యాత్రికుని కళ్లు చెమ్మగిల్లుతాయి. అయిదు నిమిషాలు వారిద్దరి మధ్య మౌనమే సంభాషణగా మారుతుంది. కొద్దిసేపటి తర్వాత యాత్రికుడు, ''దయ చేసి, మీరు ఏమీ అనుకోక పోతే - మీ కళ్లు ఎలా పోయాయో, మీకు కళ్లులేకపోయినా ఇల్లంతా paintingsతో ఎందుకు అలంకరించుకున్నారో, చెప్తారా?'' అని యజమానిని అడుగుతాడు.

అందుకు యజమాని ఇలా సమాధానమిస్తాడు.

''నేను ఇదివరకు విదేశాల్లో చదువుతుండే వాడిని. మా తల్లిదండ్రులు ఇక్కడ భారతదేశంలో ఉండేవాళ్లు. మా తల్లిదండ్రులు చాలా గొప్ప చిత్రకారులు. ఆ కళ నాకు అబ్బకపోయినా వాళ్ల కళాహృదయాన్ని నేను సంతరించుకున్నాను. నాకు paintings అంటే చాలా ఇష్టం. ఆ విషయం మా తల్లిదండ్రులకు తెలుసు. నేను చదువు పూర్తి చేసుకుని last year ఇక్కడికి రావలసి ఉండింది. నాపై నా తల్లిదండ్రులకు ఎంతో ప్రేమ. అలాంటి ప్రేమ నేనెక్కడా రుచి చూడలేదు. నేను ఇక్కడికి వచ్చేలోగా నాకోసం ఈ అందమైన భవంతిని కట్టించారు. ఈ paintings అన్నీ, నా కోసం, నేను ఆనందిస్తానని, నేను వచ్చేలోగా పగలూ రాత్రీ కష్టపడి, అన్ని పనులూ వదలి నా తల్లిదండ్రులు paint చేసినవి. వాటిని వాళ్లే అందంగా ఈ గోడలపై అమర్చారు. నేను last year ఇక్కడికి రావటానికి బయలుదేరేసరికి accidentలో నా రెండు కళ్లూ పోయాయి. ఈ విషయం తెలిసిన తల్లిదండ్రులు shockతో నేను భారతదేశానికి వచ్చేలోగా మరణించారు. వాళ్ల జ్ఞాపకార్థం ఈ paintingsను గోడపై అలాగే ఉంచాను. నేను blue-glasses వాడటం వల్ల, నా గురించి తెలియని వాళ్లంతా, నేను ఈ paintings అందాలను

అనుభవిస్తున్నాననే భావిస్తారు. ఇన్ని paintings నా కొరకై ఉన్నా - వాటిని అనుభవించే కళ్లను నా అజాగ్రత్తవల్లే, నా పనిలో నేను మైమరిచి accidentకు గురై పోగొట్టుకున్నాను. ఈ లోగా నా తల్లిదండ్రులు నన్ను వదలి వెళ్లారు. వాళ్ల శ్రమనంతా నిరుపయోగపరుస్తున్నాను. చుట్టూరా అందమైన చిత్రాలు. వాటిని అనుభవించలేని గ్రుడ్డితనం. బయటచూస్తే నేను వాటిని అనుభవిస్తున్నానన్న భ్రమ కల్గించే ఈ blue-glasses. ఇదీ నా ప్రస్తుత పరిస్థితి.'' అని ఆ యజమాని యాత్రికునితో అంటాడు.

ఇదీ అందరి ప్రస్తుత పరిస్థితి. ప్రపంచంలో ఉండే అందరి పరిస్థితి ఇదే; ఒక్క జ్ఞానిది తప్ప. మనల్ని ఎంతో ప్రేమించే మన తల్లితండ్రీ అయిన భగవంతుడు అందమైన భవంతిలాంటి ఈ ప్రపంచాన్నిచ్చాడు. అందులో మన కొరకై ఎన్నో అందాలను, ఆనందాలను అందమైన చిత్తరువుల్లా గోడల దీశాడు. తల్లితండ్రులను వదలి విదేశాలకు వెళ్లిన యజమానిలా మనము మన జీవితంలోకి భగవంతుణ్ణి వదలి పరుగెత్తాము. అయినా ఆయన మన కొరకు అందమైన చిత్రాలను paint చేస్తూనే ఉన్నాడు. ఇంతలో జీవనసంగ్రామంలో 'మాయ' (Maya)తో జరిగిన accidentలో మన రెండు కళ్లూ పోయాయి. 'మాయ'తో ఢీకొంటే ఎవరి పరిస్థితి అయినా అంతే. చుట్టూరా అన్ని అందాలు. దేన్నీ అనుభవించలేని పరిస్థితి. కాని పైకి చూడటానికి అన్నీ అనుభవిస్తున్నట్లు భ్రమగొల్పుతూ, కళ్లకు blue-glasses ధరించిన యజమానిలా - ముఖానికి లేని నవ్వును పులుముకొని ఇతరుల కొరకై నటిస్తాము. అసలు నిజం ప్రతిఒక్కరి అంతరంగానికి తెలుసు. Accident తర్వాత shockతో చనిపోయిన యజమాని తల్లిదండ్రుల్లా - 'మాయ'ను మనం ఢీకొని - అందులో మునిగిన తర్వాత - భగవంతుడూ మనకు దూరమయ్యాడు. మన paintings మన blue-glasses యొక్క అసలు అంతరార్థం తెలియక, మనం నిజంగానే ఈ సుఖాలన్నింటినీ అనుభవిస్తున్నామని భ్రమపడి, బాధపడి, ఈర్ష్యపడే యాత్రికునిలాంటి వాళ్లు ఎంతమందో ఈ ప్రపంచంలో! మిగతా వాళ్ల విషయం ప్రక్కకు పెడితే - నాకు మాత్రం నా జీవనయాత్రలో యాత్రికుడు, యజమానీ ఇద్దరూ ఎన్నోసార్లు ఎదురవుతారు.

'మాయ' పులిపంజా దెబ్బతిన్న మన 'మనస్సు'కు ఏ ఆనందాన్నీ అనుభవించే శక్తి లేదు. అన్ని అందాలు ఉన్నా, ఎన్ని ఆనందాలు ఉన్నా, అందరూ ఎన్నో అనుభవిస్తున్నట్లు కన్పడినా - ఎవ్వరూ దేన్నీ అనుభవించటం లేదు. ఎవరి దగ్గర

ఎన్ని చిత్రపటాలున్నా వాళ్ళ గురించి ఈర్ష్యపడక్కర్లేదు. అవి మన దగ్గర లేవనీ బాధపడక్కర్లేదు. అందరూ వాటిని అనుభవిస్తున్నట్లు నటిస్తున్న గుడ్డివారే. ఎవ్వరి గుండెను తట్టినా - విషాదం తలుపు తెరుస్తుంది. ఇది అందరూ తప్పనిసరిగా నమ్మవలసిన నమ్మలేని నిజం. ఈ విషయం మనకు పూర్తిగా అవగాహనకు వస్తే మన దుఃఖం దూరమవుతుంది. మన ఆనందాన్ని 'మాయ' ఎపుడో తన్నుకుపోయింది. అనాదిగా మన ఆనందాల పునాదుల్ని కదలిస్తున్న 'మాయ'ను కనుమూయించి శాశ్వత సమాధి చేయాలి.

ఎక్కడా ఏమీ లేకున్నా మాయ మారీచునిలా లేని శబ్దాలు చేస్తూ - అదొక్క చోట ఏదో ఉందన్న భ్రమను కల్గిస్తుంది. మనస్సు 'ఇదొక్కటి చాలు' అంటూ ప్రపంచంలోకి పరుగులెత్తుతుంది. నయంకాని రోగంతో బాధపడే వ్యాధిపీడితుడు - నాకు భగవంతుడు ఒక్క ఆరోగ్యం ఇస్తే చాలు, 'ఇదొక్కటి చాలు!' భగవంతుణ్ణి ఇంకేమీ అడగనంటాడు. ఇంకొక వ్యక్తి - తాను ప్రేమించిన అమ్మాయి, లేదా అబ్బాయితో పెళ్ళవుతే చాలు అనొచ్చు. నాకు ఒకప్పుడు ఒక్క M.A.లో seat వస్తే చాలు ఇంకేమీ అక్కర్లేదు అన్పించేది. ఆ తర్వాత M.Phil.లో seat వస్తే చాలు ఇంకేమీ వద్దు అన్పించేది. ఆ తర్వాత ఉద్యోగం - 'ఇదొక్కటి చాలు' భగవంతుణ్ణి ఇంకేమీ అర్థించను అన్పించేది. ఆ తర్వాత Ph.D., ఇంకొక ఉద్యోగం. ఇలాంటివెన్నో! - ఇంకొకతను పుత్రప్రాప్తి కల్గితే చాలు అంటూ మొదలు పెట్టి - ఆ పుత్రుడికి పెళ్ళై, ఉద్యోగం వచ్చి, ఒక పుత్రుడు ఆ పుత్రునికి కలిగి, రోగంతో బాధపడే ఆ పుత్రుని ఆరోగ్యం ఒక్కటి బాగయితే చాలు అంటాడు. ఈ ఒక్క కోరిక చాలు భగవాన్! ఇదొక్కటి లభిస్తే చాలు నాకింకేమీ వద్దు అంటాము. ఇదీ మాయ అంటే. ఇలా మనల్ని ''ఈ ఒక్కటి చాలు!'' అనే గాలం వేసి 'మాయ' తన ఉచ్చులోకి లాగుతుంది. కొంతమందికి ఈ భ్రమను మాయ చాలా ఎక్కువగా కల్గిస్తుంది. నిజంగానే 'ఇదొక్కటి చాలు' అని అన్పిస్తుంది. అది 'మాయ' యొక్క శక్తి. దాని దెబ్బకు, గర్వంగా ధీమాగా తలెత్తుకునే మహానుభావులే నేలకు ఒరిగారు. మనమెంత! అనాదిగా ఈ trick ఉపయోగించి ఎంతమందిని ఎన్ని బాధలకు గురిచేసిందో! మిగతా వ్యక్తుల మాట అటుంచి - ఎన్ని సార్లు ఎంత జాగ్రత్తగా ఉన్నా - నేను కూడా ఎన్నో సార్లు - 'ఇదొక్కటి చాలు' అన్న గాలానికి తగులుకున్నాను.

దయచేసి నన్ను నమ్మండి. ''ఇదొక్కటి చాలు'' అన్నది మాయ ఉపయోగించే బ్రహ్మాస్త్రం! చాలా జాగ్రత్తగా ఉండాలి. 'ఇదొక్కటి చాలు' అన్న ఊబిలోకి ఒక్కసారి దిగితే చాలు. ఇక బయటపడలేము. ఇక్కడే జ్ఞాని యొక్క అసలు సత్తా బయటపడుతుంది. ''ఇదొక్కటి చాలు'' అని మనసు అరచినపుడు - 'అదొక్కటి వద్దు' అని ఆనందంగా మనస్సుకు నచ్చజెప్పే స్థాయికి ఎదగ గలిగితే - ఆధ్యాత్మికత నిజంగా అర్థమయినట్టే. 'ఇదొక్కటి చాలు' అని మనం భగవంతుణ్ణి వేడక్కర్లేదు. నిజంగా ఆ 'ఇదొక్కటి' - అవసరమైతే, అది మనకు ఆరోగ్యకరమైంది అవుతే ఆయనే అడక్కుండానే ఇస్తాడు. అదీ భగవంతుని ప్రేమ. ఒక వేళ ఆయన ఇవ్వలేదంటే - కచ్చితంగా అది మనమంచికే, బహుశ అది మనకు ఊహాకందనంతగా అనవసరం, హానికరం కావచ్చు. మనకు నిజంగా అవసరమైనవి ఆయన మనకు ఎన్ని ఇవ్వలేదు. అవి మనం గుర్తిస్తే చాలు ఆయన ప్రేమేమిటో అర్థమవుతుంది. కాని 'మాయ' అది గుర్తించేట్లు చేస్తుందా? ఈ విషయం తెలియకే మనకు భగవంతుని prayer ఎలా చేయాలో తెలియదు. చాలామందికి prayer అంటే ఏమిటో, ఎలా చేయాలో తెలియదు. మనలో చాలామందికి - prayer అంటే - 'Long list of unfulfilled desires' - యశోద నన్ను చాలాసార్లు అడుగుతూ ఉంటుంది. మీరు దేవుణ్ణి ఏమని pray చేస్తారు అని. మొన్న తిరుపతికి వచ్చినపుడు కూడా templeలో అలాగే అడిగింది. అన్నీ నా తరపున pray చేయటానికి నీవున్నావు కదా! నేనింకేం pray చేయాలి - అని నవ్వుతూ అంటుంటాను.

మనం pray చేయటానికి మొదలు మనం ఎవర్ని pray చేస్తున్నామో - ఆ వ్యక్తి గురించి పూర్తి అవగాహన ఉండాలి. అపుడే మనం pray చేయవలసిందేమిటో తెలుస్తుంది. చాలామందికి భగవంతుడంటే ఏమిటో, ఆయన ప్రేమంటే ఏమిటో తెలియదు. ఇవి తెలియనపుడు - మన prayer - 'మాయ' నడిపించే దారిలో నడుస్తుందే కాని అసలు మార్గంలో నడవదు.

భగవంతుడు - మన గురించి, మన అవసరాల గురించి, మనకు తెలియని అవసరాల గురించి, అన్నీ తెలిసిన వ్యక్తి. ఆ అవసరాలు కూడా ఆయన create చేసినవే. అందువల్ల అన్ని అవసరాలు అవసరమైనపుడు అడక్కుండానే తీర్చే వ్యక్తి. ఇప్పటిదాకా మనం అడక్కుండానే, మనకు తెలియకుండానే ఎన్ని అవసరాలు తీర్చాడో, ఎంత దయామృతాన్ని మనపై కురిపించాడో మనకు తెలుసా! ఇవి

తెలుసుకోగలిగితే మాయను అధిగమించినట్లే. ఆయనకు ఆయన ఎన్ని అవసరాలు తీర్చాడో గ్రహిస్తే ఒక్కొక్కదానికి కృతజ్ఞత తెలియజేస్తే మనం జీవితాంతం అలా చేయవలసి ఉంటుంది. Prayer అంటే అది. *Prayer means an expression of gratefulness to God and nothing else.* It is not a long list of grievances or complaints.

మీరు ఇదివరకు వినియుండని ఇంకొక చిన్న కథ చెబుతాను, వినండి. ఒక ఊళ్లో దేవాలయముండేది. ఆ ఊళ్లో ఒక saint ఉండేవాడు. అతను అవసరమైనపుడు భిక్షాటన కావించుకుని, మిగతా time అంతా దేవాలయంలో దైవసాన్నిధ్యంలో ధ్యానంతో గడుపుతూ, రాత్రి నిద్రపోవటానికి ముందు దేవుని దగ్గరకు వెళ్లి పది నిమిషాలు ఏడుస్తూ, ఏదో మొరపెట్టుకుని భగవంతుణ్ణి వేడుకునే వాడు.

ఇది రోజూ గమనిస్తున్న ఆ గుడి పూజారి ఒక రోజు ఆ saint రోజూ దేవుని ఏమని కోరుకుంటాడో తెలుసుకోవాలన్న ఆతురతతో, అన్నీ వదులుకుని, ఏమీ లేని సన్యాసి భగవంతుణ్ణి ఏమీ కోరుకుంటాడో తెలియక ఇలా అడుగుతాడు. ''స్వామీ! మీరు గొప్ప దైవభక్తి సంపన్నులు. మీకు 'నా' అన్న వారు ఎవరూ లేరు కదా! మీరు రోజూ దేవుణ్ణి ఏమని ప్రార్థిస్తారు' అని అడుగుతాడు. ఆ saint చెప్తాడు. ''ఏమీ లేదండి, భగవంతుడు అడక్కుండానే ఎంతో కరుణామృతాన్ని అవసరమైన దానికంటే ఎక్కువగా కురిపిస్తూ నా అవసరాలన్నీ తీర్చాడు. ఒక్కొక్క అవసరాన్ని తీర్చినందుకు కృతజ్ఞతలు రోజూ చెప్తున్నాను. రోజంతా - నా అవసరం ఎలా తీర్చాడో అందుకు ఒక్కొక్క అవసరానికి కృతజ్ఞతలు తెలియ జేస్తున్నాను. ఇన్ని రోజులుగా చేస్తున్నా - 'ఆయన' తీర్చిన నా అన్ని అవసరాలకు కృతజ్ఞతలు తెలియజేయలేకపోతున్నాను పూర్తిగా'' అంటాడు. పూజారి ఆశ్చర్యపోతాడు. మళ్లీ ఇలా అంటాడు. ''అయితే స్వామీ! మీరు భగవంతుణ్ణి ఏమీ కోరరా?'' అపుడు saint అంటాడు ''నాకు కృతజ్ఞతలు తెలియజేయటానికే రోజంతా సరిపోతుందే! ఇక కోరికలు కోరే తీరికెక్కడ? కోరికలు కోరే కోరికెక్కడ! అసలు ఏం కోరాలో నాకు తెలుసా! అడక్కుండానే అన్ని కోర్కెలు తీర్చిన వ్యక్తిని తిరిగి కోరికలు తీర్చమని కోరాలా? ఏవి తీర్చాలో ఆయనకు తెలియదా!'' ఆ మాటలకు పూజారిలో జ్ఞానం మేల్కొంటుంది. నిజమైన పూజ అంటే ఏమిటో తెలుస్తుంది. పూజారి అంటాడు ''ఆఖరుగా ఏమీ అనుకోనంటే ఒక ప్రశ్న స్వామి. మీరు రాత్రి నిద్రపోయే ముందు ఏడుస్తూ భగవంతుణ్ణి ఏదో కోరుతున్నట్లు నా కనుమానం. అది కోరిక కాదా! అసలు మీరు ఎందుకు ఏడుస్తారు?''

అందుకు సమాధానంగా saint ఇలా అంటాడు.

''పూజారి గారూ! భగవంతుడు నన్ను ఇన్ని రకాలుగా రక్షిస్తున్నాడు కదా! వాటన్నింటికీ ఒక్కొక్కటిగా కృతజ్ఞత తెలియజేయాలని ప్రార్థన నా ప్రార్థన మొదలు పెట్టుతాను. రాత్రి అయినా అయిపోదు. ఇంకా కృతజ్ఞత చెప్పవలసింది మిగులుతుంది. మళ్లీ తిరిగి రాత్రి నిద్రపోయి మళ్లీ ఉదయం prayer మొదలు పెట్టాలి కదా! కాని ఈలోగా నా భయం ఏమిటంటే - నేనెక్కడ రేపటిలోగా చనిపోతానేమోనని భయం. అలా కనుక జరిగితే భగవంతునికి పూర్తిగా కృతజ్ఞతలు చెప్పకుండానే కృతఘ్నుడిగా చనిపోతానేమోనని నాభయం. అది చాలా పాపం కదా! చేసిన మేలు మరువరాదు కదా! అందుకని చివరగా - 'ప్రభూ! నేను నీకు పూర్తిగా కృతజ్ఞతలు తెల్పటానికై రేపొక్క రోజు నన్ను ప్రాణాలతో ఉండేట్లు - అనుగ్రహించు ప్రభూ!' అని కోరుకుంటాను'' అంటాడు. పూజారి వెంటనే కన్నీళ్లతో ఆ saint పాదాలను తడుపుతాడు. That is prayer. ప్రార్థన అంటే అది.

అదీ prayer అంటే. A prayer is a series of thanks and praises to God. A prayer is a thanks-giving process. It is a process of praising God, not raising our desires. ఎన్ని అనుగ్రహాలను మనపై భగవంతుడు కురిపిస్తున్నాడో? ఎన్నింటికి మనం ఋణపడి ఉన్నామో! So right now my prayer to God is as follows.

అడక్కుండానే, అర్హత లేకుండానే, తిరుపతికి వచ్చే అవకాశం కల్పించినందుకు, మీలాంటి చెల్లాయిల అనురాగాన్ని అడక్కుండా ఈ అన్నయ్యకు ప్రసాదించినందుకు ఎన్నిసార్లు ఏడుకొండలవాడికి కృతజ్ఞతలు తెల్పాలో! మీ అందరికీ మరొక్కమారు శుభాకాంక్షలను తెలియజేస్తూ....

ఎల్లప్పుడూ
మీ సోదరవాత్సల్య వారధిపై
అడుగులు వేస్తూ,
మమతల తీరాలు చేరాలని
ఆశిస్తూ అన్నయ్య
శ్రీరామ్

## 48

సమయం : పీ దోర నవ్వుల దారాలతో
నా జీవన వస్త్రాన్ని
అలంకరించుకుంటున్న వేళ.
తేది : శివరాత్రి, 1992.
స్థలం : నిజామాబాదు.

సుధలను మించిన రాగనిధుల నందించిన
రవి కి ...
మంగళదాయక
మహాశివరాత్రి శుభాకాంక్షలతో ...

నీవు... పంపిన ఉత్తరాలన్నీ చేరాయి. Highly thankful to you; felt immensely happy. గుండెలోతుల్లోంచి జారిపడ్డ అక్షరాలతో అలంకరింపబడ్డ నీ ఉత్తరం... ఎంతో బావుంది. మనోజలధిలోంచి ఎగసి పడ్డ కెరటం లాంటి నీ ఉత్తరం - గుండెలు గుమ్మరిస్తూ, మమతల మాధురీ లతలతో మనస్సుని పెనవేసి ఎంతో సంతోషాన్ని కల్గించింది. How can I reciprocate your ineffable brotherly warmth?!

శాంతి రూపానంత జలరాశి నీవు
నవనవైకానంద నౌకను నేను
సంశుద్ధ మానస సరసిని నేను
ఆనందమయ రాజహంసవు నీవు.

-- శ్రీ వేంకట పార్వతీశ్వర కవులు, ఏకాంతసేవ

ఆత్మీయునిగా, సహృదయ సోదరునిగా, అంతరంగిక మిత్రునిగా, అన్నింటికీ మించి, అన్నింటినీ మరచి అమూల్య అనురాగసుధలను నా నిర్వీర్య జీవన వసుధపై కురిపించే ఆత్మ సన్నిహితునిగా నీ పంపించిన ఆనందానికి ఎలా వెలకట్టడం?! వెల వెల బోయే వంగిన నా వెళ్ళే జీవితపు మళ్ళే వృక్ష శాఖలకు - మీ అందరి మమతలు - ఆధారాన్నిస్తున్న ఊత వేళ్ళు, ఆనందాన్నందిస్తున్న ఆత్మవేళ్ళు. తన్మయత్వంతో రాయబడ్డ నీ లేఖ చిన్మయరేఖలను వెదజల్లుతుంది. ఒళ్ళంతా ఆత్మీయత పులుముకున్న ఉత్తరంలోని అక్షరాలను మనసు వేళ్ళతో మృదువుగా నిమురుతున్నపుడు - ఉదయపు నీరెండ వెండివాన చిన్కుల్లో తడుస్తున్నట్లు, ఆత్మీయతల 'నయాగరా'లో ఆనందంతో చిందులు వేస్తున్నట్లు అన్పించింది. అందుకు ప్రతిగా ఏమివ్వగలను?... Except to stare at you with tears of gratitude?!

*విరి దండ మెడలోన వేయుటే కాని*
*కన్నార నీమూర్తి గాంచనే లేదు.*
*ప్రణమిల్లి యడుగుల బడుటయే కాని*
*చేతులారంగ సేవ చేయనే లేదు.*

-- శ్రీ వేంకట పార్వతీశ్వర కవులు, ఏకాంతసేవ

జీవితం చాలా చిత్రమైంది. సృష్టికర్త భగవంతుడు ఇంకా చిత్రమైన వ్యక్తి. తను మనలను వదలి, మనకు జీవితాన్ని వదలివేసి తనెక్కడో ఎవ్వరికీ కన్పడకుండా - జీవితాన్ని ఆది నుండి అంతం దాకా ఆవరించి ఉన్న మాయ వెన్క దాక్కుని మనలను ఆడిస్తున్నాడు. ఎంత జీవించినా కొంతైనా ఈ జీవితం అర్థం కాదు. ఎంత ఆడినా ఈ ఆట అంతరార్థం అవగతం కాదు. ఆనందం మన జీవన ప్రాంగణంలో అడుగు పెట్టినట్లేపెట్టి అంతలోనే అంతర్ధానమవుతుంది. మళ్ళీ ఆటలో ఆనందాన్వై వేట ఆరంభమవుతుంది. తిరిగి ఆడి ఆడి అలసిపోతాం. సంతోష సౌందర్యరాశి దూరాన్నుంచి మనలను కవ్వించి నవ్వుల దివ్వెలు రువ్వుతుందేకాని, మన జీవన వక్షస్థల శాద్వలంపై - తన్మయత్వంతో అమరలోకాలకు తరలివెళ్లేట్లు చేసే - తన అందమైన అపరంజి అడుగుల స్పర్శానుభూతికి అవకాశమే ఇవ్వదు. Life is an empty drum inside which lies nothing, though it produces a lot of mesmerizing sound, giving rise to the illusion that something solid is hidden in it. ఆటలో ఏమీలేకున్నా, ఒక్క నిముషం తీరిక లేకుండా అన్ని వేళల్లో ఆటలో మునిగేట్లు చేస్తున్న ఈ 'మాయ' భగవంతుని అద్భుతమైన సృష్టి.

నీటి బుడగలాంటి ఈ చిన్ని జీవితంలో ఎన్ని బంధాలు? ఎన్ని అనుబంధాలు? ఎన్ని ఋణానుబంధాలు? ఎంత ఆశ? ఎంత ఆకాంక్ష?!

శ్రీ అరవిందులు 'సావిత్రి'లో అంటారు:

*దారి తెలియక తికమకలు పెట్టే ఈ లోకం అనంతవృష్టికి స్థావరం.*
*ఇది అజ్ఞానానికి నిలయం, ఇది వేదనా మందిరం.*
*ఇక్కడే కోరికల శిబిరాలు; ఇదే విషాదాల కేంద్రం.*

ఎంత ఎగసినా తీరాన్ని దాటలేని వారాశి తరంగంలా మనస్సు ఆటలో ఆనందాన్ని అందుకోలేదు. జీవన గ్రీష్మంలోకి ఎన్ని సంతోష సముద్రాలు ఇంకిపోయాయో, వసంతం ఇంకా మన సొంతం కాలేదు. జీవన సుందరి ముఖం నిండా దుఃఖాల నఖక్షతాలే. అరమోడ్చిన ఆమె కళ్ళలో ఆనంద ప్రభాతాలు ఆవిర్భవించటం లేదు. ప్రస్తుతం ఆమె ముక్కలవుతున్న చెక్కిన ఒక స్వప్న శిల్పం.

ఇప్పుడే ఇంటికి వస్తూన్నపుడు మార్గమధ్యంలో ఒక శవాన్ని మోసుకెళుతున్నారు. భార్య, పిల్లలు, బంధువులూ బాష్పధారలు ఏకధాటిగా కారుస్తూ శవం వెంట తూలుతూ నడుస్తున్నారు. హృదయ విదారక దృశ్యం. మనం ఇప్పటి దాకా అలాంటి ఎన్ని శవాలను చూడలేదు. 'మాయ' మనలను వదిలిందా? మానవ మమకార బంధాల బాధా విముక్తులమయ్యామా?! కాస్సేపైనా? కనీసం మానసికంగా నైనా?! మళ్ళీ భ్రాంతిమయ యాంత్రిక జీవితం మొదలవుతుంది. మనిషి జీవన శిఖరాలను అధిరోహించాలని ప్రయత్నిస్తూ ఉంటాడు. మృత్యువు మనిషి పైకి తన వలను విసరాలని ప్రయత్నిస్తూ ఉంటుంది. కాని మనకు రంగుల చేపకై విసరే మన 'వల' పైనే దృష్టి ఉంటుంది గాని, మన వెన్కా ఉండే 'వల' గురించి కల్లోనైనా గుర్తుకు రాదు. అందుకే ఆనందం కల్లో మాత్రమే తన ముఖాన్ని చూయిస్తుందే గాని మన కౌగిల్లోకి వాలదు. అందుకే మానవ జీవితం పగిలిన హిరణ్య స్వప్నాల సతత హరితారణ్యం. జీవితం అలా ఉండటానికి కారణం ఆ హిరణ్య గర్భునికే తెలియాలి. జగన్నాటక సూత్రధారి మనచే ఈ ఆట ఆడిస్తూ, తాను ఆనందిస్తూ ఉంటాడు.

*పాత్ర ధారులమై కళాక్షేత్రమందు*
*ఆడుగు తడబడకుండ మేముభినయించ*
*సూత్రధారుడవై పైన జూచుచున్న*
*ఓ జగన్నాట్య సందర్శకా! జయోస్తు!*

-- కరుణశ్రీ

మనం బయట ఆడే ఆటల్లో ఎన్నో awards సంపాదిస్తాము. ఇంకెన్నో సార్లు గెలవటానికే జీవితాన్నంతా వ్యయం చేస్తాం. కాని జీవితపు ఆటలో అందరూ ఓడుతారు. ఆ ఆటలో గెలుపొందే ప్రతిభ ఎలా సంపాదించాలో ఎవ్వరూ ప్రయత్నించరు. అందుకే జీవన గోదావరీ తీరానికి కన్నీటి వరద తప్పదు. ప్రపంచ క్రీడను కాసేపు ఆపి, మాయ పరదాను కాసింత తొలగించి - చిన్మయ దీప్తులు చిందే పరమాత్మను - ఒక్క క్షణం తిలకించినా మాయ మటుమాయమవుతుంది. ఆనందం మన స్వంతమవుతుంది. మాధవ స్మరణం; 'మాయ' మరణం. కాని ఆట ఆపేదెవ్వడు. 'మాయ' మనలను అంత తొందరగా వదులుతుందా?! భగవంతుడు మనల్ని అంత సులువుగా బయట పడనిస్తాడా?!

*ఆణి ముత్యాల జాలరీ లందగించు*
*నీల మణిమయ సువిశాల శాలలోన*
*నొంటరిగ గూరుచుండి క్రీగంట స్వీయ*
*సృష్టి సౌందర్యమును సమీక్షింతు వీవు!*

-- కరుణశ్రీ

రవీ! మన జీవితపు ఆట మొదలై దాదాపు 35 సంవత్సరాలు కావస్తున్నాయి. ఒక్కసారి వెనుదిరిగి చూస్తే ఆట ఎంతవరకు వచ్చిందో తెలియదు. ఇంక ఎంతసేపు ఆడాలో తెలియదు.

బాల్యంలో అందరమూ ఆటలాడుతాము. ఆట సాగినంత సేపు మనతో చాల మంది కలసి ఆడతారు. బంధాలు పెంచుకుంటారు. మమతలు పంచుకుంటారు. ఆట అయిపోగానే అన్ని బంధాలు త్రుంచబడుతాయి. ఆత్మీయులందరూ అదృశ్యమవుతారు. మమతలన్నీ మాయమవుతాయి.

జీవన పథంలో ఆటను ప్రారంభించాం. ఆటసాగుతుంది. ఆటలో ఎంత మంది... ఎక్కడి నుంచో, ఎన్నో అంతుచిక్కని రహదారుల గుండా వచ్చి మనతో చేరారు. ఆటలో భార్యా, పిల్లలు, బంధువులు, మిత్రులు, శత్రువులు... ఆత్మీయులు అందరూ పాల్గొంటున్నారు. ఆటలో మనస్సుకు ఎన్ని సంతోషాలో! ఎన్ని సంతాపాలో! ఎన్ని అంతుదొరకని గాయాలో! ఎన్ని ఆనందమయ గేయాలో! ఎన్ని మధుర స్మృతులో! ఎన్ని రుధిర బాష్పాలో! సాగే ఈ ఆట ఎపుడో ఒకసారి ఆగక పోతుందా! ఆగిన మరుక్షణాన... గాయం, గేయం... కాయాన్ని వదలి మాయం అవుతాయి. సంతోషం, సంతాపం అంతరిస్తాయి. మధురం, రుధిరం

మనస్సును పీడుతాయి. ఆనందమయంగా అల్లిబిల్లిగా మనలను అల్లుకున్న మత్తెక్కించే మమతలన్నీ... మత్తుగా కాలం కౌగిలిలో నిదురపోతాయి. ఓ కవి అంటారు:

*''మాయ లోపలనెంత మమతయున్నదియో!*
*మమత లోపల నెంత మహిమయున్నదియో!*
*తారా పథంబులో దళతళమెఱసి*
*విశ్వ మోహనమైన విభ్రాంతి దోచె.''*

మద్రాసు సముద్ర తీరంలో, మాంత్రిక సాయంత్రాల్లో పిల్లలు - సౌమ్య, ఉదయ్, ఆదిత్య, ఆశ - ఆయాసమెరుగకుండా వేసవిలో ఆడిన ఆటలు జ్ఞాపకం వస్తున్నాయి. వాళ్ళంతా ఆనందంగా సముద్రతీరంలో ఆడారు. ఆడుతూ ఆటనే సత్యమనుకుంటూ, ఆటవస్తువులన్నీ తమ స్వంతమనుకుంటూ భావించారు. సంబరపడ్డారు. ఇసుకతో ఇండ్లను నిర్మించారు. హాయిగా నవ్వారు. నాట్యం చేశారు. ఆట పూర్తి కాగానే, స్వంత ఇల్లు చేరే సమయం రాగానే - తమ కాళ్ళతోనే తాము నిర్మించిన ఇళ్ళను తన్ని నాశనం చేశారు. తిరిగి నవ్వారు. ఆనందంగా ఇంటివైపు గంతులేశారు.

మనమూ మన బ్రతుకు బాటలో ఆటను ప్రారంభించాం. పిల్లల్లాగ మనమూ ఇళ్ళను నిర్మిస్తాం! సంసారం మొదలు పెడతాం. సంపాదిస్తాం. దుఃఖం, దురదృష్టం మన తలుపులు తాకగానే భయంతో వణకుతాం. సంతోష సంతాపాల మధ్య ఊగిసలాడుతాం. ఆట ముగించే సమయం ఆసన్నమవగానే... ప్రాణ ప్రమిదలో తైలం తరిగిపోగానే తూలుతాం. ఆవేదన చెందుతాం. ఆగని కన్నీటి వానలు కురుస్తాయి. జీవన గగనంలో మెరుపులు మాయమవుతాయి. కాళరాత్రి కరాళ నృత్యం చేస్తుంది. కన్నీటి ధారల పాదముద్రలను వదలుతూ మృత్యువు కౌగిలిలోకి కనుమరుగౌతాం!

కాని పిల్లలకు మనకూ ఎంత తేడా! ఆట అయిపోయిన వెంటనే పసిపాపలు పసిడి నవ్వులు వెదజల్లుతూ నిష్క్రమిస్తారు. బ్రతుకు క్రీడ పూర్తి అయ్యే సమయాన మనం భయంతో వణకుతాం. పరిష్కారం కాని సమస్యలు మన ముందు రాక్షస నృత్యం చేస్తాయి. భాగవద్దత్తమైన అమాకయకత్వపు అమరకాంతిలో - 'ఆట' అసత్యమని, అనిత్యమని పిల్లలు గ్రహించగల్గారు. కాని మన జీవన నాటకంలో మనం ఆడే ఆటలు, పాడే పాటలు - సత్యమని భ్రమించాం. 'Little girls wiser

than men' అన్న Tolstoy - కథ జ్ఞాపకం వస్తుంది. Children are wiser and happier than their parents.

మన అసలు స్వరూపాన్ని మరపించి, మనచే ఈ ఆట ఆడించటానికి భగవంతుడు - ఎన్ని రంగుల కలలు, ఎన్ని సప్తవర్ణమయ మధురానుబంధాల వలలు, ఎన్ని భ్రమల భ్రమర సుమధుర నాదాలు - సృష్టించాడు. తన అమృత హస్త కళానైపుణ్యంతో ప్రకృతిలో మనసును పరవశింపజేసే ఎన్ని అందాలకు రూపుదిద్దాడు. ''మఱ్ఱి చెట్టు నీడ, సెలయేటి ధార, నవ వికసిత పుష్ప మకరందం తాగి మత్తెక్కి పాడే ఈల పిట్టలు, రావి చిగుళ్ళ నునుపుతో మృదువుగా తాకే గాలి తెమ్మెరలు, దూరంగా ధ్వనించే గుడిగంటలు, శిఖరం చుట్టూ మూగే మేఘాల నీడలు, కొండగడ్డి అడివిజాజుల పరిమళాలు'' ఇన్ని ఆనందాలు, అందాలు మిథ్య అంటే ఎలా నమ్మగలం?! ఇంత మాయను దాటడం సాధ్యమా?!

నేను ఆడుతున్న ఈ 'ఆట'లో మీరంతా చేరారు. ఇంతకు ముందు ఎన్ని ఆటలు ఆడామో?! ఇంకెన్ని ఆడాలో?! ప్రతి ఆటలో ఎంతో మంది చేరుతారు. ఎంతో మంది విడిపోతారు. కొంత మంది అలాగే మళ్ళీ ప్రవేశిస్తారు. మనం ఎన్ని జన్మలు దాటాం. ఎన్ని ఆటలు ఆడాం. ప్రతి జన్మలో ఆట మారుతుంది. ఆటలో పాల్గొనే బంధుమిత్రాదులు మారుతున్నారు. కొంత మంది మారటం లేదు. ప్రస్తుతపు నా ఈ ఆటలో మీరంతా చేరారు. అందరమూ కలసి సుఖ, దుఃఖాలను పంచుకుంటూ హాయిగా ఆడుతున్నాం. ఈ ఆటలో నీవూ, చెల్లాయి జ్యోతి అందిస్తున్న ఆనందాన్ని, మమతల్ని ఎలా వెలకట్టడం?! ఎలా కృతజ్ఞతలు తెల్పటం?! రాశి పోసిన మీ ఆత్మీయతల పూల పర్వతం పైకెక్కి ప్రత్యూషస్సుందర సుప్రభాత మధుశోభలు అనుభవిస్తూ, కరిగే హృదయపు కన్నుల్లోంచి రాలే ఆనంద బాష్ప ధారల్ని మీ దోసిలిలోకి వదలటం తప్ప! నేను ఇంతకు ముందు ఆడిన గతజన్మ ఆటలో మీరు ఏ పాత్ర పోషించారో?! ఎంత ఆనందాన్ని పంచారో? ముందు జన్మలో ఆడబోయే ఆటలో ఇంకే పాత్ర పోషిస్తారో! బహుశః ఇంకా అందమైన పాత్ర పోషిస్తారేమో! ఇంకా ఎక్కువ ఆనందాన్ని నాకు పంచుతారేమో! మీరూ, పిల్లలూ, ఇంకా ఇతర కుటుంబ సభ్యులంతా ఎంతో ఆనందాన్ని ఈ ఆటలో అందిస్తున్నారు. అందరికీ కృతజ్ఞతలు.

చెల్లాయి జ్యోతి ఎలా ఉంది? తన దీపకాంతులు నిజామాబాదు వైపు ప్రసరించటం లేదు. మద్రాసు జీవన మధురానుభూతుల్లో మునుగుతున్న తనకు,

శ్మశాన శిథిల సౌధాలలో నివసిస్తూ, ఒళ్ళంతా అనుభూతుల విభూతిని రాసుకుని, ఉన్మత్తునిలా తన చుట్టూ తాను పరిభ్రమిస్తూ, తనలో తాను నవ్వుకునే అన్నయ్యకు అనురాగ సుధలు చిలికిస్తూ, ఉత్తరం రాసే తీరికెక్కడ? కోరికెక్కడ? లేదా నేనింకా ఉత్తరం రాయలేదని అలిగిందా?! అందరూ నాపై - ఏమాత్రం అవకాశమిచ్చినా, అవకాశమొచ్చినా - అలిగే వాళ్ళే, ఆగ్రహించే వాళ్ళే, అపార్థం చేసుకునే వాళ్ళే! వీటన్నింటికీ బాగా అలవాటుపడ్డ జీవితం నాది.

*ఈ శైల వాహిని యింకిపోకుండ*
*నమృతార్ణవముఁ జేరె నంతియే చాలు,*
*ఈ మల్లెల విరిదండ యెండిపోకుండ*
*నమృత మూర్తి వహించె నంతియే చాలు.*

-- శ్రీ వేంకట పార్వతీశ్వర కవులు, ఏకాంతసేవ

పాప 'ఆశ' ఎలా ఉంది? chiken pox తగ్గిపోయిందనుకుంటాను. ఉదయ్‌కు కూడా తగ్గింది. మెల్లగా కోలుకుంటున్నాడు. 'ఆశ' చాలాసార్లు జ్ఞాపకమొస్తుంది. 'సతత నిరాశాగ్ని శైల గర్భం'లో నివసించే వాడిని కదా, వాడిన ఈ జీవితానికి ఆశయే ఆధారం. ఆదిత్య రోజూ schoolకు వెళ్తూ ఆడుతున్నాడనుకుంటాను. తమ్ముడు 'గోపి' ఎలా ఉన్నాడు?! గోపీని చూస్తే నన్ను నేను అద్దంలో చూసుకొన్నట్లుంటుంది. గోపి గోవర్ధన గిరి నెత్తాడు. నలిగిన నందివర్ధనం లాంటి నేను గోవర్ధన గిరి నెలా ఎత్తగలను?! మీ అన్నయ్య సుధా, sister-in-law పద్మ, రాజేష్, లోకేష్ మరియు మీ అక్కయ్య జ్యోతి, పిల్లలు, బావగారు - బాగున్నారనుకుంటాను. అమ్మా నాన్న ఎలా ఉన్నారు? అందరికీ శుభాకాంక్షలు. మీ అందరూ అందిస్తున్న ఆనందాన్ని తిరిగి అందివ్వటం, ఈ జన్మలో నాచేత కాదు. ఏ ఋణానుబంధమో నన్ను ఋణగ్రస్తుణ్ణే చేస్తుంది. - ఇంట్లో అందరికీ మరొక్కమారు శుభాకాంక్షలు, కృతజ్ఞతలు అందజేయగలవు!

రవీ! నీ జీవితం ఎలా ఉంది?! అది ఎలాగూ, ఎలా ఉండాలో అలా ఉంటుంది. అందుకు కారణాలు రెండు. మొదలే నీవు పుట్టుకతో అదృష్టవంతుడివి. It is said that if a lucky man is thrown into the sea, he will come back with a fish in his mouth. But you are much more than that. You are a lucky man thrown into Heavenly waters. ఇక రెండవ కారణం

నీకు జీవించే కళ (Art of living) పాదదాసి. అసలు నీది *Art of living* అవసరం లేని జీవితం. అలాటి అదృష్టమయ జీవితానికి తోడు, Art of livingని master చేశావు. అందుకే అంత ఆనందం, గుండెల నిండా శాంతి - నీ సొంతం. నిశ్చలంగా ఉండటం, నిండుగా నవ్వటం, అంతకంటె నిండుగా నవ్వించటం - నీకు వెన్నతో పెట్టిన విద్యలు. అపార్థం చేసుకునే వాళ్ళను, అపహాస్యం చేసే వాళ్ళను ఆదరించి గుండెకు హత్తుకోవటం నీకుండే అలవాటు. ఈ అన్ని కారణాలవల్ల దుఃఖం మీ ఇంటి తలుపు తట్టటానికి భయపడుతుంది.

ఈ మధ్య ప్రతాప్ మద్రాస్‌కు ఎపుడొస్తున్నాడు?! **Bombay trip**లో మీరంతా మాకు కల్గించిన ఆనందం, మేము మీకు కల్గించిన శ్రమ ఎప్పటికీ మరచిపోలేనివి. 'యశోద' ఇప్పటికీ రోజా గత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఉంటుంది. ప్రతాప్ జీవితాన్ని చూసినపుడు మానవాకృతి దాల్చిన 'గీతా సారాంశమకరందం' - జ్ఞాపకమొస్తుంది. ఒక్క క్షణం కాలు నిలపకుండా శరీరం శ్రమిస్తున్నా, మనస్సు కాలు మెదపకుండా నిశ్చల చిన్మయ మానస సరోవరంలో నిదురిస్తూ ఉంటుంది. కర్మయోగం ప్రతాప్ జీవితంలో పరాకాష్ఠ నందుకుంది. అంతర్గతంగా చిన్మయ సూర్యోదయం అయినపుడు, బహిర్గతంగా ఉండే బాధల అస్తమయం అదే జరుగుతుంది. దుఃఖాలు, సమస్యలు - మంచు బిందువుల్లా అవే కరిగిపోతాయి.

మనమంతా ఎప్పుడో, ఎక్కడో ఇంతకు ముందు కలిశాం. **Somewhere, sometime, we met before** లేకపోతే... ఎక్కడి అమ్మ, ఎక్కడి ప్రతాప్, ఎక్కడి రవి?! 'అమ్మ' వాత్సల్య వారధి మన అందర్నీ ఆవలి ఆనందతీరాలకు చేర్చుతుంది. మన చిరునవ్వుల చిరుజల్లుల్లో తాను పులకరిస్తుంది. ఎల్లపుడూ-

జీవన ప్రసూనాల నుండి
ఆనంద మధువులు పిండి
పంచి పెట్టుదము రండి
- అంటూ ఉంటుంది.

ఆమె
జీవితమంతా త్యాగమయం
ఆమె
మనసంతా తేజోమయం -

అమ్మ మనస్సును తాకితే - హేమంతంలో రెక్క విప్పిన గులాబి బాల గుండెలోని గుసగుసల సౌకుమార్యం మన వ్రేలి కొసల్ని స్పృశిస్తుంది. ఈ మధ్య అమ్మ చాలాసార్లు **phone** చేసింది. ఆరోగ్యం కూడా బావుంది.

ఇంకేం రాయాలి! రవీ! నా గురించి ఏం రాయమంటావు. నాపై నిరంతరమూ రాలే జలద బాష్పాల గురించి, నిత్యమూ నన్నావరించే కృష్ణపక్షాల గురించి ఏం రాయాలి! మీ చిరునవ్వుల మాలలు నామెడలో పడ్డపుడే కాలపేటికలో పడుకున్న ఈ కళేబరానికి కాసేపు ప్రాణమొస్తుంది. తిరిగి కళ్ళు మూసుకుని తన లోకాల్లో తాను తిరుగుతూ ఉంటుంది. ఈ జీవితపు ఆటలో నీవూ, జ్యోతీ - అందించిన అందమైన శరత్కాల విభావరిలాంటి మీ మమతల మృదు హస్త స్పర్శ కల్గించిన ఆనందాన్ని తిరిగి మీకెలా అందివ్వగలను?! తిరగి మీ హృదయ నవశిరీష పరిమళ సుమతల్పంపై మరొక్క మారు పవ్వళించడం తప్ప. గులాబి రేకులాంటి నీ జీవితానికి గోంగూర ఆకులాంటి నా జీవితానికి ఎంత తేడా?! ఆశ, ఆదిత్యలకు ప్రేమాశీస్సులు + ముద్దులు. 'గోపి'కి... రానున్న 'ఉగాది' శుభాకాంక్షలు అందజేయగలరు.

చెల్లాయి జ్యోతికి మరొక్కమారు శివరాత్రి శుభాకాంక్షలు తెల్పగలరు. మనమంతా ఒకే చెట్టుకు పుట్టిన ఆకులం, ఒకే శాఖకు పూచిన పువ్వులం. ఉన్నన్ని రోజులు ఈ జీవిత నాటకాన్ని మనమంతా కలిపి ఆనందంగా ఆడుదాం. సుఖ దుఃఖాలను కలిపి పంచుకుందాం. ఓ కవి అన్నట్లు మనమంతా:

మనసంత వెన్నెలై మురిసి పోయేటట్లు
కనులన్ని కాంతితో నిండి పోయేటట్లు
తలిరాకు అందాలు తొంగ చూసేటట్లు
కలహంస నాదాల కరిగి పోయేటట్లు

ఎక్కడో దూరాన
చిరుతార సిరిపాట
సెలయేటి ఒడిలోన
మారుమోగేటట్లు...

నిండుగా నవ్వుతూ జీవిద్దాం. కాలం సమీపించినపుడు ఆనందంగా ధరిత్రి పాదాలపై ఒరుగుదాం! తిరిగి ఆటను ఆరంభిద్దాం! మీరంతా మళ్ళీ ఆటలో

తప్పకుండా చేరుతారు. మళ్ళీ రసమయ జీవన భావనా గీతికలను పాడుకుంటూ రాగరంజిత 'హోళీ' రంగుల్ని ఒకళ్ళపై ఒకరు చల్లుకుందాం!

ఎల్లవేళలా నీ శీతల మమతల
పూర్ణానందం అనుభవించాలని కోరుతూ....

మీ
శ్రీరామ్

# 49

తేది : అతివేగంగా సాగే అనంత
కాలవాహినిలో రోజులు, నెలలు,
సంవత్సరాలకు విలువేముంది!
స్థలం : దరహాస చంద్రికలు
నిండిన హృదయాంగణము.

రాగమయి చెల్లాయి
జ్యోతి కి ...
చిరమంగళ శుభాకాంక్షలతో ...

మమతల పరిమళాల్ని వెదజల్లుతూ, మీ అంతరంగానికి అద్దం పడుతూ - మీ ఉత్తరం ఎంతో ఆనందాన్ని కల్గించింది. ఇలాగ మీలాంటి ఆత్మీయులనుండి ఉత్తరాలు వచ్చినపుడే మానసిక మృత్యువులోంచి మేల్కొని, తాత్కాలికంగా, సజీవుణ్ణవుతాను. అందువల్ల నేనొకవేళ, ఏ కారణంగానైనా, ఉత్తరాలు రాయటం ఆలస్యమయినా, మీరు మాత్రం అక్కడి విశేషాలను తెలుపుతూ ఉత్తరాలు రాస్తూ ఉండండి.

ఉత్తరం కాస్త చిన్నగా ఉన్నా, చాలా బావుంది. ప్రతి పదం వెనక - మీరు దాక్కుని కబుర్లు చెప్పే మీ కళ్లు - అందాల అనురాగ అరవిందాల్ని వెదజల్లుతున్నట్లు అన్పించింది. ప్రతి వాక్యం లోంచి అదృశ్యంగా దూకే ఆప్యాయతల జలపాతాలు మనస్సును హర్షంతో ముంచెత్తాయి.

మద్రాసు సముద్ర మాంత్రిక సాయంత్రాల మత్తు మనస్సును ఇంకా వెంటాడుతూనే ఉంది. అల్ప కాలంలో అనల్పమైన అనురాగ లతలు నా మనస్సంతా పెనవేసుకొన్నాయి. అక్కడ - మిమ్మల్ని శ్రమపెట్టినా - మీరు అందించిన ఆప్యాయత, ఆత్మీయత, అనురాగం, మమతల్ని - ఇంకా మరువలేక పోతున్నాను. ఉత్తరం చదువుతున్నప్పుడు మీరు ఎదురుగ్గా కూర్చుని కబుర్లు చెప్తున్నట్లు అన్పించింది.

అందమైన అనుబంధాల రంగులవలలో మనస్సుని ముడివేసి, గుండెలనిండా - ప్రత్యూషంలో విచ్చి పరిమళించే పారిజాత ప్రసూనాల్లాగా - అనురాగలతల్ని పూయించి, అవర్ణనీయ ఆనందతీరాలకు - త్రోసివేసినందుకు - అన్నయ్యగా ఎలా కృతజ్ఞతలను తెల్పగలను!? మరొక్కమారు - సుధలను పొంగించే మీ మమతల దరహాస మకరంద ధారలో తడవటం తప్ప!

ఏమ్మా! అన్నయ్యకు ఉత్తరం రాయటానికి కూడా అనుమతి కావాలా?! వెంటనే ఓపికున్నంత పెద్ద ఉత్తరం వ్రాయండి. ఎదురు చూస్తూ ఉంటాను. తమ్ముడు - గోపి ఎలా ఉన్నారు? గోపి ఇచ్చిన ''గోపాలుడి'' అధరాల్లోంచి విచ్చుకునే దరహాస చంద్రికలు నా మనో మైదానమంతా ఆక్రమిస్తున్నాయి. గోపి రోజూ జ్ఞాపకం వస్తున్నారు. గోపి ఆధ్యాత్మికంగా బాగా ఎదిగారు! ఇంకా చాలా ఎత్తుకు ఎదుగుతారు. తన గోవర్ధనగిరి గొడుగు నీడలో చాలామంది తల దాచుకుంటారు. జీవితాన్ని - ప్రశాంతంగా అనుభవించే గోపీని చూస్తుంటే నాకు చాలాసార్లు ఈర్ష్యకూడ కలుగుతుంది. ఎందుకో సి. నారాయణరెడ్డి గారు అన్న కవితాచరణాలు జ్ఞాపకం వస్తున్నాయి.

*పొదలోని వెదురు బొంగు*
*మొదలంటూ విరిగిందనా నీ బాధ!*
*రఘురాముని చేతిలో విల్లై*
*రాక్షసుల్ని పరిమార్చలేదా!*

*పురి విప్పి ఆడే నెమలి*
*ధర మీది కొరిగిందనా గోడు!*
*బాలకృష్ణుని మౌళిపింఛమై*
*ప్రపంచాన్ని మురిపిస్తుంది చూడు!*

*కొండమీది నుండి*
*వెంగున దూకిన సెలయేరు*
*ఇసుక పర్రలో ఇంకి పోయిందనా దిగులు?*
*పాతాళ గంగా ఝరియై మరలా*
*పైకిలేస్తుంది చూడు.*

ప్రపంచాన్ని మరచి, ప్రశాంతంగా సముద్రతీరంలో ధ్యాన ముద్రలో కూర్చుని - తీరాన్ని చుంబించటానికి పరుగెత్తుకొచ్చే అందమైన అలల్ని - కలలాంటి మన జీవితంలోంచి అవలోకించటం ఎంతో హాయిగా ఉంటుంది. ఆ హాయి, ఆ అదృష్టం గోపీకి దక్కుతున్నాయి. పైగా అన్నయ్య ఆప్యాయతలను ఆస్వాదిస్తూ, మీలాంటి చెల్లాయి - అనురాగమాలికలతో అలంకరించబడటం - అందరిజీవితాల్లో సాధ్యం కాదు. వీటన్నింటికి పైగా సోదరి (మీ) సుస్మిత దీపకాంతులు గోపీ హృదయ బృందావనాన్ని రోజా రాగరంజితం చేస్తాయి. అందుకే గోపీ అంత అదృష్టవంతుడు. నవ్వుతూ, మమతల మంచు తుంపరలు విసురుతూ మాట్లాడే గోపీ మాటలు రోజా జ్ఞాపకం వస్తున్నాయి. నన్ను జ్ఞాపకం చేస్తూ గోపీకి - నా శుభాకాంక్షలు అందజేయగలరు.

ఏమ్మా! రోజా ఎలా కాలక్షేపం చేస్తున్నావు?! మరీ అంత చిన్న ఉత్తరం రాశావేమిటి? అన్నయ్యతో మనసు విప్పి పంచుకోవటానికి బొత్తిగా విశేషాలు కరువయ్యాయన్నమాట! లేదా పంచుకోవటం ఇష్టం లేదా?! ఇక్కడి నా జీవితం మామూలే! శవం శీర్షాసనం వేసినట్లుంటుంది. చాలా భాగం మా పాప సౌమ్యతో ఆడుతూ ఉంటాను. ఇపుడు కాస్త పెద్దయింది. కాబట్టి బాగా అల్లరి చేస్తూ ఆడుతుంది. పారిజాత సుమదళాల్లాంటి పాపల బోసినవ్వుల అమల సంగీతం వినటం ఎంతో పారవశ్యాన్ని కల్గిస్తుంది. ఆ సంగీతంలో భగవంతుడు తన సున్నితమైన చేతి వేళ్లలోంచి సరిగమలను జారవిడుస్తున్నట్లు అన్పిస్తుంది. ఆ తర్వాత  ఏదైనా పుస్తకం చదవటం, టేప్‌రికార్డర్‌లో పాటలు వింటూ నిద్రలోకి జారుకోవటం, ఎవరైనా స్నేహితులు వస్తే కలవటం, ఇక కాలేజీ, క్లాసులు మామూలే. ఇవీ నా రోజు వారి కార్యక్రమాలు. అపుడపుడు టి.వి., మా ఉదయ్ హోమ్ వర్క్, ఇంకా సమయం మిగిల్తే, సరదాగా మీ వదినగారితో శోభన్‌బాబు లెవల్లో ఫైట్ చేయటం. వీలున్నపుడల్లా ఇంటిపై భాగానికి వెళ్లి ఈజీఛైర్‌లో కూర్చుని పైన ఎగిరే పక్షుల్ని తిలకించటం, నీలాకాశంపై అందమైన దూది పింజల్లాంటి మేఘాలపై మానసికంగా స్వారి చేయటం - ఇలాంటి పనులు అవకాశమున్నపుడల్లా చేస్తుంటాను. నాకు చిన్నప్పటినుండి కూడా - 'ప్రకృతి అందాల్లో అతీంద్రియానుభూతుల అస్పష్టకాంతులను' అనుభవిస్తూ ఉండటం అలవాటు. ప్రకృతిలో పరవశిస్తున్నపుడు - ఓ తపస్సు చేస్తున్నట్లు ధ్యానముద్రలో పరమాత్మ ఒడిలోకి చేరుతున్నట్లు అనుభూతి కల్గుతుంది. దీన్ని 'రసదృష్టి'

అంటారు. ఓ రచయిత అన్నట్లు 'రసదృష్టి' ముదిరితే 'యోగదృష్టి' అవుతుంది.

ఓ రచయిత మాటల్లో చెప్పాలంటే — ''సూర్యోదయ అరుణ కాంతులు సముద్ర కెరటాలపై నాట్యం చేయటం; పశ్చిమ దిగంతంలో సూర్యాస్తమయ సింధూర కాంతులు; శరత్కాల వినిర్మల నీలాకాశంలో ఎగిరే తెల్లని కొంగలు; గడ్డి మొలకలపైన ఇంద్రధనస్సు వర్ణాలతో ధగధగలాడే మంచు బిందువులతో ప్రత్యక్షమయ్యే ప్రభాతం; నీళ్ల ఒడ్డున వూగిసలాడే తెల్లని రెల్లు పూలు; ముగ్ధ వధువు మాదిరిగా మృదువుగా, సిగ్గుగా సంధ్యాకాశం మీద ప్రత్యక్షమయ్యే నెలవంక - ఈ రసమయ ప్రకృతి అంతా మనలో ఆనంద ప్రకంపనలను రేకెత్తిస్తాయి.'' పరమాత్మకు దగ్గరగా తీసుకెళుతాయి.

అందుకే కరుణశ్రీ ప్రకృతి అందాల్లో పరమాత్మను దర్శిస్తూ, స్పర్శిస్తూ, పంచేంద్రియాలతో పరవశిస్తూ ఇలా అంటారు:

*వెన్నెలలో, ప్రభాతమున విచ్చిన పువ్వుల చిత్రచిత్రమౌ*
*వన్నెలలో, ఒయారముగ వంగిన చక్కదనాల చుక్కలౌ*
*కన్నెలలో ప్రతీచి అలికస్థలికన్నుల విందొనర్చు ఆ*
*క్రొన్నెలలోన నీదు తళుకుల్ తిలకింతునో ప్రభూ!*

వీటన్నింటికన్నా నాకు అతిదగ్గరి మిత్రుడు - ఒంటరితనం. ఎపుడూ ఒంటరిగా ఉండటం అంటే ఎంతో ఆనందం. అందుకే నా జీవితంలో చాలా భాగం ఒంటరిగా గడిపాను. పాటవిన్నా ఒంటరిగా వినటం అలవాటు. పిక్చర్‌కు వెళ్లినా ఒంటరిగా వెళ్లటం ఆనందాన్నిస్తుంది. ప్రకృతిలో పరవశించాలన్నా ఒంటరిగా ఉంటేనే నాకు ఆనందం. భగవంతుని ధ్యానించాలన్నా ఒంటరిగా అలా చేయటం నాకు సంతోషాన్నిస్తుంది. ఆఖరుకి నవ్వాలన్నా, మనసారా ఏడ్వాలన్నా చివరికి ఒంటరితనాన్నే ఆశ్రయిస్తాను. చివరకు ఎవరితోనైనా మాట్లాడుతున్నా మానసికంగా ఒంటరితనాన్ని అనుభవిస్తూ ఉంటాను. శబ్దమయ ప్రకృతిలోంచి నిశ్శబ్దమయ అంతరంగంలోకి జారుతూ ఉంటాను.

మిగతా వ్యక్తుల విషయం తెలియదుగాని, నా మట్టుకు నాకు ఒంటరితనం ఎన్నో పాఠాలను నేర్పింది. అసలు నేను నేర్చుకున్నదంతా ఒంటరితనంలోనే. నా మనస్సు తుంటరితనం మాయమయ్యేది ఒంటరితనంలోనే. మనస్సును ఆక్రమించే 'మాయ' మాయంగాబోయేది ఒంటరితనంలోనే. హైదరాబాద్‌లో ఉండే మీ ప్రాణస్నేహితురాలిపై మీకు ఎంత ప్రేమో - నాకు ఒంటరితనమంటే అంతకన్నా

ఎక్కువ ప్రేమ. నా పుట్టిన రోజు కూడా ఒంటరిగా ఉండటమే అలవాటు. ఒక్క మాటలో చెప్పాలంటే, నేను ఒంటరితనంలోనే పుట్టాను, ఎదిగాను, తిరిగి ఒంటరితనపు ఒడిలోకే ఎపుడు ఒదుగుతూ ఉంటాను. చివరకు - నా చివరి శ్వాస కూడా ఒంటరిగా, ఎవరూలేనిచోట, ఎవరికీ తెలియకుండా వదలాలని ఆకాంక్ష.

నీలాంటి రాగమయి చెల్లాయి - తన గుండె వీణియపై వెలువరించే రసభరిత అనురాగ రాగాలు కూడా ఒంటరిగా వింటేనే ఆనందం. ఇక నా 'ఒంటరితనం' నీకు విసుగు కల్గించకముందే, నా ఒంటరితనాన్ని, ఒంటిదాన్ని చేయటం నా వంటికి మంచిదనుకుంటాను. నేను అక్కడికి వచ్చినపుడే చాలా భాగం మీ సమయాన్ని, సంతోషాన్ని తినివేశాను. అయినా అన్నయ్యతో అవస్థలు తప్పవు మరి. **July 7th Hyd.**లో **Ravi**ని కలుద్దామనుకున్నాను. కాని అనుకోని అడ్డంకులు వల్ల వీలుకాలేదు. **Ravi Raju** ఎలా ఉన్నారు?! రవి - మనస్సు నిండా మమతల్ని పండించుకొన్న నిండు మనిషి, ఆధ్యాత్మికతను, జీవన వాస్తవికతతో సరైన పాళ్లలో మేళవించి - రెంటికీ న్యాయం చేయగల, చేస్తూన్న వ్యక్తి. తుఫానులో చిక్కుకొన్నా - చిన్మయత్వంతో తన్మయత్వం చెందగల నైపుణ్యంగల వ్యక్తి. ఎప్పుడూ పెదాలపై చెరగని నవ్వుతో, ఎవ్వర్నీ నొప్పించక, బాధ ఉన్నా ఎవ్వరికీ అగుపించకుండా తానే భరిస్తూ మమతల్ని పంచే మనిషి, 'బాధ'ను సయితం ఆధ్యాత్మిక 'బోధ'గా వాడుకోగల ప్రావీణ్యత ఉంది. సంసారవీణపై - ప్రాపంచికతను, ఆధ్యాత్మికతను సమన్వయించి - సంతోష సరిగమలు పల్కించగలడు. అంతర్గతంగా బాగా ఎదుగుతున్నాడు. ఎంత ఎదిగినా, నమ్రతతో ఒదిగి ఉండగల మానసిక ఉన్నతి ఉన్న వ్యక్తి. రవి - జీవన రతనాలపేటికలో ఎల్లపుడూ అమృత దరహాసాలు కదలాడాలనీ, అమృతమద్దిన చంద్ర కళల్లాంటి చిరునవ్వులు అన్ని వేళల్లో విసరాలనీ, తన జీవన రక్తనాళాల నడుమ ప్రవహించే చిన్మయ చైతన్య ధారల్లో పరవశించాలనీ, తన హృదయాంతర వీధులందు ఎప్పుడూ ఆనందదీపికలు వెలగాలనీ - ఆశిస్తూ ... ఆనంద సమయాల్లో కాకపోయినా, సంతోషం సన్నగిల్లినపుడైనా - మమ్మల్ని - జ్ఞాపకం చేసుకోవాలని కాంక్షిస్తాను.

నీ గురించి కూడా 'రవి' ఎన్నోసార్లు పొగడ్తల పొగడపూల పరిమళాన్ని వెదజల్లుతూ ఉంటారు. ఒక్క మాటలో చెప్పాలంటే - అలాంటి వ్యక్తి భర్తగా లభించినందుకు నీవు చాలా అదృష్టవంతురాలివి. అలాగే నీలాంటి వ్యక్తి భార్యగా దొరకినందుకు తనూ అదృష్టవంతుడు. మీలాంటి వ్యక్తులు నాకు ఆత్మీయులుగా లభించినందుకు నేనూ అదృష్టవంతుణ్ణే. ఆధ్యాత్మికానంద జలధారల్లో మీ జీవితాల

పైరు పంటలు పండాలని ఆశిస్తాను. మీ ఇద్దరి జీవితాలు రవ్వలవీణపై రాగ మెత్తిన రీతిగా, వికసించిన వెన్నెలరాత్రిలా విలసిల్లుగాక!

చి॥లు పిల్లలు - ఎలా ఉన్నారు?! ఆదిత్య సైకిలుతో ఇంకా ఆడుతున్నాడా?! బాబు స్కూలు అనుభవాలేమిటి? మీకు home work పెరిగిందనుకుంటాను. 'ఆశ' ఆశాలతలు చిగురిస్తున్నాయనుకుంటాను. ఇల్లాలి కంటి మిలమిలలో, పిల్లల బోసినవ్వుల గలగలలో - తేలే రవిరాజును చూస్తే - నాకు రోజూ ఈర్ష్య కలుగుతుంది.

నన్నూ, నా జీవితాన్ని - చూస్తే ఓ కవిగారి వాక్యాలు గుర్తుకొస్తున్నాయి:

ఇట వసంతము లేదు, సహింపరాని
గ్రీష్మ హేమంత కాల కాళికలెగాని,
ఇట ఉషస్సులు లేవు, భరింపరాని
అంబు వాహ సందోహ నిశాళికాని

వెన్నెలలు లేవు, పున్నమ కన్నె లేదు,
పైడివన్నెల నెలవంక జాడ లేదు,
చుక్కలే లేవు, ఆకాశ శోకవీథి
ధూమధామమ్ము, దుఃఖ సంగ్రామ భూమి.

బూజు పట్టి, దుఃఖభాజనంబైన శిథిలాలయం లాంటి నా జీవితానికి, రోజుల విరజాజులపై ఆనందంగా అడుగులు వేసే రవిరాజు జీవితానికి - ఎంత తేడా!?

ఏమ్మా! జ్యోతీ ఇంకేం రాయమంటావు?! నీవు దూరాన ఉన్నా... హేమంత విభావరీ తుహిన బిందువు లాంటి నీ హృదయసాగర తీరంలో కూర్చుని మమతల కెరటాల్ని మైమరచి చూస్తూ ఉంటాను.

నేను ఏమీ కాకపోయినా, నాలో ఏమీ లేకపోయినా, నేనెప్పుడో మరణించినా - నాపై అమర అనురాగవర్షధారల్ని కురిపిస్తున్న నీకు ఎలా కృతజ్ఞతలను తెల్పగలను?! మరొక్కమారు నీ చిరునవ్వుల సెలయేటిపాటను వింటూ మమతల బంగారు నీడల్లో సేద తీర్చుకోవాలని కాంక్షించటం తప్పు! అలా తప్పు నా జీవితంలో నిరంతరం స్రవించబడే స్వేదం ఆవిరవదు.

మరొక్కమారు - తమ్ముడు గోపీకి, రవిరాజుకు శుభాకాంక్షలు అందజేయగలరు. అ, ఆల రావు ఆదిత్యకు, నీ జీవన ఆశాలత 'ఆశ'కు - ఆశీస్సులు + ముద్దులు.

**Twinkle, twinkle little star**తో పాటు ఈ **uncle** కూడా జ్ఞాపకమున్నాడేమో అడగండి. ఎలాగూ - నేను కూడా సుదీర్ఘ హేమంత రాత్రుల్లో - విసుగులేక మిణుకు మిణుకుమనే తీరని కోరికలు గల తారకను మాత్రమే! శారద చంద్రికలు వెదజల్లుతూ హాయినిచ్చే - చంద్రుడ్ని కాదు. కాబట్టి ఈ **twinkling uncle** ఎలాగూ జ్ఞాపకముండి ఉంటాడు.

రవిరాజాగారి - అన్నయ్య వదినగార్కి కూడా శుభాకాంక్షలు అందజేస్తూ - రవిరాజా అక్కయ్య 'జ్యోతి' గారిని కూడా అడిగినట్లు చెప్పగలరు. బాబు రాజేష్ కూడా స్కూలుకి వెళుతున్నాడనుకుంటాను. ప్రేమాశీస్సులు తెల్పగలరు. బేబీ దీప, వాళ్ళ సోదరుడు ఎలా ఉన్నారు? వాళ్ళకూ శుభాకాంక్షలు తెల్పగలరు.

నాకు ఒకవేళ - సోమరితనం వల్లనో, ఇంకే కారణం వల్లనో ఉత్తరాలు సకాలంలో రాయటం వీలు కాకపోయినా, మీరు మాత్రం వీలుండి, ఓపిక ఉండి రాయాలనిపించినపుడల్లా - రాస్తూ ఉండండి. దూరాలు దాటి దగ్గరలో కూర్చుని మాట్లాడుకోవటం వీలు పడదు కాబట్టి - ఉత్తరాలు కొంతవరకైనా ఆ లోటును భర్తీచేస్తాయి.

ఏమ్మా! ఇక మెల్లగా ముగించనా?! ఉత్తరం రాస్తూ ఉంటే నీవు ఎదుటే కూర్చుని వింటున్నట్లు అనిపిస్తుంది. రాయటం ఆపుచేయాలంటే మనసు ఒప్పటం లేదు. ఏదో అనంతంగా అలా రాస్తూ పోవాలని ఆకాంక్ష. కాని పట్టపగ్గాల్లేని సోమరితనం, ఇక రాయలేమని **strike** చేస్తూ మొండికేస్తున్న వ్రేళ్ళు, నిద్రాదేవి మధ్యమధ్యలో విసరుతున్న క్రీగంటి చూపుల సమ్మోహన శక్తి, రాయటానికి ఏమీ అందివ్వక సమ్మె చేస్తున్న మెదడు - ఇవన్నీ ఇక మెల్లగా ఉత్తరాన్ని ముగించమని ఆజ్ఞాపిస్తున్నాయి. అపుడే అర్ధరాత్రి దాటిపోయింది. నీకు ఉత్తరాలు రాస్తున్నా, ఆప్యాయతల వలల్ని విసరుతూ సంభాషిస్తున్నా 'గడియారం' పై బాగా కోపం వస్తోంది. ఏదో పెద్దగా పని ఉన్నట్లు గడియారం ముళ్ళు ఎలా పరిగెత్తుతున్నాయో చూడు!

అయినా రేయికి అలవాటు పడ్డ రాయి లాంటి జీవితం నాది కాబట్టి - ఎలాగో ఈ ధరాతలంపై నా జీవిత మృతకాయాన్ని ఈడుస్తూ, నడుస్తూ, నిలువెత్తు మంటల్లో తడుస్తూ, కాలాన్ని రబ్బరులా సాగదీస్తూ, విధి విసరికొట్టిన రబ్బరు బంతిలా తిరిగి ఎగురుతూ, అప్పుడప్పుడు అపార కారుణ్యంతో, అయాచితంగా కాలం - నీలాంటి చెల్లాయి రూపంలో అందజేసే - అనురాగాల అరటి గెలల్ని

ఆహారంగా స్వీకరిస్తూ, నీలాంటి ఆత్మీయుల గుండె లోతుల్లోంచి ఎగిసిపడే జీవ జలధారల్ని త్రాగుతూ, వాళ్ళు అందజేసే మమతల మణితోరణాలను మెళ్ళో దాలుస్తూ జీవితంతో రణం చేస్తూ, మరణిస్తూ, తిరిగి జీవిస్తూ - శవంలా, జీవచ్ఛవంలా 'సమాధి'లో సమయం గడుపుతూ ఉంటాను.

వెలుగు నీడల్ని కలబోసుకుని, సుఖదుఃఖాల సమ్మేళనంతో అనంతంగా సాగే ఈ జీవిత యాత్రలో మనకు చివరికి మిగిలేవి, మనకు ఆనందాన్ని నిజంగా మిగిల్చేవి - అందమైన ప్రబంధాల్లాంటి ఆత్మీయతాను బంధాలు రాళ్ళ రతనాల్లాంటి ఈ మధురానుభూతులే. చాలా మంది అజ్ఞానాంధకార కుంభవృష్టిలో తడుస్తూ - జీవితాన్నంతా తీరిక లేనట్లు దేనికో వెచ్చిస్తూ, అసలే ప్రబంధ సుందరి నడుములా చిక్కిపోయిన క్షణభంగురమైన జీవితాన్ని వృధాచేస్తూ, చివరికి వ్యధల పాలైపోతుంటారు. ఈ 'మాయ' కబంధ హస్తాల్లోంచి బయటపడి జీవిత పరమార్థాన్ని అర్థం చేసుకోవటం కఠోర ప్రయత్నం, అకుంఠిత దీక్షతో చేస్తే తప్ప దాదాపు అసాధ్యం. పసిపాప తనకంటి పాపలో పరమాత్ముణ్ణి దాచుకుందన్న విషయం ఎంతమందికి తెలుసు?! అలాంటి పాపను ఆయా ఒళ్ళో వదిలి, గుళ్ళో భగవంతుణ్ణి వెదికేవాళ్ళు ఎంతమంది లేరు? అమాయకంగా తప్పటడుగులు వేసే పసిపాపల మృదువైన పాదాలలో మధురమైన వేదనాదాలు ఎంత మంది వినగలరు?! అరవిరిసిన ప్రకృతి అందాల్లో పరమాత్ముని పాదముద్రలు ఎంతమందికి కన్పిస్తాయి?! అంతెందుకు వాత్సల్యం వర్షించే, ఏ కన్నుల్లో కన్నయ్య లేడు?! అన్ని చోట్ల ఆనందంతో తాండవం చేసే భగవంతుడు సారం లేని భవసాగరంలో మునుగుతూ, మాయతో మూయబడ్డ కళ్ళకు ఆయన ఎక్కడా కన్పించడు. ఆయన గొంతు కూడా సంసార సాగర ఘోష నిండిన చెవులకు విన్పించదు. పసిపాప శరీరంపై నిరంతరం పారాడే మమతలు నిండిన అమృతమయి అమ్మచేతిలా, పరమాత్ముడు మన శరీరంలోని అణువణువును ఎల్లవేళలా తన అమృత హస్తాలతో స్పృశిస్తున్నా - ప్రాపంచిక విషయాల విషాల పక్షవాతంవల్ల నిర్వీర్యమైన జీవన నాడులు ఆ అమృత స్పర్శను అనుభవించ లేవు. స్మశానంలో శివతాండవాన్ని శవాలు చూస్తున్నాయా?! సముద్రపు అలల్ని చూడాలన్న నా చిరకాల కలలు మీ మద్రాసులో నిజాలయ్యాయి. అదీ మీలాంటి ఆత్మీయులతో ఆనందాన్ని పంచుకుంటూ మళ్ళీ ఆ అవకాశం నా జీవితాకాశంలో ఎపుడు వస్తుందో!

దూరాలు దాటి మద్రాసు సాగరాన్ని, నీ మనసు తీరాన్ని తాకేదెపుడో!? రెక్క-

విప్పుకొన్న రాజహంసలా ఆనంద గగనంలో ఎగిరేదెప్పుడో?! నిద్రాభారంతో రెప్పలు బరువెక్కుతున్నాయి. నీ మనోహిమవత్పర్వత సానువుల నుండి జారిపడే అనురాగ గంగా ఝరీతరంగాలు తీగలుగా సాగి మనస్సును పెనవేసుకొంటున్నాయి. ఆప్యాయతల ప్రసూన పరిమళాలతో అలంకరిపబడ్డ ప్రఫుల్లమైన మీ రూపు నా మనోగవాక్షంగుండా తొంగి చూస్తూ, ఆనంద దీపాలను వెలిగిస్తూ, మనసును ముసురుతున్న చీకట్లను పారద్రోలుతుంది.

— ఈ అనురాగబంధం ఏ ఋణానుబంధమో!
త్వరలో ఉత్తరం రాస్తావు కదూ.
— ఆరిపోని దీపానివై, ఇంట్లో అందరి కన్నులలోని కాంతివై
ఆహ్లాదాన్ని పంచాలి, ఆనందాన్ని అందించాలి!
— తమ్ముడు 'గోపీ'కి మరొక్కమారు జ్ఞాపకం చేయగలవు!

★ ★ ★

ఈ ప్రపంచంలో ఉత్తమమైనది ప్రతీది నీ హస్తాల్లోంచి
వొస్తుందని నీ వాగ్దానం.
అందువల్లనే నా కన్నీళ్లలో నీ కాంతి మెరుస్తుంది

-- టాగూర్

★ ★ ★

నీ మాటలు సులభంగా తెలుస్తాయి ప్రభూ, కాని నువ్వు
తమకి తెలుసునని మాట్లాడేవాళ్ల భాష అర్థంకాదు.
నీ నక్షత్రాల కంఠస్వరం, నీ చెట్ల మౌనం చక్కగా విదిత
మౌతుంది నాకు.

ప్రయాణపు బడలిక నన్ను ఆవరించినపుడు ఎండకొట్టి
నేను దాహంకొన్న రోజున, వాస్తవంలేని మసకగొడియలు
నా జీవితంపైన వాటి నీడల్ని పడేసిన సమయంలో... దీర్ఘంగా
సాగుతున్న నా ఏకాకి తనంలో నీ హస్తస్పర్శను నాకివ్వు.

-- టాగూర్

*పొద్దున్న లేవగానే కనిపించింది, అతను రాసిన ఉత్తరం. దాంట్లో ఏముందో తెలీదు నాకు. చదవటంరాదు. ఈ ఉత్తరంలో ఏమున్నదో చెప్పమని పెద్ద పెద్ద గ్రంధాలు చదివే పండితుల్ని అడిగాను. అతనికి మాత్రం తెలుస్తుందనేముంది? ఈ లేఖని నానుదుటికి అద్దుకుని, హృదయానికానించుకుంటాను.*

*రాత్రి నిశ్శబ్దమై చుక్కలు ఒక్కొక్కటే పొడిచినప్పుడు ఉత్తరాన్ని విప్పి, నా వొళ్లో పరుచుకుని మౌనంగా కూచుంటాను.*

*గలగలమనే చెట్ల ఆకులు, నాకు ఆ అక్షరాల్ని బిగ్గరగా చదివి పెడతాయి. వేగంగా పారే యేరు అర్థాన్ని, స్వరయుక్తంగా వినిపిస్తుంది. సప్తమహర్షులు గొవం నించి నా లేఖని గానం చేస్తారు.*

*నేను వెతికేది నాకు దొరకదు. నేను నేర్చవాలనేది నాకు అర్థం కాదు. కాని నాకు చదవటం చాతకాని ఈ ఉత్తరం, నా మనోభారాన్ని తేలిక చేసి, ఆలోచనల్ని పాటలుగా మారుస్తోంది.*

*నీ అరిచేతుల్లో నీ సంపదని దాచేసుకొన్నప్పుడు మమ్మల్ని దోచుకున్నావని ఏడుస్తాము. కాని నువ్వు నీ చేతిని తెరచినా, మూసినా లాభనష్టాలన్నీ ఒకటే.*

*నీతో నువ్వు ఆడుకునే ఈ ఆటలో నువ్వు గెలవడమూ, ఓడడమూ ఒకేసారి జరుగుతాయి.*

-- టాగూర్

ఏమ్మా! జ్యోతీ! ఇక ఉంటాను మరి!
రాగం, అనురాగం, జీవన రాగం
నీ జీవితంలో...
పురివిప్పిన వనమయూరిలా నాట్యం చేయాలని కోరుతూ,
తొలిసంజె వెలుగులో తలయెత్తు పసిమొగ్గలా
నీవు నవ్వులొలికించాలని ఆశిస్తూ...
చిన్మయ 'జ్యోతి' తన్మయత్వంతో తన మనోఫలకం పై
గీసుకున్న అందమైన ఆధ్యాత్మిక భావచిత్రంలా

నీ జీవితం భాసిల్లాలని ఆకాంక్షిస్తూ...

అనురాగ సంధ్యారుణిమ దాగిన నీ అధరవీధుల్లో
అడుగులు వేయాలనీ...

మమతల పచ్చదనం పరచుకొన్న నీ స్మృతిపథం వెచ్చదనంలో
ఒదగాలనీ... కాంక్షిస్తూ, ఆకాంక్షిస్తూ... ప్రేమాశీస్సులతో...

మీ
అన్నయ్య
శ్రీరామ్

## 50

2.3.1992,
నిజామాబాదు.

చెల్లాయి
విశాల కు ...
అనురాగ సుధాభరిత
శివరాత్రి శుభాకాంక్షలతో ...

*నీరదా వృత్తమైన నీలాంబరమును*
*కౌముదీ జలముతో గడుగునెవడు*
*చంద్రికా సరసిలో శరదభ్ర శకలముల్*
*పిండి గాలికి ఆరవేయునెవడు*
*దెస మొలతో నున్న లేవ పూబోండ్లకు*
*చిగురు చీరల నందజేయునెవడు*
*భూదేవి పదముల బొరలాడు కడలేని*
*కడలి కుచ్ఛిళ్ళను మడమనెవడు*

-- శ్రీ వేంకట పార్వతీశ్వర కవులు, ఏకాంతసేవ

నీ మొదటి ఉత్తరం చేరి దాదాపు ఐదు నెలలు దాటుతుంది. ఈలోగా నీ రెండవ లేఖా విహంగం వెన్నెల సుధలు చిలుకుతూ వచ్చి వ్రాలింది. రెండు ఉత్తరాలు చాలా బాగున్నాయి. ప్రతి వాక్యంలో మేథో, మానసిక పరిపక్వత ప్రతిధ్వనిస్తూంది.

ఎన్నో రోజులుగా ఉత్తరం రాయాలని ప్రయత్నిస్తున్నా అలసిన చేతివ్రేళ్ళు రాయలేమని మొండికెత్తాయి. మెదడు కూడ సోమరితనపు సోయగాల మాయలో పడి ఏమీ అందివ్వలేనని మొరాయించింది. ఒక్కొక్క సారి నాకలాగే అన్పిస్తుంది.

ఏమీ చేయబుద్ధేయదు. శారదరాత్రుల్లో, వెన్నెలవేళల్లో అలాగే ఆకాశంవంక చూస్తూ, వెన్నెల దివికి తగిలి పగిలిపోయే మేఘ నౌకల్లో ఊగుతూ, అక్కడక్కడ గతస్మృతుల్లా మిణుక్కుమనే నక్షత్ర సౌవర్ణ కాంతుల్లో కలలు కంటూ, ఓంకారం మరచిన వంకర జీవిత వంపులను ప్రేమతో నిమురుతూ, ఇంతటి అద్భుతాలు సృష్టించే పరమాత్మ లీలలను, లీలామాత్రంగానైనా అర్థం చేసుకోవాలని విఫల ప్రయత్నాలు చేస్తూ 'అర్థరహిత' నిస్సార జీవితాన్ని గడుపుతూ ఉంటాను. ఎంత ప్రయత్నించినా సృష్టి రహస్యాన్ని ఛేదించలేము. అందుకే చలం గారు అన్నారు:

చిన్నతనంలో నేనూ తిరిగాను
మతమని, యోగమని
సన్యాసిష్టులని, పండితులని
కాని ఎటువెళ్ళినా చివరికి
తెలుసునన్న వారికి
తెలీదని తెలుసుకుని
తిరిగి వచ్చాను
చెప్పే వాడేగాని
చూపగలిగిన వారెవరూ లేరు.

ఎంతమంది వాదించినా, ఎంతమంది బోధించినా దైవరహస్యాన్ని ఛేదించలేకపోతున్నారు. అన్నీ చదివిన వ్యక్తులే పరస్పర విరుద్ధమైన సత్యాలను కనుగొంటారు. ఆధ్యాత్మిక శిఖరాలను ఎగ్రబాకిన మహానుభావులే చివరికి శీర్షాసనము వేస్తూ లోయలోకి జారిపోతారు. వేదాంత భాస్కర వివేకానందుని అంతటి వ్యక్తికే రామకృష్ణ పరమహంస చనిపోయేముందు అతను నిజంగా భగవంతుడేనా అన్న అనుమానం నరేంద్రుని మేధోనాడుల్లోకి ప్రవేశిస్తుంది. కాని బయటికి చెప్పడు. ఆ ఆలోచన రాగానే వెంటనే రామకృష్ణ పరమహంస, అమరలోక ఆహ్వానానికి సిద్ధంగా ఉండే తరుణంలో, శరీరంలోని శక్తినంతా కూడదీసుకుని మెల్లగా వివేకానందుని వైపు తలను త్రిప్పి - ''ఇంకా నన్ను అనుమానిస్తున్నావా? త్రేతాయుగంలో శ్రీరాముడు, ద్వాపర యుగంలో శ్రీకృష్ణుడు నేనే... సాంకేతికంగా అలంకారికంగా కాదు సుమా! నిజంగా అక్షరాలా నేనే!'' అనే మాటలు అంటాడు. అవి వినేసరికి సిగ్గుతో వివేకానందుడు తలను దించుకుని, దూకుతున్న కన్నీటిని

రెప్పల మాటున దాచుకుంటాడు. అలాంటి మహానుభావుల్నే బుగ్గిపాలు చేయటానికి ప్రయత్నించే మాయ మనలను వదలుతుందా!? ఇలాంటి ఎన్ని సంఘటనలను విన్నా, కన్నా కూడా - అనుమానపు అప్సరాంగన అందాలను కన్నార్పకుండా చూడటం మానివేయము. ఎంత చదివినా, ఎన్ని విన్నా, ఎన్ని అనుభవాలు ఉన్నా, ఎన్ని అనుభూతుల విభూతులను నుదుట దాల్చినా - ఎక్కడో మనకు తెలియకుండానే - ఇదంతా నిజమా?! మన భ్రమకాదు కదా! భగవంతుడు నిజంగా ఉన్నాడా? మనలను ఓదార్చుకోవడానికి ఎవరో సృష్టించుకొన్న వ్యక్తి కాదు కదా! అతను నిజంగా ఉంటే మన కనుల కొలనుల్లోంచి దొరిలే బాష్పాలు ఆయన దోసిలిలోకి జారుతాయా? జాలితో ఆయన మనము మోయలేని భారాలను, భరించలేని బాధలను తరుముతాడా! అదే నిజమైతే నా బాధలు ఇంకా తగ్గవేం!? నేను రోజూ ఆయన్ని అలసిపోయే దాకా వేడుకుంటూనే ఉన్నాను కదా! కాని బాధా సర్పాల కోరల వాడి తగ్గదే?! జీవన ప్రాంగణంలో వడగాడ్పులు ఇంకా వీస్తున్నాయి కదా! ఇంకెంత కాలం వేచి ఉండాలి?! లేదా ఇదంతా నా భ్రమా! అనవసరంగా కాలయాపన చేస్తూ, జీవితాన్ని వ్యర్థం చేయటం లేదు కదా! తలలో తెల్ల వెంట్రుకలు తొంగిచూస్తున్నాయి. జీవితం తెలవారుతూంది. నాముందు వాళ్ళంతా ఎంతో ముందుకు వెళ్ళి ఆనంద తీరాలను తాకుతున్నారు. ఇలాంటి ఆలోచనల మధ్య ఊగుతూ చిన్న చిన్న అనుభవాలనుండి పిండుకున్న విశ్వాసపు ద్రాక్షరసమంతా అక్కడక్కడ కలిగే బాధల దోసిళ్ళ సందుల్లోంచి తిరిగి కారిపోతుంది. తిరిగి కరువు మొదలవుతుంది. మళ్ళీ నమ్మక మీనాలకై జీవన సరస్సులో వల విసురుతాం. ఎపుడో ఒకసారి చాలా పెద్ద చేప పడుతుంది. నమ్మకం మళ్ళీ ఊడల్లా పాతుకుందని భ్రమ చెంది గంతులు వేస్తాం. తన్మయత్వంతో ఊగుతాం. కళ్ళలో ఆనందబాష్పాలు. ఇప్పటిదాకా భగవంతుణ్ణి అనుమానించినందుకు మనలను మనం తీవ్రంగా నిదించుకుంటాం. అందర్నీ సంతోషంతో పలకరిస్తాం. జీవనపథాలపై మహారాజులా అడుగులు వేస్తూ - ఇతరులను చూస్తూ నవ్వులు రువ్వుతూ, జారిపోయిన వాళ్ళ నమ్మకాలనుకూడా వాళ్ళ చేతికందిస్తూ, ధైర్యం చెబుతూ మన అనుభవాల సిమెంటును, కూలుటకు సిద్ధంగా ఉండే వాళ్ళ జీవితాల గోడలకు రాస్తాం! ఇది ఇలా కొన్ని రోజులు సాగుతుంది. అంతలో మళ్ళీ జీవితంలో తుఫాను, వరదలు, సుడి గుండాలు, మళ్ళీ వృక్షాలు కూలుతాయి. కట్టుకున్న భవంతులు నేల మట్టం అవుతాయి. - తిరిగి కళ్ళలో కాంతి తగ్గుతుంది. అనుమానం పడగెత్తి బుస

కొడుతుంది. 'నిజంగా' 'ఆయన' ఉన్నాడా? అన్న ప్రశ్న మొదలు అవుతుంది. అటు భయంతో ఎందుకైనా మంచిదని భగవంతుని వీడలేక, తిరిగి నమ్మకపు వాడుల్ని ఉత్తేజ పరచే శక్తి కూడగట్టుకోలేక - ద్వంద్వాల మధ్య ఊగిసలాడుతూ ధరాతలంపై జీవిత మృతకాయాన్ని ఈడుస్తూ, ఏడుస్తూ.... మెల్లగా మృత్యువు కోరల్లోకి సాగుతాం.

ఇది ప్రతిమనిషీ ఎన్నో ఏళ్లుగా ధరిత్రిపై సాగిస్తున్న ప్రయాణం. అందుకే దుఃఖం మనల్ని వీడే ప్రసక్తే లేదు. అనుమానాన్ని, అజ్ఞానాన్ని - వేదాంతపు వేటకుక్కలు దిశాంతాల దాకా తరుముతే గానీ, వాటి శాఖలే గాక, వేళ్ళు కూడా వాడితే తప్ప, మనం తయారు చేసుకుని ఎండ బెట్టుకున్న మట్టిపాత్రను - జ్ఞానాగ్నితో మండిస్తే తప్ప ఆనందం మన తలుపు తట్టడం కల్ల. ఏవేవో భ్రమలు కంటూ, 'ఆయన'పై నమ్మకం కల్గిందని ఊహల్లో తేలటం - నవ్వటం, మరుక్షణంలో కన్నీరు కార్చటం వృధా ప్రయాస. అలా చేయటంవల్ల వ్యధల కబంధహస్తాల్లోంచి బయటికి రాలేం. జ్ఞానం, భక్తి రెండూ ఉక్కు కండరాలు పెంచుకుని చేతులు కలపాలి. అనుభవాల వేటకు బయలుదేరాలి. ఓడిపోయిన ప్రతిసారి, గాయపడ్డ సింహంలా గర్జించాలి. కుపిత సింహకిశోరంలా అనుమాన మదగజం శిర్షంపైకి లంఘించాలి. జ్ఞాన నేత్రం విప్పారాలే గాని ప్రతి 'ఓటమి'లో వేయి గెలుపులు దాక్కొని ఉంటాయి. భగవంతుని అసాధారణమైన ప్రేమ తత్వాన్ని కాచి వడబోయాలి. అందుకు పుస్తకజ్ఞానం పనిచేయదు. నిత్యమూ వేదాంతపు వేపపుల్లతో దంతధావనం చేసుకునే పండిత ప్రకాండులే, దూది రేకుల్లా అజ్ఞాన ఝుంఝుామారుతంలో ఎగిరిపోతారు. అమోఘమైన భగవత్ కృపాభూయిష్టమైన జ్ఞానరత్నం వెల్గులో మన అనుభవ పాతాలను అనునిత్యమూ వల్లె వేయాలి. అపుడు - సుడిగుండాల్లోనే, సడిలేని గుడిగంటలు మ్రోగుతాయి. తుఫానుల్ని త్రవ్వితే తత్వరహస్యాలు జలపాతాల్లా దూకుతాయి. కన్నీటిలో కన్నయ్య నోటిపాటలు ప్రతిధ్వనిస్తాయి. ఝుంఝా మారుతంలో ఝుం! అనే ఓంకారనాదం ఒళ్ళు ఝుల్లు మనేలా వినపడుతుంది. కృష్ణ పక్షాల్లో కృష్ణగీతలు గజ్జెకట్టి నాట్యం చేస్తాయి. బాధాసర్పాలు, బోధిసత్వుని స్వరూపాలుగా మారుతాయి. - అపుడు ఈ ప్రాపంచిక పంకంలోంచే ప్రఫుల్లమైన పంకజం పుట్టుకొస్తుంది. ప్రపంచం ఎప్పటిలాగే ఉంటుంది. అందులో పెద్ద మార్పేదీ ఉండదు. కాని ఇపుడు ప్రపంచం కోరలు పీకిన సర్పం లాంటిది. నీవు చెప్పినట్లు ఆడుతుంది. ఇప్పటి దాకా వేదనా నిరధి అయిన ఈ ప్రపంచం వేదనాద నిధి అవుతుంది. ఒకేపోట నాటినా, ఒకే

రైతు చేతిలోంచి జారినా, ఒకే ఎరువు వేసినా, విత్తనం లక్షణాన్ని బట్టి మధురరసభరితమైన ఫలరాజములను అందించే మామిడిచెట్టు మొలకెత్తనూ వచ్చు, గరళాన్ని జ్ఞాపకం తెచ్చే వేపచెట్టు పుట్టనూ వచ్చు. నేల ఒక్కటే, వేసిన ఎరువు ఒక్కటే - కాని మొలకెత్తిన వృక్షాలు వేర్వేరు, విత్తన లక్షణాన్ని బట్టి. అలాగే ప్రపంచం ఒక్కటే, అందులోని మనుషులూ, మానవ మమకార బంధాలూ ఒక్కటే - అయినా అంతరంగ పరిపక్వతరంగ ధృతిని బట్టి ఇదే ప్రపంచం నుండి జ్ఞాని అమితమైన ఆనందాన్ని పిండుకుంటాడు. అజ్ఞాని అది కల్గించే దుఃఖ ప్రవాహంలో మృత్యుతీరానికి కొట్టుకుపోతాడు. జ్ఞానికి అపజయాలు, అవమానాలు, బాధ, వ్యథ, కన్నీరు - అన్నీ కూడా పన్నీటినే చిలుకరిస్తాయి. ఇక్కడ 'జ్ఞానం' అంటే పుస్తక పాండిత్యం కాదు. జ్ఞానం వాదనలోంచి గాక, నిత్య వేదనాగ్ని శిఖల్లోంచి ఎగసి పడుతుంది. పాండిత్యం వల్ల - ప్రశంసల వర్షం కురుస్తుందే గాని, పరమాత్మ దర్శనం కలగదు. కరతాళ ధ్వనులు వింటామే గాని, కాళరాత్రులు పోవు. పేరు వస్తుందే గాని, హృదయంలో పేరుకున్న దుఃఖపు దొంతరలు అలాగే ఉంటాయి. శిష్యులు పెరుగుతారే గాని, బాధ బుసకొట్టే విషపు జ్వాలలు తరగవు.

*లోకం సత్యం, లోక మసత్యం*
*ఇదంతా అణువు, ఇదంతా శక్తి*
*జన్మలున్నాయి, జన్మలు లేవు*
*మానవుడు ముఖ్యం, మానవత్వం శాశ్వతం*
*ఇట్లా వాదించుకుంటూనే*
*బోధించుకుంటూనే*
*వెళ్ళిపోతున్నారు*
*దిక్కు లేకుండా!*

-- చలం

నిజమైన జ్ఞానం అంతరంగ మథనంలో ఆత్మ చిందే సుధ. నిజమైన జ్ఞాని మృత్యువు ఒడిలోకి కూడా మాతృ కౌగిల్లోకి వెళ్ళినట్లు ఆనందంగా వెళ్తాడు. నిజానికి మృత్యువంటే మాతృకౌగిలే. ***Death is nothing but Divine embrace.*** ఎపుడైనా ముద్దుగా ఇతర పిల్లలతో ఓ వేసవి సాయంకాలపు నీరెండలో ఆనందంగా ఆడుకునే బాబును, ఆట మధ్యలో ఆకస్మాత్తుగా వాళ్ళ అమ్మ గనక చూస్తే, ఆమె గుండెల్లో మాతృ సుధాఝరీ తరంగాలు ఉప్పొంగితే, ఆమెకే తెలియని

ఉప్పెన లాటి ఆ ప్రేమను తట్టుకోలేక, తన బాబు ఆట మధ్యలో ఆనందంగా తోటివాళ్ళతో కలసి ఆడుతున్న విషయం కూడా మరచి, అమాంతం ఆట మధ్యలోంచి తన బాబుని లాక్కుని, ఇతర పిల్లలతో ఆట అనుబంధాలను త్రుంచి, వాళ్ళకు ఆవేదన కల్గిస్తూ, ఆట మధ్యలో తన ఆనందానికి అడ్డుపడ్డందుకు, ఉద్వేగంతో ఊగుతూ బాబు కేకపెడుతూ ఏడుస్తూ , తిరిగి ఆటలోకి పరుగెత్తాలని ప్రయత్నిస్తున్నా పట్టించుకోనట్లు - అమ్మ బాబును తన హృదయానికి ఆర్ద్రతతో గట్టిగా హత్తుకుని మెత్తగా తలనిమురుతూ, వణకుతున్న పెదవులలోంచి మధురాధిపుడు చిన్ననాట తిన్న వెన్నలాంటి ముద్దులను రాలుస్తూ, కట్టలు త్రెంచుకుంటున్న ఆనంద బాష్ప తుంగభద్రాతరంగాలను తన నయనాల్లోంచి బాబు నుదిటిపై జారవిడుస్తుంది. ఆమె హృదయంలో పెళ్ళున ఓక్షగన్నేరు పూలు రాలుతాయి. ఆమె అంతర్యపటలంపై ఆత్మీయత ఆనందతాండవం చేస్తుంది. బాబు ఇంకా ఏడుస్తూనే ఉంటాడు. అమ్మ చేతుల్లోని బాబు ఆటలోకి పరుగెత్తాలని ప్రయత్నిస్తూనే ఉంటాడు. మధ్యలో ఆట ముగియకుండానే తీసుకెళ్ళినందుకు మిగతా మిత్రులు అమ్మను నిందిస్తూనే ఉంటారు. అమ్మ వాళ్ళ నిందలను భరిస్తూనే ఉంటుంది. బాబు ఏడుపు వింటూనే వుంటుంది. కాని అమ్మ తాను బాబుని ప్రేమించటం మానదు. బాబును తన కౌగిలిలోంచి వదలదు.

ఇదీ మృత్యువంటే.

*Death is the ecstatic dance of Divine love on the heart of our life*. ఇది తెలిసిన జ్ఞాని సోక్రటీస్‌లా నవ్వుల సిరులు రువ్వుతూ మృత్యువును ముద్దిడుతాడు. అందుకే వివేకానందుడు - మరణాన్ని అర్థం చేసుకుంటే తప్ప నన్ను అర్థం చేసుకోలేరు - అంటాడు. అలాంటి జ్ఞానికి ప్రపంచం అమృతాన్ని పంచి పెడుతుంది. మనకు కావలసింది ప్రపంచం నుండి పారిపోవడం కాదు; ప్రపంచంలోకి పారిపోవటం. దాని లోపలి లోతుల్లోని పీయూష పరిమళాన్ని అఘ్రాణించటం. అందుకే నా కన్పిస్తుంది....

ప్రభూ!

నీవు నాపై కురిపించే ఆనందాలు -
నీ ఆత్మీయతల ఆషాఢ మేఘాలరాగాలు;
నీవు పంపే బాధలు, వ్యధలు -
నా ఆత్మను ఆవరించి ఉన్న వ్యాధిని
నయం చేసే ఔషధాలు.

*సుఖ దుఃఖాలు రెండూ*
*నీ కళ్ళలోంచి దూకే ప్రభాతకాంతులే.*

Mortal mother loves us but cannot cure our diseases. Doctor can cure our diseases, but cannot love us. God can do both. *God is mother and Doctor merged into 'one'*. When God takes up the role of a mother He is pleasantly praised and understood. When He assumes the role of a Doctor He is painfully abused and misunderstood. That is the eternal tragic song of God. Only a 'Jnani' can transform God's tragedy into comedy.

ఏమ్మా! విశాల! అనురాగాన్ని తన గర్భంలో దాచుకుని గంభీరంగా ప్రవహించే గోదావరిలాంటి నీ ఉత్తరానికి ఎలా కృతజ్ఞతలు చెప్పాలి. శ్రావణ మాసపు వెన్నెల్లో, నీ గుండె గోదావరితీరంలో కూర్చుని, దాని గలగలల వేణునాదాలు వినటం తప్ప ప్రతిగా నేనేమివ్వగలను?! ఇది నా **letter pad** చివరి పేజి. అందుకే ఇక మెల్లగా ముగిస్తాను. ముగింపు లేని జీవనరహదారుల గుండా పయనిస్తూ, వినూత్న 'విశాల' సంతోషసౌవర్ణ వీధుల్లోకి, శాంతమూర్తిగా అడుగులు వేస్తావని ఆకాంక్షిస్తూ, నీ కనురెప్పల మాటున బందీలైన కలల విహంగాలు, రెక్కలు సారించి 'విశాల' వినీల ఆనందాకాశంలో ఎగరాలని కాంక్షిస్తూ, నీ సోదర వాత్సల్య శిరీషకుసుమ కోమల కాంతులు కమిలిపోయిన నా కాయంపై మేలు మలాముగ రాస్తూ, గాయం 'విశాల' కాకుండా కాపాడుతాయని ఆశిస్తూ, నీవు జీవితంలో ఏది పోగొట్టుకున్నా, 'ఆశ'ను కాపాడుకుంటే, పోయిందంతా తిరిగి నీ తలుపు తడుతుందన్న నిజాన్ని నీవు రోజూ నెమరు వేసుకోవాలని కోరుతూ...

*నాలోక రమణీయమైన నీమోము*
*ఆనంద వికసితంబైన నీ మోము*
*అమల తేజోమయంబైన నీమోము*
*కనుగొంటిఁ గైకొంటిఁ గైవల్య పదము.*

-- శ్రీ వేంకట పార్వతీశ్వర కవులు, ఏకాంతసేవ

మీ
అన్నయ్య
శ్రీరామ్

# 51

2.3.1992,
నిజామాబాదు.

చెల్లాయి
వనజ కు ...

*రజనీ ముఖంబున రాగంబు మెఱసెఁ*
*గలువ పుట్టింటిలోఁ గలకల విరిసె*
*దివ్య సౌధంబులో దీపాలు వెలిగె*
*గర్భాలయంబులో గంటలు మ్రోగెఁ*

*ప్రాక్సతీమణి పట్టె బంగారు గొడుగు*
*విశ్వ సుందరి వీచె విరి చామరంబు*
*భవద ఖండానంద భవనాంగణమునఁ*
*బడిగాపు పడియుండెఁ బ్రకృతి గణంబు*

-- శ్రీ వేంకట పార్వతీశ్వర కవులు, ఏకాంతసేవ

ఏమ్మా! ఎలా ఉన్నావు? Phoneలో నీ గొంతు విన్నపుడు, నీ పాట విన్నంతటి ఆనందం కల్గింది. చెల్లాయి వసంత ఎలా ఉంది?! 'విశాల'కు రాస్తున్న ఉత్తరం త్వరలో చేరుతుంది. అనుకోని కారణాలవల్ల ఆమెకు ఉత్తరం ఆలస్యంగా రాస్తున్నాను. ఏమీ అనుకోవద్దని చెప్పగలవు. నేను అన్నిట్లోనూ ఆలస్యమే. అలసిన జీవితానికి ఆలస్యమే శరణ్యం. Radioలో నీవు Programme ఇచ్చినట్లు విన్నాను. చాలా సంతోషం. Congrats! ఇంట్లో 'అమ్మా' వాళ్ళు బావున్నారనుకుంటాను.

నీవు పంపిన 'క్రీస్తు' Photo ఎంత బావుందని! అలాటి Photoను చూసిన చాలాసార్లు కొందామని ప్రయత్నించి మానుకున్నాను. ఈలోగా నీ చేతుల మీదుగా

చేరింది. Photo - నిగూఢమైన నీ హృదయంలాగే ఎంతో అందంగా ఉంది. ఎలా కృతజ్ఞతలు చెప్పాలి? Photoను విప్పి చూడగానే మనస్సు ఆనందంతో విప్పారింది. ఎంతో ఆహ్లాదాన్ని అనుభవించింది. ఎప్పటి కలో నిజమైనట్లు భావన కల్గింది. కలలకు అలవాటు పడ్డ ఈ కళ్లు నిజాన్ని నమ్మలేకపోతున్నాయి. Jesus photoను చూడగానే తెలియని తన్మయత్వంతో కళ్ళు చెమ్మగిల్లుతాయి. క్రీస్తును గురించి ఓ కవి అన్న మాటలు జ్ఞాపకమొస్తున్నాయి.

*ఓ మహాత్మా!*
*నీవు ప్రభవించినప్పుడు -*
*ఈ మహీపుష్పం మీద*
*నీ చరణాల తుమ్మెదలు వాలినప్పుడు*
*వికసించిన కాంతి*
*ఇప్పుడు ఎక్కడ వెతుక్కోను?!*
*ప్రభూ! నీ పుట్టుక చీకటికి ప్రళయం!*
*నీ నిర్గమణ కాంతికి ప్రళయం!*
*ఉదయించు ప్రభూ! హృదయంలో*
*నినదించు ప్రభూ! ఉదయంలో!*

-- ఆచార్య తిరుమల

ఏమ్మా! ఇంకేమిటి విశేషాలు?! నీ గొంతులో సెలయేటి పాటలున్నాయి. నీ జీవితంలో కూడా వెలలేని సంతోషపు మూటలున్నాయి. 'మానసిక సంఘర్షణ' ఎల్లకాలం ఉండేది కాదు. సముద్రానికి అప్పుడప్పుడు తుఫానులు ఎందుకు అవసరమో మనకు తెలియదు. అలాగే మనస్సుకు సంఘర్షణ అవసరం మనకు తెలియదు. తుఫాను తగ్గగానే నౌకలు సాగరంపై తేలుతాయి. తీరాలు చేరుతాయి. సంఘర్షణ అవసరం తీరగానే మనో సాగరంపై ఆనంద నౌకలు చేరుతాయి. నాకలోక తీరాలుచేరి తీరుతాయి. ఘర్షణలోంచి వెలుగురవ్వలు రాలుతాయి. మానసిక సంఘర్షణలోంచి శాంతిమువ్వలు మ్రోగుతాయి. ఏది ఎందుకు జరిపిస్తాడో ఆ పరాత్పరునికే తెలియాలి. కాని కారణం లేనిదే, అవసరం లేనిదే కరుణామయుని కాఠిన్యం మన జీవన కుడ్యాలను తాకదు. 'చిరు సుమం - గాలికి కొట్టుక పోదు'. గాలికి చిన్మయ గంధాలను రాస్తుంది. అన్నీ తెలిసిన 'ఆయన' - జరిపించేవన్నీ

- మనపై తన అదృశ్యహస్తంలోంచి ఆనందాన్ని కురిపించటానికే. ఆయన్నే మనం అనుమానించిన నాడు మనకు ఇంకేం మిగులుతుంది?!! మన జీవన పథంలోని ముళ్ళని ఏరి తన తలపై కిరీటంగా మార్చుకుని, మన తలలపై దరహాస తలంబ్రాలు చల్లే 'క్రీస్తు' మనకు జ్ఞాపకం రావాలి. 'ఆయన' ఆరాట మంతా మన జీవన పోరాటంలో ప్రహర్షాన్ని ప్రసరించటానికే. అమ్మ రహస్యంగా దాచుకున్న, పొదుపు లాలించి దోచుకున్న డబ్బులన్నీ 'పాప'కు అందమైన బొమ్మలు కొనటానికై వినియోగిస్తుంది. తల్లిదండ్రులు తమ జీవితాన్నంతా పిల్లల భవిష్యత్తుకై త్యాగం చేస్తారు. 'ఆయన' తనువంతా గాయాలతో వాడిన మన జీవన తరువులపై పీడని వసంతాలను వెదజల్లుతూ తన తనువును వీడాడు. మన 'పాప' భారాన్నంతా 'ఆయన' మోస్తున్నది పసి 'పాప'లమైన మన జీవితాల్లో పసిడికాంతులు చిలకటానికే. మనం నిద్రిస్తున్నా, తాను మేల్కొని మన బాగోగులు చూచే చిన్నప్పటి మన అమ్మ జ్ఞాపకం రావాలి. ఇంతమంది మనకుండగా, కుండపోతగా దుఃఖం వర్షిస్తున్నా దిగులెందుకు?! జీవన లోయల్లోకి దిగుతున్నా గుబులెందుకు?! ఒక వేళ గబుక్కున జారిపడితే - చాచి ఉంచిన 'ఆయన' చేయి నుండి నిర్వీర్యమైన మన జీవన నాడుల్లోకి విద్యుత్తు ప్రవహిస్తుంది. ఆనంద ప్రవాహాలు గంతులేస్తాయి.

భగవంతుని 'పరీక్ష'లో నెగ్గాలంటే మన 'నిరీక్షణా' వైశాల్యం అనంతంగా ఉండాలి. నాకు చాలా సార్లు అన్పిస్తుంది :

> *ప్రభూ!*
>
> *ముద్దాడే నీ కమనీయ అధరాల కన్నా,*
> *మందలించే నీ కఠిన హస్తాలే ఎక్కువ*
> *కారుణ్యాన్ని నా జీవన మృణ్మయ పాత్రలోకి*
> *ప్రసరిస్తాయి!*

మనం మోయలేని భారాలన్నింటినీ 'ఆయన'పైకి విసరి హాయిగా నవ్వటం నేర్చుకోవాలి. మన జీవన ధరాతల లలాటంపై తన దరహాస ముద్రలు వదులుతాడు. నీ పేరు 'వనజ'. వనజ అంటే తామర. కాబట్టి నీకు నీటిలో తామరాకులా జీవించటం ఇంకా సులువు. ఇంకేం రాయాలి?! మదిలోని ఆయన రూపు, మనలోని భయముల బాపు. ధైర్యంగా ముందుకు సాగు... దారి పొడవునా నవ్వుల విరజాజులు రాలుస్తూ, నీ జీవితం విరిసిన దిరిసెన పువ్వులా భాసిస్తుంది. నీ జీవన తరు శాఖల్లో 'ఆయన' నవవసంతాలు నింపుతాడు.

చెల్లాయి 'విశాల'కూ, ఇంట్లో ఆత్మీయులందరికీ 'శివరాత్రి' శుభాకాంక్షలు అందజేయగలవు.

*కళ్ళులేని గురివింద తీగకి*
*పట్టుకొమ్మ దొరికేందుకు*
*కస్తూరి పూల పరిమళం తోవ చూపిందా?*
*తన పూల గర్భాల్లోకి దూరి*
*మకరందాన్ని తాగే తుమ్మెద రొమ్ము కొలత*
*తంగేటి చెట్టుకి ఎప్పుడో తెలుసా?*
*నడి ఎండలో చేతులు జాచి*
*నాట్యం చేసే కొబ్బరి చెట్టుకి*
*తన ఎత్తునించి వూడి పడే పాపని కాపాడ్డానికి*
*పీచుదిళ్ళ చొక్కాలల్లడం ఎవరు నేర్పారు?*
*గర్భంలో శిశువులో*
*ఏ అవయవాలు ఎక్కడ ఏర్పడాలో*
*కన్నతల్లి కలగన్నదా!*

-- చలం

వనజా! రోజుల విరజాజులపై ఆనందంగా అడుగులు వేస్తూ, ముందుకు సాగు! మనం రాల్చే కన్నీటి చుక్కలను తుడవటానికి ఆయన దగ్గర 'జేబు రుమాలు' ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది.

నీ
మనసు మల్లె పొదలోంచి పొంగి పొరలే
సోదరి వాత్సల్య వారధిపై
అడుగులు వేయాలని
ఆకాంక్షిస్తూ...

మీ
అన్నయ్య
శ్రీరామ్

# 52

6.3.1992,
నిజామాబాదు.

చెల్లాయి
సాయి నివేదిత కు ...

కొనియాడ వలెనన్న కోర్కెయేకాని
భాషలోపలనట్టి పలుకులే లేవు;
తెలిసికోవలెనన్న దీక్షయే కాని
బుద్ధి కంతటి సుప్రబోధమే లేదు;
వర్ణింప వలెనన్న వాంఛయే కాని
కవితకంతటి భావ గరిమయే లేదు.

-- శ్రీ వేంకట పార్వతీశ్వర కవులు, ఏకాంతసేవ

భగవంతుణ్ణి గూర్చి వర్ణిస్తూ వేంకట పార్వతీశ్వర కవులు పైవాక్యాలను పలుకుతారు. The same lines can, justifiably, be applied to describe your sisterly love. నీ అందమైన ఉత్తరాలు, అంతకంటే అందమైన photos నీ నుండి అందుతున్నాయి. ఆప్యాయతలను వెదజల్లుతూ, స్వాతి చినుకుకన్న స్వచ్ఛమైన నీ హృదయం భావ వీణాతంత్రులపై ఆలపించే సంగీతం నీ ఉత్తరాల్లో వీనుల విందు చేస్తోంది. నేను సంగీతాన్ని వినగలనే గాని సాగిలబడ్డ నా గుండె వీణియ తీగలు సంగీతాన్ని వెలువరించ లేవు. నీకు వినపడేదల్లా - నా జీవన వృక్షం 'వసంతం' కోల్పోయి, శిశిరంలో రాల్చుకున్న ఎండుటాకుల గలగలలు. 'వసంత' వాత్సల్యజలం వాడిన వృక్ష శాఖలకు వసంతాలను కానుకగా పంపుతూ, లతాంతాలను విరబూయిస్తుందేమో! M.Phil. Degree సంపాదించావు. You have really become Master of Philosophy. నీ జీవితంలో ఆధ్యాత్మికలతలు జీవన శిఖరాలకు ఎగ్రబాకుతున్నాయి. Congrats. నీ జీవన నాడుల్లో వినూత్న

చైతన్యధారలు పారుతున్నాయి. అవి నీ జీవితంలో అనురాగమందిరాలు నిర్మిస్తాయి, ఆనందమందారాలు వెదజల్లుతాయి. జీవితాన్ని నిశితంగా ఒక శాస్త్రవేత్తలా విశ్లేషించే సామర్థ్యం - నీకు అలవడింది. లేకపోతే శాశ్వత సత్యాలు, అశాశ్వత జీవితంలో అంత సులభంగా చేజిక్కవు, అర్థం కావు.

ఉదాహరణకు టాగూర్ 'గీతాంజలి' గురించి ప్రఖ్యాత రచయిత 'చలం' మాటలను కొన్ని యథాతథంగా రాస్తున్నాను.

''...ధనం పోగుజేసుకోవడమూ, దాంతో తిండినీ, స్త్రీని కొని అనుభవించటమూ, తన సోదరులపై అధికారమూ ఆశయంగా పెట్టుకుని ఎన్ని పై ఆడంబరాలు మోస్తే అంత ఘనుణ్ణి అనుకునేవాడికి -

> *'నేను కోరకుండానే నాకిచ్చిన నిరాడంబరమైన గొప్ప వరాలు- ఆకాశమూ, కాంతీ, ఈ దేహం, జీవితం, మనస్సు, వీటికి నన్ను అర్హుణ్ణి చేసి, అల్పాశవల్ల కలిగే ఆపదలనించి రక్షిస్తున్నావు.'*

- అని అంటే ఏం తెలుస్తుంది, వీటన్నిటినీ తన సుఖాలకు ఉపకరణాలనుకుంటున్న మానవుడికి? ఈశ్వరుణ్ణి తొలగించి ఆ పీఠంపై Bitch **Goddess of Success**ని ప్రతిష్ఠించి ఆమె ముందు తనలోని ఉన్నతమైన విలువల్ని నిత్యమూ బలి సమర్పణ చేస్తున్న ఈ భక్తులకి -

> *'నా అపజయాల నుంచి బహుమానంగా నేను సంపాయించిన హారాలతో నిన్ను అలంకరిస్తాను'*

అన్న మాటలు వృత్త ప్రేలాపన క్రింద ధ్వనించవా?''

★ ★ ★

ఆధ్యాత్మికానుభూతి, ఈశ్వరానురాగం, అమృతమయమని పూర్తిగా మరచిపోయినారు. ఈ లోకాన్ని మించిన సత్యం వుందనే తెలీదు.

> ఐశ్వర్య మదంతో మత్తెక్కి మాయలోపడ్డ ఈ అల్పమేధస్సులకు ఆ సత్యం బహిర్గతం కాదు. ఈ దృశ్య ప్రపంచమే సత్యం. దాన్ని మించింది లేదు, అనుకుని వారు తిరిగి మృత్యువు పాలబడతారు. అంటోంది కఠోపనిషత్తు.

'బలహీనులకీ, బద్ధకస్తులకీ ఏ మాత్రం అందరానిది ఆత్మ సాక్షాత్కారం' అంటోంది ముండకోపనిషత్తు.

సమస్తమూ అర్పించి ప్రమత్తత లేని దీక్షవల్ల తప్ప, సాధ్యం కాని ఈ ఆధ్యాత్మిక సాధనకి మహాయోధులే అర్హులు. లోకాలు జయించవచ్చు. ప్రబలకీర్తిని తెచ్చుకోవచ్చు. సర్వ విద్యల్ని సాధించవచ్చు కాని ఆత్మ సాక్షాత్కారాన్ని పొందలేవు.

*'One must take Fire in order to get Light'*

'కాంతి కావలిస్తే నిప్పు పట్టుకోవాలి' అన్నారు జలాలుద్దీన్ రూమీ.

ఈ సాధనని అసిధారా వ్రతమన్నాయి ఉపనిషత్తులు. ఈ మార్గం ఎంత కఠోరమైనా, ఈశ్వర కరుణ సాధకుడి వెంట నడుస్తూ వుండటం వల్ల మార్గం మధుర స్వరాలతో లాలిస్తూ వుంటుంది....''

ఇవీ చలం మాటల్లో కొన్ని. ఏమ్మా! ఇంకేమి రాయాలి? ఇంకేమిటి అనంతపూర్ విశేషాలు? అన్నయ్యలు హరి, నాగరాజ్ - ఎలా ఉన్నారు? వాళ్ళ ఉత్తరాలు కూడా మధుర శరదృతువులా మీద విరుచుక పడుతున్నాయి. అమ్మా నాన్నా బావున్నారనుకుంటాను. నీవు ఉదయ్‌కు ముద్దుగా రాసిన ఉత్తరం కూడా చేరింది. చిన్మయజ్యోత్స్నలు వెదజల్లే అందమైన బాబా photoను పంపినందులకు ప్రతిగా ఏమివ్వాలి? మీరంతా దూరాన ఉన్నా, రోజూ జ్ఞాపకం వస్తూ, నిరుపమ మాధురీ నిలయమైయున్న మీ మమతల మయూఖాలు మనస్సును తాకుతూనే ఉంటాయి.

దేనికీ దిగులు చెందకుండా, చేయగల్గినదంతా, చేయవలసినదంతా చేయగల్గిన మేరకు చేస్తూ సాగు. చేరవలసిన ఆనంద తీరాలకు 'ఆయనే' చేరవేస్తాడు. బాధల బందీఖానా నుండి 'ఆయనే' చెరవిడిపిస్తాడు. తన వ్రేలునిచ్చి, జీవన రహదారుల వెంట నడిపిస్తాడు. జ్ఞానాన్ని గుండెల్లో దాచుకుని గలగలా నవ్వాలి.

ఇంట్లో అందరికీ శుభాకాంక్షలు. త్వరలో మీ మమతల వాకిళ్ళలో వాలుతానని ఆశిస్తూ, నా జీవన శిథిలాలయంలో శర్వరీ తమోరాశిని తరుముతూ, నా హృదయాంతర వీధులయందు నీవు వెల్గిస్తున్న వాత్సల్య దీపకాంతుల్లో పరవశిస్తూ...

మీ

అన్నయ్య

శ్రీరామ్

# 53

5.3.1991,
నిజామాబాదు.

మిత్రులు
విజయకుమార్ గార్కి ...
ఉగాది శుభాకాంక్షలతో ...

మీ ఉత్తరాలు చేరాయి. ఆధ్యాత్మిక విషయాలలో మీరు కనబర్చే ఆసక్తి, ఉత్సుకత ఎంతో హర్షాన్ని కల్గించాయి. దాదాపు అందరి జీవితాల్లో అనేక సమస్యలు అనేక విధాలుగా బాధిస్తూ మనకు దుఃఖాన్ని కల్గిస్తూ ఉంటాయి. అసలు సమస్యలు పూర్తిగా అదృశ్యమవటమంటూ ఉండదు. అయినా ప్రతిసమస్యకూ రెండు కోణాలుంటాయి. సమస్య యొక్క సంక్లిష్టత అన్నది - సమస్య యొక్క జటిలత్వం మరియు ఆ సమస్యను అనుభవించే వ్యక్తి యొక్క మానసిక దార్ఢ్యతను బట్టి ఆధారపడి ఉంటుంది. అందువల్లనే ఒకరికి సమస్యగా ఉన్నది వేరొకరికి సమస్యగా ఉండకపోవచ్చు. ఒక కిలో బరువు చిన్న పాప తలపై ఉంచితే అది చాలా భారంగా అన్పించవచ్చు. అదే మన తలపై ఉంచుకుంటే మనకు భారంగా అన్పించదు. కారణం ఇక్కడ బరువు తగ్గటం కాదు. బరువును భరించే శక్తి పెరగటం. సమస్యలను పరిష్కరించటంలో ఈ రెండవ అంశంపై ఎక్కువ దృష్టి నిలపాలి. చాలామంది మొదటి అంశాన్ని ఎక్కువగా లెక్కలోకి తీసుకుంటారు. దానివల్ల అనుకున్న ఫలితం ఉండదు. అందువల్ల దుఃఖం తిరిగి మనల్ని ఆవహిస్తూ ఉంటుంది.

అందువల్ల మనమే సమస్యలకు అందనంత ఎత్తుకు మానసికంగా ఎదగాలి. ఆ విధంగా మనో పుష్పం వికసించి పరిమళ సౌరభాలను వెదజల్లడమే ఆధ్యాత్మికత అంటే. ముళ్ళ మధ్య సగర్వంగా తలయెత్తి ఊగే గులాబీలా జీవించాలి. ఈ ప్రయాణంలో అతిముఖ్యమైన మజిలీ భగవంతునిపై అచంచల విశ్వాసం కలిగి

ఉండటం. ఆ తర్వాత ముఖ్యమైంది జీవితంలో ధైర్యంగా ఉండటం. దేనికీ భయపడకూడదు. జీవితంలోని అన్ని సమస్యలు ఒక్కసారి అగ్ని కెరటంలా ఎగసి పడినా చలించకూడదు. లంఘించి ఏనుగు కుంభస్థలాన్ని చీల్చే సింహ కిశోరానికుండే గుండె ధైర్యం కావాలి. అలాంటి నిర్భీతియే **(fearlessness)** సర్వ ఉపనిషత్తుల సారాంశం. పై రెండు ఆయుధాలు మన దగ్గరున్నంత వరకు 'ప్రశాంతి' వీడదు. అశాంతి మన దగ్గరకు రాదు.

మన గురించి, మనకేది అవసరమో మనకంటే మనల్ని సృష్టించిన భగవంతునికి బాగా తెలుసు. ఆయన ఎప్పుడు ఏది చేసినా మన మంచికొరకే ఉంటుంది. అందుకని జరిగేదాన్నంతా ఒక ప్రేక్షకునిలా చూస్తూ అనుభవిస్తూ పోవాలి. ఎటూ తోచని పరిస్థితి ఏర్పడినపుడు మన మనస్సాక్షిని అనుసరించాలి. మనకు తోచింది చేయాలి; తోపించేవాడు ఆయనే కాబట్టి.

మనం నడిచే దారిలో ముళ్ళున్నపుడు మనం రెండు మార్గాలు అనుసరిస్తాం. ఒకటి సాధ్యమైనంత వరకు ముళ్ళను తొలగించటం. రెండవది చెప్పులు వేసుకుని నడవటం. రెండవ పద్ధతి మొదటి దానికంటే మెరుగైంది. అదే భగవంతునిపై నమ్మకాన్ని పెంచుకుని, మన భారాలన్నింటిని ఆయన తలపై పెట్టి మనం హాయిగా ఉండటం. అలాంటి తైల ధారలాంటి అవిశ్రాంత ప్రశాంతి - భగవంతుణ్ణి గుళ్ళోంచి మన గుండెల్లోకి మార్చటం వల్ల వస్తుంది. సముద్రమెంత విశాలమైందైనా భగవంతుని కృప అనే పడవలో ప్రయాణిస్తే సంసార సాగరం మనల్ని బాధించదు.

మీరు దేన్ని గురించీ విచారించకుండా ఎప్పుడూ ప్రశాంతంగా ఉంటూ, నవ్వుతూ నవ్విస్తూ జీవితాన్ని గడపండి. మీరు చేయగల్గిందల్లా చేస్తూ, మిగతా విషయాలను భగవంతునికి వదలి నిశ్చింతగా ఉండండి. క్షణభంగురమై, క్షణంలో ఆగిపోయే బొంగరం లాంటి ఈ జీవితంలో దేనికీ విచారించవలసిన పనిలేదు. ధైర్యంగా ఉండండి. **Swami Vivekananda** అంటారు **'Whatever object you may meditate on, I meditate on the *Heart of a Lion.'*** అలాంటి ధైర్యం జీవితంలో అవసరం. అలాంటి ధైర్యం భగవంతునిపై, ఆయన ప్రేమపై, ఆయన చేసే పనుల్లో - అచంచల విశ్వాసం ఉండటం వల్ల వస్తుంది. మీ పొరుగు వాళ్ళు, బంధువులు, స్నేహితులు మీ గురించి ఏమనుకున్నా పట్టించుకోకండి. లోకాన్ని కాసేపు మరిస్తే శోకం అదే నశిస్తుంది. ప్రశాంతితో మీ పరిణయం జరుగుతుంది. ప్రహర్షం మీ జీవితాల్లోకి ప్రవేశిస్తుంది; మీ హృదయం మహోన్నీయ

మానస సరస్సులో కేరింతలు కొడ్తూ తిరిగే వినిర్మల రాజహంసలా పరుగులు తీస్తుంది. మీ ఎదలో ఎల్లలు దాటే సంతోష సౌరభ పరిమళాలు నిండుతాయి.

చేతిలో దీపమున్నవాడు చీకటికి భయపడనట్లు మనసులో భగవంతుణ్ణి బంధించిన వానికి ఏ భయమూ జీవితంలో బాధించదు. ఏవైనా సంఘటనలు మీరనుకున్నట్లు జరగకపోతే భగవంతుణ్ణే తనకు నచ్చిన రీతిలో చేయనివ్వండి. చిన్నారి పాపకు తనకేమి మంచివో తనకన్నా అమ్మకు బాగా తెలుసు. పాపకు బొమ్మలు (Dolls which give delight) తాత్కాలికంగా ఆనందపర్చగలవే కాని శాశ్వత ఆనందాన్ని ఇవ్వవు. అందుకనే అమ్మ కనపడగానే అన్నీ వదలి పరుగెత్తుతుంది. అలాగ - 'బొమ్మ'ను వదలి 'అమ్మ'ను చేరటమే ఆధ్యాత్మికత. Spirituality is the process of leaving the doll and loving the divinity. మీకు ఆధ్యాత్మిక విషయాల్లో ఆసక్తి, అవకాశం, అకుంఠిత దీక్ష ఉన్నాయి కాబట్టి మీకు అసాధ్యం ఏదీ ఉండదు. ప్రయత్నించి చూడండి. Be a little more patient; be a little more bold. You will be what you want to be.

రవి రాజుగారు కలిసినపుడల్లా 'గోపి' గురించి జ్ఞాపకం చేస్తుంటారు. నాక్కూడా చాలాకాలంగా గోపీగారిని కలవాలని ఉంది. ఇంకా అవకాశం రాలేదు. ఒకవేళ నేను summer holidaysలో Madrasకు రాగలిగితే కలవవచ్చు.

మన జీవితాల్లో మనకు ఆనందం కల్గించే విషయాల్లో అతిముఖ్యమైంది ప్రేమ. అది మన జీవితాలకు అర్థం, పరమార్థం కల్పిస్తుంది. ప్రేమ - వివర్ణమైన జీవితాన్ని సువర్ణమయ కాంతిరేఖగా మారుస్తుంది. అది హృదయ తాపాన్ని చల్లార్చి, హృదయదాహాన్ని తీరుస్తుంది.

మన జీవితాల్లో చాలామంది మనపై ప్రేమామృతాన్ని కురిపిస్తారు. కాని జాగ్రత్తగా పరిశీలిస్తే - మనల్ని ఎంతగా ప్రేమించే వారున్నా, అది తాత్కాలిక ఉపశమనమే అవుతుంది. కాని శాశ్వత ఫలితాన్నివ్వదు. వారి నుండి దుఃఖం పూర్తిగా దూరమవదు. ఇది ప్రాపంచికమైన ప్రేమకుండే సహజ లక్షణం. మనల్ని నిజంగా ప్రేమించగల్గి, ద్వేషించినా సరే, ఆదరించగలిగే వాడు - ఒక్క భగవంతుడు మాత్రమే. కాని ఈ విషయం చాలామంది గ్రహించరు. ఇది అర్థం కావటానికి చాలా వివేకం, విచక్షణ అవసరం. The only one who really loves you and can love you is only God and none else. He is father and mother rolled into one. ఈ విషయం గ్రహించిన నాడు మన సర్వదుఃఖాలు దూరమవుతాయి.

ప్రాపంచిక ప్రేమలో అగుపించనట్లు దుఃఖం దాక్కుని ఉంటుంది. ఎర (bait) కల్గించే ఆనందంలో 'చేప'కు దాని వెనక దాక్కున్న 'గాలం' కన్పించదు. అందుకే ఎలాంటి నిష్కల్మషమైన ప్రాపంచిక ప్రేమ అయినా సరే పూర్తి శాంతినివ్వదు. భగవత్ ప్రేమ ఎల్లప్పుడూ మనపై కుంభవృష్టిలా కురుస్తూనే ఉంటుంది. కాని, మనమే దాన్ని గ్రహించే స్థితిలో ఉండం. కారణం మన చుట్టూ ఆవరించి ఉండే మాయ. కాని ఒక్కసారి భగవత్ ప్రేమామృత రసధారలో తడిచిన తర్వాత మనం దేన్నీ యాచించం. అసలు ప్రపంచంలో మనం వాంఛించవలసిన వస్తువేదీ లేదన్న విషయాన్ని గ్రహిస్తాం.

ఈ సృష్టి రహస్యాలన్నీ చాలా సూక్ష్మమైనవి కాబట్టి మన మేధస్సుకు అంతగా అర్థం కావు. 'మాయ' వలలోంచి జాగ్రత్తగా దాటుకుని, మన అనుభవాల్ని ఆధ్యాత్మిక కోణంలోంచి వడబోస్తూ, వివేకంతో ఒక శాస్త్రవేత్తలా జీవితాన్ని పరిశీలించాలి. నమ్మినా నమ్మకపోయినా నాకు మాత్రం ఒక్కటి నిజమనిపిస్తోంది. ఈ సర్వచరాచర సృష్టిలో ఎంత అందమైన, ఆనందాన్నిచ్చే, సంతృప్తి - శాంతి నిచ్చే వ్యక్తియైనా, వస్తువైనా - అదంతా కేవలం మన 'భ్రమ' మాత్రమే. ఈ ప్రపంచంలో మనకు ఆనందాన్నిచ్చే శక్తి ఏ వస్తువుకూ, వ్యక్తికీ లేదు. ఇదొక సత్యం. కాని ఆశక్తి ఉన్నట్లు కన్పిస్తుంది. అదే మాయ. అందుకే - మనకు ఆనందంగా ఉండే వ్యక్తి ఎవ్వరూ కన్పడరు. ఒక్క జ్ఞాని తప్ప. ఎంత ధనికుడైనా, విద్యావేత్త అయినా, అధికారియైనా, ఎంతగా కీర్తి కాంత కౌగిట్లో ఉన్నా, ఎంతటి ప్రేమించే వాడైనా, ప్రేమింపబడే వాడైనా, అందం ఉన్నా, అవధులు మించే ఐశ్వర్యం ఉన్నా - హృదయాంతరాల్లో దుఃఖం కట్టలు తెంచుకుని ప్రవహిస్తుంటుంది. కొంత మంది కన్పడేట్లు ఏడుస్తారు. కొంతమంది నవ్వు ముఖానికి పులుముకొని కన్పడనట్లు ఏడుస్తారు. ఆకాశంలో లేని 'నీలిరంగు' ఉన్నట్లు ఎలా కన్పడుతుందో, ప్రాపంచిక విషయాల్లో అలాగే, లేని ఆనందం, ఉన్నట్లు కన్పడుతుంది. ఆ లేని వస్తువుకై అందరూ పరుగెత్తి అలసిపోతారు. చివరికి అది లభించదు, అసలు అది లేదు కాబట్టి. ఆకాశంలో నీలిరంగు లేదు. జీవితంలో ఆనందం లేదు. ఆనందం - జీవితానికి అతీతంగా ఉండే భగవంతునిలో వెతుక్కోవాలి.

ఈ జీవన నాటకంలో పాత్రధారులుగా మన పాత్రను, అది ఎలాంటిదైనా, పాత్రలు కల్గించే రాగబంధాల్లో చిక్కుకోకుండా - నటించాలి. మన అసలు స్వరూపాన్ని మరచిపోకూడదు. నాటకంలోని దుఃఖాలు మనల్ని బాధించకూడదు.

నాటకంలో సీత పాత్రను పోషించే వ్యక్తి - తాను ఏడుస్తూ మనల్ని ఏడిపిస్తుంది. అయినా నిజంగా తాను ఏడవటం లేదు. నాటకంలో శివధనుర్భంగం తర్వాత, పరిణయం జరిగినపుడు - సీత ఆనందిస్తుంది, మనల్ని ఆనందింప జేస్తుంది. అయినా నిజంగా ఆమె ఆనందించటం లేదు. మనం కూడా జీవితంలో అలాగే నడచుకోవాలి. నాటకంలోని రాముడుని కాకుండా అసలు రాముణ్ణి వెతుక్కోవాలి.

అసలు ప్రపంచంలో వాంఛించతగ్గ ఒకే ఒక్క వ్యక్తి 'భగవంతుడు'. ఆ 'ప్రేమ'కై ఆరాట పడాలి, పోరాడాలి. దాన్ని సాధించి ఆనందించాలి.

ఎపుడూ నిర్భయంగా ఉండండి.

ఎల్ల వేళలా భగవంతునిలో అచంచల విశ్వాసం ఉంచండి.

మీకు చేయాలన్పించింది, చేయగల్గినంతవరకూ చేస్తూ - ఒక ప్రేక్షకునిలా జీవితంలో అన్ని సంఘటనలను దర్శిస్తూ వెళ్ళండి.

ఎపుడూ నవ్విస్తూ, నవ్వుతూ ఉండండి.

మీరు కావాలనుకున్న ఆనందం మీదవుతుంది.

'గోపి' గార్కి, రవిరాజుగార్కి

ఉగాది శుభాకాంక్షలు అందజేయండి.

మీ

శ్రీరామ్

# 54

తేది : 20.3.1987,
స్థలం : భాగ్యనగరం.
సమయం : సహస్ర కోకిలల్ కోయని
కూయు వేళ.

మమతామయి

అమ్మ కు ...

ఉగాది శుభాకాంక్షలతో,

నమస్సులతో ...

వృద్ధ సంవత్సరం వెళ్ళిపోయింది
పసి వత్సరం నేడు పల్లవించింది.

జీవకాంతుల్లేని శిశిరశిథిలాంగాల
హిమసమాధుల మీద సుమసమూహం చల్లి
నవ వసంతోదయం నాట్యమాడింది.

గతకాల బూజుదశ గడచి సీతాకోక
చిలుక పలురంగుల చీర గట్టింది
కుసుమ వీధులుచేరి కులుకులాడింది.

— గుంటూరు శేషేంద్ర శర్మ

రాము ఇక్కడి నుండి వెళ్ళేపుడు - ''అమ్మకు ఉత్తరం రాయండి'', ''ఉగాదికి తప్పక అనంతపూర్‌కు రండి'' - అని చెప్పి వెళ్ళాడు. మొదట్లో ఈ రెంటిలో ఏదీ చేయలేక పోతానేమోనని భయపడి బాధపడ్డాను. కనీసం ఆ రెంటిలో ఒక పనైనా చేయగల్గుతున్నందుకు కొంతైనా సంతోషంగా ఉంది.

ఉగాది వస్తోందనగానే - కృష్ణశాస్త్రి గారి ''నాకుగాదులు లేవు, నాకుషస్సులు లేవు...'' అన్న వాక్యాలు గుర్తుకు వస్తాయి. బుచ్చిబాబు ఇలా అంటారు. - ''కృష్ణ శాస్త్రి కవిత్వం అంటే నాకు ఇష్టం. అప్పుడప్పుడు రహస్యంగా చదువుకుంటూ ఉంటాను. బాగా ఇష్టమైన వాటిని మన స్వంతం చేసుకుంటాం; ఇతరులతో పంచుకోవటానికి సిద్ధపడం, లోభి బంగారుముద్దని రహస్యంగా చూసుకుని మురిసిపోయి మళ్ళా దాచేసుకున్నట్లు''... ఇంకా ఇలా అంటారు. ''కృష్ణపక్షం, ఊర్వశి, ప్రవాసం, నా కోసం వ్రాసిన ఖండ కావ్యాలు.'' -

నా కనిపిస్తుంది. బుచ్చిబాబుగారితో దెబ్బలాడి - ''అవి మీ కొరకు కాదు, కేవలం నా కొరకే, నా ఒక్కడి కొరకే వ్రాసినవి'' అని వాదించాలనిపిస్తుంది.

నా గురించి చెప్పటానికి ఈ మాత్రం చాలనుకుంటాను. 'రాము' ఇక్కడ పరీక్షలకై prepare అవుతూన్నపుడు రోజా కబుర్లతో సరదాగా కాలం గడిచేది. 'రామూ'తో మాట్లాడుతున్నపుడు - నాతో నేను మాట్లాడుతున్నట్లుండేది. 'నేనే' వంరో 'తానై'నట్లు. 'రాము' వెళ్ళిన తర్వాత నన్ను నేను పోగొట్టుకొన్నట్లనిపించేది. కొందరు మాంసాహారం తిని బ్రతుకుతారు. కొందరు శాకాహారం తిని బ్రతుకుతారు. మరి కొందరు ఋషులంలాంటి వాళ్ళైతే - కందమూలాదులు తిని బ్రతుకుతారు. నాకు అవన్నీ ఉన్నా సరిపోవు. నా ఆహారం వేరు. కేవలం - ఆప్యాయత, ఆత్మీయత, మమత, అనురాగం - లాంటివి తిని బ్రతికే జీవిని. ఇవి ఇక్కడ అంతగా దొరకవు. అందుకే రోజా ఉపవాసం.

*కర్ణధారుడు లేని కలముపై గూర్చుండి*
*కాల స్రవంతిలో కదలి పోతున్నాను.*
*ఏ దీవి కల్పింతువో! ప్రభూ!*
*ఏ రేవు చేర్పింతువో!*
*జగన్నాటక రంగశాల వేషధారిగ*
*విషాదాంత జీవితవృత్తాలు వినిపించ*
*వింత వింత పాత్రల వేసినటించినాను*
*ఏ ఆట ఆడింతువో! ప్రభూ!*
*ఏ పాట పాడింతువో! ప్రభూ!*

-- నండూరి రామకృష్ణమాచార్య

చాలా భాగం - ఒంటరిగా, సాధ్యమైనంతవరకు ప్రకృతికి దగ్గరగా - గడుపుతూ ఉంటాను. ఏదో చేస్తూ ఎక్కడికో వెళ్ళిపోతూంటాను. ఒక్కొక్కసారి రాత్రిళ్ళు లేచి ఎక్కడికో ఒంటరిగా వెళ్ళిపోతూంటాను. స్నేహితులతో హఠాత్తుగా, మాటలు మధ్యలో ఆపి, వాళ్ళను వదలి - ఎక్కడికో వెళుతూంటాను. ఈ విచిత్రప్రవర్తనను ఎవరి ఆలోచనలకు తగినట్టు వాళ్ళు అర్థం చేసుకుంటూంటారు. అయినా 'Bliss of solitude' యొక్క attraction ను అధిగమించలేకపోతాను. ఈ మధ్య చాలా రాత్రులు, వెన్నెలరాత్రుల్లో చంద్రుణ్ణి, నక్షత్రాలను చూస్తూ గడుపుతుంటాను. ఒక్కొక్కసారి - ''అభినవ తారాహార సముదంచిత శారద చంద్ర చంద్రికా విభవం'' ఎంత మనోహరంగా ఉంటుందో!

*'శుభ'మని గజ్జెకట్టే సురసుందరి, దోసిట మల్లెపువ్వులన్*
*'నభ' మను నాట్యమండపమున విరజిమ్మినది.*

-- కరుణశ్రీ

— అన్నట్లు వెన్నెల రాత్రి తన్మయత్వాన్ని కలిగిస్తుంది. ఇన్ని ఆనందాలను, అందాలను ప్రకృతి మన శిరస్సులపై రసార్ద్రదరహాస చంద్రికలను వెదజల్లుతూ, - చిలకరిస్తూంటే ఇంకా దేని కొరకో వెదుకుతూ చాలా మంది నిరాశగా ఎందుకు ఉంటారో నాకు అర్థం కాదు. నేనెందుకు ఇలా అన్నీ వదలి తిరుగుతున్నానో వాళ్ళకూ అర్థం కాదు. వాళ్ళకేమిటి, నాకే అర్థం కాదు!

'రాము' ఇక్కడున్నపుడు రోజులు సాఫీగా గడిచేవి. ఎప్పుడూ 'మీ' గురించిన జ్ఞాపకాలు, ముచ్చట్లు మాకాలాన్ని దోచేవి. 'మీ' గురించి ఎన్నో విషయాలు చెప్పేవాడు. మీ గురించిన ప్రస్తావన రాగానే - సూర్యరశ్మితాకి కరిగి ప్రవహించే హిమనగంలా, మనసులో పేరుకుని ఘనీభవించిన లాలిత్యమైన ప్రవాహాలన్నీ కదిలి ఒళ్ళంతా ప్రవహించి మేను జలదరిస్తున్నట్లు 'రాము' feel అయ్యేవాడు. కళ్ళలో కోటి నక్షత్రాలు వెలిగేవి. 'అమ్మ' చీరకుచ్చిళ్ళమడతల్లో ముఖం దాచుకుని, మౌనంగా, ఆర్తిగా రోదించాలన్న బలీయమైన వాంఛ ఉన్నట్లు - అనిపించేది. 'భగవంతుడా, ఈ తృప్తి చాలు! ఈ ఆనందం చాలు! హృదయవీణాతంత్రులను మరీ ఇంత తీయగా శ్రుతి చేయకయ్యా!' - అని హృదయం ఘోషిస్తున్నట్లు భావాలు 'రాము' ముఖంపై దోబూచులాడేవి.

ఆ విధంగా రామూ రాకతో ఇక్కడ రోజులు ప్రశాంతంగా గడిచేవి. క్రితం సారి వచ్చినపుడు తీరిగ్గా మనసు విప్పి మాట్లాడటానికి సమయం, అవకాశం చిక్కలేదు. అంతా హడావిడిగా జరిగిపోయింది. Results ఏ క్షణాన్నైనా రావచ్చు. Results వచ్చిన వెంటనే ఇక్కడకు రమ్మనండి. నేను ప్రస్తుతం పగలూ, రాత్రిళ్లు కూడా దాదాపు Raghunath roomలోనే ఉంటున్నాను. Siva Reddy కూడా బాగా company ఇస్తున్నాడు. Raghunath educational tourలో భాగంగా - North Indiaకు - ఖజురాహో, ఢిల్లీ లాంటివి చూడటానికి వెళ్లాడు - ఈ నెల 26న తిరిగి వస్తాడు.

రాముకు I.A.S. రావాలని వాళ్ళకన్నా నాకే ఎక్కువగా ఆశా, ఆతురతగా ఉంది. 'రాము'కు I.A.S. వస్తే సంతోషించేవాళ్ళలో - మీ తర్వాత - 'నేనే'ననుకుంటాను. అలాగే miss అయినా బాధ పడేవాళ్ళలో 'మీ' తర్వాత నేనే. శ్రమకు తగ్గ ఫలితం తప్పక లభించాలి. Real merit never goes unrewarded. Interviewకై, time వృధా చేయకుండా prepare కమ్మని చెప్పండి. Results వచ్చిన తర్వాత - ఫలితం ఎలా ఉన్నా - Hyderabadకు రమ్మని చెప్పండి. తన ఇన్ని రోజుల శ్రమ తప్పక ఫలించాలి. నూతనవాసంతసమీరం పులకరింపులో తన జీవన కోయిల క్రొత్త రాగాలను ఆలపించాలి. ఆ రసరమ్య రాగమధురిమలను మనమంతా అనుభవించాలి.

అలాగే, I.A.S.లో select అయి ఆ తర్వాత సరిగ్గా మీలాటి మనసున్న వ్యక్తి భార్యగా లభిస్తే - 'రామూ'ను మించిన అదృష్టవంతుడెవ్వరూ ఉండరనుకుంటాను. తప్పక అలాగే జరగాలని నా ఆశ! అలా జరిగితే 'రామూ'కు మొదట నా దృష్టి (దిష్టి) తగులుతుందేమో!

ఆ విధంగా - వీణియతీగెపై పలికే రాగంలా, కుంచెనుండి వెలికి దూకే కమనీయచిత్రంలా, ఆశువుగా కవి హృదయంనుంచి వెలికి వచ్చే గేయంలా - రామూ జీవితం క్రొత్త సంవత్సరంలో శోభిల్లుతుందని ఆశిస్తాను.

'ఉగాది' పండుగకు ఎంత ప్రయత్నించినా రాలేక పోతున్నందుకు మళ్ళీ మీరు క్షమించక తప్పదు. మా బాబు, వాళ్ళ మమ్మీ కూడా - ఎన్నో రోజులుగా తప్పక ఈసారైనా అనంతపూర్‌కు వెళ్ళగలుగుతామనుకున్నారు. ఎన్నో అనుకోని అవాంతరాలు. ఎవ్వరితోనైనా పోరాడగలం కాని విధికి ఎదురు తిరగలేము. అనుకోని అడ్డంకులు కల్పిస్తున్నది.

*వింతగా దోచు నాదు జీవితము నాకే!*
*అమలమోహన సంగీతమందు హృదయ*
*దళన దారుణ రోదన ధ్వనులు విందు.*

-- కృష్ణశాస్త్రి

- అలా ఉంటుంది నా జీవితం. అయినా ఎపుడు వీలైతే అపుడు అక్కడికి రావటానికి - పట్టువదలని విక్రమార్కుడిలా ప్రయత్నిస్తాను. ప్రస్తుత మా వైఫల్యానికి మన్నించగలరని మరొక్కమారు మనవి.

ఈ మధ్యే మా ఊరు వెళ్ళి వచ్చాను. చాలా రోజులు జడ్చర్లలో కూడా గడిపాను. అంతా బావున్నారు. మా 'ఉదయ్' అల్లరిని వాళ్ళ మమ్మీ భరించలేక పోతూంది.

మా 'ఉదయ్' - తనలాగే, మీ జీవన సురసుందరి కూడా, తన దరహాస చంద్రికలను వెదజల్లాలని కోరుతూ, మమతానురాగానందభరిత ముద్దులతో శుభాకాంక్షలు అందజేస్తున్నాడు.

వాళ్ళ మమ్మీ కూడా - 'ప్రభవ' ప్రాభవ నవ్యవాసంతసమీరాలు మీ జీవితాలలో పసిడి పరాగాలను వెదజల్లాలని కోరుతూ 'ఉగాది' శుభాకాంక్షలను అందజేస్తూంది.

అక్కడ చెల్లాయి రాజశ్రీ, వేణు, ప్రత్యూష వాళ్ళ అన్నయ్య, మమ్మీలు కూడా క్షేమమని తలుస్తాను. వాళ్ళందరికీ నా శుభాకాంక్షలను, ప్రేమాశీస్సులను అందజేయగలరు. అన్నట్లు చి॥ మంజులకు కూడా ప్రేమాశీస్సులు. అలాగే ఆత్మీయులందరికీ కూడా - ఉగాది - శుభాకాంక్షలను తెల్పగలరు.

- ఇక విశేషాలేమీ లేవు. శివారెడ్డి, రఘు - బాగా company ఇస్తున్నారు.

ఆఖరులో, 'రాము' లాంటి వ్యక్తిని ఆత్మీయునిగా - అనాయాసంగా, అయాచితంగా, అపారకారుణ్యంతో - అందించిన భగవంతునికి అనంత అభినందనలు, కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. రాము - ఎపుడూ - మీ అనురాగ రమ్యరసాంబుధిలో ఓలలాడాలనీ, మీ మమతామంజీరనాదాలలో పులకించాలనీ, మీ అమృతత్వహస్త స్పర్శలో కరిగిపోవాలని కోరుతూ - క్రొత్త సంవత్సరంలో రాము - అనంతఆనందలహరిలో, అమలిన ఆప్యాయతాంబుధిలో మహనీయ మానససరసిలో కేరింతలు కొడుతూ తిరిగే వినిర్మల రాజహంస కావాలనీ, ప్రపంచంలో దుఃఖమంటే ఎట్లుంటుందో తెలియని ఆనంద ప్రభంజనం కావాలనీ, ఆ మహామంగళమంజుఘోష వాకు వినపడాలనీ, ఆ మహత్సౌరభ మలయ

మారుతం నన్ను మత్తుగా పల్కరించాలనీ కాంక్షిస్తున్నాను.

చివరగా - నేను ఏమీ కాకున్నా, నాలో ఏమీ లేకున్నా నాపై ఆప్యాయతామృత వర్షాన్ని కురుపిస్తున్న మీకు - ప్రతిగా నేనేమివ్వగలను - చేతులు ముకుళించి, శిరస్సు వంచి నమస్కరించటం తప్ప! ఓ కవి అన్నట్లు:

మొన్న కోకిల తానొక గున్న మావి
కొమ్మలో జేరి 'కో'యని కూయువరకు
ఇలకు వాసంత కాలమేతెంచెనంచు
తెలియకుంటిని బాధావికలితమలిని.

ఎప్పుడూ
మీ
హృదయమంజూషలో,
మమతల మెత్తదనంలో,
మాతృత్వపు వెచ్చదనంలో
ఒదిగి ఉండాలని కోరే

మీ
శ్రీరామ్

## 55

22.6.1996,
నిజామాబాదు.

పూజ్య శ్రీ శివరామకృష్ణ గారికి ...
ప్రణామాలతో ...

మీరు బావున్నారని భావిస్తాను. మీ మాటల్ని వినటానికి మరొకసారి అవకాశం కల్గినందుకు చాలా సంతోషించాను. మీరన్నట్లు 'నిరూప్' గారు బాగా spiritual maturity ఉండే వ్యక్తి. Law profession కు అవసరమైన intelligence, ఆనందంగా జీవించటానికి అవసరమయ్యే wisdomతో పాటు బాగా spiritual flexibility ఉన్న వ్యక్తిలా అగుపించారు. వారి thinkingలోనూ భావనా సరళిలోనూ clarity బాగా ఉంది. బాగా criticalగా బాగా analyse చేయగలరు. Both rich head and rich heart seem to have joined hands in him. మీకు నచ్చిన వ్యక్తి అంటే ఇవన్నీ లక్షణాలు ఎలాగూ ఉంటాయి. I felt extremely happy when I could spend sometime with him. ఇంకొక సారి ఎపుడైనా, అందరకూ వీలుగా ఉన్నపుడు, Delhiలో గాని Hyderabadలో గాని ఇంకా కొన్ని గంటలు కలిసి గడుపుతూ, భావాలను, అనుభవాలను ఆనందంగా పంచుకుంటే బావుంటుందనుకుంటాను.

మీరచనా వ్యాసంగము బాగా సాగుతుందనుకుంటాను. మీరు మాట్లాడుతుంటే వినాలనీ, మీరు పుస్తకాలు రాస్తూ ఉంటే బాగా చదవాలని ఆకాంక్ష. మీరు రాస్తున్నపుడు మీ feeling గురించి చెప్పారు. Meditationలో ఉన్నట్లు అనుభూతి ఉంటుందన్న భావన వచ్చేట్లు చెప్పారు. అది ఎంత గొప్ప అనుభవమో? అలా రాస్తున్నపుడు - మనస్సు, మేధస్సు, శరీరం - అన్నీ భాగవదనుభూతిలో తడుస్తూ తన్మయత్వం అనుభవిస్తూ ఉంటాయి. అలాంటి స్థితిలో వెలువడిన పుస్తకాలను

చదివినపుడు అదే అనుభూతిని పాఠకుడు అనుభవిస్తాడు. భగవంతుడిచ్చిన సమయాన్ని ఈ జీవితంలో ఇంతకన్నా more fruitfulగా గడపటం సాధ్యం కాదేమో? This, I think, is the best way of spending one's time.

అలాగే మీరు - మీ ఆధ్యాత్మిక శార్దూల గర్జనను - వేదాంత భాస్కర వివేకానందునిలా - విదేశాల్లో కూడా విన్పిస్తే చాలామంది ఆధ్యాత్మికంగా లాభ పడతారనుకుంటాను. అలా చేయటానికి అన్ని అర్హతలు సంపూర్ణంగా ఉన్నవ్యక్తులు మీరు. ఒక వక్తకు, ప్రవక్తకు ఉండే అన్ని గొప్ప సుగుణాలు మీలో నిండుగా ఉన్నాయి. అందువల్ల వాటిని దూరంగా ఉండే ఆధ్యాత్మిక జిజ్ఞాసువులకు కూడా అందుబాటులో ఉండే ప్రయత్నం చేస్తే చాలా బావుంటుందేమో! ఈ మధ్య కాలంలో ఆధ్యాత్మిక ప్రసంగాలు చేయగల, వేదాంత పరిణతి, అనుభవాల పరిపుష్టి ఉండే వ్యక్తులు చాలా అరుదు. అలాటి అరుదైన వ్యక్తుల్లో మీరు కన్పించారు. కాబట్టి ''దశదిశాంతముల, మీ వేదాంత శకుంతములు తమ గళమరందాల్ని'' వెదజల్లితే ఎంత బావుంటుందో!

మీరు పంపమన్నట్లుగా ఇంకొన్ని ఉత్తరాలను సేకరించి రెండవ volumeగా పంపుతున్నాను. దీనితో పాటు ఈ letters కొరకే (వివేక స్రవంతి) ప్రతాప్ గారు రాసిన Acknowledgements మరియు వెంకటకృష్ణ గారు రాసిన 'Foreword' కూడా separateగా కుట్టించి పంపుతున్నాను. మీకు వీలైనపుడు చూడగలరు. ఏవైనా mistakes ఉన్నట్లైతే correct చేయగలరు.

Madamగారు బాగున్నారనుకుంటాను. నమస్కారాలు తెల్పగలరు. బాబుకు ప్రేమాశీస్సులు. మీకు మరొక్కసారి ప్రణామాలు. ఎల్లవేళలా మీ ప్రేమకు పాత్రుడినవుతూ, మీ స్మృతిపథంలో అడుగులు వేస్తూ, మీ భావనా వీచికల్లో సేదదీర్చుకోవాలని కాంక్షిస్తూ, త్వరలో - వీలైతే Julyలో మీ గొంతు మరొక్కసారి వినాలని ఆకాంక్షిస్తూ ...

మీ

శ్రీరామ్

# 56

9.1.1987,
Hyderabad.

వాత్సల్యామృత
వర్షిణి అమ్మ కు ...
సుమనస్సంజనిత
నమస్సులతో ...

రాము ఉత్తరం చేరింది. శివారెడ్డికి పంపిన telegram కూడా చేరింది.

.... .... ....

నాకు చాలాసార్లు అన్పిస్తుంది. జీవితమంత విచిత్రమైనది అదే గాని మరోటి లేదని. మేధావి అనేవాడు నిరంతర భావనాశీలి, నిత్య ప్రయోగ శీలి అయి ఉంటాడు. అలాంటి అతనికే లొంగి చావదు మాయ జీవితం! ఏ సిద్ధాంత చట్రానికీ దొరకదు. ఏ శాస్త్రీయ దృక్పథానికీ అందదు.

ఇలాటి భావం - రామూ పంపిన telegram చేరిన తర్వాత - కలిగే frequency పెరుగుతూంది. అనంతపూర్‌కు రావాలని కట్టలు త్రెంచుకుని ప్రవహించే ఉత్సుకత. ఆ ఉత్సుకతకు రెట్టింపు ఉత్సాహంతో ఆనకట్టను బలంగా కట్టే *Cosmic-Engineer* ప్రయత్నం. అక్కడికి వచ్చి మీ మమతల చంద్రికల కుంభవృష్టిలో తడవటానికి ఎన్ని అడ్డంకులో చూడండి!

సరిగ్గా నిన్ననే (8-1-1987) M.A. History external exams మొదలయ్యాయి. కొంతమంది First & Second year కలిపి రాస్తున్నారు కాబట్టి exams. January last week దాకా సాగుతాయి. మా students అంతా - అపుడపుడే చదివి pass కావాలని తాపత్రయ పడేవారు. కాబట్టి రోజూ మూడు గం॥లు కూర్చుని fifteen important questions చెప్పి, ఒక్కో questionకు

ten Imp. points చెప్తేగాని pass కాలేని పరిస్థితి వాళ్ళది. కాబట్టి నా presence ఇక్కడ అనివార్యం అవుతుంది.

ఆ తర్వాత మా Law First year exams. - Feb. fifth నుండి start అవుతున్నాయి. మొత్తం six papers. ప్రతి paperకు రెండు లేదా మూడు రోజులు gap ఉండటం వల్ల అవి కూడా February last week దాకా కొనసాగుతాయి. పైగా February మధ్యలో Osmaniaలో M.Phil. Entrance conduct చేస్తున్నారు. ఇవీ అతి ముఖ్యమైన అడ్డంకులు. ఆ విధంగా Feb. దాకా ఇలాటి అనవసరమైన పనులు. అందువల్ల February దాటిన తర్వాత అదృశ్య హస్తం వారధి నిర్మిస్తే తప్ప - అక్కడికి వచ్చి - శరత్కాలపు రాత్రి వెన్నెల వెల్లువన్ని పులుముకొని ప్రవహించే నదీ ప్రవాహంలాటి - మీ ఇంట్లో ఒకటి లేదా రెండు రోజులు గడపలేని అశక్తత, అసహాయత!

అక్కడికి రావాలనీ - మా బాబు, వాళ్ళ మమ్మీ - కూడా బాగా ఎదురు చూస్తున్నారు.

ఈ అనుకోని అడ్డంకులను చూస్తుంటే - ఒక్కొక్క సారి - అంతు లేని విషాదతీరాల నుండి నడిచి వస్తూ అలసిపోయిన పాంథుడి కళ్ళలోని అలసట, నిర్లిప్తత - మనసు నిండా నిండుతాయి. ఈ సందర్భంగా ఎక్కడో చదివిన ఓ విషయం గుర్తుకు వస్తోంది.

భూలోకంలో మేరుపర్వతమంత సామర్థ్యం కంటే ఆవగింజంత అదృష్టం మేలని అంటారు.

ఈ విషయాన్ని చాలా మనోహరంగా విపులీకరించే సన్నివేశం భారతంలో ఉంది. బహుశ మీరు వినే ఉంటారు. మత్స్యయంత్రం ఛేదించి, అర్జునుడు ద్రుపదరాజ పుత్రికను సంపాదించి, రాజధానిలో ఒక కుమ్మరి ఇంటిలో బస చేసిన తల్లి దగ్గరకు వస్తాడు. అర్జునునితో పాటు మిగతా పాండవులు కూడా వస్తారు. పంచ పాండవుల మధ్య నడచి వచ్చే ద్రౌపది, ఐదు కొండల మధ్య త్రుళ్ళింతలాడుతూ ప్రవహించే నదీ సుందరి వలె ఉందని కవి మనోహరంగా వర్ణిస్తాడు. కుంతీదేవి కోడలిని కౌగిటిలో గ్రుచ్చియెత్తి ముసిముసి నవ్వులతో దీవిస్తుంది. ఇక్కడ ఆమె దీవన మనకు చాలా ముఖ్యం. ''మహారాజ పుత్రీ, నీవు కూడ శూరులను కని వీరమాతవుగమ్ము'' - అని ఆమె ఆశీర్వదించ లేదు. ఇలా దీవిస్తుంది కుంతీదేవి....

''అమ్మా నీవైనా అదృష్టవంతులైన పుత్రుల్ని కనమ్మా! శూరుల్ని కనవద్దు. పండితుల్ని కనవద్దు.'' అంటుంది కుంతీదేవి. కారణం - అతిలోక సామర్థ్యం, అసాధారణ పాండిత్యం ఉన్నా ఈ భూలోకంలో ఏమీ లాభం లేదు. మేరు పర్వతమంత సామర్థ్యం కంటె, ఆవగింజంత అదృష్టం మేలని ఆమె భావించింది.

అదృష్టవంతుడికి అన్ని అనుకూల పరిస్థితులు అప్రయత్నంగా వాటంతట అవే సమకూరుతాయి. దుష్యంతుని నోట కాళిదాస మహాకవి ఒక అద్భుతమైన మాట పలికిస్తాడు. 'అరణ్యంలో అదృష్టం ఎలా పడుతూంది' అని దుష్యంతుడు తర్కించుకుని - ''అదృష్టానికి అన్నీ తలుపులే అన్న మాట'' అని అంటాడు. ఇక భర్తృహరి అనుభవం చూడండి.

''అదృష్టవంతుడు అరణ్యంలో ఉన్నా, ఘోర సంగ్రామంలో చిక్కుకున్నా, సముద్రంలో పడిపోయినా, అగ్ని జ్వాలలో చిక్కుకొన్నా అతడు పురాకృత పుణ్య విశేషం వల్ల తన ప్రయత్నం లేకుండానే రక్షింపబడుతాడు.''

అందరూ అలాటి అదృష్టవంతులు కాలేరు కదా!

తెగబోయే తాడుపై ఒంటి కాలితో నడుస్తూ, నవ్విస్తూ, నీళ్ళులేని బావిలో చిల్లులు పడ్డ బక్కెట్టుతో నీళ్ళు చేదుకోవాలని ప్రయత్నిస్తున్న నాకు - అదృష్టవంతుడ్ని కావటం అంటే నభోమండలానికి నిచ్చెన వేసినట్లుంటుంది.

ఒక్క మాటలో -

కొలనులోని పద్మం తన చుట్టూ ఉన్న కల్మషాన్ని మరచిపోయి తన విభుడికోసం చలిలోనూ, ఎండలోనూ నిలిచి నిరీక్షిస్తూ తపస్సు చేస్తున్నట్లు -

**An unbridgeable gulf yawns between the desire and fulfilment of it.**

సంక్షిప్తంగా - మేము అక్కడికి రాలేకపోవటానికి కారణాలు ఇవి. అయినా అతి త్వరలో పరిస్థితులు అనుకూలిస్తాయని ఆశిస్తూ, ఇక ముందు ఎలాంటి ఇబ్బందులూ రాకూడదని కాంక్షిస్తూ, కనీసం March లోనైనా అక్కడికి రాగలిగి, - పొంగి పొరలే మీ మమతల పాలవెల్లిలో తడవాలనీ, అందని ఆనంద శిఖరాన్ని అధిరోహించామన్న అనుభూతి కలగాలనీ ఆకాంక్షిస్తూ - ఆ రోజుకై ఎదురు చూస్తూంటాము.

అక్కడ 'రాము' బాగా interviewకై prepare అవుతున్నాడనుకుంటాము. Main బాగా రాశాడు. తప్పని సరిగా pass కావాలి. - దురదృష్టం మరీ కక్ష్యగట్టి వికటాట్టహాసం చేస్తే తప్ప! Interviewకై బాగా prepare కమ్మని చెప్పండి. రాము

వస్తాడని ఏడు, ఎనిమిదవ తేదీలలో ఎదురు చూశాము.

ఇక ఇక్కడ చెప్పుకోతగ్గ విశేషాలేమీ లేవు. డా॥ దివాకర్ల వేంకటావధానిగారు, భువికి భారమై దివికి తారయై వెళ్ళిపోయారు. సాహితీ సరస్వతీ ముద్దు బిడ్డల్లో ఒకరు కరువైపోయారు. తెలుగు భాష అతిమనోహరంగా ఉంటుంది. ఓ కవిగారు (పేరు జ్ఞాపకం రావటంలేదు) ఎంత బాగా చెప్పారో చూడు:

''మంచి గుమ్మడికన్న, దంచిన యొజ్జాని క్రొవ్వడ్ల బియ్యము కూడుకన్న
మేల్ జహంగీరు మామిడి పండుకన్న, సుంకాణిన లేసజ్జ కంకికన్న
కమియ పండిన ద్రాక్షకన్న, చక్కెర తోటబోసి పండిన పాల బువ్వకన్న
రసదాడి కన్న, పనస తొనకన్న, కజూరము కన్నను జున్ను కన్న

అలతి తేనియ కన్న, నామని తలీ
కొసరి కూసిన కోయిల కూతకన్న
ముద్దు లొలికెడి జవరాలి మోవికన్న
తీయనైన దెయ్యది? అదే తెనుగు బాస.''

- అలాటి తెనుగును - అవధానిగారే చెప్పాలి. ఆ అదృష్టం ఇక అందరికీ దూరం అయింది.

ఆ మధ్య Decemberలో స్వర్గీయ ఘంటసాల గారి జయంతి సందర్భంగా ఇక్కడ చాలా కార్యక్రమాలు నిర్వహించారు. ఘంటసాల గారి కూతురు కూడా వచ్చారు. ఘంటసాల గొంతు సప్తస్వరాల రాగ హేల, లలిత మనోహర సంగీత ఝురి. గంట గంటా, ఇంట ఇంటా ఘంటసాలగారి గొంతు విన్పడుతూంటే ఆయన చనిపోయారంటే నమ్మశక్యం కాదు.

నేను మీకు పంపిన Greeting card చేరలేదని శివారెడ్డి చెప్పాడు. బహుశా! తర్వాత చేరిందేమో తెలియదు. అయినా మొదలే చెప్పాగా దురదృష్టవంతులు చేసే పనులన్నీ అలానే ఉంటాయని. పండుగ తర్వాత వీలుంటే రామును ఒకసారి Hyderabad వచ్చి వెళ్ళమని చెప్పగలరు.

ఇక నా గురించిన విశేషాలు మామూలే. చెప్పుకోతగ్గవి ఏవీ లేవు. నా కెందుకో 'Darwin' కన్నా తలక్రిందులుగా వ్రేలాడ దీసిన 'Darwin' అంటేనే ఎక్కువ ఇష్టం. Darwin - 'struggle for existence' అంటాడు. నాకు 'existence for struggle' అంటేనే ఇష్టం.

అక్కడ చి॥లు రాజశ్రీ, వేణు, మంజులలు, **exams.** బాగా రసారనుకుంటాను. వాళ్ళకు నా శుభాకాంక్షలు అందజేయగలరు. మీ పిన్నిగార్కి నా మనస్సులు తెల్పగలరు. .

'రాము'కు మరొక్కమారు - **interview**కై బాగా **prepare** కమ్మని చెప్పగలరు. క్రొత్త సంవత్సరంలో ఎండిన ఎడారిలాంటి తన గుండెలో గోదావరులు గలగలా ప్రవహించాలనీ, మీ మరియు రామూ జీవితాలు 'ప్రభవ'లో - ఎదను కదిలించే ఎల్లోరా శిల్పంలా సుమధుర సోయగాలను వెదజల్లాలని కోరుతూ, మరొక్క మారు మీకు నమస్సులతో, రాముకు శుభాకాంక్షలతో....

— అనంతపూర్‌కు రాలేని నా అశక్తతకు బాధపడుతూ, అందుకు కారణమైన విధిని కసితీరా తిడుతూ, మీరు క్షమిస్తారని ఆశిస్తూ ఇప్పుడు నెరవేరని అవకాశం తిరిగి తొందర్లో వస్తుందని ఆశిస్తూ....

ఎప్పుడూ
మీ
తలపుల తలుపుల్లో
కదలాడాలని కాంక్షిస్తూ
మీ
శ్రీరామ్

# 57

తేది : రాహువు కోరల్లో చిక్కిన
చంద్రుణ్ణి రక్షించడానికి
వెడుతున్న రోజు.
సమయం : ప్రపంచాన్ని నా పంచేంద్రియాల
పరిష్వంగంలో ఒదుగుకుంటున్న
వేళ
స్థలం : నీ మమతల కాంతులు,
దీపావళి మతాబుల్లా, నా
మనస్సును ఆక్రమించిన
చీకట్లను తరుముతున్న చోటు.

మిత్రుడు
శివారెడ్డి కి ...

నా తరుణ స్నేహలతికలానాడు పైకి
ప్రాకలేక దిక్కులు సూడ; నీకరాలు
సాచి లేత రేకులకు కెంజాయలద్ది
మించు పందిళ్లపైకి ప్రాకించినావు

-- సి. నారాయణరెడ్డి

ఎలా తెల్పను నా కృతజ్ఞతలు!

ప్రస్తుతము నేను ఏం చేస్తున్నాననా? నీ ఆలోచన. 'ప్రస్తుతం' నా కెపుడూ అప్రస్తుతమే అయినా నీ కొరకు చెప్తున్నాను. 'I want to skim like a bird on the foam of a stream; I want to float like a laugh from the lips of a dream'. I want to count the stars which are like immortal

**letters, written by the unseen hand of the Lord, on the black board of sky.** అంటే ఆకాశం నల్లబల్లపైన భగవంతుని 'అదృశ్యహస్తం వ్రాసిన అమృతాక్షరాల్లా' ఉన్న నక్షత్రాలను లెక్కించటానికి ప్రయత్నిస్తున్నాను.

ఇవీ నేను చేస్తున్న పనులు. ఇవన్నీ సాధ్యమా? సోమరి అసాధ్యాలవైపు పరుగు పెట్టడం భావ్యమా? అధిక ప్రసంగం? పొగరుకాకపోతేనూ? అయినా ఈ గర్వాంధుడు ఇంకా ఏం చేయాలనుకున్నాడో తెలుసా?! ఒక వక్తయ్యై, ఒక మహాప్రవక్తయ్యై చీకటికుహరాల్లో చిక్కుకున్న మానవతపై ప్రభాత కిరణవర్షాలను కురిపించి, అభ్యుదయపథాలపై నడిపిస్తాడట! ఇదీ వీడి వాగుడు! ఇంకా ఏమి ప్రేలుతున్నాడో తెలుసా?!

తన గుండెల్లో భగభగమండే అఖండ ఆధ్యాత్మిక జ్యోతుల వెలుగులతో ప్రపంచాన్ని కమ్ముకున్న అజ్ఞానాంధకారమేఘాలను దిక్కుల కొసల దాకా తరుముతాడట. వీడి మొఖం! **electricity fail** అయితే తన రూంలో కొవ్వొత్తి వెల్గించుకోవటం తనకు చేతకాక, భార్యను కేక వేసే బడుద్ధాయి. వీళ్లే నమ్మకు! నేను అసలు చేస్తున్న పని - నీ పెదవుల లోపల ఒదిగిన నవ్వుల సుధాస్రవంతుల్లో జలకాలాడుతున్నాను. శిశిరంనుంచి వసంతానికి, చీకటినుంచి ప్రభాతానికి, నిరాశనుంచి ఆశాశిఖరానికి, అశ్రుజలధి నుంచి ఆనందతీరానికి నడుస్తున్నాను.

ఇంతకూ నీవెలా ఉన్నావు? నీవెలా ఉన్నావో నాకు మాత్రం తెలియదు కాని - నాకు మాత్రం నీవు, ఓ కవి అన్నట్లు, ఇలా ఉంటే బాగుంటుంది:

*''పాలసంద్రం పొంగి నింగినంటినట్లు*
*పండు వెన్నెల నింగిని దిగి నేల వాలినట్లు.''*

అలా ఉండాలి తెలుసా! నీ జీవితం - గులాబీల స్నిగ్ధత్వంతో, పారిజాతాల పరిమళాలతో, సన్నజాజుల సౌరభాలతో - నిండాలి. రోజుల 'విరజాజులపై నడుస్తూ, పెదవులనుండి మృదుమనోహరమధురదరహాసశరచ్చంద్రికలను వెదజల్లాలి. లేదా -

*''సాగరగర్భంలోని బడబానలం*
*సాగే కెరటాలకేం తెలుసు?'' అని తిరిగి ప్రశ్నిస్తావా?!*

ఏది ఏమైనా ఒక్క విషయం మాత్రం గుర్తుంచుకో -

నిన్ను మింగే తీపి కన్నా
నీవు మింగే చేదు మిన్న.

-- సి.నారాయణరెడ్డి

అంతెందుకు నేనేం చేస్తున్నానో చూడు!

*అమావాస్య రాత్రిని*
*నిందించలేను*
*దాని గర్భంలో దాగిన*
*సహస్రకిరణపిండం కోసం*
*ప్రతిక్షణం*
*నా ప్రతీక్షణం.*

-- సి. నారాయణరెడ్డి

- ఈనాడు వినిపిస్తున్న ''విప్లవ ఉప్పెనల గుండెల చప్పుడు'' రేపటి 'క్రొత్త జగతి'లోని 'కోట్ల గొంతుల వజ్రగీతం' అని గట్టిగా తెలుసుకో! 'విత్తనాన్ని చీల్చిన మొక్కలో', 'విహాయసంలో పొడిచిన చుక్కలో' నేర్చుకుంటే ఎన్ని పాఠాలో!! వాటి కొరకై భగవంతుణ్ణి ప్రార్థించటమో, భగవద్గీతను పఠించటమో చేయకు! ప్రకృతిని పరిశీలించు Shakespeare 'లా'! 'లా' (Law) చదవకు జీవన సూత్రాలను అర్థం చేసుకోవటానికి! కీ (Key) ఇవ్వు మొద్దుబారిన మేధస్సు 'కు'. 'కూ' (Coo) అంటూ కోయిలల పాటలతో శృతి కలుపు'. 'పూ-పూ' (Pooh-Pooh) అంటూ 'ఛీ' కొట్టకు ప్రకృతి పాఠాల్ని. పురి విప్పిన మయూరం, వర్షించే మేఘం, వికసించిన వసంతం, ఘోషించే సముద్రం, భాసించే సూర్యేందు బింబాలు, గళమెత్తే కలకంఠం, గలగల సాగే జలపాతం - ఇవన్నీ మన గురువులు కావా? ప్రయత్నించు, పరిశ్రమించు - నీ జీవితంలో విజయదశమి వెల్లి విరుస్తుంది. మొక్క మహావృక్షం కావటానికి, చుక్క సుధాంశుబింబం కావటానికి, శిల శిల్పం కావటానికి - ఎంతో కృషి, ఎంతో తపన, ఎంతో మథనం - అవసరం.

ఇప్పటికి పాతిక భాగం ఉత్తరం పూర్తయింది. కాని ఇపుడే అకస్మాత్తుగా అనుకోని పెద్ద పని వచ్చిపడటంవల్ల, ఉత్తరాన్ని ముందుకు లాక్కెళ్ళలేక పోతున్నాను. అసలు చెప్పవలసిన విశేషాలు చెప్పనే లేదు - abruptగా మధ్యలో ముగిస్తున్నందుకు క్షంతవ్యుణ్ణి.

వెంటనే కదలాలి - ఉంటాను.

Reply soon.

కోరు కోహోయ్ మనిషీ
కొండ వాగు అనురాగాన్ని
తాను చేరింది ఉప్పునీరైనా
తాదాత్మ్యం పొందాలని.

-- సి. నారాయణరెడ్డి

మీ
శ్రీరామ్

## 58

27.3.1992,
నిజామాబాదు.

**ఆత్మీయులు**
**మధురాంతకం రాజారాం గారికి ...**
**చిరమంగళ శుభాకాంక్షలతో ...**

*ఏమీ తోచని దినాలలో, ఏమీ సాధించకుండా గడిచిపోయిన కాలాన్ని గురించి చింతించ సాగాను. కాని చెయ్యి జారిపోయిన కాలం లేదు ప్రభూ! నా జీవితంలో ప్రతి క్షణాన్ని నీవు తీసుకున్నావు.*
*ప్రపంచంలోని ప్రతివస్తువులో అంతర్నిహితంగా దాగి ఉండి, బీజాలను మొక్కలుగా, మొగ్గలుగా, పుష్పాలుగా, ఫలాలుగా మారుస్తున్నావు.*
*అలసి సొలసి ఏమీతోచక పక్కమీద పడుకుని ఉన్నాను. పనులన్నీ ముగిసిపోయాయని అనుకున్నాను.*
*తెల్లవారి లేచి చూచేసరికి నా పూలతోట నిండా అద్భుతమైన పుష్పాలు పూచి ఉండడం చూచాను.*

-- టాగూర్

'మధురాంతకం' గారి పేరు వినగానే సాహితీ మధుపఝుంకారం ఎదవీణను మీటుతుంది. మీరు పంపిన మీ కథల పుస్తకం చదివాను. సాహితీ ఎడారిలో మీ 'ఎడారి కోయిల' కంఠరవంలోంచి ఒయాసిస్సులు రాలుతాయి. కథలన్నీ చాలా బాగున్నాయి. మీ 'శిల్ప' సుందరి క్రీగంటి చూపుల సమ్మోహన శక్తి హృదయాన్ని తన్మయ శిఖరాగ్రాలకు చేరుస్తుంది. అడగకుండానే అంతమంచి పుస్తకాన్ని ఆత్మీయతతో పంపిన మీకు ఎలా కృతజ్ఞతలు తెలియచేయాలి?! మీకు ప్రతిగా ఇవ్వటానికి, శిశిరాన్ని నా శరీర వృక్షానికి చుట్టుకున్న నా దగ్గర ఏమున్నాయి?! 'మదీయ హృదయ కుసుమ వినిర్గత సంతోషసౌరభ పరిమళమ్ములు తప్ప!'

మీ అబ్బాయి గారి (మహేంద్ర) 'స్వర్గసీమకు స్వాగతం' మీరు నాటిన సాహితీ తరువుకు పూచిన ప్రసూనంలా పరిమళాలు వెదజల్లుతూంది. మీరు పంపిన శ్రీ వేంకట పార్వతీశ్వర కవుల 'ఏకాంత సేవ' ఎంత బావుందో! కాంతారమును వీడి 'ఏ కాంత' కౌగిలిలోనో 'కరిగిన అనుభూతి మనసు తీరాలను తాకింది. ఎన్నిసార్లు మీరు పంపిన photo కాపీలను x-ray కళ్లతో తిరగేశానో! అన్ని పుస్తకాలు పంపినందుకు చాలా సంతోషం మరియు కృతజ్ఞతలు. మీ పరిశీలనా దృష్టి, భావ సౌకుమార్యం, రచనా శిల్పం.... ఎంతో బావున్నాయి.

ఇంకేమిటి విశేషాలు చెప్పండి? ఏమి చెప్పినా 'రచయితే' చెప్పాలి. నాలాటి వ్యక్తి చెప్పవలసింది, చెప్పగలిగింది ఏమీ ఉండదు. పైగా నిశ్శబ్ద, నిస్తబ్ద జీవితానికి అలవాటుపడ్డ నేను మీలా శబ్దధనుస్సును ఎక్కుబెట్టి భావాన్ని లక్ష్యతీరాలకు చేర్చే సామర్థ్యం నా దగ్గర లేదు. ఏమైనా చెబితే వినటంలోనే ఎక్కువ ఆనంద ముంటుంది. ఆ రోజు వెంకటకృష్ణ గారింట్లో మీరు కలిసినపుడు - మీతో, శ్రీపతి గారితో కొద్ది సమయం మాత్రమే గడపగలిగాను. ఇంకా కాసేపు మీ సాహితీ సౌరభాలు నా నాసికాపుటాలను తాకి ఉంటే ఇంకా బావుండేది.

జీవితాన్ని నిండుగా అన్ని కోణాలనుండి అనుభవించగలిగేది ఒక్క రచయిత మాత్రమే. The others merely exist; they do not live. రచయిత తాను నిండుగా జీవించడమే కాకుండా పాఠకుల్ని కూడా జీవింపజేస్తాడు. అందుకని రచయితలు సమాజదేహానికి రక్తనాళాల లాంటివాళ్లు. Writers are arteries of society. అలాటి పవిత్ర కార్యాన్ని ఎంతో దీక్షతో నెరవేరుస్తున్న మీరు ఎంతగానో అభినందనీయులు.

నా గురించి విశేషాలు ఏమీలేవు. ఏ రచయితో అన్నట్లు గుండుసున్నా లాటి జీవితంలో కూర్చుని నిండుగా నవ్వటం, మీలాటి రచయితల మంచి పుస్తకాలు, నా సోమరితనపు అనుమతి దొరకినపుడల్లా చదవటం, మిగతా సమయాల్లో మా పిల్లలతో ఆడుకోవటం, వాళ్లతో ఆడుతూ - ఈ ఆటనంతా ఆడించే వాడి గురించి కాసేపు ఆలోచించటం, ఎవరైనా మీలాటి వ్యక్తులు కలిసినపుడు వాళ్ల సమయపు వెన్నెలలను చకోర పక్షిలా మేయటం, ఇంకా సమయం మిగిలితే నా శిథిల జీవిత వస్త్రాన్ని కలల జరీపోగులతో అలంకరించుకోవటం, కలను 'నిజం'గా అనుభవించటం, 'నిజాన్ని' కలగా భావించటం, నిద్రలోంచి మేల్కొనటానికి ప్రయత్నిస్తూ మేల్కొంటూ నిద్రించటానికి సాహసించటం, నవ్వు నేను

పొగొట్టుకొని, వాటికై నేను తిరిగి వెతుక్కోవటం, పసిపాపల అమాయకత్వపు అమరకాంతిని జూచి ఈర్ష్య పడటం, కన్నీటి కుంభాకార కటకం గుండా జీవన గవాక్షాలలోకి తొంగి చూస్తూ సుదూర సత్యాలకై ఆత్మ అలలపై అన్వేషణ గావించటం, నన్ను చూచి నేను నవ్వుకోవటం, ఆనందం కల్గినపుడు దుఃఖించటం, దుఃఖం కల్గినపుడు ఆనందించటంలాంటి - అర్థంలేని, అర్థంకాని పనులు చేసుకుంటూ - ప్రాణప్రమిదలోని తైలాన్ని ఖర్చుపెడుతూ ఉంటాను.

మీ అబ్బాయి - మహేంద్ర గారికి కృతజ్ఞతలు శుభాకాంక్షలు అందజేయగలరు. ఇంట్లో అందరికీ ఉగాది శుభాకాంక్షలు అందజేయగలరు. January 'ఇండియా టుడే'(తెలుగు)లో మీ కథకు ప్రత్యేక అభినందనలు. ఈ మధ్య 'స్వాతి మాసపత్రికకు మీరిచ్చిన interview చూశాను. మీ సమాధానాలు మీ వ్యక్తిత్వానికి నిలువెత్తు దర్పణంలా ఉన్నాయి.

మీరు పుస్తకాలు పంపినందుకు మరొక్కమారు కృతజ్ఞతలను తెలియజేస్తూ, మీ జీవన ప్రాంగణంలో సంతోషసుధారసస్రవంతులు ఎల్ల వేళలా ప్రవహించాలని కాంక్షిస్తూ, మీరు ప్రపంచ సాహిత్య సౌవర్ణ వీథుల్లో సుమధుర సోయగాలు వెదజల్లుతూ అడుగులు వేయాలని ఆకాంక్షిస్తూ... ఓ కవి అన్నట్లుగా :

మనసు పాలపైన
సంతోష మీగడలు తెట్టకట్టినయట్లు
యదలోపల గుడిలోన
మార్దవించిన మురళి
మధువు లొలికినయట్లు
కలలేవో మేల్గాంచి
కనుమూపు తీరాల
కస్తూరి నౌకలను కౌగిలించినయట్లు....

— జీవనమందారవనంలో మనమంతా
చిరునవ్వులు చిందుదాం! మనసు మందిరంలో మరిన్ని జేగంటలు మ్రోగిద్దాం!

మీ
శ్రీరామ్

నీ మాటలు సులభంగా తెలుస్తాయి ప్రభూ, కాని నువ్వు
తమకి తెలుసునని మాట్లాడేవాళ్ళ భాష అర్థంకాదు. నీ నక్షత్రాల
కంఠస్వరం, నీ చెట్ల మౌనం చక్కగా విదితమౌతుంది నాకు
నిగూఢ స్రవంతిలో నా జీవితాన్ని ముంచి నింపుకున్నాను.
నా హృదయం పుష్పంమల్లే విచ్చుకుంటుందని తెలుసు.
హిమమయ ఏకాంత ప్రాంతాలనించి ఎగిరివొచ్చే
పక్షులవలె, నీ పాటలు నా హృదయ వసంతరస్మిలో గూళ్లు
కట్టుకునేందుకు తేలివొస్తున్నాయి.
తృప్తిపడి ఆ ఆనందోత్సవ సమయానికై
నిరీక్షిస్తూ నిలిచిపోతాను.

-- టాగూర్

**ఆత్మీయులు**
**మధురాంతకం రాజారం గారికి**
**మరియు ఇతర కుటుంబ సభ్యులకు ...**
**ఉగాది (అంగీరస) శుభాకాంక్షలతో ...**

— అంగీరస నామ సంవత్సరంలో...
మీ జీవన గగనం శతకోటి ఆనంద ఇంద్రధనస్సులతో
శోభిల్లాలనీ...
మీ సాహితీ శిల్ప సుందరి, ఎదను కదిలించే ఎల్లోరా శిల్పంలా
నూతన సోయగాలు వెదజల్లాలనీ...
ఆ శోభల్లో , ఆసోయగాల కాంతి జలపాతాల్లో
మా మనసులు ఆనందనృత్యమాడాలనీ.... కాంక్షిస్తూ...

— 'విశ్వరహస్యం' - 'విశ్వాసరహస్యం' తెలిసిన ఎదలో
నదులుగా ప్రవహిస్తుంది.

మీ
శ్రీరామ్

## 59

11.3.1993,

నిజామాబాదు.

గురువులు

పూజ్య శ్రీ శివరామకృష్ణ గారికి ...

ఉగాది శుభాకాంక్షలతో **(24th March, 1993)**

మరియు ప్రణామాలతో ...

*తెలతెల వారువేళ, తెర తీయగ తీయగ పక్షిసంతతుల్*
*కల కల కూయువేళ పయిగ్రమ్మిన మబ్బులు వాన చిమ్ముకాలన్*
*జల జల రాల్చువేళ, సహజమ్ముగ స్వప్నములో స్తనంధయుల్*
*కిల కిల నవ్వువేళ, తిలకింతును నీసొగసుల్ జగత్ప్రభూ!*

-- కరుణశ్రీ

మీకు ఉత్తరం రాయాలని అనుకోగానే ఒకవైపు తన్మయత్వం, మరొక వైపు తడబాటు. సార్! మీకు ఉత్తరం - ఎలా begin చేయాలో, ఎలా end చేయాలో తెలియటం లేదు. **You symbolize the beginningless and endless eternal reality. I am the one whose mind and heart are endlessly caught in the cobweb of 'Maya'.** అందుకనే మీకు ఉత్తరం రాయాలంటే కాస్త భయంగా ఉంది. మీకు ఉత్తరాన్ని ఏ భాషలో రాయాలన్నా భయమే. కలం నాలుక తడియారిపోతూంది. భావవిహంగాల రెక్కలు అప్రయత్నంగా ముడుచుకుంటాయి.

ఈ మధ్య కాలంలో మీ lectures వినే అదృష్టం తగ్గిపోతూంది. మీ lectures ఎన్నో miss అయ్యాను. ఆ విషయం తలచుకుంటేనే ఎంతో బాధగా ఉంటుంది. ఎంతో లోతైన, బరువైన భావాలను మోసుకెళ్లే అందమైన మీ భాష - రెక్కలు

విప్పుకొని ఎగిరే రాజహంసలా ఉంటుంది. అలాగే వింటూండాలనిపిస్తుంది. అదృష్టవశాత్తు మీ studentని కావటం వల్ల - మీ భావాలు నా జీవితానికే ఒక క్రొత్త మలుపునిచ్చాయి. పుత్రవాత్సల్యంతో, మనసులోని మమతల మకరందాన్ని వెదజల్లుతూ మీ నాలుక పై నుండి జారిపడే మాటలు మనసుకు ఎంతో హాయిని, ధైర్యాన్నిస్తాయి. ఇతర friendsతో కలిసినపుడు మీ గురించి మాట్లాడుతూ ఉంటే అదొక విచిత్రమైన అనుభూతి. ఎన్నో గంటలు అలా మీ గురించి మాట్లాడుతూనే ఉంటాము. నేను మీ మమతల నీడల్లోకి ప్రవేశించి ఉండనట్లైతే నా జీవన స్రవంతి ఏనాడో, ఏ ఎడారిలోనో అదృశ్యమై ఉండేది.

> నాకుగాదులు లేవు
> నాకుషస్సులు లేవు
> నేను హేమంత కృష్ణానంత శర్వరిని.

అంటూ కృష్ణ శాస్త్రి గారిలా - 'యవనికాభ్యంతరమున' వెక్కి వెక్కి రోదించే వేళల్లో - నా జీవన తరువుపై ఎన్నో వెలలేని వేలాది వసంతాల్ని వెదజల్లారు. నా జీవన ప్రాంగణంలో ''ఉగాదులు'' వ్రాలాయి. ఉషస్సులు ఉదయించాయి. అనల్పమైన మీ అనురాగానికి ప్రతిగా అల్పుడనైన నేనేమివ్వగలను? సార్! కృతజ్ఞతతో చెమ్మగిల్లే కళ్ళ దృష్టిని మీ పాదాబ్జాలపై నిల్పడం తప్ప.

సార్! మీరు ఏమీ అనుకోకపోతే నాదొక్క చిన్న కోరిక. ఎప్పటినుండో మనస్సులో మెదులుతూంది. మీరు మన్నిస్తారని భావిస్తూ నా కోరికను వ్యక్త పరచ సాహసిస్తున్నాను. తప్పుగా మీరు భావిస్తే క్షమించగలరు. లేదా ఏ శిక్ష విధించినా శిరసావహిస్తాను.

నా నగ్న జీవన శాఖలను వసంత వలువలతో అలంకరించిన మీకు నూతన వస్త్రాలను బహూకరించాలని ఎప్పటినుంచో ఆకాంక్ష. మీరు ఏమైనా అనుకుంటారని సాహసించలేదు. ఈ సంవత్సరం ఉగాది పండుగ సందర్భంగా వసంతారంభంలో మీకు బహూకరిస్తే బాగుంటుందని భావించాను. అందువల్ల ఈ నూతన వస్త్రాలను ఇస్తున్నాను. నన్ను మన్నించి, నా తృప్తి కొరకైనా, మనస్పూర్తిగా స్వీకరించగలరని నా ప్రార్థన. ఇలా చేయటం సరియైనదో కాదో నాకు తెలియదు. తప్పుగా అనిపిస్తే క్షంతవ్యుణ్ణి.

మీ గురించి ఎంత రాసినా ఎంత పొగడినా సరిపోదు. నాకోటి జీవన నాడుల దారుల్లో విరిసిన మీ పితృ వాత్సల్య రసానుభూతిని గూర్చి ఏం రాయగలను?!

దుఃఖాల తుఫాను గాలుల్లో కాలపు గుమ్మంలో కునుకు తీస్తూ కూర్చున్న నా మెదడులో అనురాగ మృదంగ ధ్వనులు పలికించే మీ గురించి ఏమి రాయగలను? చీకట్ల దుప్పట్లు కప్పుకొని పడుకొన్న నాకు కమ్మని మమతల ఆశామధురిమను కాన్కగా ఇచ్చిన మీ గురించి ఏమి రాయాలి?! అరవిచ్చిన గులాబి రేకుపై స్నిగ్ధంగా మెరిసే స్వచ్ఛమైన హిమకణం లాంటి మీ ప్రేమ గురించిన జ్ఞాపకాలు ఎప్పుడూ మనస్సులో రెపరెప లాడుతూంటాయి.

> *ఏమీ తోచని దినాలలో, ఏమీ సాధించకుండా గడిచిపోయిన కాలాన్ని గురించి చింతించ సాగాను. కాని చెయ్యిజారిపోయిన కాలం లేదు ప్రభూ! నా జీవితంలోని ప్రతి క్షణాన్ని నీవు తీసుకున్నావు.*
> *ప్రపంచంలో ప్రతి వస్తువులో అంతర్నిహితంగా దాగి ఉండి, బీజాలను మొక్కలుగా, మొగ్గలుగా, పుష్పాలుగా, ఫలాలుగా మారుస్తున్నావు.*
> *అలసి సొలసి ఏమీ తోచక పక్క మీద పడుకొని ఉన్నాను. పనులన్నీ ముగిసిపోయాయని అనుకున్నాను.*
> *తెల్లవారి లేచి చూసే సరికి, నా పూలతోట నిండా అద్భుతమైన పుష్పాలు పూచి ఉండటం చూచాను.*
>
> -- *టాగూరు, గీతాంజలి*

ఈ భూమండల మార్గాల్లో, జీవన జనారణ్యంలో ఒంటరిగా నడుస్తూన్న నాకు మీ ఆశీస్సులు వెయ్యివిధాలుగా అండ. తీరములేని, పవిత్ర ప్రేమ నిండిన మీ హృదయాంతరాలలో నిరంతర యాత్రికునిగా మిగిలి పోవాలని నా ఆకాంక్ష. జలబిందువునై లోతులు తెలియని మీ అనురాగ సింధువులో మునిగిపోవాలని నా కోరిక. మీ పేరు విన్నా, మిమ్మల్ని చూసినా, గుండె నిండా - అంతులేని ప్రేమ, గౌరవం, భక్తి పెల్లుబుకుతాయి. మీరు మాట్లాడేటపుడు వేసవి సాయంకాలపు చిరుజల్లుల్లో తడిసిన అనుభూతి. మీ నోటి నుండి వెలువడే ఏ పదాన్ని స్పృశించినా - వేదాంత సుమధుర సంగీత ధ్వని వెల్వడుతుంది; ఏ వాక్యాన్ని వాసన చూసినా ఆధ్యాత్మిక సరస్సులో విరబూసే సరోజాల సురభిళం నాసికాపుటాలను తాకుతుంది. ఇలాంటి అవకాశం నాకు ఈ జన్మలో కల్గటం నా అదృష్టంగా భావిస్తూ, నా ఈ అదృష్టం ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ కృతజ్ఞతా భారంతో బరువెక్కిన హృదయాన్ని మీ చరణారవిందాలపై ఉంచుతున్నాను.

**Madam** గారికి ప్రణామాలు, ఉగాది శుభాకాంక్షలు - అందజేయగలరు. పిల్లలకు కూడా 'ఉగాది' శుభాకాంక్షలు అందజేయగలరు. నా జీవన యమునా నదీశాద్వలాలపై మీరు ఎల్లవేళలా మీ ఆశీస్సుల శరజ్జ్యోత్స్నలను కురిపించాలని ప్రార్థిస్తూ, - మీరు కన్పడ్డప్పుడు మీతో ఏమో చెప్పాలనీ, ఏవేవో మాట్లాడాలనీ ప్రయత్నిస్తూ, ఫలించక కృతజ్ఞతా భారంతో మౌనంలోకి జారిపడి మూగరాగాలు మోసుకెళ్లే నా హృదయాన్ని మీ చరణ సరోజాల చెంత ఉంచుతూ....

నా ఈ చిన్ని కాన్కను వెన్కకు పంపకుండా, మనసు నిండుగా స్వీకరిస్తారని ఆశిస్తూ....

గురువులు, ప్రణవస్వరూపులైన మీకు ప్రణమిల్లుతూ, మరొక్క మారు శ్రీముఖ నామ సంవత్సర శుభాకాంక్షలను తెలుపుకుంటూ—

*రజనీ ముఖంబున రాగంబు మెఱసెఁ*
*గలువ పుట్టింటిలోఁ గల కలవిరిసె*
*దివ్య సౌధంబులో దీపాలు వెలిగె*
*గర్భాలయంబులో గంటలు మ్రోగెఁ*

-- శ్రీ వేంకట పార్వతీశ్వర కవులు, ఏకాంతసేవ

ఎల్లవేళలా
మీ స్మృతులతో మృతజీవితాన్ని
అమృతమయం గావించుకునే

మీ
శ్రీరామ్

# 60

తేదీ : దీపావళి (1990)
స్థలం : దీపావళి దరహాసచంద్రికలు
నిండిన హృదయాంగణం.
సమయం : సమసిపోని కాలప్రవాహంలో
వర్తమాన
బిందువెక్కడుందో?!

**రాగమయి చెల్లాయి**
**రాజశ్రీ కి ...**
**దీపావళీ శుభాకాంక్షలతో ...**

నేను సాధారణంగా ఏ పండుగనూ అంతగా పట్టించుకోను. కాని దీపావళి అంటే మాత్రం చాలా ఇష్టం. నాకు అదంటే అంత అపేక్ష ఉండటానికి కారణం సాపేక్షమైన కొన్ని అసాధారణ కారణాలున్నాయి.

గతంలో ఒక దీపావళి రోజున....

అందరూ దీపావళీ మధుర మకరంద రసపానమత్తులైన వేళ....

అర్థరాత్రి.... జీవితానికి అర్థం దొరక్క నైరాశ్యం మనసంతా ఆషాఢమేఘంలా క్రమ్ముకున్నపుడు...

బయటి చీకటి జీవనకుడ్యాలను కూడ కౌగిలించిన సమయం....

ఒంటరిగా... ఎక్కడో దూరంగా... నులక మంచంపై పడుకుని మనసులోని వలుసులేరుకుంటూ, లక్షల నక్షత్రాలు ప్రయత్నించినా చీకట్లు తొలగని ఆకాశంలాంటి నా జీవితాన్ని నెమరు వేసుకుంటూ.... దూరాన టపాకాయల వెల్గులు, వాటి చప్పుళ్ళు....

''ఆర్ద్రనయనాల ఆణిముత్యాల మాల''... ఒంటరిగా తలగడలో తలదూర్చి వెక్కి వెక్కి కన్నీళ్ళు కార్చటంలో అంత ఆనంద మెందుకో....

ఒక్కోసారి నాకెవ్వరూ లేరనుకుని కదంత్రొక్కే ఎదలోపలి దుఃఖాన్ని అరచేత్తో అదిమి పట్టుకోవటంలో అంత సంతోషమెందుకో....

ఒక్కసారిగా మధురబాల్యస్మృతులు మనోప్రాంగణంలోకి దండెత్తాయి...

''తల్లి కుమారు నెత్తుకొని దవ్వుల దాగుడు మూతలాడు జాబిల్లిని జూపి బువ్వ దినిపింపగ,''

- బాల్యంలోని ఆ ఆనందమంతా ఇపుడెక్కడ దాక్కుందో....? ఈ అమావాస్య రాత్రిలో.... అమ్మ దరిలో లేదు. దూరాన ఉన్న జాబిల్లి ఇంకా దూరంగా ఎగిరి పోయాడు.

జాలరి విసరే వలలోంచి ప్రతిసారి రంగులచేప చేజారి పోతుంది. సూర్యోదయ మవుతుంది. ఉదయం మధ్యాహ్నమౌతుంది. అలాగే ఓపిగ్గా జాలరి వల విసరి ప్రయత్నిస్తూనే ఉంటాడు.

మధ్యాహ్నం మెల్లగా సాయంత్రంగా మారుతుంది. అయినా రంగులచేప జాడ లేదు. సాయం సంధ్యా చీకట్లు ముసురుకుంటాయి. రాత్రి తన ముసుగును అందమైన ధరిత్రి ముఖంపై విసురుతుంది... జాలరి వల విసిరినట్లు.

జాలరి అలసి పోతాడు.

జాలరికి రంగులచేప లభించదు.

జాలరి మనస్సు కల్లరి త్రాచులా శిరసెత్తి, పడగవిప్పి బుస కొడుతుంది. ఆ పడగపై కాలం కత్తివేటు పడుతుంది. పగడం లాంటి జీవితం నేల రాలుతుంది.

యుగ యుగాల నుండీ ఇలాగే జాలరి రంగులచేపకై పరుగులు తీస్తూనే ఉన్నాడు.

> అలెగ్జాండర్లు అశోకులు అబ్రహాం లింకన్లు
> సోక్రటీసులు ప్లేటోలు సాహరాబులు రుస్తుములు
> సీజర్లు నెపోలియన్లు చంఘిజ్ ఖానులు
> రాజులు మహారాజులు వక్తలు ప్రవక్తలు.
>
> -- కరుణశ్రీ

వీరంతా కాలం కనుల ముందు కదలిపోయారు. ఓ రచయిత అన్నట్లు :

> ఏ ఒక్కరూ కాలప్రవాహానికి ఎదురీదలేకపోయారు. కన్నులు మూసికొని కాలగర్భంలో కలిసిపోయారు. రాజులు, సామ్రాజ్యాలు,

> రత్నఖచితసింహాసనాలు, సౌధాలు, కిరీటాలు, జలతారు మేలిముసుగులు - కరాళకాలజ్వాలల్లో కరిగి నీరైపోయాయి. ధరాపరాగాలుగా మారి - స్వరూపాలు కోల్పోయాయి. కాలం క్షణకాలం ఆగదు. - కాలం దుర్నివారం. అది దూరం తెలియని అపారపారావారం... క్షణాలు, దినాలు, మాసాలు, సంవత్సరాలు, యుగాలు, కల్పాలు, కల్పాంతాలు చరచరా సాగిపోతున్నవి. గిరగిరా తిరిగి పోతున్నవి.

అసలు జీవనసంద్రంలో రంగులచేప దొరకుతుందని జాలరి కెవరు చెప్పారో?! జాలరి ఎన్ని కోర్కెలు తెగిపోయాయి? ఎన్ని కలలు కరిగాయి? ఎన్ని ప్రయత్నాలు విఫలమయ్యాయి? ఎన్ని సముద్రాల్లో ఎంతకాలం వల విసరినా రంగులచేప జాడ జాలరికి దొరకుతుందా?!

*అక్కట! మేను డస్సె; మొగమ్ముజిగి తప్పెను; ప్రొద్దు వాలె; నీ*
*వెక్కడి కేగెదో తెరువరీ! క్షణమాగుము; మా కుటీర మం*
*దిక్కడ సేదతీర్చుకొను మించుక సేపు; భవన్నివాసమే*
*దిక్కున నున్నదో! బయలుదేరిన దెప్పుడో! గమ్య మెద్దియో!*

-- కరుణశ్రీ

జాలరి తన వలను అంతస్సంద్రములోకి విసరాలి. అక్కడ దొరకుతుంది రంగులచేప. మనస్సు మరణించగా మిగిలిందే చిన్మయరూపమైన మనం వెదికే రంగులచేప.

ఈ విషయం జాలరికి తెలుసో తెలియదో? తెలియదు!

తెలిసినా జాలరి సముద్రసుందరి ఆకర్షణలో పడి ఆమె మనోగర్భంలోకి చేపకై వలను ఎందుకు విసురుతున్నాడో తెలియదు. బహుశ జాలరి జీవనాడుల్లోకి ప్రవేశించి ప్రవహిస్తున్న 'మాయ' చేసే పని అనుకుంటాను.

జాలరి 'చేప'కై బాహ్యసంద్రాలకై పరుగెత్తక్కర్లేదు.

వల విసరటానికి సముద్రాలు, నదులు, చెరువులు దొరకటం లేదని దుఃఖ పడక్కర్లేదు. లేదా సముద్రాలున్నా విసరటానికి వలలేదని బాధ పడక్కర్లేదు. కారణం అసలు 'రంగులచేప' సముద్రంలో ఉందన్నది అబద్ధం కనుక. ఎవరైనా అలా చేస్తుంటే - వాళ్లను చూసి నవ్వుకోవాలేగాని, మనసును నలుపుకోకూడదు.

ప్రతి జాలరిలో అంతస్సముద్రముంది. అందులో కావలసినన్ని రంగుల చేపలున్నాయి.

మనస్సు శరన్మేఘశకలంలా ఎక్కడెక్కడో తిరుగుతూంది. రాత్రి నక్షత్రాల వలను ఇంకా విసరుతూనే ఉంది. చుట్టూ చీకటి. ఇంతలో నులకమంచంపై కలత నిద్రలోకి జారుకుంటున్న నన్ను లేపుతూ ''Uncle, crackers కాల్చుకుందామా'' అంటూ ఓ కాన్వెంటు కుర్రాడు వచ్చాడు. ఇద్దరమూ రంగంలోకి దిగాము.

బయటంతా చీకటి. అయినా ఆ అబ్బాయి తన టపాకాయల వెలుగులో పరవశించి పోతున్నాడు. దూరాన బాణసంచాల సంగీతం విప్పుడుతూనే ఉంది. వెల్లురవ్వలు కప్పుడుతూనే ఉన్నాయి. ప్రకృతంతా చిక్కబడుతున్న చీకటి. అయినా ప్రజలంతా వాళ్ళు వెలిగించుకున్న దీపాల కాంతుల్లో కేరింతలు కొడ్తున్నారు. బయటి చీకటి వాళ్ళను భయపెట్టటంలేదు. వాళ్ళకు వాళ్ళు వెల్గించుకున్న కాంతి జలపాతాలున్నాయి. పైన ''గగన సౌధాంగణమున దేవతాస్త్రీలు తీర్చిన'' దీప కాంతులు వాళ్ళ శిరస్సులపై దూకుతున్నాయి.

అందుకే చీకటి అంటే వాళ్ళకు భయంలేదు.

వాళ్ళకు రాత్రి ఉంది.

నక్షత్రాల నయనకాంతుల రాగమాలికలతో తృప్తి చెందుతున్నారు.

ఉదయం ఎలాగూ వాళ్ళ తలుపు తడుతుంది.

అది సూర్యుణ్ణే వాళ్ళకు కానుకగా ఇస్తుంది. కాంతిసంపదలను వాళ్ళ ముంగిళ్ళలో కుమ్మరిస్తుంది. అందుకే చీకటన్నా వాళ్ళకు భయం లేదు.

తాతయ్య తనువు చాలించారని విన్నాను. చాలా బాధాకరమైన వార్త. అయినా భరించాలి. తప్పదు కనుక. మరణం జీవననాటక భరతవాక్యం కనుక. పడగలెత్తే ముళ్ళ మధ్య అడుగులు వేయటమే జీవితం. పాతబంధాలు పోతాయి. కొత్తబంధాలు వస్తాయి. ఇది సృష్టి లక్షణం. దీన్ని అర్థం చేసుకోవాలి. అంగీకరించాలి. ఆనందించాలి.

*ఆకులు రాలిపోతేనేమి?*
*చిగురుటాకులు పుట్టవా?*
*నీళ్ళు ఇగిరి పోతేనేమి?*
*నీలి మబ్బులు గట్టికట్టవా?*

-- సి. నారాయణరెడ్డి

దేన్ని గురించీ బాధపడకూడదు. జీవనాటకంలో జరిగే సంఘటనలన్నింటినీ ఆనందంగా ఒక ప్రేక్షకునిలా అనుభవిస్తూ పోవాలి. ఇలాటి అనుభూతి జీవితంలో ఎపుడో ఒకసారి రావాలి. అప్పుడే ఆనందం తాండవిస్తుంది. హర్షం వర్షిస్తుంది.

మీ ఉత్తరం అందంగా, సంక్షిప్తంగా, చాలా బాగుంది. ఉత్తరం రాసేలోగా అలసిన శరీరం, మనస్సును ఆవరించిన సోమరితనం అడ్డువచ్చాయి. ఈలోగా మీరు **India** వస్తున్నట్లు వార్త వచ్చింది. మాతృమందిరంలో మ్రోగబోయే జేగంట - గురించిన వార్త మనస్సును ఇంకా ఆహ్లాదపరచింది. మీ ఆరోగ్యం మీరు చెప్పినట్లు వినటం లేదని 'అమ్మ' నుంచి వార్త. దేన్ని గురించి దిగులు పడకండి. గతం గూర్చిన బాధ, భవిష్యత్తుపైని భయం, వర్తమానంలోని ఆందోళనలను - అన్నింటినీ పక్కకు నెట్టి నవ్వుతూ, నవ్విస్తూ ఉండండి.

భూత, వర్తమాన, భవిష్యత్ కాలాలు - భగవంతుని కనుసన్నల్లో మెలిగే 'బానిసలు'. వాటి గురించి ఏ మాత్రం భయపడకండి. మంచి ఆహారం తీసుకుంటూ, సరియైన మందులు వాడుతూ, ఆరోగ్యం శ్రద్ధతో, జాగ్రత్తగా చూసుకుంటూ విశ్రాంతి తీసుకోండి. మంచి పుస్తకాలు చదువుకుంటూ మనస్సును ప్రశాంతంగా ఉంచుకోండి. అమ్మ, రాము అన్నయ్య - మీకు కావలసినవన్నీ ఎలాగూ సమకూర్చుతూ ఉంటారు. **Whenever the burden becomes unbearable, the omnipotent hand comes to our rescue. For heaven's sake don't have any doubt about it.**

మాతృత్వపు మధురిమల్లో తేలుతూ సంతోషంగా ఉండండి. శిశువుని గూర్చి జాషువ గారు అంటారు :

*తల్లిదండ్రుల తనూవల్లరీ ద్వయికి*
*వన్నియ బెట్టు తొమ్మిదినెలలపంట.*

మీ బాబు చిరునవ్వుల పసిడి కాంతుల్లో మీరు పులకరించాలి. చిదిమితే తేనె చినుకులు రాల్చే లేత బుగ్గలతో, అమృత జల్లులు చిలకరించే బోసి నవ్వులతో -బాబు తప్పటడుగులు వేస్తూ అందర్నీ ఆనందపర్చాలి. ఆ ఆనందం మీ జీవనప్రాంగణంలో మాతృత్వపు దీపపంక్తుల్ని దిద్ది తీర్చాలి. ఓ కవి అన్నట్లు :

*కారు చీకట్లు చరచర పారి పోవ*
*ఇంట బయటను దివ్వెల పంట పండె;*

తళుకు లొలుకు నక్షత్ర మండలముతోడ
ఆకసము నేల పయి దిగినట్లు తోచె.

మన అందరి జీవితాల్లో చీకట్లను ప్రత్యూషకాంతులు తరుముతాయి. నవ వసంతం మన సొంతమవుతుంది. ఆర్ద్రమానవపులకితాంతరానందాశ్రువాహినీ భరితుల మవుతాము, రసాప్లావితసుధామధురభావతరంగాలు మన హృదయాలను నింపుతాయి. విషాదనరకసంహారం చూస్తాము. సంతోష సత్యాకృష్ణులను దర్శిస్తాము. ఆనందదీపావళీదీపకాంతుల కరస్పర్శలో పరవశిస్తాము.

మీ కమ్మని కలలపంటలు పండుతాయి.

మాతృమందిరమ్ములో మరిన్ని జేగంటలు మ్రోగుతాయి.

అవునూ రష్యా విశేషాలేమిటి? - అక్కడ అంతా బాగున్నారనుకుంటాము. అందరికీ దీపావళి శుభాకాంక్షలు అందజేయగలరు. అమ్మకు నమస్సులు. రాము, మరియు మిగతా అందరికీ శుభాకాంక్షలు. మీకు, చెల్లాయి మంజులకు ప్రేమాశీస్సులు + శుభాకాంక్షలు.

ఇంకేం రాయాలి! భావాలను మోసే మనసు అలసిపోతూంది.

యాంత్రికజీవనతాంత్రికశక్తులకు మనసు లొంగుతూంది.

ప్రొద్దున్నే స్నానమాడి సరస్సునంతా స్మృతులపరిమళభరితం చేసే తామర పువ్వులా మీ భావిజీవితం వికసించాలని కోరుతూ, చెల్లాయి రాజశ్రీ మమతల శాద్వలాల అమలిన హాయిలో ఇలాగే ఎల్లవేళలా పరుగులెత్తాలని కాంక్షిస్తూ.....

దృష్టి కందని సృష్టి ఉందేమో?
సృష్టి కందని దృష్టి ఉందేమో;

-- సి. నారాయణరెడ్డి

ప్రేమాశీస్సులతో,
అన్నయ్య
శ్రీరామ్

# 61

18.11.1995,
నిజామాబాదు.

పూజ్యశ్రీ
శివరామకృష్ణ గారికి ...
ప్రణామాలతో ...

మీతో ఆనందంగా గడిపిన ఆ రెండు, మూడు రోజుల విరజాజుల పరిమళం ఇంకా మనసును వీడలేదు. మీ ఇంటిలో మీ మనో ప్రాంగణంలో మీ భావాల వట వృక్షచ్ఛాయలో ఆధ్యాత్మిక మధురానుభూతులు స్మృతిపథాన్ని వెంటాడుతూ ఉత్తేజపరుస్తూనే ఉన్నాయి.

ఆ 'ఎరుక' కోసం
ఏ ఎరువునీ అరువు
తెచ్చు కోక్కర్లే
అన్ని ఎరువులూ
అంతరంగంలో అమిరే ఉన్నాయ్.

అపరాధాల్లో, అవరోధాల్లో
ఆత్మోన్నతిని ఆవిష్కరించటమే
అంతరంగ జీవితానికి
రంగప్రవేశం.

అంతా మంచే జరగాలని
అనుకోవటం అవివేకం;
జరిగిన దంతా మంచిగా
మలచటం మనః పరిపాకం.

... ఎంత బాగా రాశారు.... ఆ 'ఎరుపు'ల బరువులు మోస్తూ, అంతరంగ 'రంగ ప్రవేశా'నికి అవసరమయ్యే 'మనః పరిపాకా'న్ని సమకూర్చుకుంటూ అలా అనిర్వచనీయ ఆధ్యాత్మిక మానస సరోవరంలో రాజహంసల్లా కేరింతలు కొడ్తూ కాలాన్ని మరచి పోవడం మీరన్నట్లు ఏదో 'మహా శక్తి' వల్లే జరిగి ఉండాలి. ఆ 'మహా శక్తి' ప్రఫుల్లమైన శరత్పూర్ణిమ లాంటి మీ ప్రేమ తప్ప ఇంకేమీ కాదేమో!

మిత్రులంతా కూడా ఎంతగానో సంతసించారు. నయాగరా జలపాతం లాంటి మీ హాస్యపు తుంపరలో తండోపతండాలుగా ఎన్ని ఆధ్యాత్మిక ఆణిముత్యాలు రాలిపడ్డాయి?! మేమంతా మీకెలా కృతజ్ఞత తెలియజేయాలో తెలియటం లేదు. అలాంటి మరొక అవకాశంకై ఎదురుచూస్తున్నాము.

మీరు రఘురామ్‌కు రాసిన ఉత్తరం photo కాపీని పంపారు. సుదీర్ఘమైన లేఖ అందమైన కావ్యంలా సాగింది. చాలా బాగా రాసారు. ఎంతో అందమైన, అమూల్యమైన వాక్యాలు పల్కరిస్తాయి. మనసుపై వేదాంత శారద చంద్రికలను చిల్కరిస్తాయి. నాకు అర్హత లేకపోయినా అపార కారుణ్యంతో మీ ప్రేమనంతా నింపి పొగడ్తలను నాపై కురిపించారు. నేనేమిటి? నేను సాధించిన దేమిటి? ఒక్క అనర్ఘ రత్నంలాంటి మీ ప్రేమ తప్ప! వేణువుగా మారాలని ఒళ్ళంతా గాయాలు చేసుకుని వైద్యుడి చుట్టూ తిరిగే వెదురు ముక్కను. మీ ఎదలోంచి ఎదిగిన బోధల బోధి వృక్షాన్నెక్కి, లంఘించి ఏనుగు కుంభస్థలాన్ని చీల్చే కుపిత సింహకిశోరం లాంటి 'మాయా' వ్యాఘ్రపు పంజా నుండి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నాను.

మీ 'అంతరంగాలు' చదివి మిత్రులంతా ఎంతో ఆనందాన్ని, ఉత్తేజాన్ని పొందారు. చాలా మంది photo కాపీ చేయించుకున్నారు. మీరు రఘురామ్‌కు రాసిన ఉత్తరంలో ప్రదర్శించిన మీ రచనా శైలికి చాలా మంది ఆశ్చర్య పడ్డారు. ఎన్ని సార్లు చదివినా చదివాలనిపించే అందమైన 'కథ'లా రాసారు. మీ దగ్గరకొచ్చినపుడు మీరు నాకు రాసిన 'అసంపూర్ణ' ఉత్తరాన్ని చదివాను. అది కూడా చాలా బాగుంది. దాన్ని, మీకు వీలైనపుడు పూర్తి చేసి పంపిస్తే నాకెంతో ఉపయోగకరంగా ఉంటుందని భావన. మీకు సమయం అనుకూలించినపుడే పంపించగలరు.

మేడమ్‌గారు బావున్నారనుకుంటాను. వారి ఆరోగ్యం బావుందనుకుంటాను. నమస్సులు తెల్పగలరు. బాబు కూడా బాగా చదువుతున్నాడనుకుంటాను. ఆ మధ్య రఘురామ్, శారద phoneలో మాట్లాడారు. బావున్నారు.

అనంతంగా సాగే ఈ అమృత కాలవాహినిలో అక్షయ పాత్రలాంటి మీ ప్రేమకు పాత్రుడిని కావటం ఎంతో ఆనందంగా ఉంది. మిమ్మల్ని చూడటం, మీ మాటలు వినటం, మీ ఆత్మీయతను అనుభవించటం, మీ జ్ఞానరత్నాకరంలో మునగటం - ఇవన్నీ ఎంతో అద్భుతమైన అనుభూతులు. అలాటి అవకాశాన్ని కలిగించినందుకు మీకు మరొక్క మారు కృతజ్ఞతలు తెలుపుకుంటూ ...

ప్రణామాలతో
మీ
శ్రీరామ్

# 62

11.2.1996,
నిజామాబాదు.

చెల్లాయి

రాజరాజేశ్వరీ దేవికి ...

చిరమంగళ శివరాత్రి శుభాకాంక్షలతో ...

ఏమ్మా ఎలా ఉన్నారు? మీ ఉత్తర విహంగం మమతల శ్రీగంధాన్ని చిలుకుతూ వాలింది. ఉత్తరం చాలా బాగా రాశారు. పాప శ్రీవాణికి దెబ్బతగిలినట్లు రాశారు. ఇపుడు బాగుందనుకుంటాను. పాపకు ముద్దులు తెల్పగలరు. పాపలు పరమాత్మ వెల్గించిన దీపాలు. అన్నీ ఆయనే చూసుకుంటాడని మనం కూడా పసిపాపలాగా ఆయన దగ్గరికి పరుగెత్తగలగాలేకాని, మనకొరకు ఆయన చేయలేనిపని అంటూలేదు. ఆత్మీయుల కోపంకూడా మనల్ని అనుబంధాల రంగుల వలలో అందంగా ముడివేసి ఆనంద 'తీరాల'కు చేరుస్తుంది. మనపైన భగవంతుడికి కలిగే కోపం కూడా అలాగే ఉంటుంది. దానివల్ల మేలు జరుగుతుందే కాని, హాని ఎప్పుడూ జరగదు. ఆయన అందరికంటే ఆప్తుడు కదా! అంటే పరమాత్మ (పరమ ఆప్తుడు) అంటారు. మనం నిగ్రహంతో చూడగల్గితే ఆయన ఆగ్రహ విగ్రహం వెన్క అనుగ్రహం దాగి ఉంటుంది. కాబట్టి మన వెన్క ఆయన అభయ హస్తం ఉందని గట్టిగా నమ్మిన వాళ్ళు వెన్నెముక విరిగినా బాధ, భయం దగ్గరికి రానివ్వ కూడదు. అలాంటి వ్యక్తులు మూర్తీభవించిన నడిచే నవ్వులు (walking smiles)గా ఉంటూ అన్ని దృశ్య పదార్థాల వెన్క ఉండే అదృశ్య పరమాత్మను పరికిస్తూ ఉంటారు. మీ ఉత్తరాలలో ఇలాంటి మానసిక పరిపక్వత తొంగిచూస్తూ ఉంటుంది. మీ ఉత్తరాలలోని అనురాగం, ఆత్మీయత, మమత, తీగలుగా సాగి మనస్సును చుట్టేసి పండువెన్నెల పరిమళాలను చిలికిస్తూ ఉంటాయి.

అమ్మ మిమ్మల్ని చూడాలనుకుంటున్నట్లు రాశారు. అదే అమ్మ మనసు.

ఆమెకు మనల్ని ఎపుడూ చూడాలనే ఉంటుంది. మనం బొమ్మలతో ఆడుకుంటూ అమ్మను మరుస్తామేమోకాని, ఆమె మాత్రం అన్నీ మరచి తన పాపల్నే చూస్తూ ఉంటుంది. అమ్మ ఆరోగ్యం గూర్చి కూడా feel చేయకండి. అన్నీ, ఆయనకువదలి జీవన నాటకాన్ని ప్రేక్షకుడిలా తిలకిస్తూ ఉండండి. నా Ph.D. work నత్తనడకలా సాగుతూంది. చాలా త్వరలో చేయాలి. నా సమయపు వెన్నెలను ఇతర పనులు చెకోర పక్షుల్లా తింటున్నాయి. అందుకే నా పరిశోధన అందంగా అపశృతులు పల్కుతూంది. నా సమయాన్ని పంచుకునే అందరూ సహకరిస్తే - సమయానికి ఆ పనిపూర్తి అవుతుంది.

ఏమ్మా ఇంకేమిటి చెప్పండి? మీ అన్నయ్యలో ఏమి చూసి అంతటి అమూల్య అనురాగాన్ని అందిస్తున్నారు. మీ అందరు పంచే ప్రేమాభిమానాల ధనరాసులు తప్ప - నా దగ్గర ఏ అమూల్యమైన వస్తువూ లేదు. చెప్పుకో తగ్గ మేధస్సూ లేదు. గర్వించతగ్గ మానసిక, ఆధ్యాత్మిక దార్ఢ్యతాలేదు. శరీరంలో సత్తువా అంతంతమాత్రంగానే ఉంది. నేను సాధించిందీ, సాధించవలసిందీ కూడా ఏమీలేదు. జీవన దుర్గమ పర్వతపంక్తుల మధ్య శరీరాన్ని నడిపిస్తూ, అంతర్గతంగా ఎక్కడో హృదయకుహరంలో ఒంటరిగా కూర్చుని పరమాత్మ చరణారవిందాల ముందు బాష్పబిందువులను పూజా పుష్పాలుగా రాలుస్తూ ఉంటాను. ప్రేమరసామృతమూర్తి పరమాత్మ చిరుపెదాల రాలే నవ్వుల చిరుజల్లుకై జలదరిస్తున్న ఒంటితో, కలవరిస్తున్న మనస్సుతో ఎదురుచూస్తూ ఉంటాను. నా జీవనానందమైన ఆయనకు వందనం చేస్తూ ఉంటాను. భగవంతుడి ప్రేమను భగవంతుడి మేధస్సును మనస్సు తలచుకుంటూ మూర్ఛపోతూ ఉంటుంది. ఆయన మనకొరకు చేసినవి ఎన్ని? చేస్తున్నవి ఎన్ని? చేయబోయేవి ఎన్ని? ఇంతమంది అవసరాలను అంత ప్రేమతో, అడక్కుండానే తీరుస్తూ ఉంటాడు.

> నడి ఎండలో చేతులు చాచి
> నాట్యం చేసే కొబ్బరి చెట్టుకి
> తన ఎత్తునుంచి పడే 'పాప'ను కాపాడటానికి
> పిమదిక్ష చొక్కాల్లల్లడం ఎవరునేర్పారు?
>
> -- చలం (సుధ)

అదీ భగవంతుడి ప్రేమ. కాని అంతగా ప్రేమించే అమ్మ ప్రక్కన ఉన్నాకూడా పసిపాప ఏడుస్తూనే ఉంటుంది. మనం కూడా అంతేనేమో! నిరంతరం

నిలకడలేకుండా పరిభ్రమించే ఈ సంసార ధారుణీ చక్రంపై నిలబడి, యాంత్రిక జీవనధూళితో మబ్బుగ్రమ్మిన కళ్లతో చూస్తే ఆయన ప్రేమ కన్పడుతుందా? అర్థమవుతుందా? సుఖదుఃఖాల ద్వైత డోలికల్లో ఊగే మనస్సుకు అద్వైతమూర్తి అద్వితీయ ప్రతిభ అవగతమవుతుందా? ఈ ఆధునాతన మానవుడికి ఎన్నో పనులు. ఏది వదులుకోవాలో ఏది పట్టుకోవాలో తెలియదు. పాప శ్రీవాణి tiffin box పట్టుకోవటానికి ప్రయత్నిస్తూ పడిపోయిందని రాశారు. అలాగే మనం కూడా అవసరంలేని విషయాలను వెంటాడుతూ, 'మాయా మారీచు'ని వేటలో సీతలా మోసపోతూ ఒళ్లంతా గాయాలు చేసుకుంటాము. అందుకే ఓ కవిగారు జీవితాన్ని గురించి - *''ఎంతగా నడచినన్ అంతమ్ము కాన రాని వ్యధల పథంబు ఈ బ్రతుకు బాట''* అంటారు.

నాకు Mayలో సమయం problem చాలా ఎక్కువగానే ఉంటుంది. నా Ph.D. -- library work Hyderabadలో ఉంది. మా Ph.D. 'Guide' Prof. Sivaramkrishna గారితో కొద్ది రోజులు కూర్చుని discuss చేయాలి. అలాగే Tirupatiలో ఒక పెళ్లికెళ్లాలి. మా native placeలో అమ్మగారి దగ్గరికి వెళ్లాలి. అలాగే 'Letters' publish చేసే work కూడా complete చేయాలి. ఇంకా చాలా important works ఉన్నాయి. నాకు holidays May ఆఖరిదాకా మాత్రమే ఉన్నాయి. అయినా ఎలాగో వీలుచూసుకుని రావటానికి ప్రయత్నిస్తాను. బహుశః May sixth నుండి May పదకొండవ తేదీలోగా ఎపుడైనా రావచ్చు. అందువల్ల May sixth నుండి May eleventh వరకు బొబ్బిలిలో మీరు ఉండటానికి ప్రయత్నించండి. ఆ రోజుల్లో ఎపుడు కచ్చితంగా వచ్చేది నేను ఒకటి లేదా రెండు రోజులు ముందు Phone చేసి మీకు వివరాలు ఇస్తాను.

మీ భర్తగారు రంగారావుగారు కులాసా అనుకుంటాను. మళ్లీ మళ్లీ శుభాకాంక్షలు తెల్పగలరు. అలాగే పిల్లలకు ప్రేమాశీస్సులు అందజేయగలరు. పాప శ్రీవాణికి ధైర్యంగా, ఆనందంగా ఉండమని చెప్పగలరు. మీ అత్తమ్మగారు కూడా బాగున్నారనుకుంటాను. వారికి కూడా శుభాకాంక్షలు అందచేయగలరు. అలాగే రాజమహల్ లోని అందరికీ జ్ఞాపకం చేయగలరు.

ఏమ్మా! ఎలా ఉన్నారు? మీ ఆరోగ్యం ఎలా ఉంది? మానసికంగా శారీరకంగా బాగున్నారనుకుంటాను. హృదయ పాత్ర నిండా భగవంతుడిపై నిండైన ప్రేమను నింపుకున్నపుడు మనస్సు, శరీరం అన్నీ ఆరోగ్యంగానే ఉంటాయి. అన్ని మానసిక

శారీరక బలహీనతల్నీ ఆయనపైన ప్రేమ సమూలంగా కడిగివేస్తుంది. ఒక్క పరమాత్ముని పవిత్ర ప్రేమ తప్ప ఈ ధరిత్రిపై వాంఛించ తగ్గ వస్తువేదీ లేదు. ఒక్క అదొక్కటి లేకపోతే ఏమున్నా ఎన్ని ఉన్నా తృప్తి ఉండదు. ఒక్క ఆ 'ప్రేమ' ఉంటే మిగతావన్నీ వాటంతట అవే వస్తాయి. అందుకే మనం భగవంతుడిని ప్రార్థించేటపుడు ఆయన 'ప్రేమ'ను తప్ప ఇంకేమీ కోరనవసరం లేదు.

ఈ సందర్భంగా ఒక కథ జ్ఞాపకం వస్తూంది. ఒకసారి రాజుగారు వేటకెళ్లినపుడు బందిపోటు దొంగల బారినపడతారు. అపుడు ఆ వైపువెళ్తున్న ఐదుగురు యువకులు రాజుగారిని రక్షిస్తారు. అప్పుడు రాజుగారు, కృతజ్ఞతగా వారికి బహుమతులను ఇచ్చేందుకు, వారిని తన రాజాస్థానానికి రమ్మంటారు. ఆ యువకులు అలాగే వెళ్తారు. అందులో మొదటి యువకుడిని తనకు ఏమి కావాలో కోరుకొమ్మంటారు. ఇతడు ''నాకేమీవద్దు, మా ఇల్లు పడిపోయింది. ఉండటానికి వీలుగా లేదు. అందుకని ఒక ఇల్లు కట్టించి ఇస్తే చాలు'' అంటాడు. రాజుగారు అలాగేనంటారు. ఇక రెండవ యువకుడు ''నాకు ఇల్లు అవసరంలేదండి. మా ఇంటి ముందు నుండి ఊళ్లోకి వెళ్లే రోడ్డు వేయిస్తే అందరికీ అనుకూలంగా ఉంటుంది'' అంటాడు. రాజుగారు అలాగే అతని కోరికను తీరుస్తానంటారు. ఇక మూడవ వ్యక్తి ''నాకు ఇంటి సమస్య కాని, రోడ్డు సమస్యకాని లేదు. నాకు ఉద్యోగం లేదు. అందుకు ఏదైనా మంచి ఉద్యోగం ఇప్పించ''మంటాడు. రాజుగారు అతని కోరికను నెరవేరుస్తానంటారు. ఇక నాల్గవ వ్యక్తి -- ''నాకు ఇల్లు, రోడ్డు, ఉద్యోగం అవసరంలేదు. ఇవన్నీ ఉన్నాయి. కాని నాకు ఉద్యోగంవల్ల లభించే డబ్బు సరిపోవటం లేదు. అందుకని నాకు ధనం కావాలి'' అంటాడు. రాజుగారు ''అలాగే ఇస్తాను'' అంటారు. ఇక చివరి వ్యక్తి ఇలాంటి కోరికలు ఏమీ కోరక ఒక చిత్రమైన కోరిక కోరుతాడు. ''నాకు కూడా ఇల్లు, రోడ్డు, ఉద్యోగం, డబ్బు ఏమీలేవు. కాని నాకు ఇవేమీవద్దు. మీరు ఒక్కసారి ఈ పేదవాడి ఇంటికి వచ్చి ప్రేమతో భోజనం చేసి వెళ్తేచాలు నాకు మీ ప్రేమతప్ప ఇంకేమీ వద్దు'' అంటాడు. ఈ విచిత్రమైన కోరికను చూచి, అతని మిగతా స్నేహితులు మరియు సభలోని వాళ్లు కూడా ఆశ్చర్యపోతారు. వీళ్లంతా అతని అజ్ఞానానికి నవ్వుకుంటారు. ఇంకొంతమంది ఆ యువకునికి ''ఇది భగవంతుడిచ్చిన అవకాశం. ఇలాంటి అవకాశం రాదు. నీ problems తీర్చటానికి ఏదైనా విలువైనది కోరుకో'' అంటూ సలహా ఇస్తారు. కాని అతడు ఏమాత్రం ఒప్పుకోడు. రాజుగారు అతనికోరికను వచ్చే నెలలో తీరుస్తానంటారు.

ఆ రోజు దగ్గర పడగానే రాజుగారి రథం వెళ్లేందుకు వీలుగా ఆ వ్యక్తి ఇంటివరకు క్రొత్త రోడ్డును నిర్మిస్తారు. మహారాజువస్తే సౌకర్యంగా, ఏమాత్రం ఇబ్బందిలేకుండా, ఉండటానికిగాను ఆ యువకుని ఇంటిని అధునాతనంగా నిర్మించి, ఇంట్లో furnitureతో సహా అన్నీ అమర్చుతారు. రాజుగారు వస్తే మంచి భోజనం తయారుచేయటానికి, ఇంకా ఇతర అవసరాలకు, కావలసినంత ధనాన్ని అందజేస్తారు. అలాగే రాజుగారు సందర్శించే వ్యక్తి, అతిసామాన్యుడు కాకూడదు. ఆయన హోదాకు సరిపడే ఉద్యోగం చేసే వాడుగా ఉండాలి. అందుకని ఆ యువకునికి రాజాస్థానంలో పెద్ద ఉద్యోగం ఇస్తారు. ఇపుడు రాజుగారు -- అతని ఇంట్లో భోజనం ప్రేమతో చేయటానికి బయలుదేరతారు. ఒక్క రాజుగారి ప్రేమను వాంఛించినందుకు అడక్కుండానే మిగతా నలుగురికి లభించినవన్నీ మరియు రాజుగారి ప్రేమ లభించాయి. ఆ విధంగానే భగవంతుడి ప్రేమను మాత్రం నిండుగా వాంఛించే వ్యక్తికి అన్నీ, అడక్కుండానే, ఆయన సమకూరుస్తాడు.

కాబట్టి మీరు కూడా ఒక్క పరమాత్మ పవిత్ర ప్రేమను పొందుతే చాలు. ప్రపంచంలో అన్నీ లభించినట్లే. ఉత్తరాల్లో కూడా మీ మనస్సులో అంతర్యామి పైన నిండుగోదారిలా ప్రవహించే అంతులేని ప్రేమ కన్పడుతూంది. ''భగవంతుడి పేరు మదిలో మెదలగానే ఆనందబాష్పాలు రాల్చగలిగే మానసిక పరిపక్వత ఉన్న వ్యక్తికి ఏ ఇతర మతాచారాలు, నిబంధనలు, నిష్ఠలు, rituals అవసరంలేదు'' అని అంటారు రామకృష్ణ పరమహంస. మీలో అలాంటి ప్రేమ కన్పడుతూంది. కాబట్టి మీరు దేనికీ విచారించనక్కరలేదు. ఒక్క ఆయన్ను మనసులో నిలుపుకుంటే సేవకునిలా అన్ని పనులు చేసిపెడతాడు. ఆయన కరుణామృత ధారలో కరిగే వ్యక్తికి కలిగే సమస్య ఏదీ ఉండదు. ఆయన కారుణ్య స్రవంతిలో అన్ని కష్టాలూ కరిగిపోతాయి. నవ్వుల హరివిల్లులు ఆహ్వానం పల్కుతాయి.

మీ ఉత్తరాలను బట్టి, మీ అన్నయ్యగారు రంగారావుగారి మాటలను బట్టి - మీ భర్తగారు రంగారావుగారు కూడా హృదయం నిండా 'దయ'ను, నిస్స్వార్థాన్ని, మంచితనాన్ని నింపుకున్న వ్యక్తి అని అన్పిస్తూంది. వారికి కూడా -- ఆనందంగా, నిర్భయంగా -- జీవన దిగంతాలవైపుసాగమని చెప్పగలరు. వారికి మళ్లీ మళ్లీ శుభాకాంక్షలు తెల్పగలరు.

ఏమ్మా! ఇక మెల్లగా ఉత్తరం ముగించనా? మీకు ఉత్తరం రాసి చాలా రోజులవుతూంది కాబట్టి మీరు కూడా కాస్త అలిగినట్లు రాశారు కాబట్టి - కాస్త

పెద్ద ఉత్తరం రాశాను. కాలం కరిగిపోతూంది. బాధ్యతలు బరువుగా హృదయంపై వాలుతున్నాయి. ఆయన కారుణ్య వస్త్రాన్ని మనస్సుకు తొడుక్కున్న వ్యక్తిని, ఆయన ప్రేమ పట్టుశాలువను కప్పుకున్న వ్యక్తిని కంటిపాపను కనురెప్ప కాపాడినట్లు కాపాడుతూ ఉంటాడు. అందుకని ఎలాంటి దిగులూలేకుండ, జీవన రహదారిలో ఒడిదుడుకులు గురించి విచారపడకుండా నవ్వుతూ అందర్నీ నవ్విస్తూ సాగండి. పూసిన తంగేడు పూవులా మీ జీవితం ముస్తాబవుతుంది. వసంత సోయగాలు మీ జీవన ద్వారాన్ని మీటుతాయి. మీ మనోవృక్షం ఆకుపచ్చని పీతాంబరాలు కట్టుకున్న ముత్తైదువుల్లా ప్రకాశిస్తుంది. అందరికీ మరొక్కసారి శివరాత్రి శుభాకాంక్షలు.

ఏమ్మా ఇక ఉండనామరి!

ఎపుడూ మీ మమతల బంగారు నీడల్లో అడుగులు వేయాలని ఆకాంక్షిస్తూ

మీ
అన్నయ్య
శ్రీరామ్

# 63

3.7.1996,
నిజామాబాదు.

ఆత్మీయులు
శాంతాదేవి గారికి ...
చిరమంగళ శుభాకాంక్షలతో ...

మీరు రాసిన ఉత్తరాలన్నీ చేరాయి. భరత్ రాసిన ఉత్తరాలు కూడా చేరాయి. డాక్టరు గారు, మీరు బావున్నారనుకుంటాను.

ఏమిటి విశేషాలు చెప్పండి? ఎలా ఉంది జీవితం? ఎటుచూసినా అపార్థాలు, అపజయాలు, ఏదో అంతుబట్టని ఆవేదన మనల్ని చుట్టుముట్టినట్లు అన్పిస్తుంది కదూ! మీకూ, నాకూ ఒకటే తేడా! ఇవన్నీ మీకు అపుడపుడు ఉంటాయి. నాకు ఎప్పుడూ ఉంటాయి. ఇది లేనిదే జీవితం ఉండదు. ఇవి ఉన్నాయి కదా అని జీవించటం మానకూడదు. ప్రతి అనర్థాన్ని 'అవకాశం'గా మార్చుకుంటూ సాగాలి. **Heroism** అంటే అదే. ప్రతి క్షణం జీవితం నిస్సారంగా అన్పించినా, మన జ్ఞానంతో దాన్ని సారవంతం చేసుకుంటూ వెళ్ళాలే గాని, జీవిత క్షేత్రాన్ని వదల కూడదు. మన జీవితం భగవంతుడి కాన్క. దానిని నిండుగా జీవించటం మన విధి.

నిజానికి భగవంతుడు 'సమస్య'లోనే ఎక్కువగా లభిస్తాడు, కాని మనం గుర్తుపట్టలేనట్లుగా ఉంటాడు. 'పరిష్కారం'లో ఆయన తక్కువగా లభిస్తాడు. కాని గుర్తు పట్టే విధంగా ఉంటాడు. అందుకే అతన్ని పరిష్కారంలో (solution) - తక్కువగా ఉన్నా feel కాగలము. సమస్య (problem)లో ఎక్కువగా ఉన్నా feel కాలేము. కాని జ్ఞాని 'ఆయన్ను' రెంటిలోనూ feel కాగలడు. చిన్న పాపకు - ఒక మామిడి పళ్ళకుప్పను, వందరూపాయల నోటును ముందుంచి, ఏది

కావాలో తీసుకోమంటే - పళ్ల కుప్పనే ఎన్నుకుంటుంది. అదే కాస్త తెలివి ఉన్న వ్యక్తి - సంతోషంగా వంద రూపాయల నోటు తీసుకుని వెళ్తాడు. పాప వందరూపాయల్లో, గుర్తుపట్టలేనట్లుండే - ఎన్నో కుప్పల మామిడి పళ్లను చూడలేదు. గుర్తు పట్టేట్లుండే చిన్న పళ్లకుప్పనే కావాలంటుంది.

అలాగే **problem** లో **unrecognisable** గా ఎక్కువగా (**more**) లభించే దైవాన్ని జ్ఞాని దర్శించగలడు. అందుకే **problem** రాగానే జ్ఞాని సంతోషిస్తాడు, మనం దుఃఖిస్తాము.

కొన్ని సమస్యలు ఎంత తలబాదుకున్నా అర్థం కావు. మార్గమేమీ తోచదు. నిర్వేదం, నిరాశ మనసును ఆవరిస్తాయి. ఇలాంటి పరిస్థితిలో - మనకు లభించే ఒకే ఒక ఉపశమనం - ఏమిటంటే - 'సమస్య - పరిష్కారం' భగవంతుడి అదృశ్య హస్తంలోంచి జన్మించినవే కాబట్టి - బాధ పడవలసిన అవసరం లేదు. 'సమస్య' కూడ మనల్ని అంతగా ప్రేమించే భగవంతుడి సృష్టి కాబట్టి, ఆయన సృష్టిలో ఏదీ అర్థరహితంగా ఉండదు కాబట్టి - ఆయన 'కాఠిన్యం' వెన్కాదాగుండే 'కారుణ్యాన్ని' మనం సందేహించవలసిన పనిలేదు. ఎటొచ్చి - ఆయన తన కారుణ్యాన్ని మనం ఊహించిన పద్ధతిలో వ్యక్త పరచక పోవచ్చు.

ప్రస్తుతం - మీరుండే పరిస్థితికి నేనివ్వగల్గిన సలహా ఒక్కటే! నాకు భగవంతుడి గురించి, ఆయన హృదయపు లోతుపాతుల గురించి అంతగా తెలియదుగాని - నా 39 సంవత్సరాల జీవితంలో నిరంతరం 'ఆయన'కై వేటాడగా - ఆయన గురించి నాకు కచ్చితంగా తెలిసింది ఒక్కటే. ఆయన చేసే పని చూడటానికి ఎంత అర్థరహితంగా, ఎంత క్రూరంగా, కాఠిన్యంగా కన్పించినా - వేచి చూడగల ఓపిక ఉంటే - ఆయన 'కాఠిన్యం' వెన్కాదాగుండే 'కారుణ్యం' మన జీవితాన్ని ఆనంద సింధువుగా మారుస్తుంది. ఈ ఒక్క సత్యం తెలుసుకోవటానికి - నాకు ఇన్ని సంవత్సరాలు పట్టింది. ఒక్కోసారి ఆయన చేసే 'పని' అర్థమవటానికి - ఎన్నో ఏళ్లు వేచిచూడాలి. నా జీవిత పుటల్లోంచి ఒక్క విషయం brief గా చెప్పగలను. ఒక సంఘటన, దేన్నైతే భగవంతుడి క్రూరత్వానికి, అజ్ఞానానికి పరాకాష్ట అని భావించేనో - అది ఆయన యొక్క మేరు శిఖరమంతటి కారుణ్యానికి ప్రతీక అని తెలుసుకోవటానికి నాకు 15 సంవత్సరాలు పట్టింది. ఇంతకన్నా వివరాలు తెల్పలేను. కాబట్టి భగవంతుడి ప్రేమను, మనకు ఎంతగా అర్థం కానప్పటికీ, అనుమానించకూడదు. అందుకే షిరిడీ సాయి దేవాలయాలలో శ్రద్ధ (faith)

సబూరి (patience) అంటూ హిందీలో రాసి ఉంటారు. నమ్మకం - ఓపిక పరస్పరం కరచాలనం చేస్తే గాని పరమాత్మతత్వం అర్థంకాదు.

శిశిరంలో 'తన్ను' నగ్నంగా నిలబెట్టిన
ప్రకృతే -
వసంత పవనస్పర్శతో
హరిత వస్త్రాలను చుట్టి,
పూల పరిమళంతో అలంకరిస్తుందని
ఏ చెట్టుకు మాత్రం తెలుస్తోంది?

నల్లటి కురూపి కోయిల కంఠ స్వరంలో
సుమధుర సంగీత సముద్రం
కాళ్లు ముడుచుకుని నిద్రిస్తుందని,
అది... గళమెత్తేదాకా
మనం మాత్రం కలగన్నామా!?

దైవలీలలు అర్థం చేసుకోటానికి మనమెంతటి వాళ్లం! విధి మన ఎదపై ఏది ఎందుకు విసరుతుందో మనకేం తెలుసు?! రాగబంధాల్లో దుఃఖోద్వేగాలతో భుజాలు రాసుకుంటూ తిరిగే వాళ్లం భుజంగ భూషణుడి గురించి మనకేం తెలుసు!? ప్రకృతిలోని అందమైన దృశ్యాలను దర్శించటానికి ఇచ్చిన కళ్లను.... అపుడపుడు కన్నీటి పొరలతో ఎందుకు కప్పుతాడో - 'మాయ' ముసుగుని ఒళ్లంతా కప్పుకుని ఈ విశ్వంలోని ఒక మూలన కూర్చొని ఉద్వేగపు ఉలి దెబ్బలతో మూలుగుతున్న మనకు 'కన్నయ్య' లీలలు అర్థమవుతాయా!

'ఆయన' లీలలు మనకు అర్థమయినా, కాకపోయినా, ఎందుకు అర్థం కావు అన్న మీమాంసను అటుంచితే - 'నాకు' మాత్రం.... ఇది కేవలం నా వ్యక్తిగత భావన మాత్రమే - ఒక్క విషయం స్పష్టంగా తెలుసు:

మన జీవన కుడ్యాలకు
విధి ఎంత కన్నాలను వేసేది,
కన్నీటి దొంతరలు దూకటానికి కాదు...
'కన్నయ్య' దూరటానికి!

మనమే - మన తలపుల తలుపులు తెరవకుండా ఆయన్ను 'కన్నం' వేసి దూరేట్లు చేశామేమో.

నీటి బుడగలాంటి జీవితం నాది; ధూళి రేణువు లాంటి మేధస్సు నాది; నీల మేఘశ్యాముడి లీలలు ఎలా అవగతం చేసికోగలను! ఏది ఏమైనా.... నన్ను 'ఆయన' ఎంతగా దండించినా... నాకు మాత్రం 'ఆయన'కు దండం పెట్టుకోవాలనే అనిపిస్తోంది. కాని, దూషించ బుద్ధవదు. ఎన్ని అఖండ దుఃఖ సాగరాల్లోకి 'నన్ను' ఆయన విసరివేసినా -

అడక్కుండానే
'అమ్మ' ముద్దుల తియ్యదనాన్ని,
'అమ్మ' మనసు త్యాగాన్ని
ఆమె చేతి అమృత స్పర్శను
ఆమె ఒడి వెచ్చదనాన్ని
రుచి చూపించిన
ఆ 'అనంతుని' ఆత్మీయతను మరువలేను.

తన 'పసి' పెదాల్లోంచి
'పసిడి' రంగులద్దుకుంటూ,
జాలు వారే, - 'నాన్నా' అన్న పిలుపుతో
నా కర్ణరంధ్రాల్లో
'ఓం! కారం' సృష్టించే
'పాప' నిచ్చిన
పరమ దయాళువైన 'పరమాత్మ' కారుణ్యాన్ని
- శంకించటానికి మనసెందుకో ఒప్పుకోవటం లేదు.

ఈ భావనతో 'శంక'ను దూరంగా తరిమి, 'శంకరుడి' దరిచేరి గుండెల నిండా 'శాంతి'ని నింపుకుని, నిజానికి మన సమస్యలు 'ఆయన' సమస్యలని భావిస్తూ, ఈ జీవన చంద్రభాగా తరంగాల పై తన్మయత్వంతో తేలుతూ, కార్తీక చంద్రిక లాంటి 'చంద్రశేఖరుడి' కారుణ్య కాంతిలో కరిగిపోతూ, ఆయన చరణారవిందాలపై రాలిపోతూ, 'కాలం కనుసైగ' కోసం వేచి ఉండటం తప్ప నేనేం చేయగలను?!

నాకు జన్మనిచ్చిన
వ్యక్తికి
నా జీవితాన్ని శాసించే
హక్కులేదని ఎలా అనగలను!?

ఇదీ జీవితం గురించి, నా జీవితం గురించి నాకు తెలిసింది. ఆ పరాత్పరుని అదృశ్యహస్తంలోంచి జారేవి... జీవితంలో ఝంఝామారుతాన్ని సృష్టించే మహోధృత కన్నీటి తుఫానులైనా, ఆహ్లాద సాగరంలోకి జారవిడచే పన్నీటి తుషారతుంపరలైనా అన్నింటిని ప్రేమిస్తూ, అన్నింటికి ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతూ మన జీవన రహదారిపై దరహాస పారిజాత ప్రసూనాలను పరచుకుంటూ, గుండెల్లో పరవళ్లు త్రొక్కే శాంతితో... జీవన దిఙ్మండలం వైపు సాగాలి.

డాక్టరు గారికి, భరత్‌కు, రాజేంద్రగారికి, మీకు శుభాకాంక్షలు. బాబుకు ముద్దులు. గీతికకు ప్రేమాశీస్సులు.

మీ మమతానురాగాలకు,
ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలతో...
శ్రీరామ్

# 64

7.8.1995,
నిజామాబాదు.

గురువులు

పూజ్యశ్రీ శివరామకృష్ణ గారికి ...

రక్షాబంధన శుభాకాంక్షలతో...

ప్రణామాలతో...

*అవును నాకు తెలుసు. హృదయేశ్వరా, ఇదంతా నీ ప్రేమే, ఇంకేమీ కాదు. వెళ్ళ ఆకులపైన చిందులు త్రొక్కే ఈ బంగారు కాంతి, ఆకాశంపైని తేలిపోయే సోమరి మబ్బులు నా నుదుటి మీద తన చల్లని స్పర్శని వదలి పోయే గాలి, ఇదంతా నీ ప్రేమే కాక ఇంకేమీ కాదు.*

-- టాగూర్

నిర్మల గంగాఝరీ ప్రవాహంలాంటి మీ ప్రేమలో తడవ గల్గిన అదృష్టం... కూడా 'ఆయన' ప్రేమే కాక, ఇంకేమీ కాదు. మీ ఉత్తరం తలుపు తెరవగానే తీయని సౌరభమేదో తీగలుగా సాగి మనసును పెనవేసుకున్న ఆనందం.

మీరు పంపిన పేజీలు చదివాను. చా...లా బావున్నాయి. మీ మేధోశార్దూల గర్జనలకు బెదరి, ఆనందాశ్చర్యామృతంలో మునగటం తప్ప, వాటిని కొలవ గలిగే కొలతబద్ద నా దగ్గర లేదు. ఎన్నో ఏళ్ళుగా మీరు బోధించే పాఠాలలో, మీ ఉపన్యాసాలతో, నా భావనాలోకాలవెన్నిటినో పావనం చేసుకున్నాను. మీరు ప్రయోగించే నవరసాల శబ్ద ధనుస్సు - మనసులో ఆనంద సాగరాలను సృష్టిస్తోంది. మీరు భాసర క్షేత్ర సందర్శన సందర్భంగా ఇక్కడకు వచ్చినప్పుడు చాలా ఆనందం పొందినట్లు రాసారు. నిజానికి నేను ఎన్నో ఏళ్ళుగా మీ రాకకై శబరిలా నిరీక్షించాను.

మీరు, మేడమ్‌గారు, మీ మామయ్యగారు... అందరూ కలిసి, మమతల మధురామృతాన్ని పంచుతూ రావటం నన్ను సంతోష తరంగితాంతరంగుణ్ణి చేసింది. ఆనందం అలలై బంగారు కలలై మనసంతా ఆక్రమించింది. మీరు, మేడమ్‌గారు ఎంతో ప్రేమతో వెలిగించిన దీపం దుఃఖాల చీకట్లను దిశాంతాలకు పారద్రోలే మమతల మణిదీపంలా భాసిల్లింది.

నా గురించి ఎన్నో విన్నారని ఎంతో ఆప్యాయతతో రాసారు. మిత్రులంతా వారి వారి కమనీయానురాగ కుంభాకార కటకాల్లోంచి నన్ను చూస్తారు కాబట్టి - వాళ్ళ కళ్ళకు 'పరమాణువు' పర్వతంలా కన్పించవచ్చు. అదంతా వాళ్ళ నయనాల్లోని అనురాగ 'నయాగరా'లా తుంపర సృష్టించే ఇంద్రధనుస్సుల ఇంద్రజాలం తప్ప మరేమీ కాదు. తెలిసో, తెలియకో నేనేదైనా ఆనందం వాళ్ళకు కల్గించి ఉంటే - అది మీ అంతులేని ఆప్యాయత; ఆధ్యాత్మిక వెన్నెల వాన కురిపించే మీ ఉపన్యాసాలు - నా జీవన వక్షస్థలంపై వదలిన చెరగి పోని చరణాల ముద్రల ప్రభావం తప్ప ఇంకేమీ కాదు. చెబితే మీరు నమ్మలేకపోవచ్చు గాని, ఎమ్.ఏ.లో, ఎమ్.ఫిల్.లో మీ విద్యార్థిని అయ్యే అవకాశం కనక నాకు లభించనట్లైతే ఉంటే - జీవన శిథిలాలయంలో పగిలిపోయిన కలల శకలాలను ప్రోగుచేసుకుంటూ ఉండేవాడిని ఆచార్య తిరుమలగారన్నట్లు:

చెట్టు ఎన్ని అడుగులు
పైకెదుగుతూ పోయినా
దాని వేళ్ళు మాత్రం
అది మొలకెత్తిన నేలలోనే!

మీ జాబుతో నా జేబు నిండా నింపుకోవలసిన వాక్యాలు రాశారు. ఆర్ద్రత, ఆపేక్ష, ప్రేమల గురించి రాస్తూ, ఇవి ఎంత అమూల్యమో అంత అపురూప అంశాలు అంటూ అపురూపంగా రాశారు.

ఏమూసే
ఏవత్తీ
వెదకనవసరం లేకుండా
వెలిగే
విస్ఫులింగం - ప్రేమ

- అంటూ 'ప్రేమ' గురించి మీరు రాసిన వాక్యాలు - కవితా సుమగంధ మాధురీ ధారలను జాలువారుస్తూ అద్భుతంగా ఉన్నాయి. నిస్స్వార్థ, వాంఛారహిత, నైర్మల్య ప్రేమ గురించి అంతకన్నా గొప్పగా చెప్పటం అసాధ్యమనిపిస్తూంది. అలాగే ''అనుకోవటం ఒకటి - అనుభూతి వేరొకటి. రెంటికీ సమన్వయమే సాధన'' అంటూ సూత్రీకరించిన వాక్యాలు - ఆధ్యాత్మిక ఆశాలతల్లా ఉన్నాయి. ఉత్తరం చాలా బాగా రాసారు. అంతరంగ జీవితం గురించి కూడా చాలా అమోఘంగా రాసారు. అంతటి విలువైన ఉత్తరాన్ని, విలువైన మీ సమయాన్ని కరిగించి, అంత ప్రేమతో రాసిన మీకు కృతజ్ఞతలు తెల్పటం కష్టంగాను, ఇష్టంగాను ఉంది. కృతజ్ఞత తెల్పటం కూడా మరచిపోయేంత ఆనందం అంతరంగాన్ని ముంచెత్తుతూంది.

మీకు తెలియకుండానే మీరు - మీ మాటల ద్వారానే కాక, మీ ''జీవితం'' ద్వారా కూడా చాలా విషయాలను నాకు బోధించారు. అందుకే మీ దగ్గర కూర్చుంటే బోధివృక్షం క్రింద ధ్యానం చేసుకుంటున్నంత హాయిగా, శాంతిగా ఉంటుంది.

మీ ఉత్తరంలో నాకు సంబంధించిన (నాకు అర్హత లేకున్నా) పొగడ్తల పొగడ పూల పరిమళాన్ని నింపి పంపారు. అందులోనూ మీ ఆశీస్సుల స్వరం రాగరంజితంగా వినబడుతూంది.

ఇక్కడ పిల్లలు, వాళ్ళ అమ్మ... అంతా బావున్నారు. సమయం చూస్తుండగానే అదృశ్యమౌతూంది. పిల్లలు, వాళ్ళ చదువులు, నా కాలేజీ పనులు, ఇంటి పనులు, మిత్రులు, అతిథులు, అనుకోని అతిథుల్లా తలుపు తట్టే అనారోగ్యాలు - ఇవన్నీ నా యాంత్రిక జీవన సామాగ్రి. మంత్ర ముగ్ధమైన యాంత్రిక జీవన జోలపాటలో నిరంతరం తేలుతూ ఉండటం ఇంకా కొనసాగుతూనే ఉంది. నీరజ దళంపై నీటి బొట్టులా జీవించగలిగే కళ ఇంకా పూర్తిగా అబ్బలేదు. అపుడపుడు బ్రతుకు వీణియలోని స్మృతుల తీగలను మీటుతూ మీ గురించిన అనుభూతుల స్మృతులను వింటూ పులకరించిపోతూ జీవిత మృతకాయాన్ని లాగుతూ ఉన్నాను.

అణగారిన ఆశలకు ఊపిరిపోసే మీ ఆదరణ, మృత జీవితాన్ని అమృతమయంగా మార్చే మీ ఆత్మీయత, అజ్ఞానాంధకారాన్ని అంతమొందించే మీ అనంత మేధో ప్రతిభ, అన్నింటికీ పైగా పరవళ్ల త్రొక్కే మీ ప్రేమ - జీవితానికి పరిపూర్ణతను చేకూర్చుతున్నాయి.

మీ ఉపన్యాసాలు వినే అవకాశం లేకుండా దూరంగా ఉంటున్నందుకు - మీ పెదాల్లోంచి రాలే జ్ఞాన ప్రసూనాలను ఏరుకోలేక పోతున్నాననే నిరాశ అపుడపుడు

కలత పెడుతూ ఉంటుంది. క్యాసెట్ల రూపంలో ఉన్న మీ ఉపన్యాసాలు ఏవైనా సరే ఉంటే, అవకాశమున్నపుడు వాటిని copy చేసుకుని తిరిగి ఇచ్చివేస్తాను. అందువల్ల వీలైనంత వరకు వాటిని అందుబాటులో ఉంచగలరని మనవి.

ఇప్పటికే మీ విలువైన సమయపు వెన్నెలలను చకోరపక్షిలా నా ఉత్తరం తినివేస్తూంది. ఇంకేమి రాయమంటారు చెప్పండి! నా గురించి చెప్పటానికేముంది? చెట్టు తన గురించి రైతు కేమి చెప్పగలదు! కాలం గడిచే కొద్దీ - "The end of all achievement is non-achievement" అన్న 'అష్టావక్రగీత' లోని వాక్యాలపై విశ్వాసం గాఢమవుతూ వస్తూంది. అలాగే 'ఆయన చేతిలో మనమంతా ఆటబొమ్మలం' అన్న నమ్మకం పెరుగుతూ, అలా 'ఆయన' చేతిలో ఆటబొమ్మగా ఉండటంలో కూడా 'ఆనందం' పెరుగుతూంది. మరి నా అభిప్రాయాలు సరియైనవో కావో మీరే చెప్పాలి.

మీరు లభించక పూర్వం నా జీవితంలో గురువులంటూ ఎవరు తటస్థపడలేదు. నేను ఆడుకునేపుడు ప్రకృతిని పరిశీలిస్తూ నా మనసు కార్చే కన్నీటిని తుడుచుకునే వాడిని. ఉదాహరణకు నేను మా ఊళ్లో ఉన్నపుడు వేసవిలో దిగుడు బావుల్లో 'ఈత' కొట్టటం అలవాటు. అలా ఊరి బయట ఉండే బావికి వెళ్లేపుడు మార్గ మధ్యంలో ఉండే ఒక పెద్ద మఱ్ఱిచెట్టు క్రింద స్నేహితులతో కలిసి నీడలో సేద తీర్చుకునే వాడిని. ఆ చెట్టుకు చెట్టుమోయలేదేమో అన్నంత పెద్ద శాఖలు ఉండేవి. వాటిని చూస్తూ నా బాధల్ని తలచుకుంటూ ఉండే వాడిని. వాటికి తోడు ఆ శాఖలకు 'ఊత' వ్రేళ్లు చాలా భారంగా వ్రేలాడుతూ ఉండేవి. మొదలే భారంగా ఉండే శాఖలకు తిరిగి ఈ 'ఊత' వ్రేళ్ల భారమేమిటని ఆశ్చర్యపడేవాడిని. బాధలు తగ్గించమని భగవంతుడిని ప్రార్థిస్తే, పెరిగే నా బాధలు గుర్తుకు వచ్చేవి. మళ్లీ ఒక సంవత్సరం తర్వాత తిరిగి వేసవిలో అదే చెట్టు క్రిందకు వచ్చి చూసినపుడు, ఇదివరకు చెట్టు శాఖలకు భారంగా వ్రేలాడే ఊతవ్రేళ్లు, నేలను తాకి, కాండంగా మారి శాఖల భారాన్ని అవి మోస్తూ ఉండటం కన్పించేది. వాటిని చూస్తున్నపుడు - భగవంతుడు కూడా మన - బాధలను ఒక్కోసారి పెంచి తగ్గిస్తాడని అనిపించేది. మన బాధల భారాన్ని పెంచేట్లు కన్పించే విషయాలే కాస్త ఓపికతో ఆగితే - ఆ బాధల బరువును మోసే పరికరాలుగా మారుతాయని నమ్మకం కలిగేది. నిజంగా జీవితంలో చాలాసార్లు అలాగే జరిగేది. ఆ మఱ్ఱి - చెట్టు నేర్పిన పాఠం ఇప్పటికీ నాకు ఉపయోగపడుతూనే ఉంది.

ఈ విషయాలు మీకు రాస్తుంటే - స్కూలు నుంచి రాగానే అమ్మ కొంగును పట్టుకుని ఆమె వెంట వంటింట్లోకి పరుగెత్తుతూ తను - స్కూల్లోని విశేషాలను అమ్మకు చెప్తూ ఆమె పనిని ఆటంక పరిచే - బాబు జ్ఞాపకం వస్తాడు.

మీ ఉత్తర ముఖచంద్రదర్శనంవల్ల కస్తూరి కౌగిలిలో తేలినంత ఆనందం కల్గింది. మీకు మళ్లీ మళ్లీ వేలాది కృతజ్ఞతలు. మేడమ్ గారి ఆరోగ్యం బావుందనుకుంటాను. వారికి నమస్సులు అందజేయగలరు. బాబు కూడా బావున్నాడనుకుంటాను. శుభాకాంక్షలు అందజేయగలరు. రఘురామ్, శారద.... క్షేమమని తలుస్తాను. చెల్లాయి శారద కూడ అపుడపుడు ఫోన్‌లో తన గొంతును విన్పిస్తూ శారదచంద్రికలను మనసుపై చల్లుతూ ఉంటుంది. రఘురామ్ అపుడపుడు ఉత్తరాలు రాస్తారు. మీ 'అనంతపూర్' ప్రయాణం గురించి అడగటం మరిచాను. మీ ప్రయాణమెపుడూ 'అనంతం' (infinity) వైపు; అనంతానికి చిహ్నమైన మమతామయి 'అమ్మ' (Cosmic Mother) వైపు కాబట్టి అన్నీ సవ్యంగానే జరిగి ఉంటాయనుకుంటాను.

ఇప్పటికే క్షమించరానంతగా మీ సమయాన్ని దొంగిలించాను. అందుకని ఉత్తరం ముగించటానికై మీ అనుమతిని కోరుతూ, మీ కన్నులు వర్షించే సుకుమార కారుణ్య ప్రవంతిలో ఎల్లవేళలా కరిగిపోవాలని ఆశిస్తూ, అయాచితంగా మీరు పంచే అంతులేని ప్రేమానురాగ పారిజాత సుమదళాల సౌరభం కల్గించే ఆనందానికి కృతజ్ఞతగా మీ పసిడి పాదాలను మరొక్కసారి శిరస్సువంచి ప్రణమిల్లుతూ, ప్రఫుల్లమైన మీ రూపు ప్రణవ స్వరూపమై నా జీవితాన్నంతా ఆక్రమించాలని భగవంతుడిని ప్రార్థిస్తూ....

ఎల్లవేళలా
మీ స్మృతిపథాలపై
అడుగులు వేయాలని
ఆకాంక్షిస్తూ
మీ
శ్రీరామ్

భగవంతుణ్ణి చక్కగా దర్శించటానికి
ఉపకరించే కుంభాకారకటకమే
కన్నీటి చుక్క!

— శ్రీరామ్

# PART TWO

## Smiling Tears

## హసిత బాష్పాలు

1

ప్రభూ!

ఇంతకాలం
నిగూఢ విశ్వరహస్యాల నిలయమైన
నీ గాఢ పరిష్వంగం వీడి,
భ్రమాజనిత జగతి పర్యంకం చేరి,
పొంగే కోర్కెల కడలి కలకంఠకంఠి కొంగు నీడల్లో
కదలాడుతూ వృథాగా కాలం గడిపాను.

నైరాశ్య భారంతో నాజీవన నాడులు నిర్వీర్యమయ్యాయి.
కనుమూయని మాయామోహిని కబంధ హస్తాల్లో బందీనయ్యాను.
ఆమె కడగంటి చూపుల కలిమి కొలిమిలో కమిలిపోయాను.

నా పూదోటలోని ఒక్క ప్రసూనాన్ని కూడా
వేదనాదాలీనే నీ పాద ద్వయం దగ్గర అర్పించలేదు.
నీ చేతిలో ఊపిరి పోసుకున్న ఈ శరీరం,
ఒక్క ఉచ్ఛ్వాస నిశ్వాసాన్ని కూడా
నీ సేవకై సమర్పించలేదు.

ఇంతలో...

అంచుల దాకా, నీ కరుణామృతం నింపుకొని,
మధు కలశంగా మారవలసిన
నా జీవన మణిముకురం,
మృత్యుశిలను ఢీకొని వేయిముక్కలయింది!
సకలం కోల్పోయాను!!
శకలంగా మిగిలాను!!!

ప్రభూ!

నేనొక అసంపూర్ణ మేఘోమృత పిండాన్ని.
నీ అదృశ్య హస్తంలోంచి నిదురలేచే
ఈ అద్భుత బ్రహ్మాండ భాండం గురించి
నాకేం తెలుసు?!

ఫల శోభిత తరు శాఖల సోయగంతో తాండవించే వృక్షానికి,
జన్మనివ్వటానికి విత్తనం పగులుతూంది.
విరగబూసిన 'పగటి' పరాగ పరిమళ భరిత
ధవళ కాంతుల అందాలను
ద్విగుణీకృతం చేయటానికి,
'రాత్రి' ధరిత్రిపై తన ముసుగును విసరుతూంది.

ఆనందగులాబీల మృదుహృదయ సుమధూళి
వెదజల్లటానికి గుండె పగులుతూంది.
వసంతానికి ఆహ్వానం పల్కటానికి,
తరువులు, తమ గుండె చెరువులు కన్నీటితో నిండుతున్నా,
హరిత పత్రాల వస్త్రాలను వదలి
తమ నగ్న శాఖలను చాచుతాయి.
ఆకాశంలో, కారుమబ్బుల కాంతల కనురెప్పల కాంతుల్లో
హరివిల్లులు ఊగుతాయి.

ఇవన్నీ నాలాంటి వానికి అర్థం కాని నీ లీలలు.
నువ్వే నా నేత్రాలను, అశ్రుజల సరస్సులుగా మారుస్తావు
కాని....
మనస్సులో సొగసైన ఇంద్రధనుస్సుల శోభలను
నింపుతావు.
జీవన కురుక్షేత్రంలో నన్ను క్షతగాత్రుణ్ణే చేస్తావు.
కాని....
నీ వక్షస్థలంలో నిక్షిప్తంగా
అపార ధన రాసుల్ని నా కొరకై దాచి ఉంచుతావు.
కడలిని కడవతో ఎలా కొలువగలను?!
నీ సృష్టిని అర్థం చేసుకోవటానికి నా దృష్టి ఏపాటిది?!

3

ఈ ప్రపంచ విపంచి తీగలను మీటుతున్నదీ,
అది ఆలపించే అమృత రాగాలను వెంటాడుతున్నదీ,
దాని అసామాన్య సౌందర్య రాగజలధిపై
సాగే నా 'జీవితనౌక' శోభలను తిలకించటానికి కాదు.

ఈ లోకంలో....

అదృశ్యంగా అడుగడుగునా దాక్కున్న
నిన్ను పట్టుకోవటానికే ప్రభూ! ఈ ఆరాటం.
వెన్న కొరకై ఉట్టిని పట్టుకున్న కృష్ణునిలా
నిన్ను వెదకటానికై ఈ జగతి పంకజలధిలో తిరుగుతున్నాను,
పరుగెత్తే దాని అలల లావణ్యాన్ని తరుముతున్నాను.

పంచ భౌతిక శరీరం పై
'మాయ పొద' మాటునుండి
పంజాదెబ్బ విసరే
ఈ 'ప్రపంచం'
దాని అనుబంధాల, ఋణానుబంధాల గంధాల
సురభిళాలు నాకెందుకు?!

నా పంచ ప్రాణాలకు ఊపిరులూదే
ప్రణవ నాద స్వరూపుడవైన
నీ ఒక్కడివి చాలు ప్రభూ!
ఒక్క నీ ఒడిలో తప్ప
ఏ గుండె సవ్వడిలోనూ
శాంతి, విశ్రాంతి.... లభ్యం కావు.

4

గొంతు విప్పేదాక తెలియలేదు,
నల్లని కోయిల కంఠంలో నవనీత సమమైన
పాటలు దాగున్నాయని;

వర్షించే దాక తెలియలేదు,
ఉరిమే మేఘ కాఠిన్య గర్భంలో తేనెలు చిల్కే
వాన చిన్కులున్నాయని;

పగులగొట్టేదాక తెలియలేదు,
నారికేళం కఠినమైన పెంకులో ఇంకిపోని, నోరూరించే
జీవజలముందని;

చెట్టు తన నగ్న శాఖలకు
పూల వస్త్రాలను చుట్టుకునేదాకా తెలియలేదు,
శిశిరం శిరస్సులోంచి వేయి వసంతాలు
వెదజల్లబడుతాయని;

అలాటి నాకు....

మనస్సులో బోధివృక్షాలు మొలవందే
ఎలా తెలుస్తుంది?
వేదనా భూయిష్టమైన ఈ విశ్వంలో
